# శుభవాస్తు

## నవీనవాస్తుశాస్త్రపరిశోధనగ్రంధము


రచన :

**సురేష్ సిద్ధాంతి**

**శ్రీశైలం, కర్నూలుజిల్లా**



# అంకితము

ఈ వాస్తు గ్రంథమును దయాళువు, అనాథ రక్షకుడు, ఆపద్బాంధవుడు, సర్వ శక్తిమంతుడు అయిన సర్వేశ్వరునికి భయ, భక్తి ప్రపత్తులతో, వినయ విధేయతలతో అంకితమిచ్చుచున్నాను.

సురేష్ సిద్ధాంతి,

శుభవాస్తు రచయిత

# ముందుమాట

వాస్తు శాస్త్ర ప్రియులకు, వాస్తు గురించి తెలుసుకోవాలనుకుంటున్న వారికి సవినయముగా తెలుపుకుంటున్న ముందుమాట. ఏనాడు నేను వాస్తు శాస్త్రంపై పుస్తకం వ్రాయాలని సంకల్పించలేదు. నా రచన బాగుంటుందని వాస్తు శాస్త్రంపై వెంటనే ఓ పుస్తకం విడుదల చేయమని 1992వ సంవత్సరంలోనే నన్ను కోరారు. అప్పటికే వాస్తు శాస్త్రంపై ఎన్నో పుస్తకాలు వెలువడుతున్నాయి. ఇక నా పుస్తకం ఎందుకు దండగ అని ఊరుకున్నాను. ఎవరు పుస్తకం వ్రాసినా ఒక్కటే ప్రజలకు వాస్తు శాస్త్రంపై అవగాహన పెరిగితే చాలు అని నా ఆలోచన. ఈ కాలంలో వాస్తు పుస్తకాలు మార్కెట్‌లో ఎక్కువై ప్రజలు ఎవరి పుస్తకం కొనాలో అని అయోమయంలో ఉన్నారు. మూస పద్ధతి ఎక్కువగా ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో నేను వాస్తుపై పుస్తకం విడుదల చేయటం వద్దని అనుకున్నా, అభిమానుల వత్తిడి, నిర్మొహమాటంగా నేను చాలా విషయాలను బయటపెడతానని పుస్తకం విడుదల చేయమని వత్తిడి.

2005వ సంవత్సరంలో మైసూరు నుండి 90 సంవత్సరాల ఓ ముదుసలి వ్రాయించి పంపిన ఓ ఉత్తరం నన్ను పూర్తిగా కదిలించింది. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పుస్తకం విడుదల చేయాలని సంకల్పించాను. అప్పటికే నా దగ్గర 2000 పేజీల వాస్తు శాస్త్ర పరిశోధన సారం తయారుచేసుకున్నాను. ఈ పుస్తకం వ్రాసేందుకు అనేకమంది పండితులను సంప్రదించాను. అనేక వాస్తు శాస్త్ర పండితులను, సివిల్ ఇంజినీర్లను కలిసి ఓ పద్ధతి ప్రకారం అందరికీ అర్థం అవ్వాలనే సంకల్పంతో పుస్తకం తయారుచేయాలని సంకల్పించాను. ప్రజలకు, చదువరులకు సులభంగా వాస్తుశాస్త్రం అర్థం కావాలని, ముఖ్యంగా వాస్తుశాస్త్రం అంటే ఏమిటి అనే విషయాలు, వాస్తు లేకుండా బ్రతకలేమా, వాస్తు పాటించినచో ఎంతవరకు ఆనందాన్ని పొందగలము ఇత్యాది విషయములు సవివరముగా లోపలి పేజీలలో పొందుపరచడమైనది.

ఆశ్చర్యకరమైన విషయాలు నా 14 సంవత్సరముల పరిశోధనలో బయట పడ్డాయి. నా శోధనలు నా అనాలసిస్ అంతా సవివరముగా తెలుసుకున్న వాస్తు మిత్రులు ఇతర శ్రేయోభిలాషులు నేను పడిన కష్టమును చూసి ఆశ్చర్యపోయారు. వాస్తుశాస్త్ర పరిశోధనకు నేను పెట్టిన ఖర్చుచూసి నన్ను ఎంతగానో మందలించారు. ఇంత ఖర్చు పెట్టేబదులు ఓ చక్కటి ఇల్లు నిర్మించుకొని బ్యాంకులో ధనం నిల్వ చేసుకొని ఉంటే ఎంతో బాగుండేది కదా అని నాకు హితభోదచేశారు. అయితే ముందునుంచి నేను ఎదయినా విషయం అంటూ పట్టుకుంటే వదిలేరకం కాదు, ధనం, సమయం ఎంతపోయినా వెరవను. ఏదో సాధించాలి, అదే పట్టుదల. దాని ఫలితమే ఈ సమగ్ర 'శుభవాస్తు' పుస్తకం మీ చేతుల్లో.

ఈ పుస్తకంలో, రచనలో, విషయాలలో, శాస్త్రంలో, నా అంచనా, ఆలోచనలలో ఏమైన లోపాలు ఉన్నట్లయితే మీరు తెలిపినచో సవినయముగా స్వీకరించి సరిదిద్దుకుంటాను. ఏ రచయితకైనా విమర్శకులు ఓ చక్కటి పునాది వంటివారు.

(పాఠకులకు ఒక విజ్ఞప్తి. ఈ వాస్తు పుస్తకము చదువు సమయములో తూర్పు దిశకు కూర్చుని చదువుకోండి. శాస్త్రరీత్యా తూర్పు దిశకు కూర్చుని చదివినచో విషయం బాగా అవగతమై బోధపడుతుంది. ఈ విధంగా కూర్చొని చదివినవారికి పుస్తకముయందలి ప్లాన్లు కూడాను సందిగ్ధము లేకుండా బాగా అర్థమవుతాయి.)




## కృతజ్ఞతలు

ఈ పుస్తకమును తయారు చేయమని వారినికి 4 సార్లు 5 సంవత్సరములుగా పోరుపెట్టి పుస్తక విడుదలలో తన సహాయ సహకారాలు అందించిన మా జ్యోతిష గురువు శ్రీ గురుమూర్తి గారికి,

తమ ఆప్యాయత, అనురాగాలతో నాకు ఈ పుస్తక రచనలో తగిన సహకారం అందించిన దాసరి సుధాకర్, దాసరి శివకుమార్‌లకు,

ఈ పుస్తకం రచనలో, తయారీలో నాకు అన్ని విధాలా సహాయం చేసి, రేయింబగళ్ళు టైపుచేసి 4 నెలలు నిరంతరం కష్టపడి ఓ రూపమునకు తెచ్చిన డి.టి.పి. ఆపరేటర్ చిరంజీవి విద్యారూప్‌కు,

ఒక్క నిమిషం సమయం లేకున్నా నాపై అభిమానంతో వారానికి 2 సార్లు తయారైన ఫైలును పంపితే, వెంటనే చదివి తమ అభిప్రాయములు నిర్మొహ మాటంగా చెప్పిన శ్రీ నాగరాజు (టెక్సాస్, అమెరికా), శ్రీ రాఘవేంద్ర ప్రసాద్, (కర్టె, మలేషియా), శ్రీమతి ప్రతిభా ప్రకాష్ (టొరంటో, కెనడా), శ్రీ భరత్ కుమార్ (టోక్యో, జపాన్)లకు

నేను పిలిచిన తక్షణం వచ్చి ప్లానులను పరిశీలించి తగిన తోడ్పాటు నందించిన ఇంజనీర్లు శ్రీ కృష్ణమూర్తి, ఉమాశంకర్ (కోయంబత్తూరు), రమేష్, మల్లికార్జున, మాధవ కుమార్ (బెంగుళూరు)లకు,

వారానికి 4 లేక 5 సార్లు ఫోన్ చేసి పుస్తక రచన గురించి విచారించి తగిన అభిప్రాయములు వెలిబుచ్చిన వాస్తు శాస్త్రవేత్త శ్రీ వివేక్ సహకార్ (ముంబాయి) లకు,

నాలుగు నెలలలో 13 సార్లు వచ్చి పుస్తకము ఎలా జరుగుతున్నదో చూసి తన అభిప్రాయములను నిర్మొహమాటంగా వెలిబుచ్చి నేను తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చేసిన నారాయణ మూర్తి (మైసూరు) వారికి...

## విషయసూచిక (లోపలి పేజీలలో)


| | | |
|---|---|---|
| 1. | వాస్తు అంటే ఏమిటి ? | 9 |
| 2. | వాస్తు ఓ మూఢ నమ్మకమా, శాస్త్రీయమా ? | 10 |
| 3. | వాస్తు ఎవరికి పనిచేస్తుంది ? | 13 |
| 4. | పంచభూతాలు అంటే ఏమిటి ! | 13 |
| 5. | వాస్తు శాస్త్ర పురాణం, వాస్తు పురుషుడు, పుట్టు పూర్వోత్తరాలు | 16 |
| 6. | పరిసరాల వాస్తు | 18 |
| 7. | వాస్తుపై విమర్శలు | 20 |
| 8. | ఆయం అంటే ఏమిటి. | 23 |
| 9. | వాస్తు దోషాలు | 24 |
| 10. | దిక్కులు, మూలలు. దిక్కులను ఎలా తెలుసుకోవాలి. | 25 |
| 11. | ఈశాన్యం | 37 |
| 12. | తూర్పు | 49 |
| 13. | ఆగ్నేయం | 56 |
| 14. | దక్షిణం | 62 |
| 15. | నైఋతి | 66 |
| 16. | పశ్చిమం | 73 |
| 17. | వాయువ్యం | 77 |
| 18. | ఉత్తరం | 83 |
| 19. | విదిక్కులు. | 88 |
| 20. | కాంపౌండు వాల్ (సరిహద్దు గోడ లేదా ప్రహరీ గోడ) | 91 |
| | A] ప్రహరీగోడ హెచ్చుతగ్గులు | |
| | B] ప్రహరీ గేట్లు | |
| | C] పెద్దగేటులో చిన్న గేటు | |
| 21. | ద్వారములు | 101 |
| 22. | నడకలు | 112 |
| 23. | గృహము (ఇల్లు) | 131 |
| | A] సిట్టింగ్ రూం | 133 |
| | B] డైనింగ్ రూం | 136 |
| | C] కిచెన్ రూం | 137 |
| | D] దేవుని గది | 140 |
| | E] బెడ్ రూం | 143 |
| | F] మాస్టర్ బెడ్ రూం | 145 |
| | G] స్టోర్ రూం | 149 |
| | H] అండర్ గ్రౌండ్ | 149 |
| | I] ఇంటిలో హెచ్చు తగ్గులు | 150 |
| | J] ఇంటిలో ఇండోర్ ప్లాంట్స్ ( మొక్కలు ) | 150 |

| | | |
|---|---|---|
| | K] టి.వి.లు, కంప్యూటర్‌లు ఎక్కడుంచాలి ! | 150 |
| | L] ఫ్రిడ్జ్ ఎక్కడుంచాలి ! | 153 |
| | M] సేఫ్ లేదా నగదు బీరువాలు ( ఇనప్పెట్టె ) | 153 |
| | N] అటకలు, కప్‌బోర్డ్స్ | 153 |
| | O] తులసి | 154 |
| 24. | కిటికీలు | 154 |
| 25. | మరుగుదొడ్లు | 157 |
| | A] ఇంటి బయట మరుగుదొడ్డి | |
| | B] ఇంటి లోపల మరుగుదొడ్డి | |
| | C] మరుగుదొడ్డి గుంతలు | |
| 26. | మెట్లు ( తాపలు ) | 163 |
| | A] ఇంటి బయట మెట్లు | |
| | B] ఇంటి లోపల మెట్లు. | |
| | C] మెట్ల క్రింద గదులు. | |
| 27. | వసారాలు, వరండాలు | 167 |
| 28. | ఉపగృహాలు, అవుట్ హౌస్, గెస్ట్ హౌస్ | 169 |
| 29. | పశువుల పాక మరియు గడ్డి వాములు | 170 |
| 30. | గోబర్ గ్యాస్ ప్లాంట్లు , ( గోబర్ గ్యాస్ నిర్మాణాలు ) | 171 |
| 31. | ఓవర్‌హెడ్ ట్యాంక్ | 172 |
| 32. | కారు షెడ్లు | 173 |
| 33. | అంతస్థుల నిర్మాణములు | 176 |
| 34. | బాల్కనీ | 177 |
| 35. | డూప్లెక్స్ నిర్మాణం | 178 |
| 36. | డ్రైనేజీలు, కాలువలు | 180 |
| 37. | బావులు, గుంతలు | 181 |
| 38. | స్విమ్మింగ్‌పూల్ | 187 |
| 39. | ఇంటి బయట హెచ్చు తగ్గులు | 191 |
| | A] ఈశాన్యం | |
| | B] తూర్పు | |
| | C] ఆగ్నేయం | |
| | D] దక్షిణం | |
| | E] నైఋతి | |
| | F] పశ్చిమము | |
| | G] వాయువ్యము | |
| | H] ఉత్తరము | |
| 40. | వీధులు | 198 |
| | A] తూర్పు వీధి | 199 |
| | B] దక్షిణ వీధి | 200 |
| | C] పశ్చిమ వీధి | 200 |

| | | |
|---|---|---|
| | D] ఉత్తర వీధి | 201 |
| 41. | వీధి పోట్లు | 202 |
| | A] ఈశాన్య వీధిపోటు | 206 |
| | B] తూర్పు ఈశాన్య వీధి పోటు / చూపు / శూల | 208 |
| | C] తూర్పు వీధి పోటు | 208 |
| | D] తూర్పు ఆగ్నేయ వీధి పోటు | 209 |
| | E] ఆగ్నేయ వీధిపోటు | 210 |
| | F] దక్షిణ ఆగ్నేయ వీధి పోటు | 211 |
| | G] దక్షిణ వీధి పోటు | 211 |
| | H] దక్షిణ నైఋతి వీధి పోటు | 212 |
| | I] నైఋతి వీధిపోటు | 213 |
| | J] పశ్చిమ నైఋతి వీధి పోటు | 214 |
| | K] పశ్చిమ వీధి పోటు | 214 |
| | L] పశ్చిమ వాయువ్య వీధి పోటు | 215 |
| | M] వాయువ్య వీధిపోటు | 216 |
| | N] ఉత్తర వాయువ్య వీధి పోటు | 217 |
| | O] ఉత్తర వీధి పోటు | 217 |
| | P] ఉత్తర ఈశాన్య వీధి పోటు | 218 |
| 42. | వీధిపోట్ల ముఖ్య గమనికలు మరియు నివారణలు | 219 |
| 43. | కచ్చి వీధి పోట్లు – దొంగదెబ్బలు | 222 |
| 44. | మూలలు – మూతలు | 226 |
| 45. | శాలలు | 230 |
| 46. | సెల్లార్ నిర్మాణము | 236 |
| 47. | అపార్ట్‌మెంట్లు | 240 |
| 48. | కాంప్లెక్సుల నిర్మాణములు | 243 |
| 49. | అంగళ్ళు / కొట్లు / షాపులు / మాళిగలు | 244 |
| 50. | గొడౌనులు | 250 |
| 51. | పాఠశాలలు / కళాశాలలు | 253 |
| 52. | హాస్పిటళ్ళు | 255 |
| 53. | లాడ్జిలు | 256 |
| 54. | పరిశ్రమలు, కర్మాగారాలు (ఫ్యాక్టరీలు) | 258 |
| 55. | పాడుబడిన గృహాలు, భవంతుల నిర్మాణాలు | 261 |
| 56. | తోటలు, పొలాలు, భూములయందు నిర్మాణాలు | 262 |
| 57. | రాజగృహాలు | 263 |
| 58. | స్వంత గృహాలు / అద్దె గృహాలు | 264 |
| 59. | రాజకీయ నాయకులు – వాస్తు | 265 |
| 60. | ఫ్యాక్షనిస్టులు – వాస్తు | 274 |
| 61. | దిక్సూచి. | 277 |

| | | |
|---|---|---|
| 62. | మీరు వాస్తు చూస్తారా ! అయితే కొన్ని సలహాలు | 280 |
| 63. | వాస్తు సిద్ధాంతితో ఎలా మాట్లాడాలి ! | 281 |
| 64. | తూర్పు ఉత్తర స్థలాలు కలుపుకుంటే నరకప్రాయం! ఏమా కథ. | 283 |
| 65. | పశ్చిమ, దక్షిణ స్థలాలను కొనడం మంచిది. నిజమా ! | 286 |
| 66. | కొన్ని స్థలాలు వాటి సవరణలు | 288 |
| 67. | గృహములో బరువులు ఉంచు పద్ధతి | 291 |
| 68. | ఏమండోయ్ ! ఇల్లు, స్థలం కొంటున్నారా? జాగ్రత్తలేమిటి ? | 292 |
| 69. | ఇంటి నిర్మాణము చేయదలచుకున్నారా ! వాటి జాగ్రత్తలు | 295 |
| 70. | వాస్తు జనరల్ పాయింట్స్ | 297 |
| 71. | పూజలు చేస్తే మన అదృష్టాలు మారుతాయా?దొంగ స్వాములు. | 300 |
| 72. | అదృష్ట పరీక్ష | 302 |
| 73. | మీ పిల్లలను ఎలా అదృష్టవంతులను చేయాలి ? | 304 |
| 74. | మీ పిల్లలు బాగా చదవాలంటే ఏం చేయాలి ! | 305 |
| 75. | మీకు మనశ్శాంతి లేదా | 307 |
| 76. | మీ భర్త మిమ్మల్ని బాధ పెడుతున్నాడా ! | 308 |
| 77. | మీ భార్య మీకు అనుకూలంగా లేదా ! | 312 |
| 78. | కుటుంబ సభ్యుల మధ్య అవగాహన మరియు అనుకూలతలు | 313 |
| 79. | గృహమే కదా స్వర్గసీమ ! | 315 |
| 80. | ఇల్లు కళకళలాడాలంటే ఏం చేయాలి | 316 |
| 81. | మీకు అప్పులున్నాయా ! అప్పు తీరాలంటే ఏమి చేయాలి! | 319 |
| 82. | కష్టే ఫలి. | 320 |
| 83. | వాస్తు భారతదేశంలో తప్ప విదేశాలలో పనిచేయదా ! | 322 |
| 84. | గౌరవనీయ ప్రభుత్వాలకు విజ్ఞప్తి | 323 |
| 85. | రక్తదానం చేయండి, ప్రాణాలు కాపాడండి. | 325 |
| 86. | విచిత్ర పూరు. | 325 |
| 87. | వాస్తు, జాతక పిచ్చోళ్ళు | 326 |
| 88. | సమాచార విప్లవం<br>(ల్యాండ్‌ఫోన్స్ + సెల్ ఫోన్స్ + వార్తా పత్రికలు) | 330 |
| 89. | జ్యోతిషం - నవగ్రహాలు. | 332 |
| 90. | డబ్బా, మనశ్శాంతా | 354 |
| 91. | వృక్షములు మరియు గృహములో తోటలు | 356 |
| 92. | నిధులు | 358 |
| 93. | నన్ను ఎలా కలవాలి ! | 361 |
| 94. | ప్రశ్నలు - సమాధానాలు | 362 |
| 95. | చివరిమాట | 367 |

# శుభవాస్తు

## వాస్తు అంటే ఏమిటి ?

పూర్వ కాలం అనగా రాజుల కాలం నుంచే వాస్తు వాడుకలో ఉంది. అయితే అప్పట్లో ఇప్పుడున్నంత సమాచార విప్లవం లేదు. కేవలం రాజులు, చక్రవర్తులు, ధనవంతులు మాత్రమే వారికి సమాచారం అందే అవకాశం ఎక్కువగా ఉన్నందువల్ల ఈ వాస్తు గురించి తెలుసుకొని పాటించడం జరిగింది. మిగిలిన జనులు ఈ అవకాశాన్ని వాడుకోలేక పోయారు. అయితే కాలగర్భంలో ఎన్నో మార్పులు సంభవించి రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రజాపరిపాలనలు వచ్చాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం లభించింది. ఇది ఒక కారణము, తరువాత సమాచార విప్లవం వల్ల ప్రజలందరికి వాస్తు గురించి పరిచయమయింది. అసలు వాస్తు అంటే ఏమిటి ? ఇది తెలుసుకోవడానికి ముందు పంచభూతాల గురించి కొస్త మనకు అవగాహన కలగాల్సి ఉంది. ఈ పంచభూతాల గురించి తరువాత పేజీలలో చక్కగా తెలుసుకుందాము. ఒక స్థలము గాని ఒక నిర్మాణము గాని వాస్తురీత్యా ఉన్నట్లయితే ఆ స్థలములోగాని, ఆ నిర్మాణములో గాని ఉన్నవారు అభివృద్ధి చెందగలరు. వాస్తుపట్టు లేని గృహము ఆ ఇంట నివసించువారికి అభివృద్ధిని కలిగించడం ఎంతో కష్టము. ఇక్కడ ముందుగా వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వడము చాలామందికి కష్టముగా ఉంది. ఉదాహరణకు 'బాధ' అనే పదానికి అర్థము నొప్పి, వేదన, కష్టము అని చెప్పుకోవచ్చు. అలాగే వాస్తు అనే పదానికి సరైన నిర్వచనము ఇవ్వవలసి ఉంది. ఇక్కడ నావరకు నా నిర్వచనము వాస్తు అంటే **"అభివృద్ధికి అనుకూలమైన నిర్మాణము"**. ఇంకొక నిర్వచనము కూడా ఇస్తున్నాను. **"మనశ్శాంతిని ప్రసాదించే నిర్మాణము"**. అనగా వాస్తు రీత్యా నిర్మించిన గృహమునందలి నివసించు వారికి కలిగించే మానసిక ప్రశాంతత.

మానసిక ప్రశాంతత లేని వారికి ఎన్ని ఉన్నా ఏమీ లేనట్లే. మనస్సు ప్రశాంతంగా ఉన్నవారి కన్నా గొప్పవారెవరు ! ధనము ఎప్పటికీ మానసిక శాంతిని ఇవ్వలేకపోవచ్చు. ప్రతి ఒక్కదాన్ని ధనముతో కొనలేము. ధనముతో కొనలేనివి ఎన్నో ఉన్నాయి. ఉదా: అమ్మ ప్రేమ. తల్లి ప్రేమ అన్నిటికన్నా స్వచ్ఛమైనది.

చాలా మంది వాస్తు గురించి బాగా తెలియని వారు వాస్తు పాటిస్తే కోట్లు సంపాదిస్తామని అనేక ఆశలు కలిగించి గృహస్థులను సరైన విధానంలో వాస్తు చెప్పక ఎన్నో విధాల బాధలకు గురిచేస్తున్నారు. అందువల్లనే వాస్తుపై ఎన్నో విమర్శలు ఉన్నాయి. సరైన శాస్త్రవేత్తచే పొందిన సలహాలు మరియు వాటిని పాటిస్తే వచ్చే ఫలితాలు అమోఘంగా ఉంటాయి. కోట్లు సంపాదించే విషయం ప్రక్కన పెడితే గృహస్థులు మనశ్శాంతితో ఆనందంగా జీవనం గడుపుతారు.

నేను ముందునుంచి ఎందరో ధనవంతులను కలుస్తూ వారిని పరీక్షిస్తాను. వారికి కావలసినది ముఖ్యంగా మనశ్శాంతి అనేది ఎంతో మంది విషయంలో బయటపడింది.

మనశ్శాంతికున్న ప్రాముఖ్యత అంతాఇంతా కాదు. వాస్తు ప్రభావము వల్ల గృహస్థులు మనశ్శాంతితో జీవిస్తారు. ఆరోగ్యము లేనివారు ఆరోగ్యం కోసం ఎంతగా తాపత్రయ పడతారో, ధనము లేనివారు ధనం కోసం ఎంతగా తాపత్రయ పడతారో, చికాకులతో, వ్యవహారాలతో, టెన్షన్లతో దినమంతా బాధపడేవారు ముఖ్యంగా దృష్టి పెట్టేది మనశ్శాంతి గురించి. పెద్దపెద్ద ఆసాములు కూడా ఈ వ్యవహారాలు వద్దే వద్దని, పాకలోనైనా ఉండవచ్చుగానీ, ఎంత ధనముండి ఏం ప్రయోజనం మనశ్శాంతి లేనప్పుడు అని యోచన చేస్తుంటారు. అందరి కోరికలను తీర్చేదే వాస్తు.

వాస్తుశాస్త్రరీత్యా గృహ నిర్మాణం కావించుకున్నచో గృహస్థులు కోరుకున్న విధంగా వారికి కావలసినవి వారికి దక్కుతూ ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో కలిసి ఉంటారు. అలా అని వాస్తు బాగుంది కదా అని దేశానికి ప్రధానమంత్రి కావాలని కోరుకున్నవారికి జరగడం ఉండదు. ఇటువంటి కోరికలు హద్దు మీరి ఎక్కువవుతున్నాయంటే గృహవాస్తు సరిలేనట్లే కదా! గృహం నందు వాస్తు సరిగా వున్నచో యోగ్యత కలిగిన జీవనం లభించి అనవసరమైన ఆలోచనలను తొలగించి అత్యాశలకు పోకుండా జీవించేలా గృహస్థులను వాస్తు నడిపించును. దురాశ దుఃఖమునకు చేటు అనే విషయం మీ అందరకూ తెలిసినదే కదా! వాస్తు పాటిస్తే ఇటువంటి దురాశలు కలగవు.

## వాస్తు ఓ మూఢ నమ్మకమా ? శాస్త్రీయమా ?

మన భారతదేశంలో పూర్వ కాలం నుండి అనేక మూఢ నమ్మకాలు పుడుతూ, పెరుగుతూ వర్ధిల్లుతున్నాయి.ఇప్పటికీ మీరు గమనించే ఉంటారు. బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చొని వెళ్ళమని పెద్దలంటూ ఉంటారు. పిల్లి ఎదురొస్తే మంచిది కాదని, బయటకు వెళ్ళు నప్పుడు భర్తను కోల్పోయిన స్త్రీ ఎదురైతే అశుభమని ఇలా రకరకాలుగా మూఢ నమ్మకాలు ప్రబలి రాజ్యాలేలుతున్నాయి.

విదేశాలలో పిల్లులను ఇంటిలోనే పెంచుకుంటూ అనేక విధాలా ముద్దుచేస్తూ సమయం గడుపు తుంటారు. కొన్ని దేశాలలో బయటకు వెళ్ళునప్పుడు పిల్లి ఎదురైతే ఎంతో శుభమని తలుస్తారు. ఇది ఆ దేశస్థుల మూఢనమ్మకాలు. మరి మనదేశ మూఢనమ్మకము సరైనదా? ఆ దేశ మూఢనమ్మకము సరైనదా! మూఢ నమ్మకము పేరే మూఢము. మూఢము అనగా ఒక అర్థము "మూర్ఖము" అని కూడా ఉంది. శాస్త్రీయములేనిదే ఏదైననూ నమ్మకము, అపనమ్మకము, మూఢనమ్మకము కిందికే వస్తాయి. ఏవో కొన్ని ఉదాహరణలు పట్టుకొని కొందరు చేసిన దుష్ప్రచారాలవల్ల ఎన్నో విషయాలు ఇప్పటికీ మూఢ నమ్మకాలుగా వర్ధిల్లుతున్నాయి.విద్యలేనిచోట ఇటువంటి నమ్మకాలు మూఢత్వాన్ని సంతరించుకొని మూఢనమ్మకాలుగా పాలిస్తున్నాయి. మన దేశంలో విద్యావంతులు తక్కువ. కావున మూఢనమ్మకాలు ఎక్కువగా ప్రబలి ప్రజలను అశాంతతకు గురిచేస్తున్నాయి. పెద్దలు కొన్ని విషయాలను నేరుగా తెలుపలేక ఒక నమ్మకము క్రింద చెప్పడంతో ఆ విషయాన్ని ఆచరించడం జరుగుతూ వస్తూంది. ఉదాహరణకు ఉదయం లేవంగానే కుడిచేతి ప్రక్కగా లేవమని ఇప్పటికీ ఇండ్లలోని పెద్దలు చెప్పడం మీరు గమనించే ఉంటారు. మరి ఇది నమ్మకము అనుకోవాలా ? మూఢ నమ్మకము అనుకోవాలా?మరి దీనికి శాస్త్రీయత ఉందా లేదా ? శాస్త్రీయత ఉన్నప్పుడు తప్పనిసరిగా ఆచరించవలసినదే. ఎడం పక్కగా లేస్తే గుండెకు బరువు అవుతుంది. దీనివల్ల మానవ శరీరానికి ప్రమాదం.ఈ విధానంలో చెప్పితే త్వరగా అర్థంచేసుకుని సహకరించరని,ఆరోగ్యాలు సరిగా చూసుకోరని ఓనమ్మకంగా చెప్పితే అదే మూఢ నమ్మకము కింద మార్పు చెంది పాటిస్తారని తలచినారు పెద్దలు.ఇటువంటివే

ఎన్నోవిషయాలు చెప్పుకోవచ్చు.పూర్వ కాలంలో ఇప్పటిలా అనుకూలతలు లేవు. వైద్యులు లభించరు. సమాచారం సకాలములో అందించుకోవడానికి చాలా కష్టము. కావున కొన్ని పద్ధతులుపాటిస్తూ వారు ఆ కాలరీతిగా సుఖజీవనాన్ని గడపాలని భావించి కొన్నిశాస్త్రీయమైన పద్ధతులను నమ్మకాల కింద మార్చి అనుసరించేట్లు చేశారు.

ఆ కాలానికి వారి ఆలోచన విధానం సరైనదే. ఈ కాలంలో ఆ నమ్మకాలన్నింటిని పాటించాల్సిన అవసరం లేదు.

ఉదాహరణకు బయటకు వెళ్ళునప్పుడు, ఇతర ప్రాంతాలకు వెళ్ళునప్పుడు ఇంట్లో ఎవరైనా తుమ్మితే కాసేపు కూర్చోమని చెప్పేవారు. ఆనాడు ఆరోగ్యాలు సరిగా లేకపోతే ఆనారోగ్య పీడితులకు వైద్యమందించాలంటే బహు కష్టమైనది కావున, సహజముగా తుమ్మువారు ఆనారోగ్యముతో ఉన్నవారు కాబట్టి వారి శ్రేయస్సును కోరుతూ ఈ ఏర్పాటు (నమ్మకాన్ని) చేయడం జరిగి ఉండవచ్చు. ఆనాడు యాంటిబయాటిక్స్ అనగా రోగక్రిములను నాశనం చేయు మందు అంత శక్తి కలిగి ఉన్నవి అందరికీ అందుబాటులో ఉండేవి కావు. కావున ప్రతి ఒక్క విషయంలో వారు ఆరోగ్యపరంగా అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో ఎన్నో నమ్మకాలను ప్రవేశపెట్టారు. మరి ఈనాడు వీధి వీధికి మందుల దుకాణాలలో యాంటిబయాటిక్స్ లభిస్తున్నాయి. కావున ఆనాటి నమ్మకాలను అన్నింటిని ఈనాడు అంత తీక్షణతతో తీస్కోవాల్సిన అవసరం లేదు.

మీరు ఒకసారి ఇతర ప్రాంతానికి వెళ్లునప్పుడు పిల్లి ఎదురైతే అలాగే వెళ్ళండి. ఈ విషయం గురించి కాస్త కూడా ఆలోచన చేయవద్దు. మీకు మీ పనులు అవుతున్నాయో లేదో అనే విషయం గమనించండి. పది సార్లు పిల్లి ఎదురైనప్పుడు మీ పనులు జరుగక పోతే చచ్చినట్లుగా ఈ నమ్మకాన్ని శాస్త్రీయముగా తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఇదే శాస్త్రీయమైతే పైన చెప్పినది జరగడం నిజమైతే ప్రభుత్వం వారే ఈ విషయంగా ప్రజలకు అవగాహన కలిగించేవారు.

సమాజంలో ఇంకొక నమ్మకము కూడా ప్రబలి వర్ధిల్లుతున్నది. అదే ముగ్గురు వెళ్ళడం. ముగ్గురు వెళ్ళితే పనులు కావా ! దీనికి ఏ విధమైన శాస్త్రీయత ఉంది ? హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం 3 సంఖ్యను త్రిమూర్తుల క్రింద తీసుకుంటారు. మరి త్రిమూర్తులంటే మహాశక్తిమంతులు. మహా విష్ణువు, పరమేశ్వరుడు, బ్రహ్మదేవుడు. కలసిన వారే త్రిమూర్తులు కదా. మరి ఎందుకు ముగ్గురు వెళ్ళితే పనులు కావు అంటారు ? పూర్వ కాలంలో ఎవరికో ఒకరికి కొన్నిసార్లు ముగ్గురు వెళ్ళినప్పుడు పనులు జరుగకపోయి ఉండవచ్చు. ఈ విషయాన్ని ఇతరులకు తెలిపి ఉండవచ్చు. ముగ్గురు వెళ్ళితే పని జరుగదు అని, సరి సంఖ్యలో వెళ్ళింటే పని జరిగిందని తెలిపి ఉండవచ్చు. ఇంకేం బడబాగ్నిలా ఈ నమ్మకము ప్రబలి అందరికీ తగులుకు చచ్చింది. ఇదే నిజమైతే రోడ్లమీద అంతనూ ముగ్గురు వెళ్ళవద్దని పోస్టర్లు ఉండవా ! దీనికి ఏ మాత్రమైనా శాస్త్రీయత ఉందా ? శాస్త్రీయత లేనప్పుడు, నిరూపించలేనప్పుడు అది శాస్త్రీయత కిందకు రాదు. శాస్త్రీయత కిందకు రానప్పుడు పదిమందికీ బలంగా తెలపడానికి వీలుకాదు. ఆచరించమని చెప్పడానికి వాదులాడుకోవలసి వస్తుంది.

ఇప్పుడు వాస్తు ఓ మూఢనమ్మకమా లేక శాస్త్రీయమా ? ఈ విషయంగా మనం కాస్త సంభాషించుకుందాము. కాసేపు వాస్తు ఓ మూఢ నమ్మకము కింద తీసుకుందాము. ఇదే విషయంగా ఒక పదివేల మందితో మాట్లాడి చూడండి. ఒకవేళ ఎక్కువ శాతం మూఢ నమ్మకం కిందనే వస్తే వాస్తు ఓ మూఢ నమ్మకం అనే విషయానికి కాస్త బలం పెరిగినట్లే. ఈనాడు ఏ నిర్మాణము తీసుకున్నా వాస్తురీత్యా

నిర్మించుకుంటున్నారు. కాస్త ఆగండి, మీ అనుమానం నాకు అర్థమైంది. మరి వాస్తు శాస్త్రీయమైనప్పుడు మరి ప్రభుత్వం ఎందుకు ఈ విషయమై ప్రజలకు సిఫార్సు చేయలేకపోతోంది. ప్రభుత్వంలోని భాగమైన చాలా మంది ప్రభుత్వాధికారులు తమ స్వంత ఇళ్ళకు వేలకు వేలు పోసి వాస్తు సిద్ధాంతులను పిలిపించుకొని తమ నిర్మాణాలను, గృహాలను సరిచేయించుకుంటున్నారు. అదే ప్రభుత్వభవనాల విషయం వచ్చేటప్పటికి శనగలు తిని చేయి కడుక్కునే విధానంగా పట్టిపట్టనట్లుగా, అంటీ అంటనట్లుగా దూరదూరంగా ఉంటారు.

అందుకే ఈనాడు ఎన్నో ప్రభుత్వ శాఖలు ప్రజలను మెప్పించలేక పోతున్నది. సరైన న్యాయం చేయలేక పోతున్నాయి. అవినీతి రాజ్యం ఏలుతోంది. లంచ గొండితనం ప్రబలిపోతోంది. కొందరు శాఖాధిపతులు ఆర్థికపరంగా బలుస్తు న్నారు. అదేప్రభుత్వ శాఖలు నాశనమవుతున్నాయి, చెడ్డపేరు తెచ్చుకుంటున్నాయి. ఉదాహరణకు చెప్పుకుంటే చాలా ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. అయితే బహిరంగంగా బయటకు కాగితంమీద తెలుపుకోలేని దుస్థితిలో ఉన్నాము. నాకే కొన్ని ఉదా హరణలు జరిగినాయి. పెద్ద పెద్ద అధికారులు తమ ఇళ్ళకు వాస్తు చూపించు కున్నారు. నాకున్న సహజమైన దేశభక్తి దృష్ట్యా మీ ఆఫీసులకు కూడా వాస్తు చూస్తానని తెలిపినాను. ఎందరో విసుక్కున్నారు. కొద్ది రోజులుంటాం తరువాత వెళ్ళిపోతాము. ఈ ఆఫీసుల గురించి మాకెందుకు అని అన్నవారున్నారు.

వాస్తురీత్యా మనదేశాన్ని పరిశీలన చేస్తే అప్పులు మనలను అంత త్వరగా వదలవు. రాజకీయాలు భ్రష్టుపడతాయి. నాయకులు అనేక నిందలు మోస్తారు. సంస్కృతి దెబ్బ తింటుంది. మత కలహాలు ప్రబలుతాయి. ప్రజలకు నాయకులపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఎక్కువ. అనేక రీతులుగా ప్రకృతి విలయాలు సంభవించే అవకాశాలు మెండు. అతివృష్టి, అనావృష్టి ఎక్కువగా గోచరిస్తాయి. ఆర్థికంగా లేచి నిలబడాలనుకున్నంతలేనే కిందపడే అవకాశాలు ఎక్కువ. ప్రస్తుతం మన దేశ పరిస్థితి ఏమిటి ? పైన చెప్పుకున్న వాటిలో కొన్నైనా జరిగాయో లేదో మీ ఆలోచనకే వదిలివేస్తున్నాను.

వాస్తు నిరూపింపబడలేకపోయినట్లయితే ఇంతమంది ఎందుకు పాటిస్తారు. దేశ విదేశాలలో ఎందుకు పాటిస్తున్నారు. వాస్తు పాటించిన ప్రైవేటు సంస్థలు ఎంత అభివృద్ధిని సాధించాయో మీ అందరికీ ఎరుకే. ప్రత్యేకించి నాద్వారా మీరు తెలసుకోవలసిన అవసరం లేకపోవచ్చు. మన దేశమే కాదు, ఎన్నో విషయాలను వాస్తు పరంగా పరిశీలన చేస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఉత్తరంలో బరువులు ఉండడం మంచిది కాదు. ఆర్థిక పతనానికి ఇదొక ముఖ్యకారణం నైఋతిలో బరువులు అనేక విధాలా శుభములు కలిగిస్తాయి. మనదేశానికి హిమాలయాలు ఉత్తరంలో ఉండడం, ఈ హిమాలయాలే చైనాకు నైఋతి కావడం, చూశారా విచిత్రం ! ఎన్నింటిలోనో మా అంత గొప్పవాళ్ళు లేరు అనే అమెరికా వాళ్ళను సైతం చైనీయులు వారి తెలివి తేటల ద్వారా కనిపెట్టిన కొత్త వస్తువుల ద్వారా రాత్రిళ్ళు నిద్దర్లు లేకుండా చేస్తున్నారు.

భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత కూడా లేని జపాన్ దేశస్థులు ఈనాడు ఎంత అభివృద్ధి చెందారో మనందరికీ ఎరుకైన విషయమే. ప్రపంచాన్ని సాంకేతిక నైపుణ్యంతో ఆశ్చర్యచకితుల్ని చేస్తున్నారు. సూర్యుడు ఉదయించిన తక్షణము మొదటిగా సూర్య కిరణాలు జపాన్ దేశం మీద పడుతున్నాయి. ఆ తరువాత అవి ప్రసారమవుతూ మిగతా దేశాల మీద ప్రసరిస్తున్నాయి. ఏ స్థలం మీద అయితే మొదటిగా సూర్య కిరణాలు పడతాయో అక్కడ అభివృద్ధి తథ్యం. కావుననే ఈశాన్య భాగం గృహస్థులు ఇతరుల కన్ననూ అభివృద్ధి స్థానంలో ఉంటారు. సూర్య కిరణాలు మొదటిగా ఈశాన్యం భాగం పైననే పడతాయి. అంతవరకూ ఎందుకు కొన్ని వేల సంవత్సరాల క్రితం నుండే మన భారతీయులు సూర్యుడు ఉదయించక పూర్వమే సూర్య

నమస్కారాలు చేసుకుంటూ సూర్య భగవానుని తొలి కిరణం పడిన తక్షణం అర్ఘ్యం వదులుతూ కొలుస్తున్నారు. శాస్త్రీయంగా సూర్య భగవానుని ఉషా కిరణాలు చాలా శుభకరమని సైన్సు, శాస్త్రజ్ఞులు చెప్పడం లేదా. ఇతరుల కన్నా సూర్య నమస్కారాలు చేసిన వారు ఎక్కువ జ్ఞానమును కలిగి ఉండడం మనం గమనిస్తూనే ఉన్నాము. విద్యలో వీరు అధిపతులు అవుతున్నారు. సూర్య కిరణాల గురించి ఇంకొక ఉదాహరణ కూడా. పాలు తాగే పిల్లలను సూర్యోదయాత్ సూర్య కిరణాలు వారిపై పడేలాగ పెద్దలు పిల్లలను బయటకు తీసుకువచ్చి ఎత్తుకొని కాసేపు అయ్యాక లోనికి వెళ్తారు. కారణం సూర్య కిరణాల శక్తిని పిల్లలకు అందించాలని.

కావుననే ఈశాన్య భాగంకు ఇంత విలువిస్తూ ఉన్నాము. ఈశాన్యములో ఎక్కువ భాగం ఖాళీ ఉంటే సూర్య కిరణాలు బాగా పడతాయి. వారికి అభివృద్ధి కూడా ఎక్కువగా ఉంటుంది. ఏ వీధి గృహం వారైనా ఈశాన్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఇప్పుడు ఈశాన్య విషయం శాస్త్రీయంగా ఋజువైనది. ఇక మిగిలిన ద్వారములు, ఎత్తు పల్లాలు, బరువులు, పల్లములు అన్నిటికీ శాస్త్రీయత ఉంది. వాటి గురించి వ్రాస్తూ పోతే ఈ పుస్తకం సరిపోదు. అందుకే తక్కువ ఉదాహరణలతో ఎక్కువ అర్థం వచ్చేలాగ శాస్త్రీయతను తెలపడమైనది.

## వాస్తు ఎవరికి పని చేస్తుంది !

సూర్యకిరణాలు ఎవరి మీద పడతాయి, ఎవరి మీద పడవు? పై ప్రశ్నకు ఇది సరైన సమాధానం. వీరని, వారని, ధనవంతులని, బీదలని, భారతీయులని, విదేశీయులని, మంచివారని, చెడ్డవారని, పిల్లలని, పెద్దలని, ఆడవారని, మగవారని ఇలాంటి భేదభావాలు వాస్తుకు లేవు. ఇది నిరూపించ బడిన ఒక శాస్త్రం. అందుకే విశ్వజననీయమైనది. ఎందరికో ప్రీతికరమైనది. ఎక్కువ జనులచే పాటింపబడుచున్నది. వేనవేల రెట్లుగా కీర్తింపబడుచున్నది. వాస్తుకు ఎవరిపై పనిచేయాలి, ఎవరిపై పని చేయకూడదు అనే జ్ఞానం లేదు. నీడ ఎలా అయితే మనిషిని అంటిపెట్టుకొని ఉంటుందో అలాగే వాస్తు కూడా నిర్మాణాలను అంటిపెట్టుకొని ఉంటుంది. అయితే ఇక్కడ ఒక విషయం కాస్త ఆలోచించవలసి ఉంటుంది. అదియే సమయము. కొన్ని ప్రదేశాలలో త్వరగా ప్రభావం చూపిస్తుంది. కొన్ని ప్రాంతాలలో కాస్త ఆలస్యంగా ప్రభావం చూపిస్తుంది. ఇది పరిసర వాస్తుపై ఆధారపడి ఉంటుంది. పరిసరాల వాస్తు అంటే ఏమిటి? ఈ విషయం గురించి ముందు పేజీలలో చక్కగా తెలుసుకుందాం. వాస్తు అనేది మనిషి కాదు. మనస్సు అనేది అసలుకు లేదు. ఇది కంటికి కనిపించదు, గాలిలాగా. కంటికి కనిపించని గాలి లేదు అని అంటే, వాస్తు కూడా లేనట్లే. కనిపించ నంత మాత్రాన లేదు అనుకోవడం సరైన విధానం కాదు. వాస్తు ప్రభావం ప్రతి నిర్మాణం మీద అందులో నివశించువారి మీద తప్పకుండా ఉంటుంది. మనిషి రోగానికి వైద్యుడెలాగో స్థల రోగానికి వాస్తు అలాగ.

## పంచభూతాలు అంటే ఏమిటి

పంచభూతాలు అనగా ఐదు శక్తుల కలయిక. ఐదు శక్తులు అంటే ఏమిటి? 1. గాలి (వాయువు), 2. నీరు, 3. భూమి (పృథ్వి), 4. ఆకాశము (గగనతలము), 5. అగ్ని.

**1. గాలి (వాయువు) గురించి మాట్లాడుకుందాం :-** ఒక్క నిముషం ఐనా గాలిలేని జీవితాన్ని ఊహించగలమా? గాలి అంటే ప్రాణవాయువు. ఈ వాయువు లేనిదే మన జీవితం సాగడం అసాధ్యం. ఏ ప్రాణి కూడా గాలి పీల్చకుండా బ్రతకజాలదు. సముద్రం అడుగున కొన్ని చేపలు గాలి పీల్చకుండానే బ్రతుకుతాయని గాలి పీల్చని జీవులు ప్రపంచంలో ఉన్నాయని కొందరు శాస్త్రజ్ఞులు ముందుగా తెలుసుకొని

విజయకేతనం ఎగురవేశారు. అయితే పరిశోధనలు జరుగగా నీటియందలి ప్రాణవాయువును పీల్చుకొని చేపలు బ్రతుకుతున్నాయని తరువాత తెలుసుకున్నారు. ఇక వారికి నోట మాట రాలేదు. ఒక్కటి మాత్రం సత్యం. ప్రాణవాయువు లేనిదే ఏ ప్రాణి కూడా బ్రతుకజాలదు. గాలికి అంతటి శక్తి ఉంది. ఈ గాలి వీచే విధానమును ఓ పద్ధతి ప్రకారముగా కట్టడి చేసుకుంటూ ఇంటిలోనికి వచ్చే విధంగా జరిగిన ఏర్పాటునే వాస్తులో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఒక భాగం. అందుకే ఈశాన్య భాగములో వాకిలి (ద్వారము) ఏర్పాటు చేసుకుంటాం. ఈశాన్య భాగం ద్వారా గృహంలోపలికి వచ్చే గాలి మంచి ఆరోగ్యాన్ని కలుగుజేస్తుంది. తూర్పు, ఉత్తరములలో కూడా వాకిళ్ళు (ద్వారములు), కిటికీలు ఉంచడం దీనిలో ఒక భాగమే.

**2. ఇక నీటి గురించి మాట్లాడుకుందాం :-** నీరు, ఎవరినైనా ఒక్కరోజు నీటిని త్రాగకుండా గడపండి. అప్పుడు తెలుస్తుంది నీటికి అర్థం. 24 గంటలు నీరు అందుబాటులో లేకపోతే అప్పుడు బహు చక్కగా నీటిగురించి పూర్తిగా అవగతమవుతుంది. నీరు ప్రాణం, త్రాగడానికి, ఆహారం చేసుకోవడానికి, శుభ్రపరచుకోవడానికి, ఇతరత్రా విషయాలకు నీరు మనకు తప్పనిసరిగా అందుబాటులో ఉండవలసినదే. హైడ్రోజన్, ఆక్సిజన్ కలయికయే నీరు. ఆక్సిజన్ కాస్త తక్కువగా, హైడ్రోజన్ ఎక్కువగా కలిసి అనగా ఆక్సిజన్ 1 పాళ్ళు హైడ్రోజన్ 2 పాళ్ళు కలయికయే నీరు. ఈ నీటి పారుదల, గృహం నందు ఈ నీరు లభించే స్థానాన్ని నిర్ణయించడం వాస్తులో ఓ భాగం. ఉదాహరణకు ఈశాన్య భాగంలో బావి.

**3. భూమి గురించి తెలుసుకుందాం :-** భూమి పుట్టి ఎన్ని సంవత్సారా లయ్యింది ? భూమికి పుట్టుక, చావు అనేవి ఉన్నాయా ? శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం దాదాపుగా 400 కోట్ల సంవత్సరాల పైబడి భూమి ఏర్పడినదని అంచనా వేశారు. సూర్య గ్రహం తరువాత మూడవ గ్రహమే భూమి. ఒక పెద్ద అయస్కాంత క్షేత్రమే భూమి అని చెప్పుకోవచ్చు. అయస్కాంత క్షేత్రము అన్న తరువాత రెండు ధృవములు తప్పనిసరి. ఒకటి ఉత్తరము ఇంకొకటి దక్షిణము. అయస్కాంతంలోని ఒక భాగము తప్పని సరిగా ఉత్తరాన్ని చూపిస్తుంది. మిగిలిన భాగము గతిలేక దక్షిణ భాగాన్ని చూపిస్తుంది, చూపించి తీరాలి.మీఅనుమానం నివృత్తి చేసుకోవా లంటే ఒక అయస్కాంతాన్ని దారానికి కట్టి ఒక చెక్కకు వేలాడదీసి చూడండి. తప్పనిసరిగా ఉత్తర దక్షిణాలుగానే అయస్కాంతం తిరుగుతుంది. ఉత్తర భాగానికి ఒక గుర్తు వేసుకోండి. తిరిగి అయస్కాంతాన్నితిప్పి ప్రయత్నంచేయండి. తిరగగా తిరగగా కాసేపు అయిన తరువాత అయస్కాంతం ఆగుతుంది. అప్పుడు మీరు పెట్టిన గుర్తు భాగం ఉత్తరానికే ఉంటుంది. దీని వల్లనే ఉత్తర దిక్కుగా తల పెట్టి నిద్రించవద్దని పెద్దలు, శాస్త్రజ్ఞులు, డాక్టర్లు చెప్పడం మీరు వినే ఉంటారు. **వాస్తులో భూమి పాత్ర :-** ఒక్క మాటలో చెప్పాలంటే భూమి లేనిదే వాస్తు ఎక్కడిది? భూమిలేకుండా వాస్తు అనేది లేదు. ఒకవేళ ఉందని ఎవరైనా చెప్పినా అది పూర్తిగా అబద్ధం.అందుకే తిరిగే వాహనాలకు, రైళ్ళు, విమానాలకు, ఓడలకు వాస్తు లేదు. సంచరించే ఏ వాహనానికి వాస్తు లేదు. అనగా వాస్తురీత్యా ఒక బస్సును (ఏ వాహనాన్నైనా) తయారుచేసుకోలేము. ఈ విషయం మీకు చెప్పుతుండగా నాకు ఒక మాట గుర్తొస్తున్నది. బీదర్‌లోని ఒక పెద్ద మనిషి నాకు ఫోన్ చేసి సిద్ధాంతి గారు బస్సుకు బాడీ కట్టించుకుంటున్నాను, దయచేసి వాస్తురీత్యా ఎలా నిర్మించుకోవాలో ప్లాను ఇవ్వగలరా అని అడగడం జరిగింది. నేను ఎంత మొత్తుకు చెప్పినా నీకు వాస్తు చూడడం సరిగా రాదని, ఇంకొక వాస్తు సిద్ధాంతి ద్వారా బస్సుకు వాస్తు చూపించుకుంటానని, బోడి నీవు ఒక్కడేనా కర్ణాటకలో వాస్తు సిద్ధాంతివని ఫోను పెట్టేయడం జరిగింది. ఇదే పెద్దమనిషి 15 రోజుల తరువాత నాకు తిరిగి ఫోన్ చేసి వాస్తురీత్యా బస్సు నిర్మాణం జరిగింది, నీకన్నా ఎందరో వాస్తు సిద్ధాంతులు కర్ణాటకలో ఉన్నారని తెలిపినాడు.

అందుకు ప్రతిగా ఆ బస్సుకు వాస్తు ప్లాను ఇచ్చిన వాస్తు శాస్త్రజ్ఞుడిని పరిచయంచేస్తే దండేసి దండం పెట్టుకుంటానని నేను సవినయంగా విన్నవించు కోవడం జరిగింది. ఒంటికాలి కొంగ మూర్ఖుడంటే ఏదో పూర్వకాలంలోనే ఉన్నారని అనుకొనింటిని. ఈ కాలంలో కూడా ఒంటికాలి కొంగ మూర్ఖులు సంచరించడం, అప్పుడప్పుడు ఇలా వాస్తు శాస్త్రజ్ఞులను నిద్దర్లు లేకుండా మెదడులు కొరుక్కుతినడం, పిచ్చాసుపత్రుల అడ్రసులు దగ్గర పెట్టుకొనేట్లు చేయడం వీరి గొప్పతనం. అయితే ఓ బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటువంటి అమాయకులను మోసగించి ధనాన్ని సంపాదించుకొనే వాస్తుశాస్త్రజ్ఞులు ఉన్నారంటే నమ్మబుద్ధి కావడం లేదు. కాబట్టి చదువరులు నిజాయితీ విజ్ఞత పద్ధతులకు కట్టుబడిన మంచి పేరు, గొప్ప అనుభవం గడించిన వాస్తు శాస్త్రవేత్త చేత మాత్రమే మీ గృహాన్ని పరిశీలింప చేయించుకోండి. మూర్ఖ శిఖామణులచే అవార్డులు స్వంతం చేసుకున్న కేరాఫ్ పిచ్చాసుపత్రి శాస్త్రవేత్తలతో మీ ఆస్తులను చూపించుకోవద్దు. ఇది నా విన్నపం మాత్రమే.

**4.ఆకాశము :-** ఒక పెద్ద టేపు ఇస్తాను. ఒకసారి ఆకాశాన్ని దయచేసి కొలిచి ఇస్తారా ! కావాలంటే ఓ మూడు సంవత్సరాల సమయం తీసుకోండి. ఇంకా కావాలంటే మీ ఇష్టం వచ్చినన్ని సంవత్సరాలు తీసుకోండి. కొలవడానికి వీలవుతుందా ! అసాధ్యం. ఈ సృష్టికి మొత్తం ఆకాశమే సాక్షీభూతము. ఆకాశము క్రిందనే సమస్తమూ ఉన్నాయి. నవగ్రహాలు, ఇతర పాలపుంతలు, అనేక లక్షల కోట్ల నక్షత్రాలు దాగి ఉన్నాయి. ఆకాశము దైవరూపమే. మహాశక్తికి ప్రత్యక్ష సాక్ష్యము. పంచ భూతాలలో ఓ ప్రాముఖ్యత కలిగిన భాగమే ఆకాశము. వాస్తులో ఆకాశ ప్రాముఖ్యత. ఒక్క మాటలో చెప్పాలంటే భూమి లేనిదే వాస్తు లేదు. ఈ భూమి ఉండేదే ఆకాశం క్రింద.

**5.అగ్ని గురించి కొంచెం తెలుసుకుందాం :-** సూర్యుడు, నిప్పు, తేజము, వెలుగు అని అగ్ని గురించి వివిధ విధాలుగా విశదీకరించుకోవచ్చు. సూర్యుడు లేనిదే మనం లేము. ఋతువులు ఉండవు, వర్షాలు ఉండవు. వేడి ఉండదు. అతి శీతలమై ప్రాణి అనేది ఉండదు. అన్నిటికన్నా ముఖ్యం వెలుగు అసలుకే ఉండదు. వెలుగు లేనిది, నిప్పు లేనిది ఏం బ్రతుకు ? మన కంటికి కనిపించే దైవంలో ఓ భాగం ఈ అగ్ని. హిందూసంప్రదాయం ప్రకారం పెళ్ళైనవారిచే తప్పనిసరిగా అగ్నిచుట్టూ ప్రదక్షిణం చేయిస్తారు. పంచభూతాలలో ఓ ప్రముఖమైనస్థానాన్ని ఈ అగ్ని ఆక్రమించుకొని ఉంది. అగ్నివల్ల మంచి జరుగు తుంది, చెడూ జరుగుతుంది. మనం వాడుకునే విధానం బట్టి ఈ మార్పులు ఉంటాయి.చలికాలంలో చల్లగా ఉంటుందని నిప్పురాజేసుకుని వేడిని పొందుతాము. ఇంకాస్త వేడి కావాలంటే నిప్పును ఇంకొంచెం ఎక్కువగా వెలిగించుకుంటాము. అంతేగాని మెదడు తినే పిచ్చోళ్ళలా నిప్పు మీద కూర్చోముకదా! వాస్తులో అగ్నికి ప్రాముఖ్యత. గృహములో అగ్నికి ఆగ్నేయ భాగాన్ని కేటాయించడం జరిగినది. ఆగ్నేయ భాగంలో అగ్ని ఉన్నప్పుడు ఆ ఇంట ఆరోగ్యం బాగుండి తిన్నది చక్కగా అరిగి మనసు కులాసాగా ఉంటుంది. ఇదే ఆగ్నేయ భాగం చెడితే ఇంట స్త్రీలపైన, సంతానంలోని ఓ సంఖ్యపైన ప్రభావాన్ని చూపిస్తుంది. హోం మినిష్టర్ బాగోలేకపోతే మన బ్రతుకు గోవిందా! మన హోం మినిష్టర్, మన ఇంటి స్త్రీలే కదా! ఎక్కడ చెడినా ఇంట చెడకూడదు. బయట ఎన్ని వ్యవహారాలున్నా ఇంట మాత్రం మనఃప్రశాంతత ఉండవలసినదే. మనశ్శాంతి లేనివారు ఏం సాధించ గలరు? కోటీశ్వరులైనా బికారులకిందే లెక్క. చిన్నపని విషయంలో కూడా మనశ్శాంతి లేనివారు చాలా పొరపాట్లు చేస్తారు. అదే మనశ్శాంతి వున్నవారు పెద్దపనులనైనా అవలీలగా చేసుకోగలరు. ఈ విషయాలు మీ అనుభవంలో కూడా గమనించేవుంటారు. ఇక ఇంతకుమించి ఎక్కువగా పంచభూతాల గురించి తెలుసుకోవాలను కోవడం విషయరీత్యా అవసరంలేదని నా భావన. మీరు ఈ పంచభూతాల గురించి చదివారుగా! దైవ శక్తులలోని ఒక భాగాన్ని మీరు తెలుసుకున్నట్లే. మీకు శుభమగుగాక.

## వాస్తు శాస్త్ర పురాణం, వాస్తు పురుషుడు.

పూర్వ కాలంలో అంధకాసురడనే రాక్షసుడు ముల్లోకాల వాసులను ముప్పు తిప్పలు పెట్టుచుండెను. అప్పుడు లోక సంరక్షణార్థం పరమేశ్వరుడు ఆ రాక్షసునితో యుద్ధం చేశాడు. ఆ సమయంలో శివుని లలాటం నుండి రాలిన ఒక చెమట బిందువు భూమిపై పడి దాని నుండి భయంకరమైన కరాళవదనంతో ఒక గొప్ప భూతం ఉద్భవించి క్రమ క్రమంగా భూమి, ఆకాశాలను ఆవరించసాగింది. ఆ మహాభూతాన్ని చూసిన ఇంద్రాది దేవతలు భయభ్రాంతులయ్యారు. బ్రహ్మదేవుని శరణువేడారు. సర్వలోక పితామహుడు అయిన బ్రహ్మ, దేవతలను ఊరడించి 'ఆ భూతమును అధోముఖంగా భూమి యందు పడవేసే విధానం చెప్పాడు. బ్రహ్మదేవుని ఆనతి ప్రకారం దేవతలందరూ ఏకమై ఆ భూతమును పట్టి అధోముఖంగా క్రిందకు పడవేశారు.

ఆ భూతం భూమిపై ఈశాన్య కోణమున శిరస్సు, నైఋతి కోణమున పాదములు, వాయువ్య, ఆగ్నేయ కోణాలందు బాహువులు వుండునట్లు అధోముఖంగా భూమిపై పడింది. అది తిరిగి లేవకుండా దేవతలు దానిపై ఈ విధంగా కూర్చున్నారు.

| | | |
|---|---|---|
| శిరస్సున | – | శిఖి (ఈశ) |
| దక్షిణ నేత్రమున | – | పర్జన్య |
| వామనేత్రమున | – | దితి |
| దక్షిణ శోత్రమున | – | జయంత |
| వామ శోత్రమున | – | జయంత |
| ఉరస్సున (వక్షమున) | – | ఇంద్ర, అపవత్స, అప, సర్ప |
| దక్షిణ స్తనము | – | అర్యమా |
| వామ స్తనమున | – | పృథ్వీధర |
| దక్షిణ భుజమున | – | ఆదిత్య |
| వామ భుజమున | – | సోమ |
| దక్షిణ బాహువున | – | సత్య, భృశ, ఆకాశ, అగ్ని, పూషా |
| వామ బాహువున | – | పాప యక్ష, రోగ, నాగ, ముఖ్య, భల్లాట |
| దక్షిణ పార్శ్వకామున | – | వితధి, గృహక్షత |
| వామ పార్శ్వకామున | – | అసుర, శేష |
| ఉదరమున | – | వివస్వాన్, మిత్ర |
| దక్షిణ ఊరువున | – | యమ |
| వామ ఊరువున | – | వరుణ |
| గుహ్యమున | – | ఇంద్ర జయ |
| దక్షిణ జంఘమున | – | గంధర్వ |

| | | |
|---|---|---|
| వామ జంఘమున | - | పుష్పదంత |
| దక్షిణ జానువున | - | భృంగరాజ |
| వామ జానువున | - | సుగ్రీవ |
| దక్షిణ స్ఫిచి | - | మృగబు |
| వామ స్ఫిచి | - | దౌవారిక |
| పాదముల యందు | - | పితృగణము |

ఇంతమంది దేవతల తేజస్సముదాయంతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న ఆ భూతాకార అద్భుతాన్ని తిలకించిన బ్రహ్మదేవుడు దాన్నే 'వాస్తు పురుషుడు' గా సృష్టిగావించాడు.

భాద్రపద బహుళ తదియ, మంగళవారం, కృత్తికా నక్షత్రము, వ్యతీపాత యోగము, భద్రనా కరణము గుళకతో కూడిన కాలంలో ఆ వాస్తు పురుషుడు జన్మించాడు. ఏ అపకారం చేయని నాపై అధిష్ఠించి ఈ దేవతలు పీడించుచున్నారు. వీరి నుండి నన్ను కాపాడమని వాస్తు పురుషుడు బ్రహ్మదేవుణ్ణి వేడుకున్నాడు.

అప్పుడు బ్రహ్మదేవుడు సంతోషించి "వాస్తుపురుషా ! గృహములు నిర్మించునప్పుడు, త్రివిధమయిన గృహ ప్రవేశ సమయములందు, గ్రామ, నగర, పట్టణ, దుర్గ, దేవాలయ, జలాశయ, ఉద్యానవన నిర్మాణ సమయములందు ముందుగా నిన్నే పూజిస్తారు. అలా పూజించని వారికి దరిద్రముతో పాటు అడుగడుగునా విఘ్నములు చివరకు మృత్యువు కూడా సంభవించు" నని వాస్తు పురుషునికి వరమిచ్చాడు.

అంతేగాక వాస్తు పురుషుని పై అష్టదిక్కులలో వున్న దేవతలు తృప్తి పొందు విధంగా ఆయా స్థలాలలో నివసించే దేవతలు వారి వారి విధులు నిర్వహించుట వలన గృహస్థులకు సర్వ సుఖములు, సత్ఫలితులు కలుగునట్లు ఆశీర్వదించాడు.

బ్రహ్మదేవుని ఆశీస్సుల ప్రకారము : ఈశాన్యమున - ఈశ్వరుడు (ఈశ), ఆగ్నేయమున - అగ్ని, నైఋతిన - నిరృతి, వాయువ్యమున - వాయువు, తూర్పున - ఆదిత్యుడు, దక్షిణమున - యముడు, పశ్చిమమున - వరుణుడు, ఉత్తరమున - కుబేరుడు (సోమ). అష్ట దిక్కులలో అధిష్ఠించిన ఈ దేవతలు తృప్తి చెందే విధంగా నిర్మణక్రమం ఉంటే ఆ గృహంలో నివసించే వాళ్ళు సర్వసుఖ సంపదలను పొందుతారు. ఇదీ వాస్తు - పురాణం.

ఈశాన్యములో పూజలు, పవిత్ర కార్యములు, ఆగ్నేయమున అగ్నిదేవునికి సంబంధించిన వంటావార్పు, నైఋతిన ఆయుధ సామగ్రి, వాయువ్యమున స్వతంత్ర్యా భిలాష చిహ్నములు, తూర్పున ఆదిత్యునికి ప్రీతికరమైన పనులు, యమస్థానమైన దక్షిణము శిరస్సు ఉంచి నిద్రించుట, కుబేర స్థానమైన ఉత్తరాన్ని దర్శిస్తూ మేలుకొనుట, వరుణ స్థానమైన పశ్చిమాన పాడిపశువులను పెంచుట మొదలైన విధులు ఆయా దిక్కుల్లో ఉన్న దేవతలకు తృప్తిని కలిగిస్తాయి. ఈ సారాంశాన్ని 'వాస్తుశాస్త్రం' నియమాలు మనకు వెళ్ళడిస్తాయి.

గృహనిర్మాణాలు చాలా రకాలు. వీటిలో మనుష్యోపయుక్తములు, పశువులకు సంబంధించిన నిర్మాణాలు, పక్షులకు సంబంధించిన నిర్మాణాలు, దేవతలకు సంబంధించిన నిర్మాణాలు ఇలాగ అనేక విధాలుగా ఉన్నాయి. వాస్తు శాస్త్ర కర్తలు నిర్మాణాలను ముఖ్యంగా 4 భాగాలుగా విభజించారు. 1) సాధారణ మనుష్య నివాసములు 2) ప్రభు నిర్మాణములు 3) దేవతా నిర్మాణములు 4) సర్వ సాధారణ ప్రజోపయోగ నిర్మాణాలు. సామాన్యంగా ప్రతి గృహస్థులకు అవసరమైన సదుపాయములను గురించి మార్పులతో నిర్మాణాలు చెప్పబడియున్నవి.

## పరిసరాల వాస్తు

వాస్తులో పరిసరాల వాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఒక్కోసారి గృహము వాస్తురీత్యా నిర్మించుకున్నను, పరిసరాల వాస్తు సరైనదిగా లేనట్లయితే ఆ గృహమునందలి నివసించువారు ఉత్తమ ఫలితాలు పొందడం కష్టము. ఈ పరిసరాలవాస్తు ఎంతో అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి మాత్రం చక్కగా తెలుపగలడు. నా అనుభవములో పరిసరాల వాస్తు సరిగా లేకుండా గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించుకున్న గృహముల యందలి యజమానులు దెబ్బతినడం గమనించడమైనది.

పరిసరాల వాస్తు అంటే ఏమిటి ? మన ఇంటి ప్రహారీ తరువాత బయట స్థలముపై ఉన్న శుభ, అశుభ వాస్తు ప్రభావములను పరిసరాల వాస్తు అంటారు. ఒక్క మాటగా చెప్పాలంటే ప్రతి స్థలముపై వాస్తు ప్రభావము ఉంటుంది. దానిని ఆనుకున్న గృహాలపై ఆ ప్రభావము తప్పనిసరిగా ఉంటుంది. ఒకవేళ పరిసరాల వాస్తు అశుభకరంగా ఉన్నప్పుడు మన గృహముయందలి వాస్తు సరిగా లేకపోయినట్లయితే పది సంవత్సరాలలో ఏర్పడే నష్టము ఒక్క సంవత్సరములోనే ఏర్పడుతుంది. అదే పరిసరాల వాస్తు సరిగా లేకుండా మన గృహము మాత్రము వాస్తురీత్యా నిర్మించు కున్నట్లయితే జరుగబోయే నష్టాన్ని ఎంతో ఎక్కువ కాలంపాటు ఆపేశక్తి ఉంటుంది. ఒకవేళ మన గృహమునకు మంచి వాస్తు పట్టు ఉన్నట్లయితే పరిసరాల వాస్తు సరిగా లేకపోయినా నష్టాలను ఆపుతూ లాభాల దిశగా మన గృహము ముందుకు సాగే అవకాశం చాలా ఎక్కువ. ఈ విషయంగా ఇంకా విపులంగా సంపూర్ణంగా సంభాషించుకుందాము. పరిసరాల వాస్తు గురించి తెలుసుకొనే ముందుగా పంచభూతాల గురించి తెలుసుకోవలసి ఉంటుంది. ఈ పంచ భూతాల సమపాళ్ళ సాన్నిహిత్య రూపమే వాస్తు మరియు పరిసర వాస్తు. అంతటి గొప్ప ప్రాధాన్యతను పంచభూతాలు వాస్తు విషయంలో ఆక్రమించాయి. పంచభూతాల సమపాళ్ళ నిర్మాణం లేనిదే వాస్తు, పరిసరవాస్తు లేదు. అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ఒక గృహమును మరియు గృహ పరిసరాలను గమనించగానే ఆ ఇంటివారి జాతకాన్ని చెప్పే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. భవిష్యత్తులో ఆ ఇంటి వారికి జరుగబోయే పరిణామాలను కూడా చెప్పగలిగే పరిజ్ఞానాన్ని కలిగిఉంటాడు. పరిసర వాస్తు సరిగా ఉండి గృహ వాస్తు కూడా సరిగా ఉంటే వారికి పట్టిందల్లా



బంగారమే. గృహస్తులు ఈ విషయంగా ఒకసారి బాగా ఆలోచించుకుని మంచి పరిజ్ఞానము కలిగిన వాస్తు సిద్ధాంతిద్వారా మీ గృహమును పరిశీలింప జేయించుకుంటే అన్ని విధాలా గృహస్తులు సంతోషంగానూ, మంచి అభివృద్ధిని, ఆనందాన్ని పొందగలరు. వీరి పిల్లలు మంచి అభివృద్ధిలోకి రాగలరు. అందుకే మంచి పరిజ్ఞానము గల వాస్తు సిద్ధాంతి ముందుగా గృహమునకు వచ్చినప్పుడు తన పరిశీలనలలో ముఖ్య భాగంగా పరిసర వాస్తును గమనించడం జరుగుతుంది. చాలామంది వాస్తు శాస్త్రజ్ఞులు గృహ పరిసర వాస్తును గమనించకనే ఇంటి వాస్తును చెప్పడం జరుగుతున్నది. ఇది పూర్తిగా తప్పు. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడకూడదని పెద్దల ఉవాచ. రాత్రిళ్ళు పరిసరాలు వెలుగులేని కారణంగా సరిగా కనిపించవు. కావున ఎన్నో పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని కట్టడి చేశారు. ఈ మాట చెప్పితే వినరని, ఓ నమ్మకము మరియు మూఢనమ్మకము కింద రాత్రిళ్ళు వాస్తు చూడరాదనే నిబంధనను ఏర్పరచారు. అందుకే పెద్దల మాట చద్దన్నం మూట అంటారు.

పరిసరవాస్తు గురించి నాకు జరిగిన ఒక అనుభవాన్ని చెప్తాను. మధ్యప్రదేశ్ రాజధాని అయిన భోపాల్ నందు ఒక గృహాన్ని పరిశీలించడం జరిగింది. పెద్దగా వాస్తు బలం ఆ ఇంటికి లేదు. అయితే బృహత్తరంగా ఆ ఇంటి వారు అభివృద్ధి చెందడం జరుగుతున్నది. రాత్రిళ్ళు చూడడం వద్దన్ననూ ఆ ఇంటి బావమరిది నన్ను బలవంతంగా చూడాలని పిలుచుకు వెళ్ళినందువల్ల తప్పనిసరై చూడడం జరిగింది. ఇల్లు పశ్చిమ సింహద్వారం, ఉధృతంగా వారి అభివృద్ధిని చూశాను. ఇంటిని గమనించడం జరిగింది. పరిసరవాస్తు రాత్రిళ్ళు కారణంగా గమనించడానికి వీలులేక పోయింది. ఇక రాత్రంతా సరిగా నిద్రలేదు. ఏ కారణం చేత ఆ ఇంటికి అంత ధనం వస్తోంది. పిల్లలు అంత అభివృద్ధి సాధిస్తున్నారు. కలత నిద్రతో రాత్రి గడిపేశాను. తెల్లవారు ఝామునే ఐదింటికే నిద్ర లేచి నా క్లయింట్ అయిన బావమరిది ఇంటికెళ్ళి, నిద్రలేపి మీ బావ గారింటికి వెళదామని తెలిపినాను. అతను నోరెళ్ళబెట్టుకొని ఆశ్చర్యంగా చూడసాగాడు. ఇంత తెల్లవారు ఝామునే అంత అవసరంగా చూడవలసిన అవసరం ఎందుకు అని అడగడం జరిగింది. గృహాన్ని ఇంకొకసారి గమనించాలని తెలిపినాను. పరిసరవాస్తు గురించి అతని వద్ద ప్రస్తావించలేదు. కారణం చాలామందికి పరిసర వాస్తు తెలియక పోవడమే. కాఫీ కార్యక్రమం అయ్యాక ఆదరా బాదరా వారి బావగారింటికి వెళ్ళడం జరిగింది. వెళ్ళడం వెళ్ళడం కారణాన్ని వెతకసాగాను. తప్పనిసరిగా ఈ ఇంటికి ఈశాన్యం శుభకరంగా ఉండాలి. వెంటనే ఇంటి వెనుక భాగానికి వెళ్ళి గమనించాను మరియు మేడపైకి వెళ్ళాను. ఇంకేముంది ఆశ్చర్యకరంగా ఆ ఇంటికి ఈశాన్య వీధిపోటు ఉన్నది. అంతటితో రాత్రంతా బడిన బాధ, బడలిక, వేదనతీరి ఆనందం ఆక్రమించింది. అందుకే రాత్రిళ్ళు వాస్తు చూడరాదని ఋషులు శాస్త్రములలో వక్కాణించారు. ప్రక్క పేజీలోని ఇంటి ప్లానును గమనించండి.

ఈ గృహానికి నేను సూచించిన మరి కొన్ని మార్పులు :

మీ ఆస్థులను నాతో పరిశీలింపచేయించుకోదలిస్తే నన్ను ఇ-మెయిల్ ద్వారా కానీ లేదా సెల్‌ఫోన్ ద్వారా కానీ సంప్రదించగలరు. ముఖ్యంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ సంతతికి ఇదొక ఊహించని అవకాశం. ఇక సద్వినియోగం చేసుకోవడం మీ చేతుల్లో ఉంది. వాస్తు, జ్యోతిషము కొరకు సంప్రదించగలరు.

*e-mail : subhavaastu@rediffmail.com,* ***Web Site : www.subhavaastu.com***

**రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778**




పై ఉదహరించిన ఉదాహరణ సూచన ప్రాయంగా మీరు తెలుసుకోవడానికి మాత్రమే. పై భాగంలో కనిపించే ఈశాన్య వీధి పరిసర వాస్తు కిందకు వస్తుంది. వీధిపోటు కిందకు కూడా వస్తుంది.

## వాస్తుపై విమర్శలు

సాధారణంగా విద్యావంతులు ఏ విషయాన్ని ఒక పట్టాన నమ్మరు. వీరికి ప్రతి ఒక విషయమూ శాస్త్రీయంగా ఉండాలి. వీరికి ఏ శాస్త్రముపై నైనా శాస్త్రీయత కనిపించకపోతే దానిని నమ్మకపోగా, విమర్శకూడా చేస్తారు. ఇందులో ఎవరిలోపమూ లేదు. ఇది మంచి పద్ధతి కూడాను. వీరు విమర్శ చేయడం వాస్తు శాస్త్రాన్ని శాస్త్రీయము అనే విషయాన్ని వాస్తుశాస్త్ర శాస్త్రజ్ఞులు నిరూపించడం కూడా జరిగింది. అందుకే ఈనాడు విద్యావంతులు ముఖ్యంగా ఎందరో డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు ఇంకా పెద్ద క్యాడర్‌లో ఉండే ప్రభుత్వ అధికారులు తమ ఇళ్ళను నిర్మించుకొనే సమయంలో వాస్తు శాస్త్రాన్ని గమనించి పరిపక్వత పొందిన వాస్తు శాస్త్రవేత్త చేత తమ ఇంటిప్లానులను పరిశీలింపచేయించుకొని నిర్మాణము కొనసాగిస్తున్నారు. ఇది ఎంతో ఆనందించదగ్గ విషయము. ఈ విషయము మీతో సంభాషించుచుండగా నాకు ఒక ఉదాహరణ గుర్తుకొచ్చింది.

1. కేరళయందలి కొట్టాయంలో ఒకరు వాస్తు చూడాలని పిలిచినప్పుడు అక్కడికి వెళ్ళడం జరిగింది. లాడ్జ్ వాకిలి వేస్తుండగా, నాకు వేలు తగిలి రక్తం గడ్డకట్టింది. నొప్పి ఎక్కువ ఉండడంతో నన్ను పిలుచుకు వెళ్ళిన పార్టీవారు నేను వద్దన్నా వినకుండా బలవంతంగా ఒక పెద్ద డాక్టరు వద్దకు పిలుచుకువెళ్ళారు. డాక్టరు నా వేలిని పరీక్షచేసి మందు వేసి కట్టుకడుతూ మీరు ఏంచేస్తారు అని అడిగాడు. నేను వాస్తు సిద్ధాంతిని అని చెప్పాను. అతను వెంటనే వాస్తు అంతా ఫార్సు అని చెప్పాడు. వాస్తు, గీస్తు అనేదంతా ఏమీ లేదు. ఇది అమాయకులను మోసం చేయడం తప్ప ఇంకేంలేదని చెప్పాడు. న్యాయవాది వృత్తి చేస్తున్న మీరే ఇటువంటి పని చేయడం ఏమన్నా బాగుందా! ఇకపై మీ పద్ధతులు మార్చుకోండి లేదా అవమానాల పాలవుతారు అని నాకు సలహా ఇచ్చాడు. ఆయనతో కాసేపు వాదించాను. వాస్తు శాస్త్ర శాస్త్రీయతాన్ని ఆయన ముందరపెట్టి వాదనకు దిగాను. నేను మాట్లాడే ఇంగ్లీషుకు ముగ్ధుడైయ్యాడే గానీ నా వాస్తు శాస్త్రీయతను మాత్రం ఒప్పుకోలేదు. సరే ఇంక చేసేదేముంది. చిట్ట చివరగా ఒక నిర్ణయానికి వచ్చి మీ ఇంటికి వెళాదాము, మీ కుటుంబ సభ్యుల ఫ్యూచర్ ఏమి అని నేను చెప్పగలను అని చెప్పాను. రెండు సంవత్సరాల క్రితం ఒక పెద్ద

భవంతిని నిర్మించుకున్నాడు. క్రింద నర్సింగ్‌హోం, పైన ఇల్లు. ఆఖరికి నర్సింగ్ హోం, ఇల్లు చూపించ లేదు. నాకెటువంటి వీక్‌నెస్ లేవు. నేను యం.డి.డాక్టర్‌ను, ఈ వాస్తు గీస్తు అంతా మోసం. అందుకే నేను మీకు చూపించను అన్నాడు. సరే చేసేదేముంది, అరగంట డాక్టర్‌తో బిగ్గరగా వాదించాను మీ మాటను వెనక్కి తీసుకొమ్మని. తరువాత లాడ్జ్ రూంకి వెళ్లిపోయాను.

ఇంకా కొట్టాయంలో నాకు రెండు రోజుల పని ఉంది. మరుసటి రోజు ఉదయం ఒకసారి చెక్‌అప్‌కు రమ్మని చెప్పినందువల్ల నేను ఉదయం 10గం॥లకు హాస్పిటల్‌కు వెళ్ళాను. నన్ను చూడగనే "హై సిద్ధాంతి హౌ ఆర్ యు, మై వైఫ్ ఈజ్ ఇంటరెస్టెడ్ టు షో అవర్ నర్సింగ్‌హోం అండ్ హౌస్ టుయు. టుడే మార్నింగ్ వుయ్ బోత్ డిస్‌కస్డ్ అబవుట్ వాస్తు అండ్ షి సజెస్ట్ మి టు వెరిఫై అవర్ హౌస్ విత్ యు" (సిద్ధాంతిగారు బాగున్నారా, మా ఆవిడ శ్రద్ధ చూపించడం వల్ల మీకు ఇల్లు, నర్సింగ్‌హోం చూపించాలని అనుకున్నాను. ఈ దినం ఉదయం మేమిద్దరం వాస్తు గురించి మాట్లాడుకున్నాం, ఇంటిని, నర్సింగ్‌హోంని చూపించమని నాకు తెలిపినందువల్ల మీకు చూపించాలని నిర్ణయించుకున్నాను) అని చెప్పాడు.

డాక్టర్ నర్స్‌ని పిలిచి వచ్చిన పేషంట్లను కాసేపు కూర్చోమని, ఒక అరగంట మమ్మల్ని డిస్‌టర్బ్ చేయవద్దని నర్సుకు చెప్పి నన్ను మేడపైకి పిలుచుకెళ్ళాడు. ముందుగా తన భార్యకు నన్ను పరిచయం చేశాడు. ఆమె సాదరంగా ఇంటిలోనికి ఆహ్వానించింది. ముందుగా క్షమాపణలు కోరింది. ఎందుకు అని నేను అడిగాను. నిన్నటి దినం డాక్టరుగారికి మీకు వాస్తు విషయంగా వాదన వచ్చిందట కదా! మీరు నొచ్చుకొని లాడ్జ్‌కి వెళ్ళారని డాక్టర్‌గారు నాకు తెలిపినందువల్ల మీకు సారీ చెపుతున్నాను అంది. ముందుగా స్నాక్స్, కాఫీ తీసుకున్న తరువాత మాత్రమే లోనికి వెళదామని కండీషన్ పెట్టి అవి ముగించిన తరువాత ఇంటి పరిశీలనకు లోనికి వెళ్ళడం జరిగింది. ఇంటిని మొత్తం గమనించడం జరిగినది. వారికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి అని తెలిపినారు. సరే, అబ్బాయి విషయం జాగ్రత్త అని చెప్పాను. ప్రమాదకరమైన స్థలాలకు అబ్బాయిని పంపవద్దని తెలపడం జరిగింది. ఉదాహరణకు ఈతకు, కారు డ్రైవింగ్ నేర్చుకోవడానికి, పెద్ద మేడలు ఎక్కకుండా తదితర పనులు చేయకుండా చూసుకోమని తెలపడం జరిగినది. ఓ పక్క డాక్టర్ గారు పగలబడి నవ్వారు నా మాటలు విని. అయితే డాక్టర్ గారి భార్య మాత్రం ఆలోచనలోపడి దీనికి పరిష్కారం గురించి అడిగినారు. నేను పరిష్కారం చెప్పబోయేంతలోపే డాక్టర్ గారు మధ్యలో అడ్డు తగిలి ఇటువంటి భయాలు పెట్టడమేనా మీ పని! అందుకే ఇటువంటివి నాకు అసహ్యకరమని డాక్టర్ నాపై కాస్త ఏవగింపుతోనే మాట్లాడాడు. డాక్టర్ గారి భార్య ఎంతగా కూర్చోమని చెపుతున్నా నేను క్రిందకు రావడం జరిగింది. నాపని చూసు కోవడానికి నేను బయటకి వెళ్ళేలోపే డాక్టర్ గారి భార్య కిందికి వచ్చి, బలవంతంగా మరీ నన్ను మేడపైకి తీసుకువెళ్ళింది. డాక్టర్ ఎప్పుడూ ఇలాగే అన్ని విషయాలలోనూ ఉంటారు. మీరేమీఅనుకోకుండా మాకు పరిష్కారం చూపించి వెళ్ళండని కోరింది. వెంటనే లోపలినుండి డాక్టర్ "గెట్ హిమ్ అవుట్" అని కేక వేశారు. అంత మాట అనిపించుకున్న తరువాత ఒక క్షణం కూడా అక్కడ ఉంటానా ! వెంటనే లేచాను. డాక్టర్ గారి భార్య నా ఫీజు కింద అడగకపోయిననూ రెండువేలు ఇవ్వడానికి వచ్చింది.

అ డబ్బును తిరస్కరించి మర్యాదగా ఆమెతో, ఇంత అవమానం జరిగిన తరువాత కూడా ఇక్కడ ఒక క్షణం కూడా ఉండను, మీరు వద్దు మీ డబ్బు వద్దు అని కాస్త కోపంగా వెళ్ళిపోయాను. ఇది జరిగిన ఆరు నెలల తరువాత డాక్టర్ ఫోన్ చేసి, ముందుగా క్షమాపణ కోరుకొని ఒక్కసారి కేరళకు రండి, మీరు ఎందులో వచ్చినా ఖర్చు భరించుకుంటాను అని వేడుకున్నాడు. ఏం జరిగింది అన్న తరువాత ఒక నిముషం వెక్కి వెక్కి

ఏడవడం జరిగింది. అంత పెద్ద డాక్టరు ఏడుపు విన్న తరువాత చలించి పోయాను. కాస్త సాంత్వన మాటలు మాట్లాడాను. కొద్దిగా కోలుకున్న తరువాత తన కుమారుడు ఇతర స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళి చనిపోయాడని, ఇది జరిగి 10 రోజులవుతోందని పూర్తిగా కుటుంబమంతా దుఃఖపూరితంగా ఉన్నామని, మీ మాట పెడచెవిన పెట్టినందుకు, మిమ్మల్ని అవమానించినందుకు నాకు తగిన శాస్తి జరిగిందని బొంగురు పోయిన కంఠంతో, గద్గద స్వరంతో చెప్పాడు. సరే కాసేపు మాట్లాడిన తరువాత వీలు చూసుకొని ఈసారి వస్తానని తెలిపినాను. అదంతా ఏమీ లేదు, వెంటనే, తక్షణమే, ఇప్పుడే, ఉన్నపళంగా బయలుదేరి రమ్మని తన భార్య పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందని, నా విషయంలో విపరీతమైన కోపంతో ఉంది, ఎవరెంత చెప్పినా వినడంలేదు, నిన్న రాత్రి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది, ఇక అయ్యింది అయ్యిందని మిమ్మల్ని పిలిపిస్తానని తెలిపిన తరువాత కొద్దిగా నా విషయంలో నెమ్మదించింది. మీరు ఇక్కడున్నట్లుగా రావాలని కోరడం, నేను వెంటనే వెళ్లడం జరిగింది.




పై ప్లాను గమనించారు గదా ! ఆ ఇంటికి ఈశాన్యం కోల్పోయింది. దక్షిణ నైఋతి తలుపు. తూర్పు భాగంలో ఖాళీ లేదు. పశ్చిమ, దక్షిణ భాగం కాంపౌండు. అబ్బాయి విషయం చెప్పడంతోనే నన్ను లేగ్గొట్టి బయటకు పంపాడు. ఇంకా ఈ ఇంటికి జరగాల్సిన దోషాలు, తతంగాలు చాలా ఉన్నాయి. అవన్నీ చెప్పనీయకనే నన్ను బయటకు పంపారపుడు. ఈ ఇంటికి సూచించన మార్పులు:




ఒకసారి పై ప్లానును గమనించండి. కోల్పోయిన ఈశాన్య భాగాన్ని పక్కింటి వారితో మాట్లాడి కొనడం జరిగింది. విపరీతంగా ఉన్న పశ్చిమ, దక్షిణ ఖాళీ ప్రదేశాలను షాపులు కట్టి మరియు షాపుల పైన క్లాంపెక్సులు కట్టి తగ్గించడం జరిగింది. ఇక ఇంటికి షాపులకు మధ్యలో బలమైన వృక్షాలు నాటించడం జరిగింది. దక్షిణ నైఋతి ద్వారములు తీసివేయించి, ఆగ్నేయ దిక్కుగా మార్చడం జరిగింది. ఈశాన్య భాగంలో బోర్ వేయడం,

నీటి గుంత ఏర్పాటు చేయడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోను ఇల్లు మారనని డాక్టర్ చెప్పారు. అందువల్ల ఉన్నంతలోనే మార్పులు చూపాను.

రెండు ప్లానులలోను లోపల భాగాలు చూపించలేదు. కారణం ఎక్కువ రూములు, హాళ్ళు, ఆపరేషన్ థియేటర్లు ఉన్నందువల్ల అంతపెద్ద ప్లాను ఇక్కడ అవసరం లేదు కాబట్టి అవన్నీ చూపించలేదు.

2. నాస్తికులు చాలామంది వాస్తు నమ్మరు. నమ్మినా నమ్మకపోయినా వాస్తు పనిచేస్తుంది. ఇది మాయ, మంత్రం కాదు. ఇది ఒక శాస్త్రీయమే. విమర్శకులు విమర్శ చేస్తూనే ఉంటారు. అయితే వాస్తు వల్ల ఉపయోగం లేకపోతే ఇన్ని కోట్ల మంది వాస్తును ఎందుకు పాటిస్తున్నారు ? ఉదాహరణకు ఎన్నో ప్రైవేట్ వ్యాపార సంస్థలు మంచి లాభాలతో ముందుకు వెళుతున్నాయి. వీరందరూ వాస్తును పాటిస్తారు. అదే ప్రభుత్వ వాస్తు పాటించని సంస్థలు కుంటుబడి ఎంతగా డీలా పడిపోవడం మీరు గమనిస్తూనే ఉన్నారు గదా!

## "ఆయం" అంటే ఏమిటి ?

వాస్తు ఆచరణలో "ఆయం" అన్న పదం వినని వారుండరు. అయితే ఈ మధ్య కాలంలో "వాస్తు శాస్త్రం"లో "ఆయం" పద్ధతికి వ్యతిరేకమైన ప్రచారం జరగడం వలన ఆయం పద్ధతికి చాలా మంది స్వస్తి చెప్పారు. ఆయం ఆచరిస్తున్నారంటే వారు సంప్రదాయ వాస్తు శాస్త్రవేత్తలని, ఆచరించని వారు నవీన వాస్తు శాస్త్రవేత్తలని కొందరి భావం. "ఆయం" అసలు పనిచేయదని ఇది వట్టి కల్పితమని కొందరు, ఆయం ఇంటికి ప్రాణం అని మరికొందరు వాదిస్తూ ఉంటారు. ఏది ఆచరించాలో అర్థం కాక గృహస్థులు ఆలోచనలో పడతారు. అసలు 'ఆయంలో రహస్యము ఏమై ఉండవచ్చు', అన్నది మనం తెలుసుకోవాల్సి ఉంది.

ఆయం లెక్కించడంలో గృహం యొక్క పొడవు, వెడల్పులు ప్రధానమైనవి. గృహం ఆయం లెక్కించేటప్పుడు పొడవు, వెడల్పు కొలతలలో బయటి గోడల వెడల్పును కలపాలని, కలపకూడదని, బయటి గోడల వెడల్పులో సగం కొలత కలపాలని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

గృహం ఆయం లెక్కించేటప్పుడు కొలతలను "గజాల"లో తీసుకొంటారు. పొడవును వెడల్పుతో హెచ్చించగా వచ్చిన లబ్ధాన్ని (సంఖ్యను) 9 సంఖ్యచే హెచ్చించి, వచ్చిన లబ్ధాన్ని 8 సంఖ్యచే భాగించగా వచ్చిన శేషము 1 అయితే ధ్వజాయం, 2 అయితే ధూమాయం, 3 అయితే సింహాయం, 4 అయితే శునకాయం, 5 అయితే వృషభాయం, 6 అయితే ఖరాయం, 7 అయితే గజాయం, 8 అయితే కాకాయం అని అంటారు. ఇందులో ధ్వజ, సింహ, వృషభ, గజాయాలు శుభకరమని, మిగిలినవి అశుభకరమని తెలుపడం జరిగింది.

గృహానికి ఆయం లెక్కించాలంటే గృహం తప్పనిసరిగా దీర్ఘచతురస్రంగా లేదా చతురస్రంగా ఉండాలి. ఎందుకంటే ఆయం లెక్కించునప్పుడు గృహం యొక్క తూర్పు గోడ, పడమర గోడ సమ కొలత కలిగి ఉండాలి. అదే విధంగా ఉత్తరం, దక్షిణం గోడల కొలతలు సమంగా ఉండాలి. అంటే ఎదుటెదుటి భుజాల (దిక్కుల) కొలతలు సమంగా ఉండాలి. ఇది వాస్తులో ప్రధాన విషయమని వాస్తు శాస్త్రవేత్తలందరికి తెలిసినదే.

ప్రస్తుత గృహాలలో అందం కోసం, వసతి కోసం కొన్ని దిక్కులను, మూలలను తెంపు చేసి నిర్మించడం జరుగుతోంది. ఈ విధానం భవిష్యత్‌లో అమలు లోకి రాకూడదని ముందు జాగ్రత్తగా "ఆయం" అనే ఒక విధానాన్ని రూపొందించి అందుకుగాను కొన్ని మంచి చెడ్డల ఫలితాలను ఏర్పరచి "ఆయం" పద్ధతిని మన మహర్షులు ఆచరణలోకి తేవడం జరిగి ఉండవచ్చు.

ఈ మధ్యచాలామంది గృహానికి ఎక్కువగా ఈశాన్యం పెంచడానికి అలవాటు పడ్డారు. 'ఆయం' విధానంలో ఏ మూలా పెరుగకుండా, ఎదుటెదుటి దిక్కులు సమకొలతలు కలిగి ఉండి, నైఋతి మూల నుండి ఈశాన్యం

వరకు గల కొలత, ఆగ్నేయం నుండి వాయువ్యం వరకు ఉండు కొలత కచ్చితంగా సమంగా ఉండి తీరాలి. కొలతలు పై విధంగా సమంగా ఉన్నప్పుడే ఆయం ఆచరించినట్టు లెక్క. "ఆయం" కచ్చితంగా ఆచరించాలన్న శాస్త్రవేత్తలే ఆయం లెక్కగట్టి ఈశాన్యం పెంచమని చెబుతున్నారు. ఒక్క ఆయం ఆచరించినా ఒరిగేదీ ఏమీ లేదు. "ఆయం" ప్రకారం ఎదుటెదుటి భుజాలు, ఎదుటెదుటి మూలలు సమాన కొలతలు లేకుండా, వాస్తును ఆచరించిన లాభం లేదు. శాస్త్ర ప్రకారం గృహానికి ఒక నూలు మందం తూర్పు, ఉత్తరాలలో ఈశాన్యం పెంచిన చాలును.

కొలతలలో శాస్త్ర వ్యతిరేకత జరగకూడదన్న కచ్చితమైన నిర్ణయంతో "ఆయం" పద్ధతి ఆచరణలో ఉంచడం జరిగింది. దీన్ని కొందరు పని గట్టుకొని తమ విజ్ఞతను చాటుకొంటుంటే, మరికొందరు తమ వాదనకు తిరుగులేదని వాదిస్తారు.

పూర్వం మహర్షులు చెప్పిన విషయాలను బాగా ఆలోచించి, పరిశోధించి ప్రస్తుతం మనం ఎలా ఆచరించాలి అనేది నిర్ణయించి అనేది ఆచరణయోగ్యంగా మార్చాలే గాని, అతి తెలివితో విమర్శించడం, యధాతథంగా, ఆలోచన లేకుండా ఒప్పుకోడం అన్ని సందర్భాలలోను సరైన పద్ధతి కాదని గ్రహించండి.

## వాస్తు దోషాలు

వాస్తు దోషాలనేవి ఈ విధంగా ఉంటాయి. అప్పులు చేయడం, అప్పులు అధికం కావడం, అప్పులు తీర్చడం కోసమై కొత్త అప్పులు చేయడం, జీవిత పర్యంతము సంపాదన చేసినా తీరని అప్పులు, క్రుంగిపోవడాలు, ఆత్మహత్యలు, ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించడం, టెన్షన్లు, మానసిక క్షోభ, తీరని వ్యధ, గలాటాలు, కొట్లాటలు, కుటుంబంలో బేజారెత్తించే కలహాలు, భార్యాభర్తల జగడములు, పిల్లలకు విద్య సరిగా రాకపోవడం, పిల్లలు ఎదగకపోవడం, పిల్లలు పుట్టక పోవడం, మరణించడం లేదా అంగవైకల్య జననం, రోగాలు, వ్యాపారాలు సరిగా జరగక పోవడం, పెట్టుబడిపై కనీస వడ్డీ కూడా గిట్టకపోవడం, మానసిక వ్యాకులత, భాగస్థుల సమస్యలు, వ్యవహారాలు, భయంకరమైన రోగాలు, అనారోగ్యాలు, క్యాన్సరు, ఎయిడ్స్, పక్షవాతం, గుండె పోటు, రక్తహీనత, భయం భయంగా ఉండడం, అవమానాలు, బికారి కావడం, సన్యాసం పుచ్చుకోవడం, పిచ్చి పట్టడం, కాని పనుల కోసం పోరాడటం, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడం, తప్పుడు పనులు చేయడం, దొరికి పోవడం, వ్యభిచరించడం, ఇతర స్త్రీలపై విపరీతమైన కామ ప్రకోపాలు, ఇంటి ఇల్లాలిపై విసుగు – కోపం, అసహ్యం, కుటుంబ సభ్యుల మధ్యలో ఒకరిపై ఒకరు కీడు చేసుకోవాలని తలచడం, దాడులు చేసుకోవడం, చంపుకోవడాలు, హత్య కావింప బడటం, హత్యలు చేయడం.

దొంగతనాలు, అగ్ని ప్రమాదాలు, అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు, చర్మ వ్యాధులు, ఉద్యోగం లభించకపోవడం, విదేశాలకు వెళ్ళాలన్నా వెళ్ళలేక పోవడం, ఇతరత్రా.

**ఆడపిల్లల విషయంలో :** ఇతరులను ప్రేమించడం, లేచిపోవడం, పెళ్ళి అయిన తరువాత పూర్వ ప్రేమికునితో కులకడం, పుట్టింటికి చేరుకోవడం, పుట్టింటి వారికి బరువు కావడం, మెట్టినింట కష్టాలు ఎదుర్కొని, భర్త బలవంతంచే పుట్టినింటివారిని పీడించడం.

పై దోషాలను వాస్తురీత్యా సవరించుకోవచ్చు.

నమ్మండి నమ్మకపోండి, ఇలాంటివి ప్రపంచంలో జరుగుతాయా అనే సంఘటనలు కూడా నా అనుభవములో చూడటమైనది. అక్షర రూపంగా వాటిని వ్రాయలేను. అసహ్య కరమైన సంఘటనలను వ్రాయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో అక్షర రూపం చేయలేదు. అయితే వారింట వాస్తు దోషాలు సవరించిన తరువాత అటువంటివి

భవిష్యత్తులో జరుగకపోవడం నిజంగా వాస్తు గొప్పతనమే. భగవంతుడు మనకిచ్చిన ఈ వాస్తు సవరణల అవకాశానికి మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

రెండవది పరిశోధనలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సూచించిన వాస్తు శాస్త్రవేత్తలకు కూడా మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. ఈ పరిశోధనలు ఇంతటితో ఆగక బాగా ఎక్కువగా చేసి ప్రజలకు వాటి ఫలములను ఇంతకు ముందులాగే అందించాల్సిందిగా నా హృదయ పూర్వక ప్రార్థన.

ప్రజలకు ఓ ముఖ్య గమనిక ఏమంటే వాస్తు పనిచేస్తుందా లేదా అనే విషయం ప్రక్కన పెట్టి ఏ నిర్మాణమునైనా వాస్తురీత్యా నిర్మించుకోవాలని, తద్వారా అందరూ ఆనందంగా ఉండాలని నా హృదయపూర్వక అభిమతము.

## దిక్కులు ఎలా తెలుసుకోవాలి

వాస్తు శాస్త్రంలో అత్యంత ప్రాధాన్యత సంపాదించుకున్నవి దిక్కులు. దిక్కులు నాలుగు.

1. తూర్పు 2. పడమర 3. ఉత్తరం 4. దక్షిణము

తూర్పును ఎలా కనుక్కోవాలి. ఈ దిక్కులు కనుక్కోవడం చాలా సులభం. సూర్యునికి ఎదురుగా నిలబడండి. మీరు చూస్తున్నది తూర్పు. మీ వీపు భాగము పశ్చిమము లేదా పడమర. మీ ఎడమచేతి భాగము వైపు ఉన్న దిక్కు ఉత్తరం. మీ కుడిచేతి వైపు ఉన్న దిక్కు దక్షిణం. సాధారణంగా ఐదు, ఆరవ తరగతులలోనే పిల్లలకు గురువులు పాఠశాల యందు బోధిస్తారు. కాబట్టి ఈ దిక్కులు కనుక్కోవడం సాధారణంగా అందరికీ తెలిసే ఉంటుంది.






ప్రతి ఒక చిన్న విషయాన్ని వివరముగా చెప్పడానికి కారణమేమంటే వాస్తు గురించి ఏ మాత్రమూ పరిచయం లేనివారు కూడా ఈ పుస్తకం చదివిన తరువాత ఇతర గృహాలకు వాస్తు చూసేంత జ్ఞానమును కలిగి ఉంటారు. అందువలననే ప్రత్యేకించి వాస్తు తెలియని వారికి మరియు స్త్రీలకు కూడా ప్రతి ఒక్క విషయం అర్థం కావాలనే సంకల్పంతో చిన్న విషయాలను కూడా జాగ్రత్తగా వివరాతి వివరముగా తెలపడమైనది.

**దిక్కుల వివరములు :**

దిక్కుల గురించి దిక్కులను ఎలా కనుక్కోవాలి అనే విషయం ఇంతకు ముందే మనము తెలుసుకున్నాము. సూర్యోదయం సమయంలో సూర్యునికి మనం ఎదురుగా నిలబడి అనగా మనము సూర్యుణ్ణి చూస్తుండాలి. అప్పుడు మనము చూస్తునది తూర్పుదిక్కు. అనగా సూర్యుడుదయించు స్థానాన్ని తూర్పు దిక్కుగా భావించుకోవాలి. మన వీపు భాగాన్ని అనగా మన వెనుక భాగాన్ని పశ్చిమ దిక్కుగా భావించాలి. మన ఎడమచేతివైపు భాగాన్ని ఉత్తర దిక్కు, కుడి చేతి భాగాన్ని దక్షిణ దిక్కుగా భావించాలి.






పై పటంలో చూపించిన విధంగా మీ ఇల్లు లేక స్థలానికి తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణాలను గమనించండి. ఈ దిక్కులనేవి ఎప్పటికీ మారవు. ఈ దిక్కుల మధ్యలో ఉన్న వాటిని మూలలు అందురు. అనగా :




పై పటములో చూపించిన విధంగా 1 అనునది ఈశాన్య మూల. ఈ ఈశాన్య మూల ఉత్తరము మరియు తూర్పు రెండూ కలిసిన ప్రాంతం. ఇదియే ఈశాన్య మూల.

2 అనునది ఆగ్నేయ మూల. ఈ ఆగ్నేయ మూల తూర్పు, దక్షిణ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం. ఇదియే ఆగ్నేయ మూల.

3 అనునది వాయువ్యం మూల. ఈ వాయువ్య మూల ఉత్తర, పశ్చిమ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం. ఇదియే వాయువ్య మూల.

4 అనునది నైఋతి మూల. ఈ నైఋతి మూల పశ్చిమ, దక్షిణ దిక్కులు రెండూ కలిసిన ప్రాంతం. ఇదియే నైఋతి మూల.

మనము దిక్కులు తెలుసుకున్నాము మరియు దిక్కుల మధ్యలో ఉన్న మూలలను కూడా తెలుసుకున్నాము. ఇప్పుడు మూలలకు దిక్కులకు ఎంత స్థానము, ప్రాంతము ఉన్నదో క్రింది పటము 2ను చూడండి.

పటము 2




పటము 2ను గమనించారు గదా! ఇది మీ అంచనా కొరకు మరియు అర్థం చేసుకోవడం కొరకు చిత్రించిన చిత్రం. ఇప్పుడు మూలలు మరియు దిక్కులు కలిపి వరుసగా ఈశాన్యం, తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, నైఋతి, పడమర (పశ్చిమం) , వాయువ్యం, ఉత్తరం.

చాలామంది అష్టదిక్కులను (8 దిక్కులు) మాత్రమే గుర్తిస్తారు. అయితే ఇక రెండు దిక్కులు ఉన్నాయి. దశదిశలు అంటారు. అవియే ఆకాశం, క్రింది భాగం భూమి.

ఆకాశం మరియు భూమి ఇవి రెండు దిక్కులు. మొత్తం పది దిక్కులు. **దశదిశలు**. అనగా ఈశాన్యం, తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, నైఋతి, పడమర (పశ్చిమం) , వాయువ్యం, ఉత్తరం, భూమి, ఆకాశం.

పటము 3




పై చిత్రాన్ని గమనించారుగా! తూర్పు భాగము నందు ఈశాన్యం మరియు ఆగ్నేయం ఎంతటి స్థానమును

ఆక్రమించాయో గమనించండి. అలాగే నైఋతి, వాయువ్యాలు ఎంత స్థానం పొందాయో గమనించండి. ఈ స్థానములు ఎంత స్థలమును పొందుతాయో అనునది ఇంకా వివరముగా ముందు ముందు తెలుసుకుందాము.

ఒక్కొక్క దిక్కును మరియు ఒక్కొక్క మూలను ఒక్కొక్క గ్రహము ఆక్రమిస్తుంది. మరియు ఆ గ్రహ ప్రభావము ఆ దిక్కుపై ఉంటుంది. నలు దిక్కులు, నాలుగు మూలలు కలిపి 8, అయితే గ్రహాలు 9. 1 గ్రహం మిగిలిపోవును. అదియే కేతువు. ఇది గురుగ్రహముతో పాటుగా  ఈశాన్య భాగమునందు నిలుచును.

పటము 4




మరి ఈ స్థానములకు అధిపతులు ఎవరు ? మరియు ఏ గ్రహము ఏ దిక్కుపై ప్రభావం చూపిస్తుందో4వ పటము ద్వారా గమనించండి.

పై పటమును గమనించారుగా. ముందు పటములో దిక్కులు, మూలలు ఎక్కడెక్కడ ఉంటాయో తెలుసుకున్నారు. ఈ పటము ద్వారా గ్రహాలు ఏ స్థానమును ఆక్రమించాయో చూడండి.

1. ఈశాన్య భాగమునందు గురు గ్రహము మరియు కేతుగ్రహము. రెండు గ్రహములు ఉన్నందువలలనే ఈశాన్యమును పెంచవలెనని శాస్త్రము తెలుపుతున్నది. వాస్తుశాస్త్రరీత్యా ఈశాన్యము తప్పనిసరిగా పెరగాలి. జ్యోతిష శాస్త్ర రీత్యా రెండు గ్రహములున్నందువల్ల ఎక్కువ స్థలము ఇవ్వ వలసి ఉంటుంది.
   జ్యోతిష శాస్త్రరీత్యా రాహువు కేతువు ఒకే ఇంటిలో ఉండరు. ప్రతి జాతక చక్రము నందును రాహువు ఎదురింటిలో కేతువు వుండడమును మీరు గమనించే ఉంటారు.
2. తూర్పు భాగమునందు సూర్యగ్రహము నివాసమై ఉండును.
3. ఆగ్నేయ భాగమునందు శుక్రగ్రహము నివాసమై ఉండును.
4. దక్షిణ భాగమునందు కుజగ్రహము నివాసమై ఉండును.
5. నైఋతి భాగమునందు రాహుగ్రహము నివాసమై ఉండును.
6. పశ్చిమ భాగమునందు శనిగ్రహము నివాసమై ఉండును.
7. వాయువ్య భాగమునందు చంద్రగ్రహము నివాసమై ఉండును.
8. ఉత్తర భాగమునందు బుధగ్రహము నివాసమై ఉండును.

## దిక్కులు , మూలలు – దిక్పాలకులు

ఇంతవరకు మీరు దిక్కులు, మూలలు గ్రహాధిపతుల గురించి తెలుసు కున్నారు.

పటము 5




పై పటమును గమనించండి. ఇందు పాలకులు గురించి తెలుసు కోవచ్చును.
ప్రతి ఒక దిక్కుకు మరియు ప్రతి ఒక మూలకు ఒక పాలకుడు ఉంటాడు.

1 ఈశాన్యమునకు ఈశ్వరుడు పాలకుడై ఉంటాడు.

2. తూర్పునకు ఇంద్రుడు పాలకుడై ఉంటారు.

3. ఆగ్నేయమునకు అగ్నిదేవుడు పాలకుడై ఉంటాడు.

4. దక్షిణమునకు యముడు పాలకుడై ఉంటాడు.

5. నైఋతికు నిరతుడు పాలకుడై ఉంటాడు.

6. పడమరకు వరుణుడు పాలకుడై ఉంటాడు.

7. వాయవ్యమునకు వాయుదేవుడు పాలకుడై ఉంటాడు.

8. ఉత్తరమునకు కుబేరుడు పాలకుడై ఉంటాడు.

వాస్తు శాస్త్రంలో పడకగదికి అతి ప్రాముఖ్యమైన విలువ కలదు. ఈ అతి సూక్ష్మమైన విషయాన్ని పట్టుకొని పడక గదిని ఎలా నిర్మించాలి, అందు తీసుకోవలసిన జాగ్రత్తలు, మహాద్భుతమైన ఫలితాలను ఒసంగే పడక గదులను ఎలా నిర్మించుకోవాలి, పడక గదిలో స్నానాల గదిని ఎలా నిర్మించుకోవాలి, ఫర్నీచర్‌ను ఎక్కడ ఉంచుకోవాలి, అటకలను ఏర్పాటు చేయు విధానము, పడక గదిలో టీ.వి.ను ఎక్కడ ఉంచాలి, ద్వారములను ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలి అను అతి ముఖ్యమైన ఎన్నో విషయాలను సంపూర్ణంగా తెలియజేస్తూ విడుదల చేసినటువంటి పుస్తకం – **“పడకగది – వాస్తు”** *e-book* ను తక్కువ వెలకే విడుదల చేయడమైనది. ఈ పుస్తకం కొన్న తరువాత పడకగదికి వాస్తు శాస్త్రంలో ఇంతటి విలువ కలదాయని ఆశ్చర్యపోగలరు. ఇప్పుడే స్వంతం చేసుకోండి.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

## దిక్కులు , మూలలు - వాహనము

ఇప్పటివరకు మీరు దిక్కులు, మూలలు, గ్రహాధిపతులు, పాలకుల గురించి తెలుసుకున్నారు. 6వ పటమును గమనించండి. ఇందు మీరు ప్రతి ఒక దిక్కుకు మరియు మూలకు ఒక వాహనం ఉంటుంది. ఆ వాహనమును మీరు క్రింది పటం ద్వారా తెలుసుకోవచ్చును.

పటము 6




1. ఈశాన్య మూలకు పాలకుడైనటువంటి ఈశ్వరునికి నంది వాహనముగా ఉండును.
2. తూర్పు దిక్కు పాలకుడైనటువంటి ఇంద్రునికి ఐరావతము వాహనముగా ఉండును.
3. ఆగ్నేయ మూల పాలకుడైనటువంటి అగ్నిదేవునికి మేక వాహనముగా ఉండును.
4. దక్షిణ దిక్కు పాలకుడైనటువంటి యముడికి దున్నపోతు వాహనంగా ఉంటుంది.
5. నైఋతి మూల పాలకుడైనటువంటి నిరతునికి శవం వాహనంగా ఉంటుంది.
6. పడమర దిక్కు పాలకుడైనటువంటి వరుణునికి మొసలి వాహనంగా ఉంటుంది.
7. వాయవ్య మూల పాలకుడైనటువంటి వాయుదేవునికి జింక వాహనంగా ఉంటుంది.
8. ఉత్తర దిక్కు పాలకుడైనటువంటి కుబేరునికి అశ్వం వాహనంగా ఉంటుంది.

దిక్కులు, మూలలు, అధిపతులు, గ్రహాలు, పాలకులు మరియు వారి వాహనములు మరియు గ్రహ స్వభావము (కారకత్వము). ఇవన్నియు మీకు అర్థమయ్యేలాగున మరియు సులభతరముగా ఉండేలాగున ప్రక్క పేజీనందు ఒక పట్టిక రూపముగా రూపొందించడం జరిగినది. దాని ద్వారా ప్రతి ఒక విషయమును ఆకళింపుచేసుకోవడానికి అవకాశం ఉంది.

ఉదాహరణకు ఉత్తరదిక్కు తీసుకున్నచో వీరి అధిపతి ఎవరు, వాహనము ఎవరు, పాలకులు ఎవరు, కారకత్వము ఏమిటి అనే విషయము పట్టిక చూడడమాలస్యము మీకు సులభతరముగా అర్థము అవుతుంది.

ఉత్తరమునకు బుధుడు గ్రహాధిపతియై, పాలకుడు కుబేరుడై, అశ్వము వాహనమై, కారకత్వము (స్వభావము) ధనయోగము (వ్యాపారము) గా ఉండును.

ఇందువల్ల మీకు ప్రతిఒక్క విషయం దిక్కులు మరియు మూలల గురించి జ్యోతిష ప్రకారం మరియు వాస్తు ప్రకారం సమాచారం చక్కగా లభించును.

**పట్టిక**

**దిక్కులు, మూలలు, పాలకులు, అధిపతులు, పాలకుల వాహనములు మరియు గ్రహ స్వభావము**

| వరుస సంఖ్య | దిక్కులు మూలలు | పాలకులు | అధిపతులు | పాలకుల వాహనములు | గ్రహ స్వభావము |
|---|---|---|---|---|---|
| 1. | ఈశాన్యం | ఈశ్వరుడు | గురువు, కేతువు (బృహస్పతి) | నంది | రాజసన్మానము, విద్యాధిపత్యము |
| 2. | తూర్పు | ఇంద్రుడు | సూర్యుడు | ఐరావతం (ఏనుగు) | శౌర్యము |
| 3. | ఆగ్నేయం | అగ్నిదేవుడు | శుక్రుడు | మేక | కీర్తి |
| 4. | దక్షిణం | యముడు | కుజుడు | దున్నపోతు | సైన్యాధిపత్యము |
| 5. | నైఋతి | నిరతుడు | రాహువు | శవం | క్రూరము |
| 6. | పడమర | వరుణుడు | శని | మొసలి | దుఃఖములు |
| 7. | వాయవ్యం | వాయుదేవుడు | చంద్రుడు | జింక | బుద్ధి |
| 8. | ఉత్తరం | కుబేరుడు | బుధుడు | అశ్వము | ధనయోగము |

పై పటమును జాగ్రత్తగా గమనించండి.

గమనించారు కదూ! ఇప్పుడు కాస్త ఆ దిక్కుల స్వభావముల గురించి తెలుసుకుందాము. స్వభావముల విషయంలో ఇక్కడ మనము కొద్దిగా మాత్రమే చర్చించు కుందాము. సంపూర్ణంగా ఆయా దిక్కులు మరియు మూలలు సబ్జక్టులో అత్యంత వివరముగా తెలుసుకుందాము.

పట్టిక ఉన్నందువల్ల స్వభావముల గురించి వ్రాయవలసిన అవసరం ఉన్నది. కావున కొద్దిగా తెలపడమైనది. గ్రహ కారకత్వములు మరియు స్వభావములు పూర్తిగా తెలుసుకోవలెనన్న ఇదే పుస్తకమునందలి జ్యోతిష విభాగములో చదువుకో ప్రార్థన.

**1. ఈశాన్యము :**

ఈశాన్య భాగమునకు (మూల) గ్రహాధిపతి బృహస్పతి అనగా గురువు, దేవతలకు గురువు మరియు కేతువు (జ్యోతిషశాస్త్ర రీత్యా రాహువు ఉన్న ఎదురింటిలో కేతువు ఉండును అనగా మేషమునందు రాహువు ఉన్నచో, తుల

యందు కేతువు ఉండును. ఇరువురు ఒక ఇంటిలో ఉండటం అసంభవము. అందువల్ల గ్రహము అనునది జ్యోతిష శాస్త్రమునకు సంబంధించినది. కావున ఈశాన్యము దిక్కుకు గురువుతో పాటుగా కేతువును చూపించడం జరిగినది. కావుననే జ్యోతిష శాస్త్ర రీత్యా రెండు గ్రహములు ఒక ఇంట ఉన్నందువల్ల రెండు గ్రహములకు కావలసిన స్థలము ఇవ్వవలసి ఉంటుంది. తద్వారా తప్పనిసరిగా ఈశాన్యమును పెంచవలసి ఉంటుంది. అయితే వాస్తుశాస్త్ర రీత్యా నైఋతినందు రాహువు మరియు కేతువులను చూపిస్తారు. ఈ విషయమును మరీ మరీ గమనించవలసినదిగా నా ప్రార్థన) పాలకుడు అత్యంత శక్తిమంతుడైన సర్వేశ్వరుడు, ముక్కంటి, నీలకంఠుడు, పిలిస్తే పలికేవాడు, భోళాశంకరుడు, ఉమాపతి. వాహనము నందియై ఉన్నది.

**సత్ఫలితములు :**

సకల సంపదలు, నిత్యానందము, మహా అభివృద్ధి, ఆరోగ్యము, ఇంట కళకళ, అదృష్టము, సంతతి అత్యంత త్వరగా అభివృద్ధిలోకి రావడం, మగ సంతానం, ప్రయోజకత్వము కలిగిన కుమారులు.

**దుష్ఫలితములు :**

ఈశాన్యము కోత పడడం మరియు బరువు ఉండడం, తగ్గిపోవడం, మూసుకొని ఉండడం తదితర కారణముల వలన ఇంట అనారోగ్యాలు, మందులచే బాగుపడని రోగాలు అనగా గుండెపోటు, క్యాన్సరు తదితర రోగాలు, వంశనాశనము, ఆర్థిక పరిస్థితి నాశనమవడం, సంతతి లేకపోవడం, ఇతరులు దత్తులకు రావడం, సంతానమున్నా అప్రయోజకులై ఉందురు. పనికిరాని పనులకై ప్రాకులాడి ధననష్టం పొంది చెడుపేరు సంపాదించుకుందురు. త్వరగా పెళ్ళిళ్ళు కావు. పిల్లలకు భయంకర వ్యాధులు రావడం ఇతరత్రా దుష్ఫలితాలు సంభవం.

**౨. తూర్పు :**

తూర్పు దిశకు గ్రహాధిపతి సూర్యుడు, పాలకుడు ఇంద్రుడు, వాహనము ఐరావతము అనగా ఏనుగు.

తూర్పు భాగమునకు పాలకుడైన ఇంద్రుడు దేవతలకు అధిపతి. అనగా ఆధిపత్యము. కీర్తి, యశస్సు, గౌరవము, అధికారము.

**సత్ఫలితములు :**

తూర్పు భాగము చక్కగా ఉండి ఏ వంకర, టింకర లేక పల్లమై ఉన్నచో ఆ ఇంట నివశించువారికి ఆధిపత్యము, కీర్తి, గౌరవము, అధికారము ప్రాప్తించును. ధనము, యశస్సు నిండు కుండవలె ఉండును. సంఘమునందు ఈ ఇంటివారికి మంచి పేరు కలిగి పెద్దరికము నిలబడును. వీరి మాటకు ఒక గుర్తింపు సమాజమందు లభించును. చేస్తున్న ఉద్యోగము నందు మంచిపేరు రావడం, ఇతర ఉద్యోగస్తులు వీరికొక ఉన్నతమైన ఆసనం లభింపచేయడం అనగా ఓ చక్కటి గుర్తింపు లభించడం, వచ్చిన ప్రజలను లంచాలకై ఇబ్బందులకు గురి చేయకుండా వారి పనులు సక్రమముగా కావించి వారి అభిమానాన్ని చూరగొనడం, వీరి పనులకు ఇతరులు ఆత్రుతగా ముందుకు వచ్చి సహాయపడటం, అనుకున్న సొమ్ము త్వరగా రావడం జరుగును. ఆరోగ్యము బాగా ఉండును. జీవితము సంతృప్తిగా జరుగును. గృహము వైభవముగా ఉండును, మరియు ఇతరత్రా శుభకరమైన పరిస్థితులు ఉండును.

**దుష్ఫలితములు :**

తూర్పు మెరక కలిగి ఉన్నచో, పశ్చిమ భాగముకన్నా తూర్పు భాగము తక్కువగా ఉన్న యెడల, ఇతర దోషాల వల్ల శత్రుత్వము పెరుగును. వైభవము నశించును. సంపదకు, ఉన్న ఐశ్వర్యమునకు భంగము వాటిల్లును.

దుర్వ్యసనాలు, ఆస్థులు అమ్ముకోవడం, దుష్ప్రవర్తనలు, చెడు వారితో స్నేహాలు, అడ్డదిడ్డమైన ఆలోచనలు, సంఘవ్యతిరేక కుట్రలు, చెడ్డపేరు, ఇంట పెద్దవారికి ఉన్న మంచి పేరును నాశనం చేయడం, మానసిక అశాంతి, అనారోగ్య కారణంగా ఆసుపత్రుల చుట్టూ తిరగడం, ఆస్థులు ఇతరులకు సంక్రమింపచేయడం, వ్యభిచారం చేయడం, పిల్లలు చేయు గలాటలలో దూరి పెద్ద గలాటలకు దారి తీయడం, వ్యవహారములు ఎక్కువ అవడం, పంచాయితీ లలో మాట నిలబడకపోవడం, వ్యభిచారిణులను ఇంటకు పిలుచుకు రావడం అది ఇతరులు గమనించి అవమానం పొందడం, ఉద్యోగం భ్రష్టుపట్టడం, సస్పెన్షన్‌కు గురి కావడం, లాటరీల చుట్టూ తిరగడం, ఉన్న సొమ్ము తగులబెట్టడం, ఇల్లరికపు అల్లుళ్ళు రావడం, వారు చేయు పనులు నచ్చక ఇంట వ్యవహారములు రావడం ఇతరత్రా దుష్పరిణామములు సంభవించును.

**3. ఆగ్నేయం :**

ఆగ్నేయమూలకు గ్రహాధిపతి శుక్రుడు, పాలకుడు అగ్నిదేవుడు, వాహనము మేక. శుక్రుడు (రాక్షస గురువు). రాక్షసులకున్న వేగము, పాలకుడైన అగ్నిదేవునికి ఉన్న శక్తి ఈ ఆగ్నేయమునకు ఉన్నది. అందువలననే ఆగ్నేయమూలతో అతి పనికిరాదు. అన్ని మూలలు దిక్కులకన్ననూ అత్యంత సూక్ష్మంగా ఆగ్నేయ దిక్కును చూసుకొనవలసి ఉంటుంది. ఏ మాత్రము పొరపాటు చేసినా విపరీతమైన పరిణామములు సంభవిస్తాయి. తస్మాత్ జాగ్రత్త!

**సత్ఫలితములు :**

ఆగ్నేయభాగము ఏ దోషము లేకుండా చక్కగా ఉన్నచో ఆ ఇంట సంసార సుఖము, కీర్తి విలాసవంతమైన జీవితము, పనులు త్వరగా జరగడం అనగా అనుకున్న పనులు అనుకున్న విధముగా జరగడం, మగవారికి కోపం లేకుండా శాంతస్వరూపులై ఉండటం, కొట్లాటలకు దూరంగా ఉండడం, ఏదో ఒక కళయందు ఆధిపత్యము, పెళ్ళిళ్ళు త్వరగా జరగడానికి అనుకూలము చేయడం, పవిత్రత, భార్యాభర్తల మధ్య అనుబంధము, ఇంటి యజమానురాలు సుఖపడడం, ఆనందంగా గడపడం, కుమా రులు (రెండవ) అభివృద్ధిలోకి రావడం, దొంగ తనములు జరుగకుండా భద్రతా భావం లభించడం, ఇంటికి వచ్చిన అతిథులకు చక్కటి అతిథి మర్యాదలు లభించడం, తద్వారా ఇంట స్త్రీకి ఓ గుర్తింపు లభించడం, భర్త యెడల స్త్రీకి ఓ సదభిప్రాయముం డటం, భర్తపై పూర్తి నమ్మకం ఉండటం, దాంపత్యజీవనం సుఖప్రదముగా జరగడం, వైభవమైన మృష్టాన్నభోజనం భుజించడం, తాంబూల సేవనం, పెదవులపై చిరు దరహాసం తద్వారా భర్తచే పొగడబడటం, ఇత్యాది శుభకరమైన పరిణామములు సంభవించును.

**దుష్ఫలితములు :**

ఆగ్నేయము నైఋతి కన్నా ఎత్తు అయ్యి, పెరిగి, గోతులున్న, ద్వారమున్ననూ ఇతరత్రా దోషములున్నచో ఎన్ని కావాలంటే అన్ని దుష్ఫలితములు సంభవిస్తాయి. ముఖ్యంగా అగ్నిప్రమాదములు, **పరిష్కారానికి నోచని సమస్యల వలయంలో చిక్కుకోవడం,** ఇంట మగ సంతానం అత్యంత ఉద్రేకముగా ప్రవర్తించి ఆడవారిని చితగ్గొట్టడం, పశువును బాదినట్లుగా బాదడం, భార్యా భర్తలకు విడాకులు, గృహంయందలి గలాటాలు, ఆత్మహత్యా ప్రయత్నాలు, ఆత్మహత్యలు చేసుకోవడం, ఏపనీ జరుగుకుండాపోవడం, నరాలు ఉబ్బేలాగున ఉద్రేకమైన ఆలోచనలు రావడం, భార్యను కోల్పోవటం, తద్వారా రెండవ పెళ్ళి చేసుకోవడం లేదా ఉంపుడుగత్తెతో కులకటం, అక్రమ సంబంధాలు, అబార్షన్లు జరగడం, పిచ్చి పట్టడం, ఇతరుల మెదడ్లు కొరుక్కు తినడం, పతనం, ఆర్థిక నాశనం, పిల్లలు చనిపోవడం, మోసగింపబడం, మోసం చేయడం, మెట్టినింటికి వెళ్ళిన ఆడకూతురు పుట్టింటికి రావడం తద్వారా జరిగే కుటుంబ

కలహాలు, మాట్లాడితే అల్లుళ్ళ పెత్తనాలు, యాక్సిడెంట్లు కావడం, చేసిన నేరానికి లేక చేయని నేరానికి అనుమానితుడై జైలుకెళ్ళడం, జైలు శిక్ష పడడం, అనవసర తగాదాలలో ఇరుక్కోవడం, రౌడీల చేతుల్లో తన్నులు తినడం ఇతరత్రా దుష్పరిణామములు సంభవం.

**4. దక్షిణం :**

దక్షిణ దిశకు గ్రహాధిపతి కుజుడు, పాలకుడు యముడు, వాహనం దున్నపోతు. దక్షిణమునకు గ్రహాధిపతి అంగారకుడు (కుజుడు). సాధారణంగా కుజ దోషమున్న వారికి దక్షిణ భాగం కూడా దోషం కలిగి ఉంటుంది. గురువర్గమునకు కుజుడు విశ్వాసపాత్రుడు. గురుగ్రహము సౌమ్యగ్రహము. అత్యంత బలవంతుడైన శని గ్రహానికి గురుగ్రహము తట్టుకోలేనందువల్ల సర్వేశ్వరుడు కుజుని సృష్టి కావించాడు. శనికి తత్సమానమైన శక్తి కలిగినవాడు. మీరుకూడా అక్కడక్కడా జాతకంలో కుజదోషం ఉంది అని విని ఉంటారు. దిక్కులలో శని పశ్చిమాన్ని ఆక్రమించగా, తత్సమానంగా కుజుడు దక్షిణాన్ని ఆక్రమించివున్నాడు.

**సత్ఫలితాలు :**

దక్షిణ దిక్కు ఉత్తరము కన్ననూ మెరక అయ్యి (ఎత్తు), ఏ గుంటలూ లేకుండగా, వంకర టింకర లేకుండగా ఉన్నచో ఆడవారికి చక్కటి ఆలోచనలు, వారి మాటలో బలము, మగవారికన్నా ఆడవారికే కాస్త గుర్తింపు ఎక్కువ, స్పష్టత కలిగిన మాట, ఐశ్వర్యము, సమృద్ధిగా ధనము, రైతుల ఇళ్ళలో అయితే సమృద్ధిగా పాడి, కొత్త ఆస్థులు కొనుగోలు చేయడం, బంగారు కొనుగోలు చేయడం, వంటినిండా నగలు ధరించడం, జేబునిండా ధనం, ఆడపిల్లలకు త్వరగా పెళ్ళిళ్ళు కావడం, ఆడపిల్లలు విదేశాలకు వెళ్ళడం, మంచి దాంపత్య జీవనం లభించడం, తాంబూల సేవనం, ఎర్రగా పండిన నోరు, పెదవులపై నవ్వు, సునిశిత దృష్టి, ఎదుటివారిని సరిగా అంచనా వేయడం, ఇచ్చిన అప్పులు త్వరగా వసూలు కావడం, చేస్తున్న వ్యాపారం త్వరగా అభివృద్ధి చెందడం తదితర శుభములు కలుగును.

**దుష్ఫలితములు :**

దక్షిణదిక్కు ఉత్తరముకన్ననూ పల్లముగా ఉన్నచో, వంకర టింకరగా ఉన్నచో, నైఋతి మూల లేక ఆగ్నేయమూలలోనో ఎక్కువగా పెరిగి గుంటలు, కుంటలు, పెద్ద కాలువలు, వాలు వరండాలు, దక్షిణ నైఋతి భాగంలో వాకిళ్ళు తదితర దోషములు ఉన్నప్పుడు ఆ ఇంటి ఇల్లాలు అనారోగ్య పీడితురాలై ఏ సుఖానికీ నోచదు. ధననష్టము, అనారోగ్యము, మానసికబాధ, ఉన్నది అమ్ముకోవడం, దుర్వ్యసనాలు, మరణాలు తదితరములు సంభవము.

దక్షిణ భాగ విషయంలో జాగ్రత్తగా ఉన్నచో ఆర్థిక పరిపుష్టి, ఇంటి ఇల్లాలు సుఖపడడం జరుగుతుంది.

**5. నైఋతి :**

నైఋతి మూలకు గ్రహాధిపతి రాహువు, పాలకుడు నిరతుడు (నిరృతి) అనే రాక్షసుడు. వాహనం శవము లేదా మానవ శవము. రాక్షస బుద్ధి ఎక్కడకు పోతుంది. అల్లరి ఎక్కువ. అందుకే బరువులు కాస్త ఎక్కువ మోపితే అల్లరి తగ్గుతుంది. బరువు పెరిగి అదుపులో ఉంటాడని నైఋతి భాగంలో ఎక్కువ బరువులు ఉంచాలని శాస్త్రం చెబుతున్నది. నైఋతి ఎంత బరువులు ఉంటే అంత శుభకరము. నైఋతి వెలితి పనికిరాదు. ఈశాన్యము జననానికి కారణమౌతే, నైఋతి మరణానికి కారణమని గుర్తుంచుకోండి.

**సత్ఫలితములు :**

నైఋతి బాగా ఎత్తుగా, ఉన్నతంగా, బలంగా, బరువుగా, తదితర శుభకరమైన అంశములు తోడైనచో

నైఋతి సత్ఫలితములు ఆ ఇంటి వారికి లభించును. నైఋతి ఉన్నతంగా ఉన్న ఇంటివారు సకల సంపదలతో తులతూగుతారు. అష్టైశ్వర్యాలతో అలరారుతారు. ఇంట పెద్దవారికి సంఘము నందు ఓ గుర్తింపు మరియు వారి మాటకు బలము ఉంటుంది. భద్రతా భావము చక్కగా ఉంటుంది. వీరు ఇతరులకు భయపడడం అరుదు. పంచాయితీలు, వ్యవహారములు ఎక్కువగా ఉన్నవారు నైఋతి భాగమును మంచి అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త చేత పరిశీలింపచేయించుకొని తగినంత జాగ్రత్త తీసుకున్నచో అన్ని విధాలా మంచి జరుగును.

**దుష్ఫలితములు :**

నైఋతి గుంతలు కలిగి, మూలమట్టమునకు సరిగా లేకుండా, వాకిళ్ళు (తలుపులు) ఉండి ఇంటి నైఋతికి ఏదైనా వీధిపోటు ఉన్నా, నైఋతిలో బావులు ఉన్నా, నైఋతి పెంపుకలిగి ఉన్నా, నైఋతిని భ్రష్టు పట్టడం లేదా చెడిపోవడం అంటారు. ఇటువంటి గృహాలయందు హఠాత్తు మరణాలు, ఆక్సిడెంట్లు, కాళ్ళు చేతులు విరగడం, మసాలా ఆహారాలు ఎక్కువగా తినడం, మాంసాహారం ఎక్కువగా భుజించడం, దుష్ప్రవర్తన, దుర్మార్గపు ఆలోచనలు, హత్యలు చేయువారుండడం, ఆర్థికంగా నాశనమవడం, అక్రమ సంబంధాలకు మొగ్గు చూపడం, దీర్ఘ రోగాలు, భయంకరమైన వ్యాధులకు దారి తీయడం జరుగును.

**6. పశ్చిమము (పడమర) :**

పడమర దిక్కుకు గ్రహాధిపతి శని మహాత్ముడు, పాలకుడు వరుణుడు, వాహనం మొసలి. ఈ మూడూ ఒకరికి మించిన వారు ఒకరు. అందుకే ఎవరికైనా బాగా జరుగకపోతే వారు మీతో "నాకు శని పట్టింది. అందుకే సరిగా జరుగడం లేదు" అని అంటుంటారు. నవగ్రహాలలో శని గ్రహానికి ఓ ప్రత్యేకమైన స్థానము ఉన్నది. శని గ్రహం గురించి పడమర దిక్కు సబ్జెక్టు నందు సవివరముగా మాట్లాడుకుందాము. ఇక వరుణుని విషయానికి వస్తే ఏదైనా జరిగినప్పుడు "హమ్మయ్య! వర్షం వచ్చి ఆగినట్లయ్యింది" అని అంటూండడం మీరు వినే ఉంటారు. ఇక మొసలి విషయానికొస్తే "మొసలి పట్టు", "మొసలి పట్టుకున్నట్లు పట్టుకుంటాడు వాడు" అని అంటూండడం మీరు వినే ఉంటారు. వీరు పట్టడం అరుదు. పడితే విడవడం కుదరదు.

**సత్ఫలితములు :**

పశ్చిమ భాగం ఉన్నతంగా ఉండి ఏ దోషమూ లేకుండుగా ఉన్నట్లయితే మంచి సత్ఫలితాలు, శుభములు, లాభములు, కీర్తి ప్రతిష్ఠలు, ఇంట పెద్దవారికి సంఘమునందు ఓ ప్రత్యేకమైన గుర్తింపు, భూతల స్వర్గము, బలము, ధైర్యము అనునది ఆ ఇంటి చిరునామా అవుతుంది. ఆరోగ్యము బాగుండి అన్ని విషయాలలో సమర్థులుగా ఉండి స్త్రీలు కూడా సుఖజీవనాన్ని గడుపుతూ చక్కటి వైవాహిక దాంపత్య జీవితాన్ని అనుభవిస్తారు.

**దుష్ఫలితములు :**

పశ్చిమభాగము గుంతలు, బావులు, పల్లముగా ఉండడం, ఇంటిలోపలి భూమి కన్నా పల్లముగా ఉన్నచో, పశ్చిమ భాగము పెరిగిననూ తదితర దోషములు ఏవైనా ఉన్నచో ఆ ఇంట యజమాని మరణించడం, ఒకవేళ ఉన్ననూ అనారోగ్య పీడితుడై బాధపడుతూండడం, దీర్ఘరోగాలు, కోర్టు వ్యవహారములు, శత్రువులకు బలం పెరగడం, ఉన్న కీర్తి, పేరు నాశనమవడం, ఆర్థిక పతనం, విధవ పెత్తనం చేయడం, మగవారికన్నా ఆడవారు ఎక్కువగా ఉండడం, ఆడవారి మాటే ఎక్కువగా చెల్లడం, మగ సంతతి అభివృద్ధి చెందకపోవడం తదితరములు సంభవించును.

**7. వాయవ్యము :**

వాయువ్య మూలకు గ్రహాధిపతి చంద్రుడు, పాలకుడు వాయుదేవుడు మరియు వాహనం జింక. మూడింటినీ గమనిస్తున్నారు కదూ! వీటిలో రెండు అత్యంత వేగవంతమైనవి. ముఖ్యంగా వ్యాపారములు చేసుకొనువారు షేర్లు, తదితర పెట్టుబడుల వ్యాపారం చేసేవారు వాయువ్య విషయంగా తగిన భద్రతా జాగ్రత్త చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఈ వాయువ్య భాగము ఇంట ఆడవారిపై మరియు మూడవ సంతతిపై ఎక్కువగా ప్రభావం చూపించును.

**సత్ఫలితములు :**

వాయువ్య దోషము ఏమియూ లేకుండా ఉన్నచో మానసికంగా ఇంటివారు స్థిరత్వము కలిగి ఉంటారు. మరియు ఇంట ధనము నిలువ ఉండును. వ్యాపారము బాగుగా జరుగును. ఆడవారు కులాసాగా ఉందురు. ఇంట స్త్రీ సుఖపడును. సంతానము అభివృద్ధి అగును.

**దుష్ఫలితములు :**

ఒక్క మాటలో చెప్పాలంటే వాయువ్యదోషమంటే చేతిలో నిప్పు కణిక ఉన్నట్లే. వాయవ్య మూల వల్ల సత్ఫలితములు తక్కువ, దుష్ఫలితములు భారీగా ఎక్కువ. వాయవ్యము పెరిగిననూ, గుంతలు, బావులు, పెద్ద కాలువలు, వాకిళ్ళు (తలుపులు) ఉత్తర వాయువ్య వీధిపోటు, ఇంటికి ఆనుకొని ఇంటిలోపలి నేలకన్నా పెద్ద అరుగులు ఉండి, తదితరముల దోషములు ఉన్నచో ఇంటివారికి మానసిక శాంతి అసంభవం. మనిషి మనస్సుపై ఈ వాయువ్య మూల దోషం అత్యధికముగా ఉండును. ఎక్కువగా పిచ్చిపట్టినవారిని గమనిస్తే వారింటికి వాయువ్య దోషాలు చాలా ఎక్కువగా ఉండడం గమనించడం జరిగినది. ముఖ్యంగా దివాళా తీసిన ఇళ్ళల్లో వాయువ్య దోషాలు ఎక్కువగా ఉంటాయి. వాయువ్య దోషమున్న వారికి ఋణములు (అప్పులు) తప్పనిసరి. అప్పులవారితో మానసిక అశాంతి నశించి పోవడం, ఏ పనిపై ధ్యాస లేకపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం, ఇళ్ళు అమ్ముకు వెళ్ళిపోవడం, అప్పులు వల్ల ఏగలేక ఇంటిని తాకట్టుపెట్టడం లేదా అప్పుల వారికి అమ్మివేయడం, పరాధీనము గావించడం, వ్యాపార నష్టాలు, మగవారిపై స్త్రీకి ఉన్న సదభిప్రాయము తొలగి పోవడం, మనోచాంచల్యం, అక్రమ పద్ధతుల ద్వారా ధనాన్ని ప్రోగుచేయడం, అబ ద్ధాలు ఎక్కువ మాట్లాడడం, అనవసరమైన విషయాలను ఎక్కువ చేసి ఉన్నవారి మధ్యలో అవమానాలపాలు కావడం లేదా విలువ తగ్గిపోవడం, రాజుగా ఉన్నవాడు బికారిలా అయిపోవడం, స్థిరమైన భద్రత కలిగిన జీవితం కలలో మాత్రమే లభించడం తదిరములు సంభవం.

**8. ఉత్తరము :**

ఉత్తరము దిక్కుకు గ్రహాధిపతి బుధుడు, పాలకుడు కుబేరుడు, వాహనం గుఱ్ఱము. ఏదైనా ఒక వివాహానికి వెళతాము. అత్యంత ఆడంబరముగా, విపరీతమైన ఖర్చుపెట్టి వివాహం చేయడం గమనించినవారు “ఆయనకేం కుబేరు డంతటివాడు.” అని ఇలా మాట్లాడుకుంటూడడం మీరూ వినే ఉంటారు. కలికాలం ప్రారంభంలో సాక్షాత్తూ శ్రీ శ్రీనివాసుడైన ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి సైతం అప్పిచ్చినవాడు కుబేరుడు. లక్ష్మీదేవి సమానుడు. లక్ష్మిదేవి తరువాత అంతటివాడు.

**సత్ఫలితములు :**

ఉత్తరము పల్లము కలిగి, ద్వారము ఉండి, ఈశాన్యం ద్వారా వచ్చిన వీధిపోటు ఉత్తరభాగమునకు తగిలిననూ, దక్షిణభాగ స్థలముకన్ననూ ఉత్తర భాగము స్థలము ఎక్కువగా ఉన్ననూ, ఉత్తర భాగముయందలి నీరు ఈశాన్య దిక్కుగా ప్రయాణమై బయటకు వెళ్ళిననూ, ఇంటి గర్భము కన్నా ఉత్తరము యందలి అరుగులు పల్లముగా

ఉన్ననూ, వసారాలు కిందికి వంగి నిర్మించి ఉన్ననూ ఆ ఇంట ధనము ఎప్పటికీ నిల్వ ఉండును. మానసిక శాంతి కలిగి అష్టైశ్వర్యాలతో ఇల్లు కళకళలాడుతూ, కీర్తి ప్రతిష్ఠలు కలిగి, బ్యాంకునందు ధనము బాగా నిలువ ఉండడం, ఆరోగ్యము బాగా ఉండడం, సంతృప్తికరమైన జీవనం, అణిగిమణిగి ఉండే ధనావసరమైనవారు, స్త్రీ సుఖపడడం, స్త్రీకి గౌరవం, వ్యాపారం చేయడం, వడ్డీలకు నగదును అప్పుకు ఇవ్వడం, ఇచ్చిన అప్పులు చక్కగా తిరిగి రావడం, శ్రమ తక్కువ ఆదాయం ఎక్కువ, నష్టము తక్కువ లాభము ఎక్కువ, కష్టము తక్కువ సుఖము ఎక్కువ ఇలా వీరి జీవనం జరిగిపోతుంది. కొత్త ఆస్థులు కొందురు, కొన్న ఆస్థులపై ఊహించిన దానికన్నా రాబడి ఎక్కువగా ఉంటుంది. ఏదో చేద్దామని పోతే ఇంకొకటి జరిగి చేతినిండుగా డబ్బు కూడుతుంది. పట్టిందల్లా బంగారమే, ముట్టిందల్లా ధనమే, స్నేహితులు, సన్నిహితులు తదితరముల వారి దగ్గర పలుకుబడి ఎక్కువ, మాటకు గుర్తింపు, జేబునిండుగా డబ్బు ఉండడం తదితరములు సంభవము.

**దుష్ఫలితములు :**

ఉత్తరభాగం తగ్గిననూ, మెరక కలిగి ఉండిననూ, మూతపడి ఉండిననూ, ఉత్తరం సరిహద్దుపై నిర్మాణాలు ఉండడం, ఉత్తరాన పెద్ద మేడకలిగి ఉండడం, నడక ఉత్తర వాయువ్యముద్వారా వెళ్ళడం తదితరమైన దోషాలున్నచో యజమానురాలి అనారోగ్యం, ధననష్టం, గౌరవనాశనం, ఋణబాధ తదితరములు జరుగును.

## ఈశాన్యం

ఇంతవరకు మనం దిక్కులు, మూలలు, విదిక్కుల గురించి చదువుకున్నాము. ఇప్పుడు అసలు సిసలైన విషయంలోనికి వస్తున్నాము. ఇకపై మీరు మీ శ్రద్ధని ఇంకాస్త ఎక్కువ చేసుకోవలసి ఉంటుంది.

భోళాశంకరుడైన సర్వేశ్వరుడి అనుగ్రహ ప్రీత్యం ఈ ఈశాన్యం. సాక్షాత్తూ సర్వేశ్వరుని కొలిచిన పుణ్యం మీకు ఈశాన్యమును పెంచుకోవడం ద్వారా లభించును. మొత్తం వాస్తు అను శాస్త్రం ఈశాన్యము ప్రక్కగా వంగును. ఒక తక్కెడ తీసుకున్నచో రెండు ప్రక్కలా సరిసమానమైన కొలతల బరువులను ఉంచి నప్పుడే త్రాసు (తక్కెడ) సమతూకముగా తూగును. లేనిచో కుడి ప్రక్కకో లేదా ఎడమ ప్రక్కకో వాలును.

ఇక్కడ ఈశాన్యము ఒక పక్క మిగిలిన దిక్కులు, మూలలు అన్నియూ ఒక ప్రక్క ఉంచిననూ వాస్తు త్రాసు (తక్కెడ) సరిసమానంగా చూపించును. ఈశాన్యము గురించి ఎంత చెప్పుకున్ననూ, తక్కువ చెప్పామేమో అన్న భావన కలుగును.

ఈశ్వరా, ఈశాన్యము. చూశారా ఈశ్వరుని నామములోనే ఈశాన్యము కూడా ఇమిడి ఉంది. త్రిమూర్తులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర. బ్రహ్మ గురించి ఘోరమైన తపస్సు చేయవలసి ఉంటుంది అని మన పురాణాల యందు తెలపడం మరియు మనం తెలుసుకోవడం జరిగినది. అదే ఈశ్వరుని గురించి తపస్సు చేశారు అని వ్రాయడం కూడానూ మనం వినియే ఉంటాము.

బిడ్డకు తల్లి ఎలాగో, బిడ్డ ఏమడిగితే తల్లి ఆదరించి అందజేస్తుందో అలాగే దైవము, భగవంతుడు, సర్వేశ్వరుడు, ముక్కంటి, గరళకంఠుడు (విషాన్ని గొంతున నొక్కి పెట్టినవాడు), నీలకంఠుడు, విషకంఠుడు, గంగాధరుడు, సాక్షాత్తూ గంగను జటాజూటమునందు బంధించినవాడు, అడిగినవారి కోరికలు తక్షణం తీర్చువాడు, మల్లికార్జునుడు (చెవిటి మల్లయ్యగా పేరుగాంచినవాడు), అర్ధనారీ శ్వరుడు, ఆదిశంకరుడు, బ్రహ్మ సృష్టికి అతీతంగా జన్మించినవాడు, జననము లేనివాడు, మరణము లేనివాడు, తల్లిదండ్రులు లేనివాడు, (పురాణములలో ఎక్కడా ఈశ్వరుని తల్లిదండ్రుల గురించి వ్రాయని విషయం మీరు గమనించే ఉంటారు) త్రిమూర్తులలో ఒక భాగము, లయకారకుడు,

అడ్డనామాలవాడు, శ్మశానవాసి, విభూదిధారి, అర్ధనిమీలిత నేత్రుడు, కైలాసవాసి, నంది వాహనుడు, అష్టదిక్పాలకులకు అధిపతి, నాలుగు శిరస్సులు గల బ్రహ్మ యొక్క ఒక్క శిరస్సును కేవలం చూపుడువేలు చూపి దహించినవాడు. (అందుకే పిలకలు, చిన్న పిల్లలు, ఇంటియందలి విగ్రహాలను చూపుడు వేలు ద్వారా చూపకూడదని పెద్దలు అంటుంటారు. బ్రహ్మకు మూడు తలలు ఉండడమే మీరు చూసి ఉంటారు. చుతుర్ముఖి అయిన బ్రహ్మ శివుని ఆగ్రహము చేత ఒక శిరస్సును కోల్పోయాడు)

ఈశ్వరునిలోని ఒక భాగమే ఈశాన్యము.

హరా అంటే భక్తా అంటాడు ఈశ్వరుడు.

శంభోమహదేవ, ఓం నమఃశివాయ అను నామములతో ఈశ్వరుని కటాక్షము కొరకై భక్తులు భక్తి పారవశ్యముతో జపిస్తూ ఉంటారు. ఈశ్వరుని తలచని వాడు, కొలచని వాడు హిందువేకాదు. వైష్ణవ మత పీఠాధిపతులు కూడాను ఈశ్వరుని ఒక క్షణమైననూ కొలవడం కద్దు.

వేదాలను తనలో ఇముడ్చుకున్నవాడు, ( వేదములు నాలుగు. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదము) 108 ఉపనిషత్తులకు సృష్టి కారకుడు (108 ఉపనిషత్తులలో మొదటిది **ఈశా**వాస్యోపనిషత్తు కావడం గమనించాలి)

ఈశ్వరుని గురించి ఎలాగైతే ఎక్కువ చెప్పుకోవడానికి వీలుకాదో అలాగే ఈశాన్యం గురించి కూడా ఎంత చెప్పుకున్ననూ తక్కువగును.

అన్ని మూలలూ దిక్కులు చెడిననూ, ఈశాన్య మూల చెడకుండా ఉన్నతంగా ఉన్నచో అభివృద్ధి తగ్గదు. వాస్తు త్రాసు సూత్రమును మరువద్దు.

ఎందరో శాస్త్రవేత్తల కష్టానికి మనం ప్రతిఫలము ఏమీ ఇవ్వకున్నా వారి కష్ట ఫలితములను మాత్రము చక్కగా, ఆనందంగా పొందుతూ వాడుకుంటున్నాము.

ఈ అభివృద్ధి అనేది ఈశాన్య భాగమునుండి మొదలగును. కొండకచో ఈశాన్యము లేనిదే అభివృద్ధి అసాధ్యమని చెప్పడానికి అవకాశం ఎక్కువ. ఈశాన్యము చక్కగా ఉన్న గృహము లక్ష్మీనివాస స్థాన సమము. (లక్ష్మీ నివాస స్థానము : *సత్యవంతులయందును, దైవభక్తుల యందును, సలక్షణమైన ఈశాన్యము పెరిగిన గృహములయందును, వీరుల యందును, జయధ్వజముల యందును, ఏనుగుల యందును, గోవుల యందును, ఛత్రచామరముల యందును, తామర పువ్వుల యందును, పంటభూముల యందును, పసిపాపల నవ్వుల యందును, పూదోటల యందును, రత్నములయందును, దీపములయందును, అద్దములు మొదలైన మంగళకారక వస్తువుల యందును, సౌభాగ్య లక్ష్మి నివశించును)* ఈశా న్యము అభివృద్ధియున్న ఇల్లు పుణ్య స్థలమునకు సరిసమానము. ఈశాన్యమనగా భగవంతుడే. భగవంతుని ఇంకొక రూపమే గృహము యందు ఈశాన్య భాగము. భక్తి శ్రద్ధలతో భగవంతుని ఎలా ప్రార్ధన చేసి పూజిస్తామో అంతటి భక్తి శ్రద్ధలను ఈశాన్య విషయంగా పాటించవలసి ఉంటుంది.

ఈశాన్యమును కోల్పోవడమనగా భగవంతుడిని, అభివృద్ధిని, వంశమును, ధనమును, సుఖసంతోషములను దూరం చేసుకోవడమే.

ఈశాన్యము గృహమునందు ఎక్కడ ఉండును !




పై పటమును గమనించారుగదూ! గృహము లేక స్థలమునకు తూర్పు మరియు ఉత్తరముల మధ్య ఉన్న మూలను ఈశాన్యము మూల అని అందురు. ఇంటి యందు ఈశాన్య భాగము ఈ విధంగా ఉండును.




పై పటమును గమనించారు గదూ ! ఇంటిని నాలుగు భాగాలు చేసినప్పుడు తూర్పు మరియు ఉత్తరముల మధ్యస్థలము అనగా పటము యందు చూపించిన 1,2,3,4 పాయింట్లలో ఉన్న భాగమును ఈశాన్య భాగముగా గమనించవలెను. మన మొత్తం ఇంటి స్థలములో ఈశాన్య భాగమునకు ఎంత ప్రదేశమును వదలాలి అను ప్రశ్న ఉదయించినప్పుడు, ఇందుకు సమాధానముగా ఇంటిని నాలుగు భాగాలుగా చేసినప్పుడు, వచ్చిన ఈశాన్య భాగమును మరీ నాలుగు భాగాలు చేయవలెను. – క్రింది పటమును గమనించండి.



A,B,C,D అను నాలుగు మూలలు కలిపి మొత్తము ఇంటికి లేదా స్థలమునకు ఈశాన్య భాగముగా భావించవలయును. ఈ పద్ధతి కూడా సరియైనది. A,B,C,D అను ఈశాన్య ప్రాంతములో బావిగాని, బోరు గాని, పల్లముగా ఉండునటుల చేయడం గాని, నీరు బయటకు వెళ్ళు త్రోవ చేసుకోవడం గాని, నడకగాని ఉండులాగున చూసుకోవాలి. పై చూపించిన A,B,C,D మీ గృహము లేదా స్థలమునందు సరియగు ఈశాన్య భాగంగా గుర్తించుకోండి. పూర్వకాలము ఋషులు తెలిపిన విధము ఇంకొకటి ఉంది. ఇప్పుడు ఆ పద్ధతి గురించి తెలుసుకుందాము.

గృహముయందలి తూర్పు మరియు ఉత్తర భాగములను 9 భాగములు చేసుకోవలయును. ఇంకా సరియగు విధముగా ఓ పటము ద్వారా తెలుసు కుందాము. అప్పుడు గృహం మొత్తం 9×9 = 81 భాగములు అగును. ఇప్పుడు ఈశాన్య దిక్కునుండి తూర్పు వైపు రెండు, ఉత్తరమునకు రెండు వచ్చునట్లు, నైఋతికి 1 వచ్చునట్లు క్రింది పటములో చూపినట్లుగా చేసుకోవాలి.




పై పటమును గమనించారుగా! దీని ద్వారా "X" గుర్తుగల గళ్ళు, మొత్తం స్థలమునకు ఈశాన్య భాగముగా తీసుకోవచ్చును. ఈ పద్ధతి సరియైనదని పూర్వము ఋషులు సూచించారు. అయితే A,B,C,D అను ప్రక్క పటంలో చూపించిన భాగము కూడా సరియైనది. ఏలనగా A,B,C,D అను భాగము మొత్తము స్థలములో 16వ వంతు ఆక్రమించును. అలాగని ఆగ్నేయముకు వాయువ్య నైఋతిలకు 16వ వంతు కేటయించరాదు. ఈశాన్యమునకు మాత్రమే 16వ వంతు భాగము ఇచ్చిన ఉన్న స్థలము యందు ఈశాన్య భాగము పెరిగినట్లేగదా! ఈశాన్యము పెంపు గృహము బయటను ఎక్కువ చేసుకున్నట్లే కదా! ఈ పద్ధతి వల్ల కూడా ఇంకాస్త ఎక్కువ స్థలము ఈశాన్యముకు కేటాయించనట్లు అవుతుంది. చూపించిన ఈశాన్య భాగములయందు ఏ మాత్రమూ బరువులు ఉంచకుండా చేసినచో ప్రశస్తమైన ఫలితములు త్వరితముగా ఇంట నివశించువారికి ఆధీనమగును.

ఈశాన్యము భాగము దాని శుభాశుభ ఫలములు ఇదే సబ్జెక్టులో సవివరముగా చర్చించుకుందాము. ఇప్పుడు ఈశాన్యం బ్లాకు గురించి తెలుసు కుందాము.




పై పటమును ఒకసారి శ్రద్ధగా గమనించండి. ఈశాన్యము బ్లాక్ లేదా ఈశాన్యము గృహము అని చెప్పిన గృహాలను పై ప్లాను మేరకు చూసుకోవచ్చును. మిగిలిన **A,B,C** అనునవి వరుసగా ఆగ్నేయము, వాయువ్యము, నైఋతి ఇళ్ళుగా భావించుకోవలయును. అనగా **A** ఆగ్నేయము **B** వాయువ్యము **C** నైఋతిగా భావించవలయును. ఇదే పద్ధతి కాకుండా ఇంకొక విధముగా ఈశాన్యము బ్లాకు ఇంటిని ఇప్పుడు చూద్దాము.




పై పటమును గమనించండి. ఇది కూడానూ ఈశాన్యం బ్లాకు లేదా ఈశాన్యం గృహము అందురు. 2వ పటమును గమనించండి.




పై పటమును గమనిస్తున్నారా ! తేడా తెలుసుకున్నారు గదా.

1వ పటము : ఈశాన్యము బ్లాకును చూడండి. ఎంత చక్కగా, పొందికగా, అనుకూలముగా ఉన్నదో గమనించండి.

1వ పటము నందు ఉన్న స్థలము కచ్చితముగా ఈశాన్యము బ్లాకు అని అనాలి. ఈ బ్లాకుకు తూర్పు వీధిపోటు మరియు ఉత్తర వీధిపోటు ఉన్నందువల్ల ఈ స్థలములో నివశించువారికి మహాద్భుతమైన ఫలితాలు ఉంటాయి. ఈశాన్య భాగము ద్వారా వచ్చే లాభములు, శుభములు, అనుకూలతలు, ఆరోగ్యములు, ఐశ్వర్యములు అన్నియు త్వరగా చేరుకొనడానికి అవకాశాలు చాలా ఎక్కువ. ఇది నూరు శాతము ఫలితములు చేకూర్చు గృహము.

2వ పటము : 1వ పటమునకు, 2వ పటమునకు తేడా గమనించారా! 2వ పటమునందు గల ఈశాన్యం గృహమును, ఈశాన్యం ఇల్లు అందరు. అయితే ఈశాన్యం బ్లాకుకు వచ్చే శుభములకన్నా ఈ 2వ పటము ఇంటికి కాస్త తక్కువ. ఏలనగా 1వ పటములోని గృహమునకు తూర్పు ఈశాన్యము వీధిపోటు (చూపు) ఉన్నది. 2వ పటములోని ఈశాన్యగృహమునకు తూర్పు ఈశాన్యం వీధిపోటు లేదు. తద్వారా తూర్పు ఈశాన్యం వీధిపోటు ద్వారా కలిగే లాభములు ఈ గృహమునకు ఉండవు. కేవలం తూర్పు రోడ్డు ఉన్నందువల్ల, ఆ తూర్పు రోడ్డు వల్ల కలిగే లాభములు మాత్రమే ఈ గృహమునకు అందును. మరియు ఈశాన్య ఉత్తర వీధిపోటు ఫలములు కూడా అందును.

ఈశాన్యం బ్లాకు గృహములలో ఇది ముప్పాతిక శాతం ఫలితములు చేకూర్చు గృహం అని భావించుకోండి. క్రింది మూడవ పటమును గమనించండి.




దయచేసి ఒకసారి 1వ పటమును చూడండి. తరువాత మూడవ పటమును చూడండి. ఇప్పుడు తేడా తెలుస్తోంది కదా!

3వ పటము : తూర్పు ఈశాన్యము వీధిపోటు ఈ గృహమునకు కలదు. ఉత్తర ఈశాన్య వీధిపోటు ఈ గృహమునకు లేదు. కానీ ఈ గృహము ఈశాన్యం గృహమే. అయితే ఈ గృహం నందు నివశించువారికి ఉత్తరం ఈశాన్య వీధిపోటు ద్వారా కలిగే లాభములు, శుభములు, అనుకూలతలు, ఆరోగ్యములు, ఐశ్వర్యములు అన్నియు లభిస్తాయని చెప్పడానికి వీలులేదు.

కానీ ఉత్తరము వీధి ఉన్నందువల్ల, ఉత్తర వీధి వల్ల లభించే అనుకూలతలు, శుభములు, లాభములు మాత్రం ఈ గృహానికి అందుతాయి. ఉత్తర ఈశాన్య వీధిపోటు తూర్పు ఈశాన్యం అంత శక్తిమంతము మాత్రం కాదు. ఇది కూడా ముప్పాతిక శాతం ఫలితములు చేకూర్చు గృహం అని భావించుకోండి.

ఇప్పటి వరకు తూర్పు ఈశాన్యము మరియు ఉత్తర ఈశాన్యము వీధిచూపులు గల గృహాలను గమనించారు. ఇప్పుడు తూర్పు మరియు ఉత్తర ఈశాన్య వీధి చూపులు లేని గృహాన్ని చూడండి.

**ఓం నమో రాఘవేంద్రాయ**

మంత్రాలయ రాఘవేంద్రస్వాముల వారి మహిమలను ఎన్నింటినో దేశవిదేశాలలో జరిగిన సంఘటనలను సేకరించి e-book గా రూపొందించడం జరిగినది. www.subhavaastu.com నుండి మీరు ఈ e-book ను ఉచితంగా పొందవచ్చును.

పటము 4




4వ పటము : ఇది "ఒక ఈశాన్యం గృహము అనుకుంటాము. అయితే ఈశాన్య గృహములలో ఎన్ని రకాలు, విధాలు ఉన్నాయో మీరే చూడండి.

ఈ 4వ పటము గృహం నందు గృహమునకు తూర్పు మరియు ఉత్తరము రోడ్లు గలవు. అయితే వీరికి తూర్పు ఈశాన్యము వీధిపోటు గానీ మరియు ఉత్తర ఈశాన్య వీధి పోటు గానీ రెండూ లేవు. తద్వారా తూర్పు, ఉత్తర ఈశాన్య వీధిపోట్ల ద్వారా కలిగే అనుకూలతలు, ఆరోగ్యములు, ఐశ్వర్యములు మరియు ఉత్తర ఈశాన్య వీధిపోటు ద్వారా కలిగే లాభములు, శుభములు, అనుకూలతలు, ఆరోగ్యములు, ఐశ్వర్యములు అన్నియు లభిస్తాయని చెప్పడానికి వీలులేదు.

కానీ వీరికి తూర్పు వీధి మరియు ఉత్తర వీధి ద్వారా లభించే అనుకూలతలు, లాభములు, శుభములు లభిస్తాయి. దీనిని 1వ పటములోని గృహముతో పోలిస్తే యాభై శాతం ఫలితములు చేకూర్చు గృహమని భావించండి.

ఈ శాతము అనునది మీకు అర్థం కావడానికి మరియు ఫలితాలు ఎంతవరకు పొందగలరు అని తెలుపడానికి ఉపయోగించిన పదము మాత్రమే. అంతకుమించి దీనికి ఏ అర్థమూ లేదని మీరు భావించగలరు.

పటము 5




5వ పటము : ఈ పటముయందలి గల గృహముకూడా ఈశాన్య గృహము. ఈ గృహమునకు తూర్పు రోడ్డు మరియు ఉత్తరము రోడ్డు కలదు. అయితే దురదృష్టవశాత్తూ ఈ గృహమునకు ఈశాన్యము తెంపు ఏర్పడినది.

దయచేసి ఒకసారి 4వ పటమునందు గల గృహమును గమనించండి. ఆ లక్షణాలన్నియూ ఈ 5వ పటము గృహముకు కూడా ఉన్నాయి. అయితే గుండెకాయ మాత్రం లేదు. (గృహమునకు ఈశాన్యం లేదు)

ఈ గృహముయందలి నివశించువారికి తూర్పు రోడ్డు ఫలితములు మరియు ఉత్తరము రోడ్డు ఫలితములు లభించిననూ, అత్యంత ఆవశ్యకమైన ఈశాన్యపు ఫలితములు మాత్రము ఈ గృహమునకు లభించవు. కొండకచో వ్యతిరేక ఫలితములు ఈ గృహమునందు నివశించు వారికి రావడం జరుగవచ్చును.

క్రింది పటమును గమనించండి.

పటము 6




6వ పటము : ఈ గృహము కూడా ఈశాన్యము గృహమే. ఉత్తరం రోడ్డు కలిగి ఉన్నది. తూర్పు రోడ్డు బహు వంకర తిరిగి వెళుతూ, ఈ గృహమునకు అతి ఈశాన్యమును ఇచ్చి వెళ్ళినది. ఈ గృహమునకు తూర్పు ఈశాన్య మరియు ఉత్తర ఈశాన్య వీధిపోటు లేదు. కానీ తూర్పు ఈశాన్యము భారీగా పెరిగి నందువల్ల ఆ శుభ ఫలములు ఈ గృహమునకు ఉంటాయి. పూర్తి ఫలాఫలాలు తరువాత తరువాత తెలుసుకుందాము.

క్రింది పటమును గమనించండి.

పటము 7




7వ పటము : ఈ గృహము కూడా ఈశాన్యము గృహము. ఈ గృహము వారికి తూర్పు రోడ్డు కలదు. ఉత్తరము రోడ్డు భారీగా ఉత్తర ఈశాన్యాన్ని ఈ గృహమునకు కలుగజేస్తూ వెళ్ళినది. అందువల్ల ఈ గృహమునకు మంచి సత్ఫలితములు ఉంటాయి. పూర్తి ఫలాఫలాలు గురించి తరువాత తెలుసుకుందాము.

క్రింది పటమును గమనించండి.

పటము 8




8వ పటము : ఈ గృహమును కచ్చితముగా ఈశాన్య గృహము అనడానికి బాగుండదేమో. కొందరు సిద్ధాంతులు ఇటువంటి గృహమును ఈశాన్య గృహమని చెబుతారు. ఎవరి ఆలోచన వారిది. వారి మాటల్లో తప్పులేకపోవచ్చు. ఈ గృహమునకు తూర్పు రోడ్డు ఉన్నది. తూర్పు రోడ్డు ఫలితములు ఈ గృహమునకు అందును.

అయితే ఉత్తరము రోడ్డు పూర్తిగా వాయువ్యము పక్కగా వెళ్ళిపోయినది. తద్వారా గృహమునకు విపరీతమైన ఉత్తర వాయువ్యమును వదులుతూ వెళ్ళినది. ఈ గృహమునకు తూర్పు రోడ్డు ద్వారా కలిగే శుభ ఫలితముల కన్నా ఉత్తరవాయువ్యము పెరిగినందు వల్ల వచ్చే దుష్ఫలితములు ఎక్కువ.

క్రింది పటమును గమనించండి.

పటము 9




9వ పటము : 9వ పటముయందలి గృహమును గమనించండి. ఈ గృహమును కూడా కచ్చితముగా ఈశాన్య గృహము అని చెప్పడానికి ఇబ్బందిపడాలి. పై పటమునందు గృహము ఉత్తరము రోడ్డు కలిగిఉన్ననూ తూర్పు రోడ్డు మాత్రము ఎక్కువగా ఆగ్నేయమునకు వంకర తిరిగినది. తద్వారా ఈ గృహమునకు ఆగ్నేయము ఎక్కువగా పెరిగినది. ఉత్తరము శుభఫలితములు ఈ గృహమునకు లభించిననూ, తూర్పు ఆగ్నేయ ప్రాంతము ఈ గృహమునకు ఎక్కువగా పెరిగినందువల్ల ఉత్తరం రోడ్డు వల్ల కలిగే శుభఫలితములకన్నా తూర్పు ఆగ్నేయం పెరిగినందువలన కలుగు నష్టములు ఎక్కువ.

క్రింది పటమును గమనించండి.

పటము 10




10వ పటము : పై పటమును గమనించారు కదా ! ఈ గృహమును ఎటువంటి పరిస్థితులలోనూ ఈశాన్య గృహము అనరు. ఈ గృహమును బల్లెం గృహము లేదా కొండ గృహాలు అని కూడా అంటుంటారు. ఈ గృహమునకు ఈశాన్యము ఇసుమంతైనా లేదు. పైగా వాయువ్యము, నైఋతి పెరిగి ఉన్నది. ఇటువంటి గృహాలను కొనవద్దు. దీనిపై ఫలితాలు తరువాత తెలుసుకుందాము.

వాస్తుశాస్త్రంపై ఎన్నో విషయాలను పొందికగా తయారుచేసి అందించినటువంటి **"వాస్తు విశేషాలు"** *e-book* ను కొనండి. అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో అతి స్వల్ప ధరకే అందజేయడమైనది. అతి ముఖ్యమైన విషయాలను పుస్తక రూపకంగా తయారుచేసి అందించినటువంటిది. వాస్తు శాస్త్రంలో ఎన్నో విషయాలను క్లుప్తంగా వివరించి వెలువరించిన పుస్తకం.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

క్రింది పటమును గమనించండి.

పటము 11




11వ పటము : తూర్పు ఈశాన్యము మరియు ఉత్తర ఈశాన్యము పెరుగుతూ ఈశాన్యం బ్లాకుగా ఉన్న గృహము. సాధారణంగా ఇటువంటి స్థలాలు చాలా అరుదుగా కొందరికి మాత్రమే లభిస్తాయి.

ఇంతవరకు మీరు పటముల ద్వారా ఈశాన్యం బ్లాకు, ఈశాన్య గృహములు గమనించడమైనది మరియు తెలుసుకోవడమైనది. ఇప్పుడు ఈశాన్యం యొక్క మరియు ఈశాన్య గృహము యొక్క శుభములు మరియు అశుభముల గురించి వివరంగా తెలుసుకుందాము.

**సత్ఫలితములు :** ఈశాన్యభాగము నందు ఏ దోషము లేకుండా ఉన్న గృహముయందలి నివశించువారికి వచ్చు సత్ఫలితములు ఈ విధంగా ఉంటాయి. ఈశాన్య సత్ఫలితముల గురించి ఒక్క మాటలో చెప్పాలంటే చేతినిండా నగదు, మనశ్శాంతి కలిగిన మనసు, ఈ రెండూ కలిసి ఉన్నప్పుడు మీరు ఎలాంటి భావనలను పొందుతారో అదే భావనను ఈ ఈశాన్య భాగము మీకు తాంబూలంలో పెట్టి అందజేస్తుంది. సర్వశక్తిమంతమైనది. అభివృద్ధి కారకురాలు. ఈ అభివృద్ధి అనేది మీకు, మీ కుటుంబమునకు మొత్తము అన్వయిస్తుంది.

1. మీ ఇంటి దీపాలైన మీ పిల్లలు మిమ్మల్ని తృప్తిపరిచే విధంగా అభివృద్ధి చెందుతూ సమాజంలో మీకో ప్రత్యేకమైన గుర్తింపును తీసుకువస్తారు.
2. వీరు చదివే పాఠశాల, కళాశాల యందును వీరికో ప్రత్యేకమైన గుర్తింపు మరియు ఉన్నతమైన స్థానము (మంచి మార్కులతో ఇతర విద్యార్థుల కన్నా ముందు ఉంటారు) కలిగివుంటారు.
3. సకల శుభాలకు ఈ గృహం నిలయంగా ఉంటుంది.
4. అష్టైశ్వర్యములు మిమ్ములను చేరుకుంటాయి.
5. బంధువులు మరియు స్నేహితుల మధ్యలో మీకో మంచి పేరు మరియు గుర్తింపు ఉంటుంది.
6. మీరు ఏ వ్యాపారము మొదలుపెట్టిననూ త్వరగా అభివృద్ధిలోకి వస్తుంది.
7. వాహనము కలిగి ఉంటారు.
8. కుటుంబసభ్యుల మధ్యలో చక్కటి అవగాహన ఉంటుంది.
9. భార్యా భర్తలు అన్యోన్యంగా దాంపత్యజీవనం సాగిస్తారు.
10. సంతానంలేని వారికి కూడాను, ఈ ఈశాన్యభాగము సంతానమును ప్రసాదిస్తుంది.
11. రాజకీయాలలో ఉన్నవారికి ఓ అధికారయుక్తమైన పదవి ఉంటుంది.
12. పిల్లలు విద్య కొరకు విదేశాలకు వెళతారు. లేదా దూర ప్రాంతములకు వెళ్ళి విద్యను అభ్యసిస్తారు. పెద్దలకు మంచి పేరు తెస్తారు.
13. మీకున్న సంపాదన, నగదు కాకుండా విదేశాలకు వెళ్ళిన మీ పిల్లల ద్వారా మీకింకా ఎక్కువ కలిసివస్తుంది.
14. పట్టిందల్లా బంగారం.

15. భగవంతునిపై చక్కటి భక్తిని కలిగివుంటారు.
16. పెద్దలయెడల గౌరవభావములు ఉంటాయి.
17. ఆరోగ్యము బాగా ఉంటుంది.
18. వీధిలో వీరి మాటకు మంచి విలువ ఉంటుంది.
19. సంఘంలో వీరికి పలుకుబడి ఉంటుంది.
20. దేవాలయాలకు, ధార్మిక సంస్థలకు త్యాగ మనస్సుతో చందాలు ఇస్తారు.
21. ఇటువంటి గృహాలలో మేధావుల జననము ఉంటుంది.ః
22. ఈ గృహాలయందు తరాలకొద్ది నివశించినచో మూడవ తరము నాల్గవ తరము వచ్చునప్పటికి మహారాజులు అనుభవించునటువంటి భోగములు అనుభవిస్తారు, ఇటువంటి స్థలములయందు ఎక్కువ కాలము నివశించు లాగున పథకము రచించుకోండి. ఇటువంటి గృహమును త్వరగా వదలవద్దు. ఇటువంటి గృహములకు ఉత్తర ఈశాన్య, తూర్పు వెలుపల వెలుపల బావులు, కుంటలు, చెరువులు, కాలువలు, గోతులు, పల్లము, సరస్సు మొదలైనవి ఉన్నచో ఇంద్రభవన సమానము.
23. ధనము, ధాన్యము ఎల్లవేళలా నిండి ఉంటుంది.
24. ఈ ఈశాన్య గృహం తూర్పు ఈశాన్యభాగము పెరిగిఉన్నచో మంచి కీర్తి వంతులై ఉంటారు.
25. ఈ ఈశాన్య గృహం ఉత్తర ఈశాన్యభాగము పెరిగిఉన్నచో ధనమే ధనము.
26. ఈ ఈశాన్య గృహముల యందు తూర్పుయందు వాలు వరండా ఈశాన్య భాగము తెగకుండా వేసుకున్నచో పురుషలకు మరియు పిల్లలకు విపరీతమైన అభివృద్ధి, ఆరోగ్యము గుర్తింపు, ప్రత్యేక లక్షణాలు కలిగిన వ్యక్తులతో పరిచయాలు, గౌరవస్తులతో స్నేహాలు, వారి ద్వారా లాభములు ఇతరత్రా శుభకరమైన ఫలితాలు ఉంటాయి.
27. ఈ ఈశాన్య గృహముల యందు ఉత్తరముయందు వాలు వరండా ఈశాన్య భాగము తెగకుండా వేసుకున్నచో ఇంట స్త్రీలు మరియు స్త్రీ సంతానము సుఖపడతారు. ఆరోగ్యము బాగుంటుంది. ముట్టింది బంగారము అవుతూ ఉంటుంది. కొండోకచొ ఇటువంటి ఇళ్ళయందు వజ్రాలు ఉండడం కద్దు.
28. ఈశాన్యభాగ గృహము యందు ఏవేని చిన్నపాటి దోషములున్ననూ ఈశాన్య భాగగృహము అయినందువల్ల ఆ దోషములన్నియూ నశించే అవకాశం ఎక్కువ. దోషములు లేకుండా చూసుకోవాలి.
29. ఈశాన్యభాగము ఎంత పెరిగితే అంత మంచిదనేది తెలుసుకోండి. అలాగని అతిగా పెరగడం వలన మంచిదికాదు. ఎలా అనగా క్రింది పటమును గమనించండి.

పటము 12



12వ పటము : అతి సర్వత్రా వర్జయేత్. ఏ విషయమందునూ అతి పనికిరాదు. ప్రతిఒక్క విషయం అదుపులో మరియు హద్దులో ఉండాలి. అప్పుడే అన్ని విధాలా క్షేమకరంగా, సౌఖ్యంగా, మనశ్శాంతిగా ఉంటుంది. పాలతో చేసిన కోవా చాలా రుచిగా ఉంటుందనే విషయం అందరికీ తెలుసు. ఒక కప్పు మాత్రము తీసుకుంటే మధురంగా, రుచికరంగా ఉంటుంది. అదే పాలకోవా రెండు కేజీలు తినిచూడండి. ఇక జీవితంలో ఎప్పటికీ పాలకోవా అనేమాట ఎత్తరు. అసలు 2 కేజీలు తినేవారు ఎవరు ఉన్నారు? ఒక కప్పు ప్రీతిగా తిన్నవాళ్ళు కేజీలకొద్ది పాలకోవాను ఎందుకు తినలేకపోతున్నారు? ఇదే సూత్రమే ప్రతిఒక్క విషయంలోనూ అన్వయిస్తుంది. ఈ ఈశాన్యం హద్దు పెరగడం అనేది హద్దులో ఉండడం మంచిది. ప్రతి 10 అడుగులకు 1 అడుగు ఈశాన్యం పెరగడం అన్ని విధాలా శ్రేయస్కరము, బాగు బాగు.

30. ఈశాన్య గృహములందు నివశించువారు వారాలు, నెలలు, సంవత్సరాలు గడిచేకొద్దీ వారికొచ్చు శుభఫలితములు పెరుగుతూ ఉంటాయి. అదే గృహమునందు తరాలకొద్ది ఉన్నప్పుడు గుణవంతులు, కీర్తిని సంపాదించి పెట్టే సుపుత్రుల జననం దైవ ప్రసాదితము. భగవత్ సాక్షాత్కార సమానం.

**దుష్ఫలితాలు :**

(ఈశాన్యం కోల్పోయిన, ఈశాన్య భాగమున మెట్లు, ఎత్తులు, బరువులు, కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లు, మూతపడునట్లుగా, తదితరములు ఉన్నచో)

1. ఈశాన్యము కోల్పోయిన గృహములు వంశనాశనానికి కారణాలౌతాయి. (ఈశాన్య భాగంలో ఉపగృహములు, పాకలు, కొట్టములు, గుడిసెలు, గడ్డివాములు, మెట్లు ఉండడం, ఎత్తైన, నిండైన అరుగులు తదితరములు ఉన్నచో తొలగించండి)
2. పిల్లలు పుట్టిననూ అంగవైకల్యంతో పుట్టడం లేదా మరణం సంభవించడం లేదా మతిభ్రమణ సంతానం, ఎదగని మెదడు. ఇటువంటి తరహా జననాలు ఉండును. (ఇవి గృహానికిగాని, కాంపౌండ్ స్థలమునకు గాని ఈశాన్యము నష్టపోయినచో వర్తించును)
3. ఉన్న డబ్బు అంతయూ నాశనం.
4. ఈశాన్యభాగము బాగా ఎత్తుగా ఉండి రాళ్ళు, తదితర చెత్త ఉన్నచో ఉన్నడబ్బు నాశనమగును. అభివృద్ధి ఉండదు. సంతానానికి ఘోరమైన దెబ్బ.
5. ఎటువంటి పరిస్థితులలోను ఈశాన్యభాగంలో వంటగది నిర్మాణం చేయవద్దు. చేసినచో ధననష్టం సంభవము. గలాటాలు జరుగును. (పెళ్ళి కాని ఆడపిల్లలు ఉన్నచోట ఈశాన్య భాగంలో నెల లేదా రెండు నెలలు వంట కార్యక్రమములు చేసిన ఆడపిల్లలకు అత్య వసరముగా పెళ్ళిళ్ళు జరగడం గమనించడమైనది, అయితే ఈశాన్య భాగంలో నుయ్యి తప్పనిసరిగా ఉంటూ కాంపౌండులో ఈశాన్య నడక మాత్రం కచ్చితంగా ఉండాలి, పెళ్ళి శుభకార్యమైనా ఖర్చు తప్పనిసరి కదా. ఇటువంటి ప్రయోగములు మీరు ఏ పరిస్థితులలోను చేయ రాదని నా మనవి. ఓ మేధావి, అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి పర్యవేక్షణలో మాత్రమే ఏ పనైనా చేసుకోవడం మంచిది.)
6. బ్రతుకుకై విపరీతమైన పోరాటం చేస్తారు. అనేక విధాల ఆలోచన చేస్తారు. చివరకు ఉన్నదంతా పోగొట్టుకుంటారు.
7. మనశ్శాంతి అనునది కనుచూపుమేరలో ఎక్కడా ఉండదు.
8. ప్రమాదాలు (ఆక్సిడెంట్లు) సంభవిస్తాయి.

9. ముఖ్యంగా సినిమా రంగంలో ఉన్నవారికి, రాజకీయాలలో ఉన్నవారికి ఈశాన్యము కోల్పోయిన గృహములు నివాసములైతే ఒక దెబ్బకు రెండు పిట్టలు లాగున ఒక పనికి రెండు నష్టాలు, ఉన్నదంతాపాయే, ఉంచుకున్నదీ పాయే అను గీతాలాపనలు, సమాజంలో భ్రష్టు పట్టడం. ఇంతింత కాదయా వీరి బాధలు. కొందరి అనుభవాలు రచయిత స్వయంగా గమనించడం జరిగింది. చెపితే వినరు, ఉన్నదంతా పోగుట్టుకుంటారు.

10. గృహమునకు ఈశాన్యము కోతపడినచో తద్వారా ఆగ్నేయము, వాయువ్యము పెంపువల్ల అనేక విధాల భ్రష్టుపట్టడం, నాశనం కావడం, వ్యవహారాల పాలుకావడం, అప్పులు నిలిచిపోవడం, ఆఖరికి మనిషే నిలిచిపోవడం, కొండకచో ఆత్మహత్యలు చేసుకోవడం, వీరిని నమ్మి పెట్టు బడులు పెట్టినవారుకూడా నాశనం కావడం జరుగుతుంది. (ఇటువంటి గృహములలో నివశించువారికి మీరు అప్పులు ఇవ్వడం, గ్యారంటీ సంతకాలు చేయడం చేయవద్దు. ఒకవేళ తప్పనిసరిగా ఇవ్వవలసి వస్తే ఓ మంచి సిద్ధాంతిని మీరే పిలుచుకువెళ్ళి ఈశాన్యదోషమును సరిచేయించి అప్పుడు అప్పు ఇవ్వండి. ఉదా॥ మీ బావ, మీ బావమరుదులు, మీ ప్రాణ స్నేహితులు, అత్యంత ఆత్మీయులు)

11. మగ సంతానం తక్కువ. ఆడ సంతానం ఎక్కువగా ఉంటుంది.

12. హఠాత్మరణాలు సంభవించవచ్చు.

13. ఇంట తగదాలు, దాంపత్య జీవనం అధ్వాన్నం.

14. భయంకరమైన వ్యాధులు, ఎయిడ్స్, క్యాన్సర్ తదితరములైన రోగములు, వాటిద్వారా బాధపడడం లేదా మరణము.

15. భోగభాగ్యాల అద్రస్సులుండవు.

16. సంతోషం, ఆనందం గగనం.

17. అపకీర్తి పాలవటం, భ్రష్టుపట్టడం, అయ్యే పనులను వదిలి కాని పనుల కోసం అనవసరంగా తిరగడం, ఉన్న సొమ్మంతా ఖర్చుపెట్టుకోవడం.

18. వళ్ళు బరువు. మజ్జుగా ఉండడం. ఏ పని మీద ఆసక్తి చూపకపోవడం.

19. ఆలోచనలు మందంగా ఉండడం, బద్ధకంగా పనులు చేసుకోవడం తద్వారా సమయానికి దేనినీ అందుకోలేకపోవడం, ఉన్న విలువలు నాశనం కావడం.

20. ఇంటియందు ఉన్నవారి మాటకన్నా ఇతరుల మాటకు ఎక్కువ గౌరవమిచ్చి మోసపోవడం, నష్టాలు కొని తెచ్చుకోవడం, జీవితంలో దెబ్బతినడం.

21. సంతానం లేక దత్తుకు ఇతరులను తెచ్చుకోవడం.

## తూర్పు

గృహము లేదా స్థలమునకు తూర్పు భాగమునందు వీధి ఉన్నచో ఆ గృహము లేదా స్థలమును తూర్పు భాగ గృహము లేదా స్థలము అని అంటారు. ముఖ్యంగా ఈ స్థలము ఇంటియందలి మగవారిపై, సమాజంలో కుటుంబము కీర్తి ప్రతిష్ఠలపై ప్రభావం చూపిస్తుంది.

గృహం నిర్మించు సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకున్నచో కుటుంబం మొత్తము కీర్తి ప్రతిష్ఠలతో, సుఖసంతోషాలతో, భోగభాగ్యాలతో, విద్యా బుద్ధులు నేర్చిన సంతానముతో విరాజిల్లుతుంది.




సంఘమునందు ఈ కుటుంబము వారికి ఓ ప్రత్యేకమైన గుర్తింపు చిరస్థాయిగా ఉంటుంది. ఈ తూర్పు భాగ గృహమునకు ఓ విధమైన అదృష్టం ఏమంటే వీరికి సూర్యోదయము స్పష్టంగా ఉంటూ సూర్య కిరణాలు ముందుగా ఈ గృహముపై పడతాయి. సూర్య భగవానుని తొలికిరణాల శక్తి అత్యంత అపారమైనది. పూర్వకాలము నుండియే దేవతలు, ఋషులు, సాధువులు, సంతులు, ఇతర సజ్జనులు సూర్యోదయాత్ పూర్వమే నిదురలేచి, అభ్యంగన స్నానమాచరించి సూర్య భగవానునికి అర్ఘ్యం వదులుతారు. దీని అర్థములో ఒక భాగంగా ఉషా కిరణాలు అత్యంత ప్రశస్తమైనవి. వెల కట్టలేని శక్తి కూడినవి. ఇప్పటికీ మీకు గుర్తుండే ఉంటుంది. సినిమాలలో, పురాణాలలో శ్రీకృష్ణ భగవానుడు సూర్యునికి అర్ఘ్యం వదులుతుండగా గయుడు ఆకాశమార్గాన వెళుతూ ఉమ్మివేయగా ఆ ఉమ్మి శ్రీకృష్ణుని చేతిలో పడడం, శ్రీకృష్ణ పరమాత్ముడు ఆగ్రహం చెంది గయుని వెంటాడటము, గయుడు అర్జునుడి దగ్గరకు వెళ్ళి శరణు జొచ్చడం, అర్జునుడు అభయమివ్వడం, తద్వారా తదుపరి శ్రీకృష్ణార్జునయుద్ధం జరిగిన సంఘటన మీకు తెలిసినదే కదా! సాక్షాత్తూ శ్రీమహా విష్ణు స్వరూపం అయిన శ్రీకృష్ణ పరమాత్ముడే సూర్య భగవానునికి అర్ఘ్యం వదులుతున్నారంటే ఆ సూర్య కిరణాల గొప్పతనం గురించి మనము ఒకసారి ఆలోచించాలి.

నవగ్రహాలలో ఒక గ్రహమైన సూర్యుడు గ్రహాధిపతి. దేవదానవుల యుద్ధములలో మన పురాణాలు తెలిపిన ప్రకారం సూర్యుడు కూడాను శ్రీకృష్ణుని దగ్గరకు వెళ్ళి సహాయం అర్థించిన విషయం తెలిసినదే కదా. అటువంటి సూర్యునికి శ్రీకృష్ణ భగవానుడే అర్ఘ్యం వదలడం ఆశ్చర్యమే కదా. కారణం సూర్య కిరణాలు తేజస్సుకు, ధైర్యానికి, తెలివితేటలకు, మనో నిబ్బరానికి, కీర్తికి, ఆరోగ్యానికి, విద్యకు, ముఖారవిందమునకు, శత్రునాశనానికి, దైవశక్తికి ప్రతిరూపము.

రాత్రిళ్ళు దయ్యాలు తిరుగుతాయి, సూర్యోదయాత్ పూర్వమే పారిపోతాయని అంటారు. ఈ విషయాలు మీరు కూడా వినే ఉంటారు. కారణం సూర్యశక్తిని, కీడుకలిగించే దుష్టశక్తులు (భూతాలు, పిశాచాలు, దయ్యాలు, రాక్షసులు తదితరములు) ఎదుర్కోలేవు. దీనిద్వారా సూర్యకిరణాలు ఎంత శక్తి వంతమైనవో మనం అర్థం చేసుకోవచ్చు.

అటువంటి సూర్యకిరణాలు మొట్టమొదటిగా తూర్పు గృహములపై ప్రసరి స్తాయి.

ఇప్పుడు తూర్పు భాగమునందు నిర్మించిన కొన్ని గృహముల నమూనా పటములను గమనించండి.

**పటము 1**



1వ పటము : 1వ గృహము నందు తూర్పు భాగము కోత పడినది. తద్వారా తూర్పు ఈశాన్యము మరియు తూర్పు ఆగ్నేయము గృహమునకు పెరిగినవి. ఇటువంటి గృహములు లేవని మీరు అనుకోవద్దు. ఇటువంటి ఎన్నో గృహములను మనము గమనించవచ్చును. ఈ గృహమునకు తూర్పు భాగము నశించినందువల్ల అనేక అనర్థములు జరుగును. ఉన్నపేరు నాశనమయ్యి ప్రతిష్ఠ దెబ్బతినును. పైగా తూర్పు ఆగ్నేయము పెరిగి నందువల్ల అనుకోని అనర్థాలు ఎక్కువై కుటుంబ పతనానికి కారణమగును. ఇక్కడ మీకో ప్రశ్న ఉదయించవచ్చు. తూర్పు ఈశాన్యము పెరిగినది కదాఅని. ఈ గృహమునకు ఒక్క తూర్పు ఈశాన్యము మాత్రమే పెరిగినది. దీనితో పాటుగా, తూర్పు నశించడం, పైగా తూర్పు ఈశాన్య స్థల బలాన్ని తగ్గించడానికి తూర్పు ఆగ్నేయము పెరిగినదాన్ని గమనించండి.

అన్నిటికన్నా ముఖ్యంగా మీరు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ గృహము తూర్పు గృహము అనునది.

ఈ గృహమునకు రెండు నష్టాలు కలవు. 1. తూర్పు భాగము కోత పడటం, 2. తూర్పు ఆగ్నేయం పెరగడం. లాభము ఒకటి. అది తూర్పు ఈశాన్యం పెరగడం. ఇక మంచి ఎక్కువ లేదా చెడు ఎక్కువ అనేది మీ విశ్లేషణకే వదిలేస్తున్నాను. పూర్తి ఫలితాల గురించి తరువాత చర్చించుకుందాము.

క్రింది పటమును గమనించండి.




2వ పటము : ఈ గృహమునకు తూర్పు భాగము పెరిగినది. తద్వారా తూర్పు ఈశాన్యము మరియు తూర్పు ఆగ్నేయము కోత పడినది. తూర్పు ఈశాన్య భాగము కోతపడడం వల్ల ఏ విషయంలో కూడా అభివృద్ధి అనేది ఉండదు. అది వంశము కానీయండి, ధనము కానీయండి, వ్యాపారం కానీయండి ఇతరత్రా ఏదైనా కానీయండి. తూర్పు ఆగ్నేయము కోతపడినందు వల్ల శుభమే. అయితే తూర్పు ఈశాన్యము నష్టపోవడం జరిగినది. ఇటువంటి గృహములు కలిగిన వారు అత్యవసరంగా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

ఈ క్రింది పటమును గమనించండి.



3వ పటము : పటములోని గృహమును గమనించారు గదా! ఈ గృహమునకు తూర్పు ఈశాన్యము మరియు తూర్పు కోల్పోయినది. అయితే తూర్పు ఆగ్నేయం పెరిగినది. ఈ తూర్పు వీధి గృహంలో అత్యంత ప్రాముఖ్యత గలిగిన ఈశాన్యము మరియు తూర్పు భాగములను నష్టపోయారు. పైగా తూర్పు ఆగ్నేయం పెరగడం వలన అనేక నష్టాలను ఎదుర్కోవలసి ఉంటుంది.

ఈ కుటుంబము యందలి వారికి ఏ అభివృద్ధి లేకపోగా నిరంతర కష్టాలను మరియు నష్టాలను రుచి చూస్తూ ఉండాలి. ఉద్రేకము మహావేగంగా ఉంటుంది. అన్ని విధాల కష్ట నష్టాలను ఎదుర్కోవలసి ఉంటుంది. పూర్తి ఫలితాలను తరువాత తెలుసుకుందాము. – క్రింది పటమును గమనించండి.




4వ పటము : ఇటువంటి గృహము కేవలము అదృష్టవంతులను మాత్రమే వరిస్తుంది. ఈ గృహమునకు తూర్పు ఈశాన్యము పెరగడం గమనించండి. తద్వారా ఈ గృహముయందలి నివశించువారికి అనేక విధాల అభివృద్ధి కలుగుతూ రోజుకో పండుగలా గృహము గడుస్తుంది. ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో, భోగభాగ్యాలతో తులతూగుతారు.

**సత్ఫలితములు :**

1. ఈ తూర్పుభాగ గృహముయందు నివశించువారు వాస్తు రీత్యా గృహమును నిర్మించుకొన్నచో అనేక విధాలుగా వీరు అభివృద్ధి చెందుతూ సమాజానికి ఉపయోగపడుతారు. (ఒకవేళ మీరు ఇటువంటి స్థలముయందు గృహము నిర్మించుకోదలిస్తే ఒక అనుభవజ్ఞుడు, నీతిమంతుడైన వాస్తు సిద్ధాంతిని కలిసి స్థల పరిశీలనగావించి తగిన ప్లానును అతని నుండి పొంది గృహమును నిర్మించుకోవలసినదిగా నా ప్రార్థన – రచయిత)
2. తూర్పు భాగముయందు ఎక్కువ స్థలమును వదిలి, పశ్చిమ భాగమున తక్కువ స్థలమును వదిలి, ఉత్తర భాగమున ఎక్కువ స్థలమును వదిలి మరియు దక్షిణ భాగమున తక్కువ స్థలమును వదిలి గృహనిర్మాణమును గావింపుము.

క్రింది ప్లానును గమనించండి.



ఈ విధంగా గృహనిర్మాణం గావించుకోండి. తూర్పు భాగముయందు ఇటువంటి గృహనిర్మాణం వల్ల గృహముయందు నివశించువారు కీర్తి ప్రతిష్ఠలు కలిగి ఉంటారు. ధనధాన్యాలతో, సుఖసంతోషాలతో, భోగభాగ్యాలతో, నిత్యకళ్యాణం పచ్చతోరణంగా, ప్రతిదినమూ ఓ నూతన సంవత్సరారంభ సంతోషంగా, కులాసాగా, సరదాగా గడిచిపోతుంది.

3. ఈ గృహముయందలి పిల్లలు మంచి అభివృద్ధి కలిగి, ప్రయోజకులౌతారు.
4. వంశవృద్ధి ఉంటుంది. అయితే ఈశాన్య విషయంలో జాగ్రత్తలు తీసు కోవాలి.
5. తూర్పు భాగ గృహములయందు, తూర్పు భాగము పల్లమైనచో సకల ఐశ్వర్యాలు పొందుతారు.
6. ఇటువంటి గృహములయందు వారు ప్రహరీ గోడను నిర్మించు సమయంలో పశ్చిమ ప్రహరీ గోడను బాగా ఎత్తుగా, వెడల్పుగా, మందంగా, బలంగా నిర్మించుకొన్నచో ఒకవేళ ఈ గృహంయందు వారు రాజకీయములలో ఉన్నచో వారికి రాజకీయ పార్టీలో ఓ చక్కటి గుర్తింపు మరియు విలువ ఉంటుంది. వీరి మాటకు ఓ ప్రత్యేకత ఉంటుంది. (ఇరు దిశల ప్రహరీ గోడలు అనగా తూర్పు ప్రహరీ గోడ మరియు పశ్చిమ ప్రహరీ గోడ సరిసమానంగా ఉండవచ్చు. కానీ ఎట్టి పరిస్థితులలోను తూర్పు ప్రహరీ గోడ పశ్చిమ ప్రహరీ గోడ కంటే ఎత్తుగా ఉండరాదు.)
7. పశ్చిమ ప్రహరీ గోడను ఆనుకొని బలమైన నిండు అరుగులు నిర్మించుకున్నచో శత్రునాశనం జరుగును. ఏదైనా ఋణం ఉంటే అవి తీరును. ధనము బాగా అభివృద్ధి చెందును.
8. వాడుకనీరు తూర్పు ఈశాన్యం ద్వారా బయటకు వెళితే ఆరోగ్యము, ఐశ్వర్యము బాగా అభివృద్ధి చెందును. మనశ్శాంతి బాగుండును. అనుకున్న పనులు త్వరగా జరుగును.
9. ఉత్తరము ఖాళీ స్థలము వదిలినచో సకల ఐశ్వర్యములు పొందుదురు. స్త్రీల ఆరోగ్యము బాగుండును. ధనము దినదినమూ అభివృద్ధి చెందును.
10. తూర్పు వాలుగల వరండాను ఈశాన్యము కోతపడకుండగా నిర్మించుకొన్నచో ఆరోగ్యము బాగుండును మరియు అభివృద్ధి ఉండును.
11. బాల్కనీ తప్పనిసరిగా వచ్చులాగున నిర్మాణం గావించు కోండి. అయితే ఎటువంటి పరిస్థితులలోను ఈశాన్యము కోతపడరాదు. ఈ రకమైన నిర్మాణం వలన ధనాభివృద్ధి, వంశాభివృద్ధి, యశస్సు, ప్రతిష్ఠ అభివృద్ధి అగును.
12. ఈ గృహమును వాస్తురీత్యా నిర్మించుకున్నచో మీ పిల్లలు విద్యలో ఉన్నతులై వారి స్నేహితులందరూ కాలక్షేపము కొరకు మీ గృహమునకే చేరుకుందురు స్థల ప్రభావం వల్ల వారిలో మార్పులొచ్చి వారూ అభివృద్ధిలోకి వత్తురు. అయితే మీ అబ్బాయికి మాత్రం వారి మధ్యలో ఓ ప్రత్యేక గుర్తింపు కలిగి నాయకత్వ లక్షణాలు గోచరిస్తూ అజమాయిషీ యోగం ఉంటుంది.

సాధారణంగా మనకు వాస్తుశాస్త్రంపై అనేక ప్రశ్నలు ఉదయిస్తుంటాయి. **"వాస్తు ప్రశ్నలు - సమాధానములు"** పుస్తకములో వాస్తు శాస్త్రంపై గల ప్రశ్నలను మరియు వాటికి సమాధానములను తెలియజేయడమైనది. అన్నిటికన్నా ముఖ్యంగా ఈ పుస్తకంలో వాడినటువంటి థీమ్ అందరినీ అలరింపజేసినది. వాస్తు శాస్త్ర ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఆహ్లాద పూరితంగా పుస్తక రచనను స్వంతం చేసుకున్న **"వాస్తు ప్రశ్నలు - సమాధానములు"** *e-book* పుస్తకమును అతి తక్కువ ధరకు మీకు అందుబాటులో ఉంచడమైనది.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

13. ఈ పటమును గమనించండి.

పటము 6




పై పటమును జాగ్రత్తగా గమనించండి. ఇక్కడ ఒక ఈశాన్య గృహము మరియు తూర్పు గృహము ఉన్నాయి. ఒక ప్రత్యేకత ఉంది. మనము తూర్పు గృహము గురించి మాట్లాడుకుంటున్నాము. పై తూర్పు గృహము నకు ఉత్తరము ఖాళీ లేకుండుగా ఇల్లు నిర్మించుకున్నచో అనగా ఈశాన్య గృహము దక్షిణభాగమునకు హద్దు చేసుకుని గృహము నిర్మించుకున్నచో ఈశాన్య గృహమునందు నివశించువారికి మీరు చేసిన ఈ నిర్మాణం వల్ల వారికి సత్ఫలితములు ఇంకా ఎక్కువ అగును. వారికి ధనము విపరీతంగా కూడును.

ఒకవేళ మీరు మీ తూర్పుభాగ గృహమునకు ఉత్తరము ఖాళీ స్థలము వదిలి నిర్మించుకున్నచో ఈశాన్య భాగ గృహముయందలి వారికి పై చెప్పుకున్న లాభములు జరుగవు.

14. పై 6వ పటమును ఇంకొకసారి గమనించండి. ఈశాన్య గృహం వారు దక్షిణం గోడను బాగా ఎత్తుగా నిర్మించుకొని ఉన్నచో ఆ ప్రహరీ గోడ మీ స్థలమునకు ఉత్తరపు గోడ అయ్యివుంటుంది. ఒకవేళ ఈశాన్య గృహపువారు ఈ ప్రహరీగోడను ఇరువురికీ మధ్య వర్తిత్వముగా పత్తల గోడగా అనగా గోడయందు చెరి సమానము ఒప్పుకున్నచో, మీరు మీ స్థలముయందు దక్షిణపుగోడను తప్పనిసరిగా ఉత్తరపు గోడకన్ననూ ఎత్తుగా నిర్మించుకోవలెను.

ఒకవేళ ప్రక్కింటివారు అనగా ఈశాన్య గృహం వారు మధ్యవర్తిత్వ మునకు ఒప్పుకోక వారి గోడయందు భాగమును ఇవ్వకపోయినట్లయితే మీరు కచ్చితముగా ఉత్తరము గోడను ఇంకొకదానిని నిర్మించుకోదలిస్తే, ఈశాన్యగృహపు వారి దక్షిణగోడకు కనీసం 6 అంగుళాల స్థలమైననూ వదిలి, ఈశాన్యగృహపువారి దక్షిణపు గోడ కన్ననూ, మీ గృహము యందు కట్టబడుచున్న దక్షిణపు గోడను ఇంకాస్త ఎత్తుగా నిర్మించుకోవలసి ఉంటుంది.

15. మీ గృహమునకు ఉత్తర భాగాన ఉన్న గృహమువారు ప్రహరీ గోడ నిర్మించక డైరెక్టుగా గృహమును నిర్మించుకొని ఉన్నచో మీరు మీ గృహమునకు ఉత్తర భాగమున ప్రహరీ గోడను వారి గృహమునకు కనీసం 6 అంగుళాలు వదిలి మీ ఉత్తరపు ప్రహరీగోడను కనీసం నాలుగు అడుగులు తగ్గకుండగా వేసుకోవడం వలన మంచి శుభఫలితములు మీరు పొందగలరు.

16. మీ గృహమునకు దక్షిణభాగము గృహం వారు మీ దక్షిణ ప్రహరీ గోడను అంటుకొని నిర్మాణం చేసినచో మీకు ధనవృద్ధి అధికమగును. స్త్రీలు సుఖింతురు. మనశ్శాంతి బాగుండును. అయితే దక్షిణ గృహముయందలి వారింట ఉత్తర భాగము లేదా ఉత్తర ఈశాన్యము నందు బావులు ఉండరాదు.

17. తూర్పు గృహముయందలి వారికి పశ్చిమ ప్రహారీ గోడనానుకొని, పశ్చిమ భాగము వారు ప్రహారీ కట్టక గృహమును నిర్మించుకున్నచో మీ కీర్తి ప్రతిష్ఠలు మీ ఊరి పొలిమేరలు దాటును. వైద్యునకు మీరు ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదు. ఆరోగ్యము బాగుండును. అయితే పశ్చిమ గృహముయందలి వారింట ఈశాన్య భాగము లేదా తూర్పు భాగము నందు బావులు ఉండరాదు.

**చెడు ఫలితములు :**

1. తూర్పు భాగముయందలి గృహమునకు తూర్పు ఎటువంటి పరిస్థితులలోను లోపించరాదు. (పటము 1,2,3 చూడుడు) ఈ విధమైన లోపముల వల్ల సమాజంలో పేరు భ్రష్టుపట్టిపోవును. నలుగురు కలిసినపుడు మీ విషయం స్ఫురణకు వచ్చినప్పుడు మీ గురించి చెడు మాటలు మాట్లాడుదురు.
2. తూర్పు ఆగ్నేయం పెరిగినందువల్ల అనేక దుష్టఫలితములు, దుస్సంఘటనలు జరగును. అకస్మాత్తుగా జరిగే దుస్సంఘనల వల్ల మీ బుద్ధి నశించి మతి భ్రమణం జరిగే అవకాశం ఎక్కువ. దెబ్బపై దెబ్బ పడును.
3. మీ పిల్లలు అభివృద్ధిలోకి రారు.
4. ధనము హరించుకుపోవును.
5. అనారోగ్యము పాలగుదురు.
6. ఈ తూర్పు భాగ గృహముల యందు తూర్పున ఖాళీ స్థలము తక్కువగా ఉండి, పశ్చిమమున ఖాళీ స్థలము ఎక్కువగా ఉన్నచో శత్రుబాధ, శత్రు భయము ఉండును. ఋణబాధ అధికమగును. మీకు ఋణమిచ్చిన వాడి కోరికలన్నియూ మీరు తీర్చవలసి ఉంటుంది.
7. తూర్పు భాగమున ప్రహారీ గోడ ఎత్తుగా ఉండి, పడమర భాగమున ప్రహారీ గోడ తక్కువ ఎత్తుగా ఉండిన ఆ ఇంట ఆనారోగ్యము తాండవించును.
8. తూర్పు భాగముయందు గృహము వారికి పశ్చిమ భాగమున ఎటువంటి పరిస్థితులలోను గుంతలు ఉండరాదు. తూర్పు భాగమునకన్నా పశ్చిమ భాగము పల్లముగా ఉండరాదు. ఒకవేళ ఇలా ఉంటే దీర్ఘవ్యాధులను యజమాని అనుభవిస్తూ ఒక్కొక్కసారి మరణం కూడా సంభవించును.
9. ఇంట పసిబిడ్డలు ఉన్నవారు తూర్పున గానీ, ఈశాన్యమునగానీ రాళ్ళు, దిబ్బలు వేసుకోరాదు. తద్వారా పసిబిడ్డల ఆరోగ్యానికి ప్రమాదము. ధన నష్టము కూడా సంభవించును.
10. తూర్పున బరువు ఎక్కువుండి పశ్చిమమున బరువు లేకుండా ఉన్నట్లయితే అనారోగ్యము, ధననష్టము సంభవము. కీర్తి ప్రతిష్టలకు చిల్లు పడును.
11. తూర్పు భాగము బాగా పల్లముండి విశాలంగా ఉన్నచో గృహస్థులు తృప్తి కరమైన జీవనాన్ని అనుభవిస్తూ ఇతరులకు సైతం ఆదర్శ ప్రాయంగా, విజయ వంతంగా జీవనమును గడపగలరు.

గృహ నిర్మాణం కోసం ఎలాంటి స్థలమును కొనాలి, గృహమును ఎలా నిర్మించుకోవాలి, కట్టిన గృహమును కొను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఉన్న గృహములో చేయవలసిన వాస్తు సవరణలు ఇత్యాది ఎన్నో వందల విషయాలను ఓర్పుతో ఏరి, కూర్చి అందించినటువంటి **"శుభవాస్తు సలహాలు"** *e-book* ను ఇప్పుడే మీ స్వంతం చేసుకోండి. వెల మీరు ఊహించలేనంత తక్కువ ధర.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

# ఆగ్నేయం

పటము 1




అష్టదిక్కుల యందు ఆగ్నేయము ఓ దిక్కు (మూల). అతిరథ మహారథులను కూడా దోషమున్న ఆగ్నేయ గృహములో నివశింపజేసిన వారిని సర్వనాశనం చేసి భవిష్యత్తులో ఎందుకూ కొరగాకుండా చేయు శక్తి దోషపూరితమైన ఆగ్నేయ గృహములో ఉంది. బ్రతికుండగనే నరకమును చూడగలరు.

(ఆగ్నేయ గృహములో ఏ పాటి దోషమున్ననూ ఏ మాత్రమూ ఆలస్యం చేయక మంచి అనుభవమున్న వాస్తు శాస్త్రవేత్తచేత మీ గృహమును పరిశీలింప జేయించు కొని దోషాలన్నింటిని తొలగించుకోవలసినదిగా నా ప్రార్థన. దోషమున్న ఆగ్నేయ గృహము విషయంలో మాత్రము రాజీ పడడం అవివేకము. ఆలస్యం అమృతం విషం అను సూక్తి కచ్చితముగా ఈ ఆగ్నేయము మూలకు సరిపోతుంది. సాధ్యమైనంతవరకు ఈ పుస్తకములో దోషాలు తొలగించుకొనే మార్గాలు సూచిస్తాను. నేను తెలిపినది కాక ఇతర బాధలు మీరు పడుతున్నట్లైతే తప్పనిసరిగా నాకు మీ సమస్యలన్నీ తెలుపుతూ ఉత్తరం వ్రాయవచ్చు.)

తూర్పు వీధి మరియు దక్షిణ వీధి గల గృహమును ఆగ్నేయ గృహము అందురు. ఆగ్నేయ గృహమునకు తప్పనిసరిగా తూర్పు వీధి మరియు దక్షిణ వీధి ఉండి తీరాలి. ఈ రెంటిలో ఏది లేకపోయినా ఆగ్నేయ గృహము కాదు.

మీరు గృహము కానీ స్థలము కానీ కొనదలిస్తే ఆగ్నేయ భాగ స్థలము ఉన్నట్లయితే దయచేసి కొనవద్దు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో కొనదలిస్తే సంపూర్ణ విద్య తెలిసిన వాస్తు శాస్త్రవేత్తచే గృహమును (స్థలమును) పరిశీలింప జేయించుకొని మాత్రమే కొనడం మంచిదని నా ఉద్దేశ్యం.

ముఖ్యంగా ఆగ్నేయ గృహముయందు నివశించువారికి సత్ఫలితముల కన్నా దుష్ఫలితములు ఎక్కువగా ఉంటాయి.

ఆగ్నేయ గృహము ఇతర గృహములకన్నా తక్కువ వాస్తు బలమును కలిగి ఉంటుందని మీకు ఈ పాటికే అర్థం అయ్యి ఉంటుంది. అయితే సరియైన విధంగా వాస్తు రీత్యా నిర్మాణం చేసుకున్ననూ, లేదా వాస్తు రీత్యా సవరణలు గావించిననూ ఇతర దిక్కుల గృహముల మాదిరి యోగించు అవకాశం ఉంది. ఒకవేళ మీ గృహము ఆగ్నేయ గృహము అయినచో కంగారు పడకుండా వాస్తు రీత్యా సవరణలు గావించుకొన్నచో అన్ని విధాలా సమయము కలిసివచ్చును.

ముఖ్యంగా ఆగ్నేయ గృహ ప్రభావము ఇంటి యందలి ఆడపిల్లలపై తప్ప అందరిపై ప్రభావం ఉంటుంది.

అయితే ఏ మాత్రము ఉత్తరము, ఉత్తర వాయువ్య దోషమున్నచో ఆడపిల్లలపై కూడా ఆగ్నేయ దోష ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా ఇంటియందలి మగసంతానంపై, ఆడవారిపై దీని ప్రభావం విపరీతంగా ఉంటుంది.

కొన్ని ఆగ్నేయ గృహ నమూనాలను ఈ క్రింద గమనించండి.




2వ పటము : ఈ గృహమునకు తూర్పు ఆగ్నేయము వీధి లేకుండా ఉండటం గమనిస్తున్నారు గదా. 1వ పటమునందు తూర్పు ఆగ్నేయం వీధి ఉన్నది (నాలుగు రోడ్ల కూడలి). 2వ పటమునందు అనగా పై పటమునందు తూర్పు ఆగ్నేయ వీధి లేదు. 1వ పటములోని గృహము కన్నా 2వ పటములోని గృహమునకు తూర్పు ఆగ్నేయ వీధి లేనందువల్ల కాస్త చెడు ఫలితములు తక్కువ. ఇటువంటి గృహములు 1వ పటము యందలి దుష్ప్రభావముల కన్ననూ తక్కువగా దుష్ప్రభావము ను చూపించును.




3వ పటము : ఈ ఆగ్నేయ గృహమునకు స్వతహాగానే ఆగ్నేయ భాగము వంపుగా తగ్గినది. తద్వారా వీరికి కాస్త చెడు దోషములు తక్కువగా ఉండును. ఆగ్నేయమూల గృహమునందు ఆగ్నేయ భాగం తగ్గడము శుభమే కదా!




4వ పటము : పై గృహమును గమనించండి. 3వ పటములోని గృహము మాదిరే ఈ గృహమునకు ఆగ్నేయభాగము లోపించినది. ఈ గృహం యందు నివశించువారికి ఆగ్నేయ దోష ఫలితములు తక్కువగా

ఉండును. కొండకచో తూర్పు ఈశాన్యము పెరిగినందువల్ల శుభకరము. పైగా 4వ పటముయందలి గృహమునకు తూర్పు ఆగ్నేయ వీధిలేకుండా పోవడము చూడవచ్చును. ఇటువంటి గృహములు ఆగ్నేయ గృహమైననూ ఆ చెడు ఫలితాలు చాలా తక్కువగా ఉండును. ముఖ్యంగా పై గృహమునందు ఆగ్నేయము లోపించడము జరిగినది. ఇది మంచి శుభ పరిణామము.




5వ పటము : పై గృహమును గమనించండి. అసలే కోతి ఆపై కల్లు తాగింది, నెత్తిపై తాటికాయ పడింది. తందానా తాన తాన తందానా. ఈ రకంగా ఈ గృహముయందలి వారి పరిస్థితి ఉంటుంది. అసలే ఆగ్నేయ భాగం, పైగా ఈశాన్య కోతపడింది. తద్వారా తూర్పు ఆగ్నేయం పెరిగినది. ఇటువంటి గృహముయందు నివశించువారి పరిస్థితులు దినగండం, నూరేళ్ళాయుష్షు.

**సత్ఫలితాలు :**

1. ఆగ్నేయ భాగ గృహము యందు నివశించువారు ఈశాన్య భాగము నందు బావి గాని, బోరుగాని, గుంతగాని ఉన్నచో, ఉత్తర భాగము ఎక్కువ ఖాళీ స్థలము వదిలినచో ఈ గృహము యోగించును. ఇంట నివశించువారికి ఏ తొందర లేకుండుగా ఉండును.
2. ఆగ్నేయ గృహమునకు దక్షిణ ఆగ్నేయం వీధిపోటు తగిలినచో మరియు గృహముయందు తూర్పు భాగము బాగా ఖాళీ జాగా ఉన్నచో ధనము మరియు కీర్తి లభించును. ఇంట ఆడపిల్లలకు త్వరగా పెళ్ళిళ్ళు అగును. (అయితే ఉత్తరము ఖాళీ జాగా ఉండాలి).
3. ఆగ్నేయ గృహముయందు ఆగ్నేయ భాగము తగ్గినచో (3వ మరియు 4వ పటములను గమనించండి) ఇంట మగవారు రాజసం ఒలకబోతురు. రాజకీయంగా మంచి పలుకుబడి ఉండును. మాట చాలా స్పష్టంగా ఉండును.
4. ఆగ్నేయ గృహమునందు నివశించువారికి చక్కటి ఫలితములు రావలెనన్న ఈ క్రింది సూచనలను పాటించండి.
   A) ఉత్తరము ఖాళీజాగా (స్థలము) తప్పనిసరి.
   B) తూర్పున ఖాళీస్థలము తప్పనిసరి.
   C) బావి, బోరు, గుంత తదితరములు ఉత్తర ఈశాన్య భాగమున వేసుకోవడం చాలా సత్ఫలితములు ఇస్తాయి.
   D) దక్షిణ భాగము, నైఋతి భాగమున మరియు పశ్చిమ భాగమున బలమైన, నిండైన రాతి అరుగులను నిర్మించుకోవడం సర్వదా శుభప్రదము.

E) దక్షిణ ఆగ్నేయం మొదలు నైఋతిని కలుపుతూ పశ్చిమ వాయువ్యము వరకు బలమైన వృక్షములను పెంచుకోవడము సర్వదా శ్రేయస్కరము.

F) ఆగ్నేయ భాగ గృహమునకు పశ్చిమ భాగమున ఎక్కువ ఖాళీ స్థలము మంచిదికాదు. పశ్చిమ ప్రహారీగోడ వెలుపల ఆట స్థలములు, ఖాళీ స్థలములు ఉండడం లేదా పశ్చిమ గృహము వారి తూర్పు భాగము ఎక్కువ ఖాళీ స్థలము ఉండడం కూడా శ్రేయస్కరం కాదు.

G) గృహమునకు ఉత్తర భాగం అమ్మకమునకు వస్తే తప్పని సరిగా కొనాలి. తద్వారా మీకు మంచి శుభఫలితములు కలుగును.

H) పశ్చిమము, నైఋతి భాగములను బాగా ఎత్తుగా చేసుకొని తూర్పు, ఉత్తర, ఈశాన్యములను పల్లము చేసుకున్నచో వాస్తు పట్టు కలిగి, గృహము బాగా యోగించును.

I) ఆగ్నేయ భాగమును గుండ్రముగా చేసుకున్నచో ఆగ్నేయ భాగ దోషఫలితాలు తగ్గి, ఈశాన్యము పెరగడం వలన సత్ఫలితము లు లభించును.

J) ఆగ్నేయ భాగ గృహముయందలి వారు తప్పనిసరిగా వంట గదిని ఆగ్నేయ భాగమునందే నిర్మించుకోవలెను. తద్వారా శుభ ఫలితములు అందును.

K) ఉత్తమోత్తమముగా ఆగ్నేయభాగ గృహమునకు అనేక విధాలా శుభఫలితములు కలుగవలెనన్న, ఆగ్నేయ భాగ దోషములు నశించవలెనన్న ఈ సూచనలను పాటించండి. తద్వారా ఆగ్నేయ భాగ దోషములు పూర్తిగా నశించును.

5) ఆగ్నేయ భాగమును కాస్త స్థలమును ఇంటినుండి వేరుచేసి అమ్మడం లేదా బాడుగకు ఇవ్వడం.

క్రింది పటమును గమనించండి.




పటము 6

6వ పటము : ఈ విధానంలో గృహమునకు ఆగ్నేయభాగము వదులుకోవడం వల్ల ఆగ్నేయ భాగదోష ఫలితములను తొలగించు కున్న వారమవుతాము. తద్వారా తూర్పు ఈశాన్యము పెరిగి గృహము బృహత్తరంగా అభివృద్ధి చెందును.

2) ఏదైనా అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులను తూర్పు ఆగ్నేయం నందు ఏర్పాటుచేయడం వల్ల ఆగ్నేయదోష ఫలితములు తగ్గును.

3) గుబురుగా పెరుగు చెట్లను గృహము యొక్క ఆగ్నేయ బయటభాగము నందు నాటుకున్నచో ఆగ్నేయ దోషఫలితములు తగ్గి గృహము యోగించును.

**దుష్ఫలితములు :**

(ఉత్తర భాగము మరియు తూర్పు భాగము ఖాళీ స్థలము లేకుండా పోవడం, ఉత్తరము లేదా తూర్పు ఎత్తుగా ఉండడం, నైఋతి గుంతలుండడం లేదా పల్లంగా ఉండడం, ఈశాన్య దోషములు వుండడం, దక్షిణ నైఋతి, పశ్చిమ నైఋతి వీధిపోట్లు కలిగి ఉండడం, తూర్పు ఆగ్నేయ వీధిపోట్లు కలిగివుండడం, దక్షిణము లేదా పశ్చిమము పల్లమై ఉండడం, తూర్పు ఆగ్నేయము పెరిగి ఉండడం, ఆగ్నేయ నడక, ఆగ్నేయ ద్వారములు, దక్షిణ నైఋతి, పశ్చిమ నైఋతి ద్వారములు ఉండడం, వాయువ్య గుంతలు ఉండడం, ఇతరత్రా దోషములుంటే)

1. ఎన్ని కావాలంటే అన్ని దుష్ఫలితములు ఆగ్నేయ భాగ గృహమునకు ఉండును. మొత్తము గృహములయందలి అన్నిటి పైకి ఆగ్నేయ భాగ గృహము వాస్తురీత్యా బలహీనంగా ఉండును.
2. ఆగ్నేయభాగ గృహముయందు ఏ చిన్నపాటి దోషమున్ననూ కోర్టు కేసులు, పోలీసుస్టేషనుల చుట్టూ తిరగడం, అప్పుల పాలవడం, సంభవించును.
3. ఇంట మగ పిల్లలు ఇల్లు వదిలి పారిపోవుదురు.
4. సావాస దోషములు ఎక్కువై ఉన్న డబ్బునంతనూ దుబారా ఖర్చులు చేసి సంఘంలో చెడ్డపేరు తెచ్చుకుందురు.
5. అవిద్య. ఈ గృహమునందలి నివశించు పిల్లలకు విద్య సరిగా రాదు. స్కూలు నందు, కాలేజీల నందు కాపీలు కొట్టడం, కాపీలు కొడుతూ చిక్కి గురువులచే చీవాట్లు పెట్టించుకోవడం, తద్వారా ఇతర పిల్లల ముందు అవమానాల పాలుకావడం, విద్య నేర్పించు గురువులపైకి దండెత్తిపోవడం జరుగును.
6. స్కూలు, కాలేజీనందు ఇతర పిల్లలతో వ్యవహారాలు, గలాటాలు పెట్టుకోవడం, ఇంటియందు పెద్దవారికి చెప్పకుండా సినిమాలకు పోవడం, బ్లూ ఫిలింలు చూడడం చేయుదురు.
7. దుర్వ్యసనములు పాలవడం.
8. చిన్నపిల్లలే పెద్ద పనులుచేయడం, చెడ్డపేరు తెచ్చుకోవడం సర్వ సాధారణం.
9. చిన్న వయస్సులోనే ఇతర స్త్రీలపై వ్యామోహం పెంచుకొని, దుబారా ఖర్చులు చేసుకుంటూ పద్ధతులు తప్పి ప్రమాదాల పాలవుతారు.
10. చిన్న వ్యవహారాలను కూడా పెద్దగా చేసుకొని గలాటలు, కొట్లాటలు గావించుకొని రక్తపాతము చేసుకుందురు.
11. ఈ ఆగ్నేయ దోషానికి నైఋతి దోషం కూడా కలిస్తే ఖూనీలు చేయడం, హత్యలు గావించడం, రక్తపు కూడు తినడం, ఇతరత్రా భయంకరమైన ఆలోచనలతో జీవనం గడుస్తుంది. ఒక్కొక్కసారి కాల్పులలో మరణించడం జరుగుతుంది.
12. ఆక్సిడెంట్లు, అగ్ని ప్రమాదాలు సర్వసాధారణము.
13. మెట్టినింటికి వెళ్ళిన ఆడబిడ్డ ఏదో ఒక కారణంచేత పుట్టింటికి చేరుకుని గుదిబండగా తయారగును. ఈమె ద్వారా వచ్చు ఖర్చుకు జేబుకు చిల్లుపడవలసిందే.
14. ఆగ్నేయ నడక ద్వారా మోసాలు చేయడం, దొరికిపోవడం సంభవము.
15. మోసగింపబడడం సాధరణమవుతుంది. పైగా ఇతరుల మధ్యలో అవమానాలు సంభవము.
16. పంచాయితీలు, వ్యవహారములు తప్పనిసరి.
17. కోర్టు వ్యాజ్యములు, పంచాయితీ పెద్దమనుషలను మేపడానికి అయ్యే ఖర్చు తడిసి మోపెడవును.

18. బూతులు అతిగా మాట్లాడుదురు.
19. అక్రమ సంబంధాలు, విషయం బయటపడడం, సంఘంలో అవమానం చెందడం పరువు కోల్పోవడం.
20. అతికి పోయి ఉన్నది పోగొట్టుకుందురు.
21. ఉద్రేకమైన ఆలోచనలతో మెదడులోని నరాలు చిట్లును.
22. ఆత్మహత్యా ప్రయత్నాలు.
23. మగసంతతి నశించును.
24. ఇంటి ఆడవారు పెత్తనము చేయుదురు.
25. దుష్టశక్తుల కోసం మరియు మంత్రశక్తుల కోసం ప్రయత్నాలు చేసి ఉన్న సొమ్మంతయూ నాశనం కావించుకుందురు.
26. నిధుల కొరకు ప్రయత్నాలు చేయుదురు. ధన నష్టం సంభవం.
27. అవమానాలు, అప్పులు తథ్యం.
28. రెండవ పెళ్ళి లేదా అక్రమ సంబంధం లేదా ఉంచుకోవడం జరుగును.
29. వ్యాధుల పాలవడం, ఆరోగ్యము నశించిపోవడం.
30. సిగరెట్లు అతిగా తాగడం, మద్యం అలవాటు మాంసం తినడం.
31. అకాల మరణం (నైఋతి దోషం ఉంటే).
32. గృహముయందలి వారు ఒకరికొకరు సరిపోక వాదులాడుకుంటూ కొట్లాడుకుంటూ, జుట్టుపట్టుకొని తన్నుకుంటూ, పంచాయితీల కొరకు పరాయివారి పంచకు చేరుదురు.
33. భార్యా భర్తల మధ్యలో విపరీతమైన గలాటలు ఉండును. ఈ ఆగ్నేయ గృహంనందు మాత్రము భర్త చేతిలో భార్య విపరీతమైన కష్టాలు అనుభవించును. భార్యను భర్త గొడ్డును బాదినట్లుగా బాదును. బయటకు, లేదా తన మనసులోనే భర్త గురించి చాలా నీచంగా ఊహించుకొనును. వీరి గలాటాలు బయట సమాజంలో తెలియును. పరువు వీధికెక్కును.
34. భార్యా భర్తల గొడవల మధ్యలో పిల్లలు బలి అవుదురు. భర్త భార్య పుట్టింటివారిని అవమానించును. లేదా గొడవలు పెట్టుకొనును.
35. ఆగ్నేయ నడక ఎక్కువ దినాలు ఉంటే తప్పుడు పనులు చేయడం, ఏదో విధంగా చట్టానికి వ్యతిరేకంగా పనులు చేయడం జరుగుతుంది.
36. పరిష్కారం కాని సమస్యల వలయంలో చిక్కుకుపోవడం జరుగుతుంది. తద్వారా జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితులు వస్తాయి. మిమ్మల్ని గొప్పగా ఊహించు కొన్నవారి ముందు కూడా తలవంచుకోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయి.

**ఓం నమో రాఘవేంద్రాయ**

మంత్రాలయ రాఘవేంద్రస్వాముల వారి మహిమలను ఎన్నింటినో దేశవిదేశాలలో జరిగిన సంఘటనలను సేకరించి e-book గా రూపొందించడం జరిగినది. www.subhavaastu.com నుండి మీరు ఈ e-book ను ఉచితంగా పొందవచ్చును.

## దక్షిణము

పటము 1




దక్షిణ భాగ గృహం యందలి నివశించువారి ధనము, ఆరోగ్యము మరియు ఇంట ఆడవారిపై ఈ దక్షిణ భాగ శుభ అశుభ ఫలితములు ప్రభావం ఉంటుంది. దక్షిణ భాగ స్థలమునకు వాస్తు పాటించి గృహాన్ని నిర్మాణం కావించినచో కుటుంబం యందలివారిని మంచి ఉన్నతికి చేర్చును. కాలమంతయూ సరదాగా గడుచును. గృహము నిర్మించుకొనే సమయములోనే కాస్తంటే కాస్త వాస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఊహించరాని శుభ ఫలితములు కలిగి ఉన్నతమైన స్థానంలో నిలబడుదురు.

ఈ భాగ గృహముయందలివారు గృహము నిర్మించుకొనే ముందే బయటి వీధి అనగా దక్షిణపు వీధి కొలతను దృష్టిలో ఉంచుకొని గృహ నిర్మాణం గావించిన చాలా మంచి ఫలితములు ఇచ్చును. ఉదాహరణకు బయటి దక్షిణం వీధి పది అడుగులు ఉన్నచో మన గృహము నందు ఉత్తర భాగము కనీసం ఐదు అడుగులు ఖాళీ వదిలి గృహము నిర్మించుకోవలెను. ఒకవేళ ఎక్కువ స్థలము ఉన్నచో 15 అడుగులు ఉత్తర భాగము ఖాళీ స్థలము వదిలి నిర్మించుకున్నచో భూలోక వైకుంఠముగా గృహము నడుస్తుంది. కుబేరుని సమ స్థానముగా గృహము నిలుచును. ఇన్ని అడుగుల స్థలాన్ని వదలడానికి జనాభా పెరగడం వలన స్థల కొరత వలన అనుకూలంగా ఉండదు. అందువలన కనీసం బయటివీధికి అర్థ భాగమైననూ ఖాళీ స్థలము ఉత్తర భాగమునందు వదులుకోవలెను. పైన చూపించిన సంఖ్యలు మీకు ఒక అవగాహనకు మాత్రమే.

జ్యోతిష రీత్యా దక్షిణ భాగమును ఆంజనేయుడు మరియు నరసింహ స్వామి చూస్తూవుందురు. అందువలననే ఏ ఆంజనేయ స్వామి దేవస్థానముకు వెళ్ళినా స్వామివారు దక్షిణ దిక్కును చూస్తూ ఉంటారు. ఇతర దిక్కులను చూస్తూ ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాలు తక్కువ. ఈ దిక్కుకు అధిపతి యముడు. గ్రహాధిపతి కుజుడు. కుజదోషమున్నవారు ఆంజనేయస్వామిని కుజ దోష పరిహారం కావించమని ప్రార్థించడము శుభకరము.

ఈ దక్షిణ భాగముయందు గృహం నిర్మించువారు తూర్పు భాగము తక్కువ ఖాళీ స్థలము వదులడం తప్పులేకున్నా, ఉత్తర దిక్కు మాత్రము ఎక్కువ ఖాళీ స్థలము వదిలేతీరాలి.

ఈ క్రింది నమూనా పటములను గమనించండి.




2వ పటము : 2వ పటమును ఒకసారి గమనించండి. ఈ గృహము దక్షిణ భాగమును కోల్పోయినది. తూర్పు భాగ స్థలమునకు తూర్పును కోల్పోయినచో, ఉత్తర భాగ స్థలమునకు ఉత్తరమును కోల్పోయినచో ప్రమాదము, నష్టము. అయితే దక్షిణ భాగమునకు దక్షిణ స్థలము, పశ్చిమ భాగమునకు పశ్చిమ స్థలము కోల్పోయిన ప్రమాదము తక్కువ. ఇక్కడ ఒక్క సమస్య మాత్రమే ఉంటుంది. అదియే నైఋతి భాగం పెరిగి ఉంటుంది. ఇటువంటి గృహములను మీరు గమనించియే ఉంటారు.




3వ పటము : దక్షిణము వీధి గృహమునకు నైఋతిని పెంచుతూ వెళ్ళినది. ఇటువంటి గృహములను మనము ఎన్నిటినో చూడవచ్చును.

ఈ గృహమునకు కూడా నైఋతి పెరిగినది. నైఋతి పెంపువల్ల జరుగు నష్టములు ఈ గృహము యందలి వారు అనుభవించవలసి ఉంటుంది. ఇటువంటి గృహముల వారు నన్ను చాలామంది కలిసి పరిష్కారము చూపమని అడిగినందు వలన ఇక్కడనే పరిష్కారమును చూపించడం జరిగినది.



4వ పటము : ఈ పటము ద్వారా మీరు పరిష్కార మార్గము తెలుసుకోవచ్చును. పెరిగిన నైఋతి భాగమును కోత పెట్టడం వలన ఆ భాగమునందు బలమైన వృక్షములను పెంచుకోండి. తద్వారా గృహం బయట నైఋతి బరువై మీకు భద్రత కలిగించును.

**పటము 5**




5వ పటము : పై పటముయందు గృహమును దక్షిణ వీధి, ఆగ్నేయమును పెంచుతూ వెళ్ళినది. తద్వారా గృహమునకు దక్షిణ ఆగ్నేయము ఎక్కువై, నైఋతి కోతపడినది. ఇటువంటి గృహములను మనము ఎన్నిటినో గమనించవచ్చును. శుభఅశుభ ఫలితములు తరువాత తెలుసుకుందాము.

**సత్ఫలితములు :**

1. దక్షిణభాగ గృహముయందలి వారు దక్షిణభాగ ప్రహరీ గోడను బలముగా ఎత్తుగా నిర్మించుకొన్న యెడల గృహము యందు ధనము కలకాలము నిలువ వుండును. అయితే ఉత్తర ప్రహరీ గోడ దక్షిణ ప్రహరీ గోడకన్నా తక్కువ ఎత్తులో ఉండవలెను.
2. దక్షిణము ఖాళీ స్థలము కన్నా ఉత్తర భాగము ఎక్కువ ఖాళీ స్థలము వదులుకున్నచో ఇంట స్త్రీలు సుఖింతురు. ధనము ఊహించని రీతిలో అధికముగా అందును. భోజనము అయిన తరువాత తాంబూలసేవనం ద్వారా పండిన ఎర్రటి పెదవులతో భర్తను అలరారింతురు. భార్యా భర్తల అనుబంధము బలంగా ఉండును. ధనము చక్కగా వృద్ధి అగును.
3. బావిగాని, గుంతగాని, బోరుగాని తూర్పు ఈశాన్యములోకన్నా ఉత్తర ఈశాన్యములో వేసుకోవడం చాలా శుభప్రదము. తద్వారా సుఖశాంతులతో ఇల్లు కళకళలాడును. తూర్పు ఈశాన్యములో వేసుకుంటే అనర్థాలని మాత్రం కాదు.
4. ఈ గృహమునకు ఉత్తర ప్రహరీ వెలుపల ఖాళీ స్థలము గానీ, లేదా గుంతలు, కొలనులు, బావులు ఉన్నచో నిత్యకళ్యాణం పచ్చతోరణంగా ఎల్లవేళలా ధనం సమృద్ధిగా ఇంట నెలవై ఉండును. ఆడవారి మాటకు తిరుగుండదు.
5. పిల్లలకు విద్యకూడా బాగా ప్రాప్తించును.
6. చక్కటి వాస్తు పట్టుగల దక్షిణ భాగ గృహముయందలి ఆడపిల్లలకు మంచి సంబంధములు లభించి, యోగ్యుడైన భర్త లభించును.
7. ఈ గృహముయందలి మగవారికి సరైన విలువ లభించకపోయినట్లయితే తూర్పు భాగము ఖాళీస్థలము వదులుకోవడం వల్ల మరియు నేల భాగమును పల్లము చేసుకోవడం వలననూ, గృహ తూర్పు భాగమునకు ఈశాన్యము కోత పడకుండా వసారా దింపిననూ పై మూడు విషయములలో ఏ ఒక్కటి చేసిననూ దినాలు

గడుచుకొద్ది మగవారికి విలువ, మాట బలము పెరుగును. లేక పై చెప్పుకున్న మూడు విషయములూ చేసుకున్నచో మగవారికి కీర్తి ప్రతిష్ఠలు ప్రాప్తించును, ఇంట మగవారి మాట బాగా చెల్లును. ఆడవారు మగవారి పట్ల వినయ విధేయతలు కనబరుతురు. ప్రతిఒక్క విషయంలోను భర్త ఆలోచనను అనుసరించి కార్యక్రమములు కావింతురు.

8. దక్షిణ భాగమున బలమైన, నిండైన రాతి అరుగులు నిర్మించుకున్నచో, గృహముయందలి నివశించువారు ఆర్థికంగా బలపడుదురు. పైగా ఆరోగ్యము చక్కగా ఉండును. ఇతరుల మధ్యలో మాట గుర్తింపు ఉండును. బ్యాంకుయందు ధనము నిలువ వుండును.

9. ఉత్తర భాగమున పల్లము చేసుకున్నచో పాత వ్యాపారములతో పాటు కొత్తవ్యాపారాలు కూడా అనుకూలమై ధనము కూడును. మర్యాద కాపాడును. ఎంత అప్పు ఉన్ననూ తీరును.

10. ఈ దక్షిణ భాగ గృహమునకు ఉత్తర ఈశాన్య వీధిపోటు ఉన్నట్లయితే ఊహించని విధముగా సమృద్ధిగా ధనము లభించును. లేదా చేస్తున్న వ్యాపారములో విపరీతమైన లాభములు మరియు రాబడులు ఉండును.

11. దక్షిణ భాగ గృహమునకు తూర్పు ఈశాన్య వీధిపోటు ఉన్నట్లయితే మగవారికి మంచి పేరు లభించి పిల్లలు విదేశాలకు చదువు నిమిత్తమై లేదా ఉద్యోగ రీత్యా వెళ్ళుదురు.

12. గృహ ఉత్తర భాగమునకు వసారాను ఈశాన్యము తెంపు పడకుండా వాలుగా వేసుకున్నచో ఇంట స్త్రీల ఆరోగ్యము కుదుటపడును. కులాసాగా ఉందురు.

**దుష్ఫలితాలు :**

దక్షిణభాగ గృహమునకు ఏ చిన్న పొరపాటు చేసినా ధనముపైన స్త్రీల మానసిక, శారీరక ఆరోగ్యాలపైన మరియు గృహ సౌఖ్యంపైన దెబ్బ పడును.

1. దక్షిణభాగ గృహము నిర్మించునప్పుడు వీధికి బయట కాలువ వెళుతున్నప్పుడు ప్రహరీగోడ నిర్మించుకోకుండా ఏకంగా వీధికి ఆనుకొని గృహం నిర్మించుకొన్న ప్పుడు ఆ కాలువ దక్షిణభాగము పల్లమై ఇంట ఆరోగ్యాలను నాశనం చేస్తూ ధన నష్టాన్ని కావించును.

2. దక్షిణ భాగము యందు అరుగులు ఇంటిలోపల గర్భముకన్నా తక్కువగా ఉంటే ఆర్థిక నష్టం తప్పదు. ఇటువంటి పల్లము ఉన్నచో ఆర్థికంగా కుటుంబము చితికిపోవును.ఇంట పెద్దలు అనారోగ్య పాలగుదురు. పశ్చిమము, నైఋతి బాగా ఎత్తుగా ఉన్నచో మగవారు ఆరోగ్యరీత్యా బాగుందురు. ఆడవారు మాత్రము అనారోగ్యం పాలగుదురు.

3. తూర్పు భాగము మెరకగా (ఎత్తుగా) ఉన్నచో ఇంట సదా వ్యవహారములు, భార్యాభర్తల మధ్యలో కీచులాటలు కొండకచో భర్త ఇల్లు వదిలి వెళ్ళిపోవడం తటస్థించును. ఇటువంటి గృహముల యందు భార్యాభర్తల మధ్య మాటలు లేకుండా ఉండడం గమనించవచ్చు.

4. పశ్చిమభాగము పల్లమైనచో అనారోగ్యపీడితుడైన భర్తకు స్త్రీ సేవలు చేయ వలసి ఉంటుంది. ఆడవారి మాటలు భర్త పడవలసి ఉంటుంది. ఇటువంటి అవమానములు భరించలేక భర్త ఆత్మహత్య ప్రయత్నంచేసే అవకాశం ఉంది.

5. దక్షిణభాగ గృహమునకు తప్పనిసరిగా ప్రహరీగోడ నిర్మాణం చేసుకోవలెను. ఈ విధంగా చేసుకోవడం వలన

గృహ మట్టము స్థలముకన్నా, దక్షిణపు వీధి పల్లమైనచో ఈ ప్రహరీగోడ నిర్మాణం ద్వారా ఆ కీడును తొలగించుకున్న వారమవుతాము. ఇలాలేకపోతే ఆర్థిక నష్టం ఎదుర్కోవాలి.

6. సాధారణంగా దక్షిణభాగ గృహస్థులు దక్షిణ భాగముయందు వర్షంనకు, ఎండ రక్షణ కొరకు వాలు వసారా దించుకుంటారు. ఈ విధానం చాలా తప్పు. తప్పనిసరిగా మీరు వాలు వసారాలు దించుకోవలసిన పరిస్థితులు ఉంటే వాలు దక్షిణభాగము కన్ననూ ఉత్తర భాగమునకు వాలు చేస్తూ వసారా వేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. పైగా జనదృష్టి ఉంటుంది. మంచి ఫలితములు వచ్చును.

7. దక్షిణభాగము, నైఋతి, పశ్చిమము యందు ఏవైనా గుంతలు, బావులు, ఇతరత్రా పల్లము ఉండడం వలన విపరీతమైన శ్రమ, ధననష్టము, సంఘములో పేరుపోవడం, భార్యా భర్తల కీచులాటలు, బతుకు భయంగా ఉండడం సంభవము.

8. ఉత్తర భాగముయందలి వారు బలమైన గృహములు అనగా మూడంతస్థుల మేడలు లేదా అపార్ట్‌మెంట్లు తదితరములు నిర్మించుకున్నచో దక్షిణభాగ గృహస్థులు ఆర్థిక నష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది.

9. ఈ గృహమునకు దక్షణ నైఋతి పల్లమై గుంతలుండి పశ్చిమ నైఋతి వీధిపోటు తగులున్నట్లుగా గృహము వుంటే ఇంట బలవంతపు మరణాలు, ఆత్మహత్యలు, వీటికై ప్రయత్నాలు, అగౌరవం, ఆర్థికపతనమై చితికిపోవడం.

10. ఈ గృహమునకు దక్షిణ నైఋతి పల్లమై ఆగ్నేయ వీధిపోటు గృహమునకు తగులుతుంటే హత్య కావింపబడటం, ఆర్థికంగా సర్వనాశం కావడం, అయ్యో పాపం అనేవారు కానీ, సమయానికి సహాయం చేసేవారు కరువవుదురు.

**నైఋతి**




నైఋతి ఈ మాట అనుకున్నప్పుడు నిరతుడు అను రాక్షసుడు నైఋతిని ఆధిపత్యంలో ఉంచుకున్న విషయం మరియు ఒక మనిషి శవమును వాహనముగా చేసుకున్న విషయము గుర్తుకు రాక మానదు.

ఈ రాక్షసుడు, శవము అను ఈ విషయములు మననమునకు రావడం ఆలస్యం జాగ్రత్తలు తీసుకోకపోతే పారాహుషార్ ! మనిషే మాయమయ్యే ప్రమాద ముంది. అనగా మరణానికి చేరువయ్యే ప్రమాదముంది. వాయవ్యము ఆగ్నేయము మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. వ్యాపార నష్టాలు, లాభాలు మంచి చెడ్డలు వాయవ్యము, ఆగ్నేయము చూసుకుంటాయి. అదే ఈశాన్యము పుట్టుకను, నైఋతి చావులను చూసుకుంటాయి. తగిన జాగ్రత్తలు

తీసుకోకపోతే నెత్తిపై కొరివిని ఉంచుకున్నట్లే. ముందుగా వెంట్రుకలు కాలుతాయి. తరువాత తలకాయే కాలిపోతుంది. ఏ క్షణము ఏది ముంచుకొస్తుందో అర్థం కాదు. అంతలా ప్రమాదాలు నైఋతి వాస్తు దోషాల ద్వారా సంభవం. చిలకకు చెప్పినట్లుగా ఇతరులు నైఋతి గృహమును నిర్మించుకొనే సమయంలో జాగ్రత్తలు వారికి చెప్పండి. ఒక చిన్న పొరపాటు చాలు మనిషిని మొత్తం మింగేయడానికి. ప్రాణాలతో చెలగాటం ఎప్పటికీ మంచిదికాదు. ఒక్కసారి కళ్ళుమూసుకొని మీ వాహనాన్ని నడపండి. అది ఎంత ప్రమాదకరమో అప్పుడు తప్పకుండా అర్థం అవుతుంది. ఇదే ప్రమాదము నైఋతి వాస్తు దోషము వల్ల కూడా జరుగును.  ఈ నైఋతి ఫలితములు పెద్దలపై చూపించును. అనగా తల్లి దండ్రి, పెద్దకుమారుడు.

క్రింది పటమును గమనించండి.

**పటము 2**




2వ పటము :  ఇది నైఋతి గృహము. 1వ పటము మాదిరిగా పడమర వీధి, దక్షిణపు వీధులు ముందుకు సాగుతూ వెళ్ళలేదు. 1వ పటము మాదిరి ఫలితములే ఈ గృహమునకు కూడా ఉండును. అయితే ఫలితాలు ఇంకా బాగుండును. అయితే 1వ పటములో ఏ చిన్నపాటి దోషములు జరిగిననూ అనగా గృహమును పశ్చిమ దిశగా జరుగుతూ నిర్మాణం చేసుకున్నట్లయితే దక్షిణ నైఋతి వీధిపోటు  తగులును. అదే గృహము దక్షిణపు దిక్కుగా జరుగుతూ నిర్మాణం గావించినట్లయితే  పశ్చిమ నైఋతి వీధిపోటు తగులును. ఈ రెండు వీధిపోట్లు అత్యంత భయానక మైనది. ( **"వీధిపోట్లు" చదవండి** )

2వ పటములోని గృహమునకు ఈ వీధిపోట్ల పీడ ఉండదు. ఒకందుకు ఈ విషయమై ఈ గృహస్థులు నిశ్చింతగా ఉండవచ్చును. ధనము పరిపుష్టిగా ఉండును.

**పటము 3**




3వ పటము : పై పటముయందలి గృహమును గమనించండి. ఇది కూడా నైఋతిభాగ గృహమని చెప్పవచ్చు. అయితే దక్షిణవీధి తూర్పుకు సాగకుండా ఆగ్నేయ భాగంగా వెళుతూ గృహమునకు దక్షిణాగ్నేయమును ఎక్కువ కలుగజేస్తూ సాగినది. ఇటువంటి గృహముయందు నివశించువారు కొన్ని అనర్థాలను ఎదుర్కొనవలసి ఉంటుంది. పూర్తి ఫలితములు తరువాత తెలుసుకుందాము.

## నైఋతి భాగ నిర్మాణ క్రమము :

మీకు నైఋతిభాగమునందు స్థలము ఉన్నచో, అనగా దక్షిణవీధి మరియు పశ్చిమ వీధి ఉన్న స్థలము. (పటము 1,2 చూడండి) ఈ స్థలమునందు నిర్మాణము చేయదలచుకున్నచో మీరు కొన్ని వాస్తురీత్యా జాగ్రత్తలు తీసుకొని గృహము నిర్మించు కున్నచో ఆ గృహము మిమ్ములను మంచి అభివృద్ధి పథమున నిలుపుతుంది.

వాస్తుశాస్త్రరీత్యా ఈశాన్య భాగము గృహముయందలి వారికి ఎంత సత్ఫలిత ములు ఇచ్చునో వాటికి సరిసమానంగా నైఋతి గృహము యందలి నివశించువారికి ఇచ్చును. అయితే నైఋతి గృహము వాస్తురీత్యా నిర్మాణమై ఉండాలి.

1. నైఋతి భాగమునందు గృహ నిర్మాణము గావించదలచినప్పుడు ముఖ్యంగా దక్షిణ వీధి మరియు పశ్చిమ వీధులయందు పెద్ద కాలువలు, మురికి గుంటలు (డ్రైనేజీలు) ఉన్నాయేమో గమనించుకోవలెను. ఆ విధంగా డ్రైనేజీలు పెద్దగా ఉన్నప్పుడు మీ గృహమునకు తప్పనిసరిగా కాంపౌండు వాలు (ప్రహారీగోడ)ను నిర్మించుకోవలెను. ఒకవేళ ప్రహారీ గోడ నిర్మించుకోకపోతే ఆ కాలువలు (డ్రైనేజీలు) మీ స్థలమునకు నీచమై దుష్ఫలితములు ఇచ్చును.

2. కొందరు గృహస్థులు నైఋతి భాగము యందు గృహము నిర్మించుకొను సమయములో ఈ డ్రైనేజీల గురించి పట్టించుకోరు. ఏకరీతిగా నిర్మాణం గావిస్తారు. వాస్తు చూసుకోవడం మొదలు పెట్టిన తరువాత ప్రతిఒక్క విషయములోనూ తగిన విధంగా వాస్తు జాగ్రత్తలు తీసుకొన్నచో శుభములు మనకు, నష్టములు మన శత్రువులకు.

3. దక్షిణ భాగముయందుగానీ, పశ్చిమ భాగము యందు గానీ కాలువ (డ్రైనేజీ) లేకుండా ఉండడం చాలా చాలా అరుదు. తప్పనిసరిగా కాలువలు ఉంటాయి. లేకపోతే వాడుకనీరు ఎలా బయటకు వెళుతుంది. కావున నైఋతి భాగ గృహస్థులు నైఋతి భాగ స్థలముయందు ఏకరీతిగా నిర్మాణం కావించుకోకుండా(కాంపౌండువాలు) ప్రహారీగోడ నిర్మించుకొని గృహము నిర్మించుకోవడం అత్యుత్తమము. కావున కనీసం ప్రహారీ గోడ నైఋతి భాగమునకు మరియు ముఖ్య గృహమునకు కనీసం 3 అడుగులైనా ఖాళీ స్థలము వదులుకోవడం మంచిది. వీధియందలి ఉన్న దోషాలు కాంపౌండు వరకే పరిమిత మవుతాయి. ముఖ్య గృహముయందలి నివశించు మీకు ఆ దోషముల వల్ల ఏ దుష్ఫలితములు తగలవు.

4. నైఋతిభాగ గృహముయందు ఈశాన్యభాగములో తప్పనిసరిగా గుంత గానీ, బావి గానీ ఉండవలెను.

5. నైఋతి, దక్షిణ, పశ్చిమ భాగముల యందు బాగా ఎత్తుగా, బలంగా, నిండుగా ప్రహారీగోడ నిర్మించుకోవలెను.

పటము 4



4వ పటము : 4వ పటముయందలి నమూనా ప్రహరీని గమనించారా! దక్షిణ, నైఋతి, పశ్చిమ ప్రహరీ గోడలు ఎంత లావుగా, బలంగా, మందముగా నిండుగా ఉన్నదో గమనించండి.

అదే ఉత్తర, తూర్పు ప్రహరీ గోడను గమనించండి. ఎంత పలుచగా, మందంలేకుండా ఉన్నాయో గమనించండి. మీరు ఎప్పుడు గృహం నిర్మించుకున్ననూ ప్రహరీ నిర్మాణం ఈ విధంగా ఉండేలాగున చూసుకోండి. ఏ మూలకైననూ లేదా ఏ దిక్కుకైననూ ప్రహరీ నిర్మాణం మాత్రం ఈ విధంగా ఉండే లాగున నిర్మాణం గావించుకోండి. తద్వారా జీవితానికి ఓ భద్రత ఏర్పడుతుంది. బయటి దోషములు గృహమునుకు తాకవు. అప్పుడు మీ గృహము దోషరహిత మైన గృహముగా నిలుచును.

6. ప్రహరీ లోపల, గృహము బయట అనగా కాంపౌండుయందు ఉత్తరము, ఈశాన్యము, తూర్పు భాగములు పల్లముగా ఉండునట్లుగా, దక్షిణము, నైఋతి పశ్చిమములు మిర్రుగా (హెచ్చుగా), ఎత్తుగా భూమి మట్టము ఉండులాగున జాగ్రత్తలు తీసుకోండి. తద్వారా సకల సంపదలు గృహము యందు నివశించువారికి చేరును. పెద్దరికము నిలబడును.

7. నైఋతి భాగ గృహముయందు పాయిఖానా (లెట్రీను, దొడ్డి)లు నైఋతిలో నిర్మించుకోకూడదు. ఒకవేళ తప్పనిసరిగా నైఋతిభాగము యందే లెట్రీన్‌లు నిర్మించుకోవలసిన పరిస్థితులు ఉంటే బాగా ఎత్తుగా నిర్మాణం గావించుకుని అందు టాయిలెట్‌ను నిర్మించుకోండి. అయితే గుంతను మాత్రము నైఋతిభాగములో నిర్మించుకోరాదు. ఉత్తర భాగము మధ్య లేదా తూర్పు భాగ మధ్యభాగము నందు లెట్రీన్ గుంతలు నిర్మించు కోవలెను. (లెట్రీన్ గుంతల పూర్తి వివరముల కొరకు "మరుగుదొడ్డి గుంతలు" సబ్జెక్టు నందు చదవండి.) ఇదే లెట్రీన్ యందు వాడిన నీరు అలాగే నైఋతి భాగమునుండి ఎటువంటి పరిస్థితులలోను బయటకు వెళ్ళరాదు. ఈ రకంగా వెళ్ళు నీరు పూర్తి ఇంటికి నైఋతి భాగము నుండి బయటకు వెళ్ళినట్లే కదా! నైఋతి భాగము నుండి నీరు బయటకు వెళ్ళడం తప్పు. ఈ వాడుక నీరు ముందుగా ఈశాన్య భాగమునకు పంపి అటునుండి అనుకూలమైన దిక్కుకు పంపుకోవలెను. అనగా దక్షిణ ఆగ్నేయ భాగము లేదా పశ్చిమ వాయవ్య భాగము.

8. నైఋతి భాగ స్థలముయందు గృహమునకు కాంపౌండు వాలు గేటును (ప్రహరీ గేటును) దక్షిణ భాగమునకు లేదా పశ్చిమ భాగమునకు ఏర్పాటు చేసుకోవలెను. రెండు దిక్కుల యందు గేట్లు పెట్టడం నిషిద్ధము. ఈ విధంగా రెండు దిక్కులా గేట్లు పెట్టుకున్నచో వ్యవహారములు ఎక్కువగును. గలాటలు జరుగును. మంచిదికాదు.

ఒకవేళ రెండు గేట్లూ తప్పనిసరైతే దీనికో చిట్కా. నైఋతి గృహమునకు ఏ వీధి ఉచ్ఛముగా (మిర్రుగా) ఉందో ముందు గమనించండి. ఒకవేళ పశ్చిమ వీధి ఉచ్ఛముగా ఉంటే పశ్చిమ వాయవ్యమునందు గేటును ఏర్పాటు చేసుకొని పూర్తిగా నడక సాగించాలి. దక్షిణ ఆగ్నేయ భాగమునందు ఏర్పాటు చేసుకున్న గేటును చిన్నదిగా ఉండులాగున చూసుకోవాలి. మరియు ఈ గేటుకు రేకును బిగించుకోవడం చాలా మంచిది. మరియు నడకను అత్యవసరమైతే తప్ప ఈ దారి గుండా వెళ్లరాదు.

9. దక్షిణ వీధి భాగము పల్లమైనచో కాంపౌండు గేటును (ప్రహరీ గేటును) పశ్చిమ దిక్కుకు పెట్టుకోవలెను. ఒకవేళ పశ్చిమ వీధి పల్లమైనచో కాంపౌండు గేటును దక్షిణ దిక్కుకు పెట్టుకోవలెను. తద్వారా దక్షిణ, పశ్చిమ పల్లపు నీచ స్థానముల నుండి తప్పించుకున్నవారమవుతాము.

10. ఈ నైఋతిభాగ గృహము వారు దక్షిణ, నైఋతి, పశ్చిమములయందు బలమైన చెట్లను పెంచుకున్నచో మహాద్భుతమైన ఫలితములు గృహము యందు నివశించువారు అనుభవింతురు. ప్రహరీ బయట ఏమైనా

స్థలము వదులుకున్నచో చెట్లను నాటుకోవడం వల్ల ఊహించనలవికాని శుభఫలితము లకు మూలమగును.

11. నైఋతి భాగ గృహము వారు గృహముయందు ఈశాన్య భాగమున ఉండు గదిని చాలా పెద్దగా, విశాలంగా నిర్మించుకోవలెను. ఈ రకంగా నిర్మించుకోవడం అనేక లాభములకు మూలము.

12. ఇక కిటికీల విషయమై వస్తే నైఋతి భాగములో రెండు కిటికీలకు మించి వేసుకోవడం మంచిది కాదు. గృహములో నైఋతి గదియందు దక్షిణాగ్నేయమున ఒక కిటికీ మరియు పశ్చిమ వాయవ్యమున ఒక కిటికీ మాత్రము వేసుకోవచ్చును. తద్భిన్నముగా ఈశాన్య గదికి నాలుగు కిటికీల నిర్మాణము అత్యుత్తమ ఫలితములను ఇచ్చును. నైఋతి గదిలోఒక్క కిటికీ మాత్రమే వేసుకుంటే మంచిది. ఒకవేళ నైఋతి గదియందు తప్పనిసరి పరిస్థితిలో ఎక్కువ కిటికీలు కావలసినవారు ఈశాన్య భాగమునందు కూడానూ ఎక్కువ కిటికీలను వేసుకోవలసి ఉంటుంది. నైఋతి గదియందు సాధ్యమైనంతవరకు నైఋతి భాగమున (పశ్చిమ నైఋతి, దక్షిణ నైఋతి) కిటికీలు వేసుకోకపోవడం చాలా మంచిది, వేసుకుంటే చెడు ఫలితములు వస్తాయి.

13. నైఋతి భాగముయందు వీలైతే స్టోర్ రూము (కిటికీలు లేకుండా) లేదా యజమాని పడకగదిని (కిటికీలతో) నిర్మించుకోవడం మంచిది.

14. ఎండాకాలముయందు మధ్యాహ్నం తరువాత సూర్య కిరణాలు నైఋతి భాగముయందు పడతాయి. ఈ వేడిని భరించలేక నైఋతి భాగమునందు వాలు వసారాను నిర్మించుకుంటూ ఉంటారు. ఇది పూర్తిగా శాస్త్ర విరుద్ధము. నైఋతి భాగమున వాలు వసారా నిర్మించుకొని ఈశాన్య భాగము యందు వాలు వసారా వేసుకున్నచో సరిపోతుందని కొందరు భావిస్తారు. ఈ విధానము చాలా తప్పు.

**సత్ఫలితములు :**

1. వాస్తుశాస్త్ర నిర్మాణం ప్రకారం నైఋతి గృహమును నిర్మించుకున్నచో తరగని సిరులతో కుటుంబము వారు ప్రతిరోజు ఓ పండుగలా కులాసాగా సరదాగా గడుపుతారు. మీ సలహాల కోసం చాలా మంది వస్తారు.

2. ఇంటియందలి నేల మట్టము కన్నా వీధి (బయటి వీధి) నేల మట్టము మిఱ్ఱు (ఎత్తు) అయినచో భోగభాగ్యాలతో కుటుంబము వారు సంతోషముగా, ఆనందముగా ఉందురు.

3. కాంపౌండుయందలి ఖాళీ స్థలములో దక్షిణ, నైఋతి, పశ్చిమము ఎత్తుగా ఉండి ఉత్తర ఈశాన్య తూర్పు భాగములు పల్లముగా ఉండునట్లయితే కుటుంబము వారికి ఏ సమస్యలు లేకుండగ, శాంతివంతమైన జీవితం గడుపుతూ, ఆరోగ్యంగా నిత్య ధన వృద్ధితో భద్రంగా ఉందురు.

4. ఉత్తరమునకు వాలు వసారా ఈశాన్యము తెగకుండా వేసుకున్నట్లయితే నిత్య ధనాదాయముతో మరియు ఇంట స్త్రీల సంతోషాలతో సుఖంగా జీవనం గడుస్తుంది.

5. తూర్పు వాలు వసారా ఈశాన్యము తెగకుండా వేసుకున్నట్లయితే అన్ని కార్యములు శుభమగును. పైగా రాజకీయములందు ఈ కుటుంబము వారు ఉన్నట్లయితే ఓ గుర్తింపు కలిగిన పదవి లభిస్తుంది. ఈ నైఋతి గృహమునకు (ప్రహరీ అవతల) తూర్పు భాగముయందు ఇతర ఏ గృహములు లేకుండా ఖాళీ స్థలము ఉన్నచో రాజకీయ గుర్తింపు చాలా బాగా రాణిస్తుంది. వీరికి పెద్దరికము లభిస్తుంది. బంధువులు స్నేహితులు బాగా విలువ ఇస్తారు.

6. ఈశాన్యము గది బాగా విశాలముగా నిర్మించుకున్నచో (నైఋతి గదికన్నా) అనేక అద్భుతమైన ఫలితములు పొందుతూ శుభకరంగా పట్టిందల్లా బంగారంగా ఉంటుంది. అభివృద్ధి అన్ని రంగాలలోనూ కనబడుతుంది.

7. నైఋతి భాగమునందు బలమైన రాళ్ళతో అరుగులు నిర్మించుకున్నచో ధనవృద్ధి, అన్ని పనులయందు అన్ని

విధాలా అనుకూలతలు, భద్రత కలిగిన జీవనము, సంఘంలో ఓ గుర్తింపు లభించును.

8. నైఋతి భాగమునందు ఉపగృహమును వేసుకున్నచో చెప్పడం కన్నా అనుభవించడం ఇంకా బాగా ఉంటుంది. మహాద్భుతమైన శుభఫలితములు పొందడం సంభవము. అయితే ఈ ఉపగృహము యందలి నేల మట్టము ముఖ్య గృహముయందలి నేల మట్టము కన్నా ఎత్తుగా ఉండడం సరియైన విధానము. ఇలా ఉంటే సిరులు తరగవు.

9. నైఋతి భాగ గృహమునకు దక్షిణవీధి లేదా పశ్చిమవీధి అవతల గుట్టలు, కొండలు, పెద్ద మాడీలు, అపార్ట్‌మెంటులు తదితరములు ఉన్నచో గృహమునకు దినదినాభివృద్ధి దక్కుతూ ఇంద్రధనస్సులోని చూడముచ్చటైన రంగులవలె వీరి పరిస్థితి కూడా దినదినాభివృద్ధి చెందుతూ హుషారుగా, ఆనందంగా, సంతోషంగా, కులాసాగా, సరదాగా దినాలు గడుస్తూ నిత్య కళ్యాణం పచ్చతోరణంగా ఉంటుంది.

10. నైఋతి భాగము ఉచ్చంగా ఉన్నచో భద్రతను కలిగించును. అభద్రతా భావము పూర్తిగా తొలగును. వీరు ఎవరికీ భయపడవలసిన పరిస్థితులు రావు.

**దుష్ఫలితములు :**

1. ఇతర మూలలు, ఇతర దిక్కుల గృహముల వలె కాకుండా నైఋతి భాగము గృహములయందు చిన్న పొరపాట్లు ఉన్ననూ నష్టములతో పోకుండా ఒక్కోసారి ప్రాణాలను తీసుకొని పోతుంది. కావున నైఋతి భాగ విషయంలో పొరపాటు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి. నైఋతి మూల మూలమట్టమునకు సరిగా లేకపోతే అనేక విధాలా బాధలు, రోగములు ఇతరత్రా దుష్ఫలితములు అనుభవించవలసి ఉంటుంది. ఇల్లు కట్టుకొనే సమయంలోనే నైఋతి భాగమును సరియైన విధానంలో గుర్తించాలి. (మూలలను ఎలా గుర్తించాలి అనే విషయమును తరువాత వివరముగా చర్చించుకుందాము) అలా నైఋతి మూల లభించిన తరువాత మాత్రమే ఆగ్నేయము, వాయవ్యము, మూల మట్టమునకు సరిగా చూసుకొని అటునుండి ఈశాన్యమును పెంచుతూ గోడసాగాలి. ఈ విధానం మాత్రమే వాస్తురీత్యా శుభఫలితములను ఒసంగును. మూల మట్టమునకు నైఋతి సరిగా లేనిచో మీ పక్కింటివారు గాక మీ కుటుంబం వారే కష్టాలను అనుభవింతురు.

2. నైఋతి మూల గృహముయందు ఇంతకు ముందు చెప్పుకున్నట్టుగా కాస్త పడమరకు ఇల్లు జరిగితే దక్షిణ నైఋతి వీధిపోటు, కాస్త దక్షిణము దిక్కుగా ఇల్లు జరిగితే పశ్చిమనైఋతి వీధిపోటు ఉంటాయి. పక్కలో బల్లెంలా ఏ సమయంలో గుండెకు పోటు పెడుతుందో తెలియదు.




పై పటముయందు గృహమును గమనించండి. దక్షిణ నైఋతి వీధిపోటు ఈ గృహమునకు తగులుతున్నది.

గృహము పశ్చిమమునకు జరిగినందు వల్ల దక్షిణనైఋతి వీధిపోటు తగులుతున్నది. ఈ ప్రమాదమున్నప్పుడు ముందు జాగ్రత్త చర్యగా పశ్చిమము పక్కగా ఇల్లు జరుగకుండా దక్షిణ నైఋతి వీధిపోటు తగులకుండుగా గృహమును నిర్మించుకోవలెను. దక్షిణ నైఋతి వీధిపోటు వల్ల ఇంటియందలి ఆడవారు అనారోగ్య పాలగుదురు. గృహమునందు నైఋతిలో గుంతలు, బావులు దీనికి తోడైనప్పుడు మరణించడం కూడా సంభవిస్తుంది. ధన నష్టము, అభద్రతా భావము సమయానుకూలంగా సరైన వారు చిక్కక ఆపదలలో అల్లల్లాడిపోవడం జరుగును.




ఇప్పుడు B గృహమును గమనించండి. ఈ గృహమునకు పశ్చిమ నైఋతి వీధిపోటు తగులుతున్నది. గృహము దక్షిణమునకు జరిగినందు వల్ల పశ్చిమనైఋతి వీధిపోటు తగులుచునది. ఈ ప్రమాదమున్నపుడు ముందు జాగ్రత్త చర్యగా దక్షిణము పక్కగా ఇల్లు జరుగకుండా పశ్చిమ నైఋతి వీధిపోటు తగులకుండుగా గృహమును నిర్మించుకోవలెను. పశ్చిమ నైఋతి వీధిపోటు వల్ల ఇంటియందలి మగవారు అనారోగ్య పాలగుదురు. లేదా నైఋతి ప్రాంతం పల్లముంటే ఆత్మహత్యలు కూడా చేసుకొందురు. గృహమునందు నైఋతిలో గుంతలు, బావులు దీనికి తోడైనప్పుడు మరణించడం కూడా సంభవిస్తుంది. ధన నష్టము, అభద్రతా భావము సమయానుకూలంగా సరైన వారు చిక్కక ఆపదలలో అల్లల్లాడిపోవడం జరుగును. పెద్దరికము మాట చెల్లదు. హఠాత్మరణాలు కూడా సంభవము.

3. నైఋతిమూల తలుపులున్నచో (ద్వారములు) హఠాత్మరణాలు, అనారోగ్యాలు, చావు దెబ్బలు, పక్షవాతము, ఇతరత్రా దుష్పరిణామాలు సంభవిస్తాయి.
4. నైఋతి భాగ గృహమునకు వెలుపల నైఋతి,దక్షిణ, పశ్చిమముల యందు విశాలమైన మైదానములు ఉండి గృహమునకు ప్రహరీ గోడ లేకపోతే ఇంట పెద్దలకు పక్షవాతము, అనేకమైన దీర్ఘవ్యాధులు, మందులకు లొంగని జబ్బులు, ఆర్థిక నష్టాలు, ఇంట వ్యవహారములు, మనశ్శాంతి లేకపోవడం సంభవము.
5. దక్షిణ భాగము మరియు పశ్చిమ భాగమునకు ప్రహరీకి గేట్లు ఉండరాదు. రెండు గేట్లు ఉండడం వలన ఎంత పెద్ద వ్యాపారసంస్థ అయిననూ ఎంత లాభముతో నడుస్తున్నదయిననూ అప్పులు చేయక తప్పదు. భాగస్వాములు కొట్లాడి సంస్థ మూతపడును. అదే గృహము అయితే ఇంట కీచులాటలు, ఆర్థికంగా చితికిపోవడం, ఒకరిపై ఒకరికి ఉద్రేకము, సహాయ నిరాకరణ ఉద్యమము కుటుంబంలో సంభవిస్తాయి.
6. దక్షిణ భాగము నందు వాలువసారా నిర్మించుకున్నట్లయితే స్త్రీలు అనారోగ్యం పాలగుదురు. మందులకు లొంగని జబ్బులతో నరకయాతన పడుదురు. ఆర్థికంగా పతనమగుదురు.
7. పశ్చిమ భాగమున వాలు వసారాలు ఉన్నచో పురుషులు అనారోగ్యము పాలగుదురు. మందులకు లొంగని జబ్బులతో నరకయాతన పడుదురు. ఆర్థికంగా పతనమగుదురు. దీనికి తోడు అసహ్యమైన చూపులు, అవమానములు

8. దక్షిణము వాలు వసారా గాని, పశ్చిమ వాలు వసారాగాని నైఋతి మూలకు తగులుతూ ఉన్నట్లయితే పురుషునికి గాని, స్త్రీకి గాని లేదా ఇరువురకు గాని అనారోగ్యములు, ఆర్థిక పతనాలు, అప్పులపాలు అవ్వడం, ఒకరిపై ఒకరికి పూర్తిగా విశ్వాసం నశించిపోవడం సంభవము.
9. నైఋతిద్వారా వాడుక నీరు బయటకు పోయినట్లయితే ధననష్టం వడ్డీలకు అప్పులు తేవడం, అనారోగ్యం, అశాంతి, అభివృద్ధి లేకపోవడం.
10. నైఋతిభాగ గృహమును ఉత్తరమునకు హద్దు చేసుకొని నిర్మించుకున్నట్ల యితే, (అనగా ఉత్తర భాగమున ఖాళీ స్థలం లేకుండా దక్షిణ భాగము ఖాళీ స్థలం ఉండడం) ఆర్థికంగా బలమైన దెబ్బలు, ఇంట స్త్రీ ఏడుపులు, పురుషునికి తగని శ్రమ, ఇంట మనశ్శాంతి లేకపోవడం, కొట్లాటలు తదితరములు.
11. నైఋతిభాగ గృహమును తూర్పునకు హద్దు చేసుకొని నిర్మించుకున్నట్ల యితే, (అనగా తూర్పు భాగమున ఖాళీ స్థలం లేకుండా పశ్చిమ భాగము ఖాళీ స్థలం ఉండడం) సంఘంలో పేరు నాశనమయిపోవడం, కానిపనులు చేసి పేరు పోగొట్టుకోవడం, పదవులు ఊడడం, ఆర్థికంగా బలమైన దెబ్బలు, పురుషునికి తగని శ్రమ, ఇంట మనశ్శాంతి లేకపోవడం, కొట్లాటలు, పిల్లలకు విద్య సరిగా లభించకపోవడం తదితరములు.
12. నైఋతి గదికి నైఋతి భాగమునందు కిటికీలను ఏర్పాటు చేసుకున్నట్లయితే తప్పనిసరిగా ఈశాన్యం గదికి కూడా తద్భిన్నంగా ఎక్కువగా కిటికీలు ఎక్కువగా ఉండాలి. ఒకవేళ లేనిచో ఒక విధమైనటువంటి భయము మనిషిని పీడిస్తూ ఉంటుంది. ఖర్చు ఎక్కువ అవుతూ ఉంటుంది. ఒక్కొక్కసారి స్పష్టత లేని మాట వస్తుంది.
13. నైఋతి గుంతలు, మరణానికి పిలుపులు.
14. నైఋతి భాగం పెరిగితే కోర్టు వాయిదాలకు తిరగడం, అప్పులోళ్ళ పీడలు, మనకీడు కోరేవారికి "పని" జరిగిపోవడం, అవమానము, మనశ్శాంతి లోపం, శత్రువులు బలం పుంజుకోవడం ఇతరత్రా.

## పశ్చిమము




పశ్చిమ భాగమునకు అధిపతి వరుణుడు. గ్రహాధిపతి శని మహాత్ముడు. పొరపాట్లు చేస్తే శని వదులుతాడా ! జాగ్రత్తగా ఉండాలి. ఈ భాగము ముఖ్యంగా ఇంటి పెద్దలు మరీ ముఖ్యంగా మగవారిపై ప్రభావము చూపిస్తుంది.

గృహం నిర్మించాలంటే అందుకు వాస్తుశాస్త్ర రీత్యా నమూన పటము ఉండడం ఎంతో మంచిది. గృహమంతయూ నిర్మించిన తరువాత వాస్తుశాస్త్ర రీత్యా గృహము లేదని తలచి బాధ పడి మంచి ఫలితములు రాక, గృహమునకు సవరణలను కావించడం కన్నా, మొదటే గృహమును వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించినచో మంచి ఫలితములు పొందుతూ మరియు ధనము, శ్రమ, మన విలువైన సమయం వృధా కాకుండా జాగ్రత్త తీసుకోవచ్చును. కేవలం గృహ నమూన పటముల కొరకై ఓ పుస్తకమును విడుదల చేయడమైనది. **"గృహవాస్తు నమూనా పటములు" (హౌస్ ప్లాన్స్)** *e-book* ను తక్కువ ధరకే అందజేయడమైనది. ఇప్పుడే మీ స్వంతం చేసుకోండి.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

**నిర్మాణ క్రమము :**

1. పశ్చిమ భాగ గృహమునకు ముఖ్యంగా తూర్పున ఎక్కువ ఖాళీ స్థలము వదులుకున్నచో ఎన్నో అనర్థాలను తొలగిస్తుంది. తూర్పున ఖాళీ స్థలము లేకపోతే అనేక విధాల కష్టాలు చూడవలసి ఉంటుంది.
2. ఈశాన్యములో గుంత తప్పనిసరి.
3. పశ్చిమ భాగమునందు ఎత్తుగా భూమి మట్టము ఉంటూ తూర్పునకు వెళ్ళేకొద్దీ తగ్గుతూ వెళ్ళాలి. అనగా పశ్చిమవైపున నీరు గుమ్మరిస్తే తూర్పునకు పారాలి.
4. పశ్చిమవైపు ప్రహరీ గోడను ఎత్తుగా, బలంగా, మందంగా రాళ్ళతో నిర్మించుకున్నచో మంచి ఫలితములు ఉండును.
5. తూర్పు ప్రహరీ గోడను పశ్చిమప్రహరీ గోడ కన్నా తక్కువ ఎత్తులో, మందంలేకుండా నిర్మించుకోవాలి.
6. పశ్చిమవైపున పశ్చిమ ప్రహరీ గోడకు ఆనుకొని బలమైన అరుగులు నిర్మించుకోవాలి.
7. పశ్చిమ వీధియందు గుంతలు, పెద్ద కాలువలు ఉన్నట్లయితే పశ్చిమ ప్రహరీ గోడకు ఆనుకొని ఓ షెడ్డు వేసుకోవడం మంచిది. (ఉపగృహము లాంటిది) ఈ షెడ్ నందు పనికిరాని సామానులు, చెత్త వేసుకోవడం లేదా దీనిని స్టోర్‌రూంగా మార్చుకోవడం చేయాలి.
8. పశ్చిమ భాగమున భారీ వృక్షములు పెంచుకోవడం అన్నివిధాల శ్రేయస్కరం.
9. పశ్చిమ భాగమున ఏవైనా గుట్టలు, రాళ్ళు ఉన్నప్పుడు వాటిని కొట్టి వేయడం, తీసివేయడం చేయరాదు.
10. పశ్చిమ భాగమునందు లెట్రిన్ పిట్లు లేదా లెట్రిన్ గుంతలు వేసుకోవడం నిషిద్ధం.




2వ పటము : ఈ గృహమునకు పశ్చిమము కోల్పోయినది. తద్వారా పశ్చిమ వాయవ్యము, పశ్చిమ నైఋతి పెరిగినవి. ప్రహారీగోడ నిర్మాణం లేని కొన్ని ఇళ్ళను ఇటువంటి వాటిని గమనించవచ్చు.

పశ్చిమ భాగము కోల్పోవడం మంచిది కాదు. అయితే పశ్చిమ వాయవ్యము, పశ్చిమ నైఋతి పెంపు ఉంటాయి. పశ్చిమ వాయవ్యము పెరిగినందువలన దోషములేకున్ననూ, పశ్చిమ నైఋతి పెరిగినందువల్ల దోషము ఉంటుంది. ఇటువంటి గృహములకు కాంపౌండు (ప్రహారీగోడ) ఉంటే ఒక రకమైన ఫలితాలు, లేకపోతే ఇంకో విధమైన ఫలితాలు అనుభవించాలి. పూర్తి ఫలితాలు తరువాత తెలుసు కుందాము.

మీ ఆస్థులను నాతో పరిశీలింపచేయించుకోదలిస్తే నన్ను ఇ-మెయిల్ ద్వారా కానీ లేదా సెల్‌ఫోన్ ద్వారా కానీ సంప్రదించగలరు. ముఖ్యంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ సంతతికి ఇదొక ఊహించని అవకాశం. ఇక సద్వినియోగం చేసుకోవడం మీ చేతుల్లో ఉంది. వాస్తు, జ్యోతిషము కొరకు సంప్రదించగలరు.

*e-mail : subhavaastu@rediffmail.com,* ***Web Site : www.subhavaastu.com***

**రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778**




3వ పటము: ఊళ్ళలో ఇలాంటి గృహములను ఎన్నిటినో మనము చూడవచ్చును. పై గృహమునకు పశ్చిమ వీధి పశ్చిమ నైఋతిని పెంచుతూ వెళ్ళినది. పశ్చిమ వాయవ్య భాగము కోత పడినది.

దీని ఫలితములు & పరిష్కారము : పశ్చిమ నైఋతి పెరిగినందు వల్ల ఇంట మగవారికి అనేక విధములైన కష్టములు ఎక్కువగును. ఇంట మనశ్శాంతి కరువగును. ఇటువంటి గృహముల యందు ఎంతో కొంత ఈశాన్యమును పెంచు కున్ననూ కాస్త ఉపశమనం లభించును. ఈశాన్యములో గుంత వేసుకున్నట్లయితే ఉపశమనం ఇంకాస్త ఎక్కువగును. పెరిగిన పశ్చిమ నైఋతిని ఇంటినుండి వేరు చేయడం చాలా ముఖ్యం.

ఇటువంటి గృహాలు చాలా ఊళ్ళలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఒకవేళ వీటికి పరిష్కార మార్గంగా నైఋతిని తీసివేయడానికి అనుకూలం లేకపోతే కనీసం ఈశాన్యము నందు గుంతను తవ్వుకోవడము చాలా మంచిది. ఈశాన్యము పెరిగే అవకాశం ఉన్నచో పెంచుకోవడం వల్ల దోష ప్రభావము చాలా తగ్గును.




పై విధంగా పెరిగిన నైఋతిని తీసివేయడం మంచిది. చాలామంది నన్ను 3వ పటములోని దోషానికి విరుగుడు చెప్పమని అడుగుతున్నందువల్ల పరిష్కారంను 4వ పటములో గమనించండి. పెరిగిన నైఋతిని సరిచేయు పద్ధతి.

**ఓం నమో రాఘవేంద్రాయ**

మంత్రాలయ రాఘవేంద్రస్వాముల వారి మహిమలను ఎన్నింటినో దేశవిదేశాలలో జరిగిన సంఘటనలను సేకరించి e-book గా రూపొందించడం జరిగినది. www.subhavaastu.com నుండి మీరు ఈ e-book ను ఉచితంగా పొందవచ్చును.




5వ పటము : పై పటము ద్వారా పశ్చిమవీధి గృహమునకు నైఋతిని కోస్తూ వాయవ్యమును పెంచుతూ వెళ్ళిడాన్ని గమనించవచ్చును. దీనిని ఈ క్రింద తెలిపిన విధంగా సరిచేసుకోవచ్చును.




6వ పటము : 6వ పటము ద్వారా పశ్చిమవీధి గృహమునకు నైఋతిని కోస్తూ వాయవ్యమును పెంచుతూ వెళ్ళిడాన్ని గమనించవచ్చును. దీనిని ఈ క్రింద తెలిపిన విధంగా సరిచేసుకోవచ్చును.

పై విధంగా కోణంగా పెరిగిన భాగమును పటంలో చూపిన విధంగా సరిచేసుకోవచ్చును.

**సత్ఫలితములు :**

1. వాస్తు పట్టు కలిగిన పశ్చిమ గృహము ఇంటి యజమానిని అభివృద్ధి పథానికి తీసుకువెళుతూ సంఘములో మంచి పేరును తీసుకువస్తుంది.
2. పశ్చిమ భాగము తక్కువ స్థలము వదులుతూ తూర్పు భాగమందు ఎక్కువ ఖాళీ స్థలము వదులుకున్నచో శత్రునాశనం, ఋణనాశనము, రోగ నాశనము.
3. పశ్చిమముకన్నా తూర్పు పల్లమైనచో ఆరోగ్యము బాగుండి, కులాసాగా, ఆనందంగా, సరదాగా దినములు గడుచును.
4. ఉత్తరము దక్షిణము కన్నా ఎక్కువ ఖాళీ ఉన్నచో ధనము సమృద్ధిగా ఇంట నిలువ ఉండును.
6. పశ్చిమ ప్రహారీకి బలమైన రాతి అరుగులు నిర్మించుకున్నచో ఆరోగ్యము బాగుండి సంపద కూడును.
7. పశ్చిమ భాగమున బలమైన చెట్లు పెంచుకున్నచో భద్రతా భావము అధికమగును. అన్ని పనుల యందు విజయము లభించును. మాట చెల్లుబడి అవుతుంది. కొత్త ఆలోచనలతో అభివృద్ధివైపు నడువుదురు.

8. తూర్పువైపున వాలు వసారా ఈశాన్యము తెగకుండుగా వేసుకున్నట్లయితే ఇంట మగవారి ఆరోగ్యము బాగుండును. ఐశ్వర్యము అభివృద్ధి అగును.
9. ఉత్తరంవైపున ఈశాన్యము తెగకుండా వాలువసారా వేసుకుంటే ధనసమృద్ధి, పనులయందు విజయములు లభించును.

**దుష్ఫలితాలు :**

1. ఏ మాత్రం వాస్తు పొరపాటులున్ననూ అపజయాలు తప్పదు.
2. పశ్చిమ వాలు వసారా నిర్మించుకున్నట్లయితే అనారోగ్యము, పక్షవాతము, ఆర్థికనష్టములు.
3. తూర్పున ఖాళీలేకుండుగా ఉన్నట్లయితే శత్రుబలము, వ్యవహారములలో అపజయము, స్పష్టంగా నోటినుండి మాట రాకుండాపోవడం, సమయానికి అవసరమైనవారు లభించకపోవడం.
4. ఉత్తరమున ఖాళీలేకుండుగా ఉన్న ట్లయితే స్త్రీల వేధింపులు లేదా స్త్రీలను బాధపెట్టడం, ధననష్టము. ఒకవేళ దక్షిణము ఖాళీ ఎక్కువగా ఉంటే స్త్రీలు అనారోగ్యము పాలగుదురు. పురుషులకు తిప్పలు తప్పవు.
5. పశ్చిమమున గుంతలు, బావులు, పల్లము ఉన్నట్లయితే ఆర్థిక పతనము, అనారోగ్యము, పక్షవాతము, క్యాన్సరు, మందులకు లొంగని మాయా రోగాలు. ఒక్కొక్క సారి మరణములు.

## వాయవ్యం

వాయవ్యము గ్రహాధిపతి చంద్రుడు. పాలకుడు వాయుదేవుడు. పాలకుడు వాయుదేవుడు అయినందువలన వాయవ్యము అనుపేరు స్థిరపడినది. వాహనము జింక. ఇది వేగానికి గుర్తు. వాయవ్యము కూడానూ మనిషి పరిస్థితులను ప్రభావితం చేస్తుంది. ఎంతగా అంటే "అయితే కోటీశ్వరుణ్ణి లేదా బికారిని".

పశ్చిమవీధి, ఉత్తర వీధులున్న స్థలాన్ని వాయవ్య మూల గృహము లేదా వాయవ్యబ్లాక్ అంటారు. మానవ మెదడుపై లేదా మానసిక పరిస్థితిపై ఈ వాయవ్య భాగము అధికముగా ప్రభావము చూపించును. ముఖ్యంగా ఈ వాయవ్యము స్త్రీలపై, పురుషుల పరిస్థితులపై, మూడవ లేదా చివరి సంతానముపై ప్రభావం చూపించును. (ఈశాన్యము చివరి సంతానముపై ప్రభావము చూపించును.) వాయవ్యము రెండు రకాలు పశ్చిమ వాయవ్యము, ఉత్తర వాయవ్యము. పశ్చిమ వాయవ్యము విజయానికి చిహ్నము. ఉత్తర వాయవ్యము మనిషి స్థితిగతులపై మరియు పరిస్థితులపై ప్రభావము చూపును.

పటము 1




ఏనుగులాంటి వాడిని పీనుగులాగా చేసే శక్తి వాయవ్యమునకు ఉంది. ముఖ్యంగా వ్యాపారము చేయువారికి

వాయవ్య విషయంగా తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే చేతులు కాలిన తరవాత ఆకులు పట్టుకోవడం లాగా పరిస్థితి తయారవుతుంది. ఈ మాటను వంద సార్లు చదువుకోండి. నా ఉద్దేశ్యం మీరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాత్రమే. వాయవ్య భాగంలో చిన్న పొరపాట్లు మానసికంగా విపరీతమైన క్షోభకు గురిచేసి పతనావస్థకు దారి తీయిస్తుంది. దివాళా తీసినవారి గృహములను ఎన్నిటినో పరిశీలించడం జరిగినది.

నూటికి 99 పాళ్ళు వాయవ్య దోషముల వల్ల బికారులు కావడం గమనించడమైనది. జరిగిన ఓ వాస్తవ సంఘటన గురించి తెలుసుకోండి. నాగపూర్‌లో బత్తాయి కాయల కొనుగోలు వ్యాపారి ఒకరు ఆంధ్ర నుండి వెళ్ళి స్థిరపడ్డారు. అక్కడ మంచి పేరు తెచ్చుకున్నారు. వ్యాపారము విపరీతమైన లాభాలతో నడిచింది. వచ్చిన డబ్బుతో ముందే నిర్మించిన ఒక గృహమును కొన్నాడు. కొన్న తరువాత వ్యాపార నష్టాలు మొదలయ్యాయి. నమ్మకమైన ఓ గుమాస్తా పెద్ద మొత్తమును దొంగలించి పరారయ్యాడు. ఇంట వ్యవహారములు మొదలయ్యాయి. వెనుతిరిగి చూసే లోపల దారుణమైన నష్టాలతో కంపెనీ మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హైదారాబాదులో ఇతని స్నేహితుడు ఇంటి వాస్తు చూపించుకో అని తెలిపి నా అడ్రస్సు ఆయనకు ఇచ్చాడు. అతను వెంటనే నాకు ఫోన్ చేయడం, నన్ను రమ్మని కోరడం, వెంటనే నేను వెళ్ళడం జరిగింది.

వారింటి ప్లానును గమనించండి.




తెగిన ఈశాన్యము తద్వారా వాయవ్యము, ఆగ్నేయము పెరగడము జరిగినది. గృహము యందలి వాయవ్య మూల పెరగడము, వాయవ్యము నుండి బయటకు వెళ్ళడం, వాయవ్యముయందు లెట్రిన్ పిట్ ఉండడం ఆ పాయిఖానా గుంతకూడా పశ్చిమ గోడకు ఆనుకొని ఉండడము జరిగినది. ఈ ఇంటిని సవరించి ఈ విధంగా తయారుచేయడం జరిగినది.



ఎంత సంపాదించారు అనేది ముఖ్యము కాదు. సంపాదించిన దానిని జాగ్రత్త చేసుకొనే మార్గము చూసుకున్నారా లేదా ! ఇదీ ప్రాముఖ్యము. చిన్న పొరపాటు జరిగితే సంపాదించినదంతయూ మనచేతులారా పోగొట్టుకున్న వారమవుతాము. వాస్తు అను ఒక చిన్న విషయాన్ని కాస్తంటే కాస్త పట్టించుకొని తగిన జాగ్రత్త తీసుకొంటే మనశ్శాంతిగా జీవనం గడుస్తుంది కదా! వాస్తు సిద్ధాంతికి ఇచ్చు ఫీజులకు కక్కుర్తి పడి లక్షలు, కోట్లు పోగొట్టుకొనేందుకు సిద్ధపడ్డవారిని ఎందరినో చూడడం జరిగినది. ఇది నాకే కాదు ఎందరో వాస్తు శాస్త్రవేత్తలకు అనుభవమయ్యే ఉంటుంది. ఏంజేస్తాం. ఇటువంటి వారిని చూస్తూ ఉండాల్సిందే. చెబితే వినరు, పైగా నీకెందుకు అంటారు.

ఆశ్చర్యకరంగా వాస్తు ఫీజులకు కక్కుర్తిపడి లక్షలు పోగొట్టుకున్న ఆసాములు చాలామంది డబ్బు పోయినా బాధపడరుకానీ వాస్తుకు మాత్రం ఎక్కువ మొత్తము ఇవ్వకపోయినందుకు చంకలు గుద్దుకొని తృప్తి పడుతుంటారు. కలిసొచ్చేవారికి నడిచొచ్చే కొడుకు పుడతారని ఓ సామెత. అలాగే భవిష్యత్తులో బాగా అభివృద్ధి కావాలనుకొనే వారు వాస్తు ఫీజు ఎంతైనా భరించి ఉన్నత శిఖరాలను చేరుకోవడం, మనకు తెలిసిన విషయమే.




2వ పటము : పై పటమును గమనించండి. ఈ ఇంటికి ఉత్తరము వీధి పశ్చిమమునకు సాగుతూ లేదు. అయిననూ ఈ గృహము వాయవ్య మూల గృహమే. ఇప్పుడు 3వ పటమును గమనించండి.




3వ పటము : ఒక్కసారి మీరు 2వ పటమును గమనించండి. అందు గృహము పశ్చిమ భాగముగా జరుగకుండా హద్దులో ఉన్నది. అయితే ఈ 3వ పటమునందు గృహము పశ్చిమవైపుగా జరిగినది. తద్వారా ఈ గృహమునకు ఉత్తర వాయవ్య వీధిపోటు తగిలినది. (యారో మార్కును గమనించండి) ఈ విషయంగా చాలా మంది జాగ్రత్తలు తీసుకోరు. రెండు అడుగులు ఎందుకు పోగొట్టుకోవాలని పశ్చిమ దిక్కుగా జరుగుతూ ఉంటారు. ఈ విధానము తప్పు. రెండు అడుగుల కోసం చూసుకుంటే జీవితాంతం బాధపడాలి. ఇది చాలా నీచమైన

వీధిపోటు. ఇటువంటి గృహములను చూసిన అనుభవములు వాస్తు శాస్త్రవేత్తలకు ఎన్నో ఉంటాయి.

పటము 4




4వ పటము : పై కనిపించే గృహము కూడా వాయవ్య మూల గృహము. ఈ గృహము అదృష్టం ఏమంటే చండాలమైన ఉత్తర వాయవ్య వీధిపోటు ఉండదు, శుభకరమైన పశ్చిమ వాయువ్య వీధి ఉండును. వాస్తు గురించి అంతగా తెలియని వారు కూడానూ ఇటువంటి ప్రదేశములలో నిర్మాణము కావించుకున్నచో అంతగా వారిని ఉత్తర వాయవ్యము బాధించదు. అయితే వాస్తు రీత్యా వీరు తప్పనిసరిగా గృహనిర్మాణము కావించాలి.

పటము 5




5వ పటము : ఈ గృహము కూడానూ వాయవ్య గృహమే. అయిననూ ఈ గృహమును వాస్తురీత్యా నిర్మాణం చేసుకోక తప్పదు. ముఖ్య ద్వారము, ప్రహరీ గేటు పశ్చిమ భాగమునకు పెట్టుకోవడం చాలా మంచిది. ఉత్తర ఈశాన్య గేటు వీరికి నీచమగును. ఒకవేళ ఉత్తర ద్వారమున్ననూ పశ్చిమ ద్వారము తప్పనిసరిగా పెట్టుకోవడం చాలా మంచి ఫలితాలనిస్తుంది.

**వాయవ్యమూల గృహ నిర్మాణక్రమము :**

1. బుద్ధిమంతులు మంచి దారిన నడుస్తారు. అనుభవజ్ఞుల మాటను తోసి వేయక ఆలోచన చేసి సరైన విధానమును ఆచరిస్తారు. అదే మందమతులు మూర్ఖులు తా పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అనే రకము. ముందు నుండి నేను క్యాలండర్ల ద్వారా కూడానూ వాయవ్య మూల గృహమునకు ఇల్లు నిర్మించుకొనే ముందే ఓ అనుభవజ్ఞుడైన వాస్తు సిద్ధాంతి ద్వారా స్థల పరిశీలన గావించుకొని గృహము యొక్క ప్లానును పొందవలసినదిగా కోరుతూ వచ్చాను. ఎందరో దీనిని పెడచెవి పెట్టి చెడిన వారున్నారు. చెపితే వినరు, చెడి అందరినీ బాధ పెడ్తారు.

   ప్రియ చదువరులారా ! ఒకవేళ మీ స్థలము వాయవ్య మూలదైతే మీరు మాత్రము తప్పనిసరిగా ఓ అనుభవజ్ఞుడైన వాస్తు శాస్త్రవేత్త ద్వారా స్థల పరిశీలన గావించుకొని గృహ నిర్మాణమును ప్రారంభించండి.

బుద్ధిమంతులైన మీరు దయచేసి నే చెప్పిన విధానమును ఆచరించండి. జీవితాంతం ఆనందంగా ఉండండి.

2. వాయవ్య మూల గృహము నిర్మించుకొను సమయంలో చాలామంది ఉత్తర ఈశాన్యం వైపునకు ప్రహరీ గేటును పెట్టుకుంటారు. ఒకవేళ మీకు తప్పనిసరి పరిస్థితిలో ఉత్తర ఈశాన్యంవైపు గేటు పెట్టవలసి వస్తే ఉంచుకోండి. అయితే పశ్చిమ వాయవ్యంవైపు ప్రహరీగేటు తప్పనిసరిగా ఉండవలసినదే. కారణ మేమంటే వాయవ్యమూల గృహమునకు ఉత్తర ప్రహరీ గేటు నీచమవుతుంది. ఎందుకంటే తూర్పు వైపున ఎన్నో ఇళ్ళు ఉంటాయి కదా. మరి అటువంట ప్పుడు ఉత్తర ఈశాన్యం ద్వారము ఉంచుకున్ననూ ఇతర గృహాలను కలిపి పోల్చుకున్నప్పుడు ఈ గేటు నీచమవుతుంది కదా.

ప్రక్క పేజీలోని 6వ పటమును గమనిస్తే మీకు విషయము బాగా అవగతమవుతుంది.




6వపటము : వాయవ్య మూల గృహమైన D ని ఒకసారి చూడండి. ఈ గృహమునకు ప్రహరీగేటు ఉత్తర ఈశాన్యము వైపునకే ఉంది. లాజిక్ అంతయూ ఇక్కడనే ఉంది. ఇప్పుడు బ్లాకు యందలి మొత్తము A,B,C,D ఇండ్లను తీసుకుంటే D గృహము యొక్క ఉత్తర ఈశాన్యం గేటు నీచమవుతుంది కదా! బ్లాకుకు అంతయూ ఈ ఉత్తర ఈశాన్య గేటు, ఉత్తర వాయవ్య గేటు అవుతుంది కదా ! మీకు ఓ అనుమానము రావచ్చు. A,B,C,D లకు మధ్యలో ద్వారములు లేవు. అటువంటప్పుడు ఈ ద్వారము ఎందుకు నీచమవుతుంది అని ! మీ అనుమాన నివృత్తి కొరకు ఈ క్రింది పటమును గమనించండి.




7వ పటము : ఈ పటమునందు D,E,F,G,H అనునవి ఒక వరుసులో ఉన్నాయి. ఇప్పుడు Dకి పశ్చిమ వాయవ్య గేటును గమనించండి. D,E,F,G,H వరుస గృహములను చూసినప్పుడు D యొక్క పశ్చిమ వాయవ్య ప్రహరీ గేటు ఉచ్ఛము అవుతుంది కదా! వాస్తు గురించి కొంచెము అవగాహన కలిగిన వారికి ఈ మతలబు బాగా అర్థమవుతుంది.

ఇతరులకు అర్థం కావాలంటే కాస్త కష్టము. ఒకటికి రెండు సార్లు చదివితే అర్థం అవుతుంది.

3. పశ్చిమము పల్లముగా ఉండకుండా రాళ్ళను వేసి నిర్మాణమును కావించు కోవలెను.
4. మొదటిగా ఈశాన్యమూల గృహము బలము తరువాత నైఋతి మూల గృహము బలము ఆ తరువాత వాయవ్య మూల గృహము బలము చివరికి ఆగ్నేయ మూల గృహము బలము. (బలహీనమంటే సరికదా)
5. పద్ధతిగా గృహమును నిర్మించుకుంటే సత్ఫలితాలను పొందవచ్చు. నైఋతి మూల గృహముతో సమానంగా ఫలితాలను రాబట్టుకోవచ్చు.
6. ఈ గృహముయందలి హెచ్చు తగ్గులు ముందుగా నైఋతి మూల ఎత్తుగా ఉండాలి, తరువాత ఆగ్నేయ మూల, తరువాత వాయవ్య మూల తరువాత ఈశాన్యము పల్లముగా ఉండాలి.
7. ఈశాన్యము పల్లము ఉండాలి, వాయవ్యమూల ఈశాన్యముకన్నా పల్లము ఉండరాదు. ఈశాన్యమూలకన్నా ఎత్తు ఉండాలి.
8. వాయవ్య గృహమునకు వాయవ్య ప్రహారీ గోడ బయట భాగము గుండ్రముగా చేసుకోవచ్చును.

**సత్ఫలితములు :**

1. వాయవ్య మూల గృహము నిర్మించుకున్నప్పుడు కొద్దిగా ఉత్తరము వైపుకు జరిగి కట్టుకున్నచో ఉత్తమమైన తూర్పు ఈశాన్య వీధిచూపు మరియు తప్పనిసరిగా పశ్చిమ వాయవ్య వీధిచూపు లభించును. వీటి ద్వారా అనేక శుభములు లభించును.
2. తూర్పు ఈశాన్య వీధిచూపు వల్ల అనేక విధములైన గొప్ప శుభ ఫలితములు వశమవుతాయి.
3. పశ్చిమ వాయవ్య వీధిచూపు వల్ల కీర్తి ప్రతిష్ఠలు జనదృష్టి ఉంటుంది. ధనము బాగా ప్రాప్తిస్తుంది.
4. మంచి వాస్తు పట్టు గల వాయవ్య గృహమును నిర్మించుకున్నచో మేధావుల జననము, ఆర్థిక భద్రత గల జీవనము, మానసిక శాంతము ఉండును.
5. ప్రహారీ బయట తూర్పున ఖాళీ స్థలమున్నచో కీర్తి ప్రతిష్ఠలు లభించి పిల్లలకు విద్య బాగా ప్రాప్తించి, ధనము కూడి, ఆనందకరమైన జీవనం లభించును.
6. ప్రహారీ బయట దక్షిణభాగమునందు ఎత్తైన మేడలు (అపార్ట్‌మెంట్లు), గుట్టలు, కొండలు, ఉన్నచో ధనవృద్ధి, ఇంట స్త్రీ సుఖించును. పూర్తీ భద్రత కలిగిన జీవనము ప్రసాదితము.
7. కాంపౌండుయందు పశ్చిమము కన్నా తూర్పు భాగము ఖాళీ స్థలము బాగా ఉన్నచో కీర్తి ప్రతిష్ఠలు లభించి అనుకున్నపనులు నెరవేరును. జీవనము కులాసాగా గడిచిపోవును.

**దుష్ఫలితములు :**

1. ఏ చిన్న వాస్తు దోషమున్ననూ వాయవ్య గృహము మనిషిని మానసికంగా నలిపినంతగా ఏ గృహము కూడా చేయలేదు. పిచ్చి వాణ్ణి చేయడానికి వాయవ్య మూల గృహము మొదటి వరుసలో ఉంటుంది.
2. తమలో తాము వదురుకొనే స్త్రీలను చాలా గృహములలో మీరు గమనించే ఉంటారు. ఉత్తర వాయవ్యము పెరిగిన గృహముల యందు ఇటువంటి వదిరే స్త్రీలు ఎక్కువగా ఉంటారు.
3. ఉత్తర వాయవ్యము పెరిగినచో ఇతర స్త్రీలపై మక్కువ ఎక్కువ అగును. వ్యభిచారము చేయడం సంభవించును.
4. వాయవ్యము పెరిగిన కొన్ని ఇళ్ళయందు స్త్రీలు ఇతర మగవాళ్ళను ఇష్ట పడి కుటుంబాన్ని దూరం చేసుకోవడం, లేదా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. తద్వారా గలాటలు, కొట్లాటలు, మానసిక అశాంతి.

5. ఉత్తర వాయవ్య నడక రాజును సైతం బికారిని చేయగలదు.

6. ముఖ్యంగా వ్యాపారము చేయువారు ఉత్తర వాయవ్య విషయమందు పూర్తిగా జాగ్రత్తలు తీసుకోవలయును. చిన్న పొరపాటు జరిగిననూ కోలుకోలేని దెబ్బలు జీవితాంతము అనుభవించాల్సినటువంటి ఋణములు తప్పవు.

7. వాయవ్య భాగమునందు గుంతలు తదితరములు ఉన్నచో కోర్టు వ్యాజ్యములు, వ్యవహారములు, సంఘర్షణలు, టెన్షన్లు తదితరాలు ఉంటాయి.

8. ఉత్తర వాయవ్య వీధిపోటు వల్ల, ఉత్తర వాయవ్య నడక వల్ల, ఉత్తర వాయవ్యము పెరగడము వల్ల ఆర్థిక నష్టము, మానసిక క్షోభ, ఆడవారి ఆరోగ్యాలు దెబ్బతినడము, ఇతరులతో వ్యవహారములు నెత్తిమీదకు రావడం, చేయని తప్పుకు జరిమానా కట్టడం, ఇతరులు చేసిన అప్పులకు పూచీలు పడి, కష్టపడి వాటిని తీర్చడం, ఇవి తెగకుండా పోవడము జరుగుతుంది.

9. సన్యాసులు కావడం, పిచ్చి పట్టిపోవడం, బికారులు కావడం, అడుక్కు తినడము జరిగే అవకాశాలు ఉంటాయి.

10. ఉత్తర వాయవ్య గోడను తాకుతూ కట్టిన గృహముల వల్ల అల్లుళ్ళతో వ్యవహార ములు, బిడ్డపై అలగడము, అనవసరమైన ఆలోచనలు, ఆక్సిడెంట్లు ఇత్యాది  ఆర్థిక నష్టములు సంభవించును.

## ఉత్తరము

ఉత్తరభాగ గ్రహాధిపతి బుధుడు. పాలించువాడు కుబేరుడు, శ్రీమాన్ కుబేరుడు. వాహనము అశ్వము.

బుధగ్రహము ఆకుపచ్చ రంగుకు ఆధిపత్యము వహిస్తుంది. వ్యాపార సద్గుణము వున్న గ్రహము. జాతకునికి బుధ గ్రహము బాగున్నచో వాక్పటిమ అధికముగా ఉండి ఒక్క క్షణములో పది సమస్యలకు పరిష్కారము ఆలోచించే శక్తి ఉంటుంది. తన వాక్పటిమతో పదిమందిని ఇట్టే ఆకర్షించగలదు.

ఏదైనా పెళ్ళి ఘనంగా జరుగుతుంటే, వివాహముయందు ఎక్కువ ఖర్చు పెడుతుంటే, పెద్ద పెద్ద ఆస్థులు కొంటుంటే వెంటనే వారిని ఇతరులు ఇలా సంబోధించుకుంటుంటారు.  "ఆయనకేమి కుబేరుడు. ఏమైనా చేయగలడు" అని అనుకుంటూంటడం మీరు వింటూనే ఉంటుంటారు. కుబేరుడు ధనాధిపతి. అందుకే ఉత్తరము బాగుండే గృహముయందు ధనము పుష్కలముగా ఉంటుంది.

వాహనము అశ్వము : అశ్వము దృఢత్వమునకు, వేగమునకు బరువు మోయుటకు, సునిశిత దృష్టికి ప్రతీక.

పటము 1




వాస్తు యందు ఉత్తర భాగమునకు ఒక ప్రశస్తమైన విలువ ఉన్నది. ఏ వాస్తు శాస్త్రజ్ఞుడైనా ఉత్తర భాగము బాగా పల్లముగా ఎక్కువ ఖాళీ ఉండాలని చెబుతుంటారు. పూర్వ వాస్తు ఋషులు కూడాను ఇదే ప్రబోధించారు.

"అతి ఉత్తరము అర్థదాయకము"

1వ పటము : ముందు పేజీలోని గృహమును గమనించండి. ఉత్తరము వీధి ఉన్న స్థలము లేదా గృహమును ఉత్తర గృహము అని అంటారు. అనగా మన స్థలమునకు లేదా గృహమునకు ఉత్తర భాగమున వీధి ఉండడము. ఈ గృహమునకు వాస్తు రీత్యా సరియైన విధానములో సర్దుబాటు చేసుకున్నచో కుబేర స్థాన సమానమగును. ముఖ్యంగా ఈ ఉత్తర భాగము ఇంట స్త్రీలు, ధనము, బంగారము, పురుషుల వ్యాపార, ఆర్థిక పరిస్థితులపై ప్రభావము చూపించును. ఏ చిన్న పొరపాటు చేసిననూ చేతికి ధనము రాదు. ఒకవేళ చేతికి ధనము వచ్చినా తక్షణమే బయటకు జారు కుంటుంది. ధనము సంపాదించడము ఒక ఎత్తు దాన్ని నిలుపుకోవడము ఒక ఎత్తు. అందుకే పూర్వము మన హిందూ పురాణ గ్రంథముల యందు ఒక మాట వ్రాశారు. "ఇంటికి లక్ష్మి విగ్రహమును తెచ్చినప్పుడు ఇంటి గడపపై కొబ్బరికాయ (టెంకాయ) పగులగొట్టాలని".

**ఉత్తరభాగ గృహ నిర్మాణక్రమము :**

1. ముందుగా స్థలశుద్ధి గావించుకోవాలి. అనగా స్థలము నందు పెరిగిన పిచ్చి మొక్కలు, రాళ్ళు తదితరములను ఏరివేయాలి.
2. ఈశాన్య భాగమున బోరుగాని, బావి గాని, గుంతగాని వేసుకోవాలి.
3. మీకు వీలైతే దక్షిణ భాగమున భారీ వృక్షములను ఇల్లు నిర్మించక ముందే నాటుకోండి.
4. కాంపౌండు వాలు (ప్రహారీగోడ) నిర్మాణక్రమము :-

అ) దక్షిణనైఋతి యందు మొదలుపెట్టి దక్షిణ ఆగ్నేయముగా సాగాలి. (ప్రహారీ గోడ పునాది మాత్రము ఈశాన్యములో మొదలు పెట్టి వాయవ్య ముగా సాగాలి. తరువాత ఈశాన్యము నుండి ఆగ్నేయము వరకు, తరువాత వాయవ్యము నుండి పశ్చిమ నైఋతి వరకు, చివరిగా ఆగ్నేయము నుండి దక్షిణ నైఋతి వరకు గుంతలు తీసుకోవాలి)

ఆ) తరువాత నైఋతి నుండి మొదలు పెట్టి వాయవ్యము వరకు ప్రహారీగోడ నిర్మాణము సాగించుకోవాలి.

ఇ) తరువాత ఆగ్నేయ భాగము నుండి ఈశాన్య భాగము వరకు ప్రహారీగోడ నిర్మాణము సాగించుకోవాలి.

ఈ) పిమ్మట చివరిగా వాయవ్య భాగమునుండి ఉత్తర ఈశాన్య భాగ గేటు స్థలమును వదిలేస్తూ ఈశాన్యము వరకు ప్రహారీగోడ నిర్మాణము సాగించుకోవాలి. వాయవ్య భాగము నుండి ఉత్తరము మధ్య వరకు ప్రహారీ గోడ నిర్మించుకోండి. ఇంటి నిర్మాణము అంతా అయిన తరువాత గేటు తప్ప ఉత్తర ఈశాన్య భాగమంతనూ మిగిలిన ప్రహారీ గోడ నిర్మాణమును పూర్తి చేసుకోండి.

విద్యార్థులు అనగానే మన విద్యా జీవితం గుర్తుకు వస్తుంది. అప్పుడు మనం చేసిన అల్లరి, కష్టపడి చదివిన చదువు, మన తల్లిదండ్రులు మనల్ని ప్రోత్సహించిన విధానము గుర్తుకు రాక తప్పదు. అన్నీ సరే, కానీ ఆనాడు వాస్తు శాస్త్రమును పాటించి విద్యను కొనసాగించి ఉంటే ఎంతటి అద్భుతమైన ఫలితములను పొందేవారము కదా. గతం గతః. ఇక జరుగబోయే భవిష్యత్తు మనకు ముఖ్యము. మనకు వాస్తు శాస్త్రము ఆనాడు అందుబాటులో లేకపోయినా నేడు కనీసం మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అయినా వాస్తు శాస్త్రమును పాటించడం వల్ల వారు అతి గొప్ప విజయాలను పొంది సమాజంలో మనకు గుర్తింపును తీసుకురాగలరు. అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా విద్యార్థుల కోసం వెలువరించిన **"విద్యార్థులు - వాస్తు"** *e-book* ను సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరకు విడుదల చేయడమైనది.

\- రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778




2వ పటము : పై పటమును గమనించండి. 1,2,3,4 అను సంఖ్యలను ఒకసారి చూడండి. వాటి ప్రక్కనే ఉన్న యారో మార్కులను (⟵) గమనించండి. 1 అను సంఖ్య దక్షిణ ప్రహరీ ప్రక్కనే ఉంది. దీని అర్థము ముందుగా ప్రహరీ గోడ నిర్మాణమును నైఋతి నుండి మొదలు పెట్టి ఆగ్నేయ దిక్కుగా వెళ్ళాలి. అలాగే 2. నైఋతి నుండి వాయవ్యము వరకు 3. ఆగ్నేయము నుండి తూర్పు ఈశాన్యము వరకు, 4. వాయవ్యము నుండి ఈశాన్యము వరకు (ఉత్తర ఈశాన్యములో గేటుకొరకు స్థలమును వదులుకోవాలి) నిర్మించుకోవాలి.

5. పిల్లర్లు వేసుకొనే సమయంలో కూడా ఇదే విధానమునే అనుసరించాలి.

6. ప్రహరీలోపల దక్షిణ భాగము యందు బాగా మిట్ట చేసుకోవాలి. అనగా ఎత్తుగా భూమి మట్టమును పెంచుకోవాలి. ఈ ఎత్తు అనునది ఇంటి గర్భము కన్నా బాగా ఎత్తుగా ఉన్నచో అత్యుత్తమ ఫలములు.

7. ఇంటికి మేడ వేసుకునే సమయంలో మేడపైన దక్షిణ భాగము యందు రూములు (గదులు) వేసుకోవడము చెయ్యాలి.

8. ఉత్తర భాగము బాగా పల్లముగా ఉండాలి.

9. ఎటువంటి పరిస్థితులలోను ఉత్తర వాయవ్యము గేట్లు రాకుండగా జాగ్రత్తలు తీసుకోండి.

10. తూర్పు వైపున ఖాళీ ఉండడము తప్పనిసరి. ఈ ఖాళీ స్థలము వదలకపోతే మీ ఇంటికి తూర్పువైపున ఉన్న గృహస్థుడు అదృష్టవంతుడు అగును. ఎలాగంటే మీ గృహము వారికి పశ్చిమ భాగ బలమై వారికి మంచి చేస్తుంది.

11. ఇంటియందు అటకలు నైఋతి గది మరియు ఆగ్నేయము గదిలో వేసుకోవడము చేయాలి. వాయవ్య, ఉత్తర, ఈశాన్య గదులందు అటకలు లేకుండా చూసుకోవడం మంచిది.

12. ముఖ్య ద్వారము ఉత్తర ఈశాన్యము భాగమునందే ఉండాలి.

13. గృహములో తూర్పు ఈశాన్యముయందు తలుపులుండడం చాలా మంచిది.

14. దక్షిణ భాగముయందు బాత్‌రూములు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

15. ఒకవేళ ఉత్తర భాగవీధి గృహములకు తూర్పు గృహమువారు ప్రహరీ నిర్మించకుండా ఏకంగా గృహమే నిర్మించి ఉంటే మీకు తూర్పు భాగము భారమై మీకు ఇబ్బందులు పెడుతుంది. ఈ సమస్య తొలగాలంటే మీరు తూర్పు భాగమున ప్రహరీ గోడ నిర్మించుకోండి.

క్రింది పటములను గమనించండి.




3వ పటము : ఈ గృహమునకు ఉత్తరభాగము లోపించినది. తద్వారా అనేక దుష్ఫలితములు సంభవించును.




4వ పటము : ఈ గృహమునకు ఉత్తరము పెరిగినది. అయితే ఈశాన్యము,వాయువ్యము కోత పడినది. వాయువ్య కోత మంచిదే. కానీ ఈశాన్యకోత అనేక దుష్ఫలితాలను అనుభవించేలా చేస్తుంది.




5వ పటము : ఈ గృహమునకు ఉత్తర ఈశాన్యము పెరిగినది. గృహము కుబేర సమస్థానమగును. లక్ష్మీ నాట్యమాడును. సిరి స్థిర నివాసమును ఏర్పరచుకొనును.

**సత్ఫలితములు :**

1. సరైన వాస్తు పట్టు కలిగిన ఉత్తర భాగ గృహము ఇంట నివశించు వారిని భాగ్యవంతులను చేస్తుంది.
   - అ. దరిద్రుడిని ఐశ్వర్యవంతుడిని చేస్తుంది.
   - ఆ. ఎంత అప్పులున్నవారికైనా అప్పులన్నింటిని తీరుస్తూ ఇతర వ్యాపారము కొరకు పెట్టుబడిని కూడా లభింపచేస్తుంది.
   - ఇ. ఆడవారి అనారోగ్యాన్ని తొలగిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దుతుంది.
2. ఉత్తర ఈశాన్యభాగము పెంపు గలిగిన గృహము ఇంట లక్ష్మీదేవి నాట్య మాడుతుంది. స్థిరనివాసము ఏర్పరచుకుంటుంది.
3. ఉత్తరము పల్లమై, ఉత్తర ఈశాన్యం ద్వారా నడక సాగుతుంటే దీనికి తోడు ఉత్తర ఈశాన్య వీధిచూపు కలిగినచో కుబేర గృహ సమమవుతుంది.

4. ఈశాన్యము భాగమున గుంతగాని, బావిగాని ఉన్నచో నివాసితులను నిత్య ఐశ్వర్య వంతులను చేస్తుంది.
5. దక్షిణ భాగము ఎత్తుగా ఉన్నచో ఆడవారి అనారోగ్యాలను తొలగిస్తుంది.
6. దక్షిణ భాగము యందు బలమైన రాతి అరుగులు నిర్మించుకున్నచో ఇంట ఆరోగ్యము, ఆర్థిక భద్రతా భావము, ధనవృద్ధి, మానసిక శాంతి లభ్యము.
7. పశ్చిమమున బలమైన రాతి అరుగులు నిర్మించుకొని తూర్పు భాగము యందు వాలు వసారా ఈశాన్యము తెగకుండా నిర్మించుకున్నచో అనుకున్న పనులు తక్షణమే జరుగుతూ మగవారికి సంఘముయందు మంచి గుర్తింపు లభించి ఇచ్చిన బాకీలన్నియు సమయానికి వసూలై వాహన యోగము కలిగిస్తూ పిల్లలకు మంచి విద్యను లభింపజేస్తుంది. రాజకీయ రంగం యందు ఉన్న వారికి పదవీయోగం లభించే అవకాశం ఎక్కువ. అయితే ఉత్తరవాలు వరండా కూడా ఉంటే ఇంకా మంచిది.
8. ఉత్తర భాగ గృహమునకు తూర్పు ఈశాన్య వీధి చూపు లభించినచో అనగా మన తూర్పు భాగముయందున్న గృహముకన్నా మన గృహము కొద్దిగా ఉత్తరమునకు జరుగుతూ నిర్మించుకున్నచో అప్పుడు తూర్పు ఈశాన్య వీధిచూపు లభించి సంఘమునందు కీర్తి ప్రతిష్ఠలు, ధనధాన్యములు, భోగభాగ్యములు ఉన్నత చదువులకై పిల్లలు ఇతర ప్రాంతములయందు విద్యనభ్యసించుట, విదేశములకెళ్ళి మంచి గౌరవమైన ఉద్యోగాలు చేయుట సంచులకొద్దీ ధనమును చేరవేయుట, ప్రతిభావంతుల, అదృష్టవంతుల జననము, చక్కటి ఆరోగ్యము, కులాసా జీవనము, ఆనందకరమైన దినాలు.
9. పశ్చిమ భాగముయందు బలమైన వృక్షములు లేదా ఎత్తైన మేడలు ఇతరత్రా ఉన్నచో మగవాడికి ఇంట స్త్రీ గౌరవము ఇచ్చును. సంఘమునందు గుర్తింపు లభించును. మాటకు విలువ పెరుగును.
10. ఇంటియందలి వాడుకనీరు మొత్తము ఈశాన్య భాగము ద్వారా బయటకు వెళితే నిత్యకళ్యాణము పచ్చతోరణము. ఆరోగ్యము, కులాసా జీవనము.
11. ఇంటి ముఖద్వారము కచ్చితముగా ఉత్తరమును చూస్తే ఉత్తమము. అదే ఈశాన్యమును చూస్తే మహోత్తమము.
12. ఉత్తరమునకు వాలువసారా దించుకున్నచో ఆడవారి ఆరోగ్యము బాగుండి, ధనము బాగా కూడును.
13. ఒకవేళ మీకు తూర్పు భాగముయందు స్థలము అమ్మకమునకు ఉంటే ముందు వెనుకలు ఆలోచించిక కొనండి. ఇది కొన్న తరువాత మీ గృహమునకు కలుపుకుంటే ప్రస్తుతము మీ గృహమునకు ఉన్న ఉత్తర ఈశాన్య గేటును తొలగించి, ప్రస్తుతము కొన్న స్థలముయందు ఈశాన్య భాగములో గేటును ఏర్పాటు చేసుకోవలెను. లేనిచో మీ గేటు నీచమగును.

**దుష్ఫలితాలు :**

1. ఉత్తర వాయవ్యము గృహమునకు గాని లేదా ప్రహారీకి గాని పెరిగి ఉంటే ఋణముల బాధ వ్రణమై బాధించును. ఇంట ఇల్లాలు నరకయాతన అనుభవించును. అనేక విధాలా ఇంటియందలి వారు బాధింపబడుదురు.
2. దక్షిణము పల్లమైనచో ఇంటి ఇల్లాలు అనారోగ్యవంతురాలై ఉన్న సొమ్మంతయూ డాక్టర్లకు చెల్లించవలసి ఉంటుంది. పైగా అప్పులగును. ఇంట వ్యవహారములు ఎక్కువగును. భార్యాభర్తలు కీచులాడుకుందురు.
3. తూర్పు ఖాళీ లేకపోతే భార్యా భర్తల మధ్య కీచులాటలు, జగడములు, సంఘములో మాట పోయినందుకు గాను భర్త వేదన. అనురాగము కరువగును. పిల్లలు చెడు తిరుగుళ్ళు తిరుగుదురు.
4. పశ్చిమ భాగము పల్లమైనచో మగవారు అనారోగ్యవంతులై, వ్యవహార ములు నెత్తికెక్కును. ఏవైనా కోర్టు కేసులుంటే అందు అపజయము ఉండును.

5. వాయవ్యమున గుంతలు ఉంటే కోర్టు వ్యాజ్యములు, వ్యవహారములు అప్పులు అధికమై బాధపడడం సమయానికి భర్త ఇంటికి రాకపోవడము. భార్య ఏడుపులు, రాత్రిళ్ళు కీచులాటలు, గొడవలు.

6. ద్వారములు ఉత్తర ఈశాన్యమందు గాక వాయవ్యమునందు ఉన్నచో ఘోరమైన వ్యాపార నష్టములు, ఆర్థిక పతనము, జబ్బులు, జగడములు. అప్పులు ఇవ్వడము, తీసుకోవడము, పూచీలు పడడము, నెత్తికి తెచ్చు కోవడము సంభవము.

## విదిక్కులు

దిక్కులు తప్పి ఉన్న స్థలాలను విదిక్కుల స్థలము అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే దిక్కు కానిది విదిక్కు అవుతుంది. దీనినే విదిక్కు లేదా దిక్కూఢం లేదా దిక్దోషం లేదా దిశాదోషగృహాలు అని అంటారు.

పటము 1




ఇందు స్థలము $90^0$ సరిగా ఉన్నపుడు దిక్కులు మరియు మూలలు గుర్తించే పద్ధతి. ఇదే స్థలము విదిక్కు ప్రాంతంలో ఉన్నప్పుడు మూలలు మరియు దిక్కులు ఎలాగ ఉండునో క్రింది పటము ద్వారా గమనించవచ్చును.

పటము 2




1, 2 పటములను గమనించారుగదా ! అయితే మీకు ఏ మార్పు కనిపించి ఉండదు. ఇప్పుడు మార్పు చూడాలనుకున్నప్పుడు మొదటి పటములో అనగా 1వ నెంబరు సూచించిన పటమునందు తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ, ఈశాన్య, ఆగ్నేయ, నైఋతి, వాయవ్యములు ఎక్కడ ఉన్నాయో గమనించండి.

ఇప్పుడు రెండవ పటమును గమనించండి. అనగా 2వ నెంబరు సూచించిన గృహమును పరిశీలించండి.

ఇందు తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ, ఈశాన్య, ఆగ్నేయ, నైఋతి, వాయవ్యములు ఎక్కడ ఉన్నాయో గమనించారు కదూ.

ఇలా ఎందుకు జరిగింది? దీనికి కారణమేమిటి?

ఇదియే విదిక్కు, దిక్మూఢం లేదా దిశాదోషం గృహము అని శాస్త్రం నిర్వచించినది.

దిక్మూఢం గల గృహమునందు ఈశాన్య లోపం జరిగినచో ఆ ఇంటి వారి బాధలు చాలా బాధాకరంగా ఉంటాయి. వాస్తంతయూ ఒక ఎత్తు. విదిక్కు గల స్థల పరిశీలనలు ఇంకొక ఎత్తు. అందుకే దిక్సూచి లేనిదే ఏ ఇంటికీ వాస్తు చూడరాదు. ఏలనగా తూర్పు తదితర దిక్కులు, మూలలు ఎక్కడ ఉన్నాయో ఎలా తెలుసుకోగలం? ఒకవేళ దిక్సూచి లేకుండగా ఏదైనా గృహాన్ని పరిశీలించి నప్పుడు దిక్కులు ఎక్కడ, అసలు ఉత్తరము ఎక్కడ, తూర్పు ఎక్కడ అను విషయాలను తెలుసుకోవాలన్నప్పుడు తప్పని సరిగా ఇంటి యజమానిని అడిగి విచారించి తెలుసుకోవలసి ఉంటుంది. ఒకవేళ ఆ గృహము విదిక్కు స్థలమైనప్పుడు యజమాని ఆగ్నేయ మూలను పట్టుకొని తూర్పు ఇదియే అని మనకు చెబుతాడు. ఇది యజమాని దోషము కాదు. ఆయనకు అంతవరకే తెలుసు.

దిక్సూచి (కంపాస్) లేకుండా ఏ గృహాన్నీ వాస్తు నిమిత్తమై గమనించరాదు. ఒకవేళ దిక్సూచి మన దగ్గర లేనప్పుడు గృహ పరిశీలనను వాయిదా వేసుకోవడం చాలా మంచిది. దిక్సూచి లేని గృహ పరిశీలన ఒకటే, కఠిక మబ్బులో గృహ పరిశీలన ఒక్కటే.

విదిక్కు స్థలములలో గృహాలు నిర్మించుకోవాలనుకున్నప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఒకవేళ స్థలం కొనబోయే ముందు అది విదిక్కు స్థలం అయినప్పుడు దానిని కొనకపోవడం మంచిది. ఒకవేళ మీరు కొన్న స్థలం విదిక్కు అయినప్పుడు అందు తప్పనిసరిగా గృహ నిర్మాణం కావించు కోవాల్సిన పరిస్థితులు వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. తద్వారా ఎన్నో దోషాలను తొలగించుకొని మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది.




పై గృహము విదిక్కు స్థలములో నిర్మించినది. చాలా ప్రాంతాలలో విదిక్కుల స్థలములలో కూడా ఇటువంటి ప్లానులనే ఇస్తున్నారు. ఏ పాపము ఎరుగని గృహస్థులు ఇటువంటి గృహముల యందు ఉండి అనేక ఇబ్బందులకు గురి కావలసి ఉంటుంది. గృహమునకు ద్వారముల విషయంలో ఒక దాన్ని తూర్పు ఈశాన్యమనుకొని ఉత్తర ఈశాన్య భాగంలోను (వైట్ స్టార్ ప్రాంతము), రెండవ దాన్ని ఉత్తర ఈశాన్యమనుకొని ఉత్తర వాయవ్యములోను (బ్లాక్ స్టార్ ప్రాంతము) ఏర్పాటు చేసుకుంటారు. పై పటం యందలి వైట్ స్టార్ ద్వారము ఏ ప్రమాదమూ లేదు. కానీ బ్లాక్ స్టార్ ద్వారము వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.

ప్రహరీలో తూర్పు, ఈశాన్యం, ఉత్తరం పెరిగాయి. మంచిదే. వీటితో పాటుగా పడమర మరియు వాయవ్యం

కూడా పెరగడమైనది. ఇవి ఎంత దోష పూరితమో మనందరికీ తెలిసినదే కదా. ఆగ్నేయం, దక్షిణం, నైఋతి అదుపులో ఉన్నాయి. పెరిగిన వాయవ్యం మనిషిని ఆర్థిక పతనానికి గురి చేస్తుంది, ఇంకా ఎన్నో ఇబ్బందులను నెత్తికి రుద్దుతుంది. పడమర పెరగడం వల్ల శత్రుత్వం పెరుగుతుంది. ఇంకా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇటువంటి దోషాలు లేకుండగా విదిక్కు స్థలములో మనము గృహము నిర్మించుకోవాల్సి ఉంది. చాలా మంది విదిక్కు స్థలాలలో గృహ నిర్మాణాన్ని $90^0$ లకు సరైన స్థలములో కట్టిన విధముగానే గృహనిర్మాణాన్ని కావిస్తుంటారు. ఈ విధానం వల్ల భవిష్యత్తులో చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది. మన రాష్ట్రంలో ఎన్నో జిల్లాలలో ఇటువంటి విదిక్కు స్థలాలు ఉన్నాయి. ఒక ఉదాహరణగా గుంటూరు పట్టణంలో ఆరండల్‌పేట్, ఇత్యాది ప్రదేశాలలో విదిక్కు స్థలాలను బాగా గమనించవచ్చు. విదిక్కు స్థలములో గృహ నిర్మాణం ఎలా ఉండాలో చూడండి.




విదిక్కు స్థలములలో పై పటములో చూపిన విధంగా నిర్మాణం చేసుకోవాలి. తద్వారా ఉత్తరము, ఈశాన్యము, తూర్పు బాగా పెరిగి ఉన్నతమైన ఫలితాలు ఇస్తాయి. వాయవ్యము, ఆగ్నేయము, దక్షిణము, నైఋతి, పశ్చిమము అన్నీ అదుపులో ఉంటాయి. గృహమునకు ద్వారమును యారో మార్కు చూపించిన ప్రాంతములో ఎక్కడైననూ నిరభ్యంతరంగా ద్వారమును ఏర్పాటుచేసుకోవచ్చు. తద్వారా ద్వారము అత్యంత ఉచ్ఛస్థానమైన ఈశాన్యములో కూర్చుంటుంది. ఇటువంటి గృహములలో దొడ్డి దారిని వెనుకవైపు ద్వారమును ఏర్పాటు చేసుకోరాదు. అలా వెనుక ద్వారము ఏర్పాటు చేస్తే నైఋతిలో ఉండి చెడు ఫలితాలు వస్తాయి. ఒకవేళ వెనుకవైపు ద్వారము తప్పనిసరిగా కావాల్సినవారు వాస్తుశాస్త్రవేత్తచే గృహాన్ని పరిశీలింపచేయించు కొని సరియైన స్థలములో వెనుక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఈ విషయంలో అజాగ్రత్త, అశ్రద్ధ, నిర్లక్ష్యం కూడదు.

విదిక్కు స్థలములలో ప్రహారీలో పెరగవలసిన దిక్కులు, మూలలు గురించి తెలుసుకుందాము. ముందుగా ఈశాన్యము ఎక్కువగా ఉండాలి. తరువాత ఉత్తరం, తూర్పు ఇక మిగిలిన దిక్కులు, మూలలన్నీ తక్కువ కొలతగా ఉండాలి. అత్యంత బలమైన ఉత్తర, ఈశాన్య, తూర్పు పెరుగుదల స్థలమును ఉంచడం వల్ల అన్ని శుభములు జరుగును. ఇటువంటి గృహముల యందు గృహనిర్మాణములో డూప్లెక్స్ నిర్మాణమును వాస్తు పద్ధతిగా పాటించినచో రాజభోగాలు అనుభవిస్తారు.

## కాంపౌండ్ వాల్

**(సరిహద్దు గోడ లేక ప్రహరీగోడ)**

ప్రహారీగోడ వాస్తుయందు అత్యంత ప్రాముఖ్యమైన స్థానమును ఆక్రమిస్తుంది. మనిషి శరీరంలో ఏది ముఖ్యమైన అవయవము? పాదము, కాలు, ఉదరము, చేతులు, గుండెకాయ, మెడకాయ, తలకాయ, కన్ను, చెవి, ముక్కు, గొంతు వీటిలో ఏది ముఖ్యము. అన్నీ ముఖ్యమే. ఏది లేకపోయినా మనిషి ఇబ్బందులకు గురవుతాడు. అన్ని అవయవములు సక్రమంగా నడిచి నప్పుడు మాత్రమే మనిషి ఉత్సాహముగా తన పనులు తాను చేసుకోగలడు. ముఖ్యంగా మనిషి శరీరంలో కొన్ని అవయవముల గురించి ప్రత్యేకంగా విశిష్టముగా చెపుతారు. అందులో ఒకటి 'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం' ఒక్క కన్ను ఉంటేనే సరిపోదు. మిగతా అవయవములు కూడా సరిగా ఉండాలి. అలాగే గృహమునకు కూడా అన్ని విషయములందు వాస్తు సక్రమముగా ఉండాలి. అప్పుడే గృహముయందలి నివాసితులు అభివృద్ధిలోకి వచ్చి ఆనందంగా, సంతోషంగా, మనశ్శాంతిగా ఉందురు. అలాగే కాంపౌండు వాలు కూడా ప్రత్యేకమైన విశిష్టతను కలిగిఉంది.

వాస్తు రెండు విధములు అని మీకు తెలుసు. గృహముయందలి వాస్తు, పరిసరవాస్తు అని ఇంతకుముందే మనము చదువుకున్నాము. పరిసర వాస్తులో ఏమైనా దోషములున్ననూ అనగా గుంతలు, పల్లము, గుట్టలు, భారీ మేడలు ఇతరత్రా, వాటి దోష ప్రభావము ఈ కాంపౌండు వాలు ఆపుతుంది. కావునే గృహమునకు కాంపౌండు వాలు చాలా ముఖ్యమైనదిగా చెప్పడమైనది. పూర్వపు వాస్తు ఋషులు కూడా ప్రహారీగోడ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసినదిగా తెలపడమైనది.

గృహ నిర్మాణమునకు ముందే ప్రహారీగోడ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నచో గృహస్థులకు భద్రత కలిగిన జీవనము లభిస్తుంది.

గృహము ముందా ! ప్రహారీగోడ ముందా !

కచ్చితముగా ప్రహారీగోడనే ముందుగా కట్టాలి.

**ప్రహారీగోడ నిర్మాణక్రమము :**

వాస్తురీత్యా శుభకరమైన స్థలమును మీరు ఎన్నుకొన్న తరువాత, స్థలశుద్ధి గావించిన తరువాత, ఈశాన్య భాగముయందు గుంత గానీ, బావి గానీ, బోరు గానీ వేసిన తరువాత జరగాల్సిన పని ప్రహారీగోడ నిర్మాణం. ఈ ప్రహారీగోడకు నాలుగు గోడలు ఉండును. తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తరము గోడలు. ఈ నాలుగు గోడలు కలిసి ఉన్నపుడే సంపూర్ణమైన ప్రహారీగోడ అగును. ఈ నాలుగు గోడలలో ఏ ఒక్క గోడ లేకపోయిననూ ప్రహారీగోడ సంపూర్ణత అనిపించుకోదు. ఒకవేళ మీ గృహముయందు నాలుగు గోడలలో ఏదైనా ఒక గోడ నిర్మించుకోక పోతే వెంటనే ఆ గోడను నిర్మించుకొని గేటు పెట్టుకోండి.

స్థలమునందు దక్షిణము మరియు పశ్చిమము ఉన్నతంగా తూర్పు మరియు ఉత్తరములు పల్లముగా ఉండులాగున చూసుకోండి. ఒకవేళ మీ స్థలంలో పశ్చిమ, నైఋతి, దక్షిణములయందు భారీ వృక్షాలు ఉన్నచో వాటిని ఎటువంటి పరిస్థితుల లోను కొట్టివేయవద్దు.

స్థలంనందు ఈశాన్య భాగాన్ని గుర్తించి అక్కడ బావి గాని, గుంట గాని, కుళాయి గుంత గాని, లేదా బోరు గాని వేసుకోవడం వలన అనేక శుభ ఫలితములు లభిస్తాయి.ఒకవేళ ఈశాన్య భాగంలో ముందుగానే బావి ఉన్నచో దానిని పూడ్చి వేయవద్దు.

దక్షిణ హద్దు సరిగా మూలమట్టమునకు $90^0$ ఉండాలి. ఇంటికి ప్రహరీ గోడ నిర్మించునప్పుడు పశ్చిమ, దక్షిణ హద్దులు మూలమట్టమునకు లకు సరిగా ఉండునటుల సరిచూసుకొని తూర్పు, ఉత్తరములు పెరుగు నట్లుగా ప్రహరీగోడ నిర్మించుకోవాలి. అప్పుడు తప్పనిసరిగా ఈశాన్య భాగము పెరుగుతుంది. తద్వారా అభివృద్ధి తథ్యం.

ప్రహరీ నిర్మాణం దక్షిణ, పశ్చిమ గోడలు ఎత్తుగా ఉండునటుల మరియు ఉత్తర, తూర్పు గోడలు తక్కువ ఉండునటులగా నిర్మాణం గావించుకోవలెను. దీని ద్వారా నిర్మాణం అత్యంత త్వరగా ముగుస్తుంది పైగా పనివారు కూడా త్వరగా వచ్చి గృహ నిర్మాణమును పూర్తిగా చేయగలరు. అంతయే గాక నిర్మాణం అయిన తరువాత నివసించు గృహముయందలి నివాసితులు క్షేమకరంగా ఉందురు.

ప్రహరీ నిర్మించుకొనే ముందు ప్రహరీ గేట్లు (ద్వారము) స్థలము దిక్కులకు ఉచ్ఛ స్థలములో ఉండవలెను. ఇల్లు నిర్మించు సమయములో లోనకు ట్రాక్టరు, ఇసుకబండి ఇతరత్రా వాహనములు వెళ్ళడానికి కాస్త విశాలంగా గేట్ల కొరకు స్థలమును వదిలి ఉంచుకోండి.

**ఈ మధ్య కాలంలో చాలామంది ప్రహరీ గోడకు కూడా పునాది తీస్తూ పిల్లరు వేస్తూ ప్రహరీ నిర్మిస్తున్నారు. వారికోసం పునాది తీయడం :-** ఈశాన్య భాగం నుండి మొదలు పెట్టి తరువాత ఉత్తరము నందు ఒక పునాది తీయాలి. తరువాత తూర్పు నందు ఒక పునాది తీయాలి. తరువాత వాయవ్యం నందు, తరువాత ఆగ్నేయం నందు. తరువాత దక్షిణము నందు, తరువాత పశ్చిమము నందు చివరిగా నైఋతి నందు పునాది తీసుకోవాలి. మరొకసారి చెబుతున్నాను, గృహము బయట వున్న దోషాలను ఈ ప్రహరీగోడ చాలా భాగము ఆపుతుంది ఈ విషయంలో దయచేసి నిర్లక్ష్యం చేయరాదని నా మనవి.




పై చిత్రాన్ని గమనించారుగా. పైన చూపించిన విధంగా మీ స్థలమునందు ప్రహరీగోడ కొరకు పునాదులను త్రవ్వించుకోవలెను. ఈ రకంగా పునాదులు తీసుకున్నప్పుడు వాస్తు పరంగా స్థలమునకు బలము పెరిగి గృహ నిర్మాణం త్వరగా అవ్వడానికి దోహదం చేస్తుంది. తరువాత కార్యక్రమము అయిన పిల్లరు త్వరగా వేసుకోవడానికి వాస్తుబలము సహకరిస్తుంది.

**ఓం నమో రాఘవేంద్రాయ**

మంత్రాలయ రాఘవేంద్రస్వాముల వారి మహిమలను ఎన్నింటినో దేశవిదేశాలలో జరిగిన సంఘటనలను సేకరించి e-book గా రూపొందించడం జరిగినది. www.subhavaastu.com నుండి మీరు ఈ e-book ను ఉచితంగా పొందవచ్చును.




పిల్లరు వేయడం నైఋతి భాగం నుండి మొదలు పెట్టి తరువాత దక్షిణ భాగం పిల్లరు వేయండి. తరువాత పశ్చిమ భాగం పిల్లరు వేయండి. తరువాత వాయువ్య భాగం, ఆగ్నేయ భాగం తరువాత ఉత్తర భాగం, తరువాత తూర్పు భాగం నందు చివరిగా ఈశాన్య భాగం నందు పిల్లరు వేసుకోవాలి. ఆ తరువాత నైఋతి భాగం నుండి దక్షిణం వైపుగా మరియు నైఋతి భాగము నుండి పశ్చిమ వైపుగా ప్రహరీ గోడను నిర్మిస్తూ మరియు ఆగ్నేయము నుండి ఈశాన్యము దిక్కుగా చివరిగా వాయువ్యము నుండి ఈశాన్యము వరకు ప్రహరీ గోడను నిర్మించుకోవాలి. అయితే ప్రహరీ గేటు ఎక్కడ వస్తుందో ముందుగానే చూసుకోండి. తూర్పు అయితే తూర్పు ఈశాన్య మొత్తం, దక్షిణమైతే దక్షిణ ఆగ్నేయం మొత్తం, ఉత్తరమైతే ఉత్తర ఈశాన్యం మొత్తము, పడమర అయితే పశ్చిమ వాయువ్యము మొత్తము ఖాళీగా ఉంచుకోవలెను. క్రింది పటమును గమనించండి.




3వ పటము : పై పటములో చూపిన విధంగా ప్రహరీ నిర్మాణము సాగించాలి. శ్రద్ధగా గమనించండి. ఈ చుక్కల భాగము ఖాళీగా ఉంచుకోవడము ఎందుకనగా గృహము నిర్మించుకోవడానికి కావలసిన అవసరమైన సామానులు, ఇసుక, మట్టి, సిమెంటు, ఇటుకపెళ్ళలు తదితరములు లోనికి ట్రాక్టరుద్వారా ఎద్దులబండ్ల ద్వారా వెళ్ళడానికి ఏర్పరచుకున్న ఖాళీస్థలము. ప్రహరీ లోపలి గృహము పూర్తీ అయిన తరువాత గేటు పెట్టుకోగా మిగిలిన ప్రాంతములో మిగిలిన ప్రహరిని పూర్తి గావించుకోవలెను.

తూర్పు వీధి స్థలము అయితే నైఋతి భాగము నుండి ప్రహరీ గోడ నిర్మాణమును మొదలు పెట్టి వరుసగా పశ్చిమము, దక్షిణము, ఉత్తరము భాగము లందు పూర్తీ గావించి చివరగా తూర్పు భాగము యందు పటములో చూపిన విధముగా ఆగ్నేయమునుండి తూర్పు మధ్యము వరకు ప్రహరీ గోడ నిర్మణము గావించి, తూర్పు మధ్యము నుండి ఈశాన్య భాగము వరకు ఖాళీ వదులుకో వలయును. ప్రహరీగోడ లోపల గృహ నిర్మాణం అయిన తరువాత

తూర్పు ఈశాన్య భాగమునందు గేటును ఉంచగా మిగిలిన ప్రాంతములో ప్రహారీని పూరించుకోవాలి.

దక్షిణ వీధి స్థలము అయితే నైఋతి భాగము నుండి ప్రహారీ గోడ నిర్మాణమును మొదలు పెట్టి వరుసగా పశ్చిమము, దక్షిణ మధ్యమము వరకు, తరువాత వాయువ్యము నుండి ఈశాన్యము వరకు, తరువాత ఆగ్నేయము నుండి ఈశాన్యము వరకు ప్రహారీ గోడను నిర్మించుకోవాలి. దక్షిణ మధ్యము నుండి ఆగ్నేయము వరకు ఖాళీ స్థలము వదులుకోవాలి. గృహము పూర్తి అయిన తరువాత దక్షిణ ఆగ్నేయము నందు గేటును ఉంచుకోగా మిగిలిన ప్రాంతములో ప్రహారీ గోడను పూరించుకోవాలి.

పడమర వీధి స్థలము అయితే నైఋతి భాగము నుండి పడమర మధ్య వరకు ప్రహారీ గోడను నిర్మించుకోవాలి. దక్షిణము, తూర్పు, ఉత్తర భాగముల ప్రహారీ గోడలను కట్టుకోండి. పశ్చిమ వాయువ్యము మాత్రము చుక్కలుగా చూపిన ప్రకారము ఖాళీగా ఉంచుకొని ప్రహారీలోని గృహమంతయూ నిర్మించిన తరువాత పశ్చిమవాయువ్య భాగమునందు గేటును  ఉంచుకోగా మిగిలిన ప్రహారీని కూడా కట్టుకోవలెను.

ఉత్తర వీధి స్థలము అయితే నైఋతి భాగము నుండి పడమర, దక్షిణ, తూర్పు భాగములు మరియు వాయువ్యము నుండి ఉత్తరము మధ్యమువరకు ప్రహారీ గోడ నిర్మాణము గావించి, ఉత్తర మధ్యము నుండి ఈశాన్యము వరకు ఖాళీ స్థలమును ఉంచుకోవాలి. ప్రహారీలోని గృహమంతయూ నిర్మించిన తరువాత ఉత్తర ఈశాన్య భాగమునందు గేటును ఉంచుకోగా మిగిలిన ప్రహారీని కూడా  పూర్తీ చేయవలెను.

**ప్రహారీగోడ హెచ్చు తగ్గులు :**

ప్రహారీ గోడకు చక్కటి వాస్తు బలము కలగాలంటే వైనంగా ప్రహారీ గోడను నిర్మించుకోవలసి ఉంటుంది. నైఋతి భాగములో చాలా బలముగా, లావుగా, మంద [illegible] యు దక్షిణమునకు పోనుపోను ఇదే పద్ధతిలో నిర్మించుకొని వాయువ్యము మరియు ఆగ్నేయము వరకుగా సాగాలి.

ఆ తరువాత ఆగ్నేయము నుండి ఈశాన్యమునకు, వాయువ్యమునుండి ఈశాన్యము వరకు గల తూర్పు, ఉత్తర ప్రహారీ గోడలను పలుచగా తక్కువ ఎత్తులో నిర్మించుకోవాలి. ఏ వీధి అయితే ఆ వీధి యందలి ప్రహారీ గోడ ఉచ్చ స్థానమున గేట్ల కొరకు ఖాళీ స్థలమును వదులుకొని మిగిలిన ప్రాంతములన్నిటా ప్రహారీని నిర్మించుకోవాలి. క్రింది పటమును గమనించండి.




4వ పటము : పై పటముయందలి ప్రహారీ గోడ నమూనాను గమనించండి. నైఋతి భాగములో చూపించిన విధంగా ప్రహారీగోడ బలంగా, లావుగా, ఎత్తుగా రావలెను. పశ్చిమ ప్రహారీ, దక్షిణ ప్రహారీ బలంగా, మందముగా,

ఎత్తుగా రావలెను. ఉత్తరము మరియు తూర్పు గోడలు పటములో చూపించిన విధముగా తక్కువ ఎత్తుతో సన్నముగాను రావలెను. దీని వల్ల ప్రహారీకి వాస్తు బలము తోడై చెడు పరిసర వాస్తు ప్రభావమును గృహమునకు పడనీయక కాపాడును. మరియు గృహమునకు వాస్తు బలము కలిగించును.

హెచ్చు తగ్గులు : పశ్చిమము మరియు దక్షిణ ప్రహారీ 5 అడుగులు ఎత్తు తగ్గకుండా 10 అడుగుల వరకు మీ అనుకూలమును బట్టి కట్టుకోవచ్చును. స్థలము ఎక్కువగా ఉన్నచో ప్రహారీగోడ కూడా పెద్దగా వచ్చును.

పునాది తీసి ప్రహారీగోడ వచ్చు ప్రాంతమంతయూ లావుపాటి బండరాళ్ళను పరుచుకొని దానిపై బీమ్ వేసి పిల్లర్ సిస్టమ్ ద్వారా ప్రహారీ నిర్మించుకోవడం మంచిది.

తూర్పు మరియు ఉత్తరము నాలుగడుగులు తగ్గకుండా 9 అడుగుల వరకు మీ అనుకూలమును బట్టి కట్టుకోవచ్చును. కానీ తూర్పు, ఉత్తరముల ప్రహారీ గోడ పశ్చిమము మరియు దక్షిణముల ప్రహారీగోడ కన్నా ఎత్తు ఉండరాదు.

**ప్రహారీగేట్లు :**

ప్రహారీ అంతయూ నిర్మించుకోవడం ఒక ఎత్తు, ప్రహారీ గేట్లు నిర్మించుకోవడం ఒక ఎత్తు ఏ పొరపాటు లేకుండా ప్రహారీ గేటును నిర్మించుకోవలసి ఉంటుంది. ప్రహారీ గేటును చెక్కతోను, కంచెగాని, దడి కట్టుకొని గాని, ఇనుప గ్రిల్స్‌తోను, ఇనుప తలుపులుగాను ఈ మధ్యలో కొత్తగా ప్లాస్టిక్‌లోను దృఢమైన గేట్లు వస్తున్నాయి.

ప్రహారీ గేట్లను తూర్పు వీధి గృహమునకైతే తూర్పు ఈశాన్యమునందును, దక్షిణ వీధి గృహమునకైతే దక్షిణ ఆగ్నేయమునందు, పశ్చిమ వీధి గృహము అయితే పశ్చిమ వాయువ్యమందును, ఉత్తరవీధి గృహమైతే ఉత్తర ఈశాన్యము భాగము నందు ప్రహారీ గేట్లను నిర్మించుకోవలసి ఉంటుంది.

పై విధంగా నిర్మించుకున్నప్పుడే నడక ఉచ్ఛమై శుభకరమైన ఫలితాలు వస్తాయి. గృహమునకు ద్వారములు ఎంత ముఖ్యమో, ప్రహారీకి గేట్లు అంత ముఖ్యము.

తూర్పు వీధి గృహమునకు ప్రహారీగోడ లోపల వున్న స్థలములో గృహమును నైఋతికి కట్టి ఉంటాము. కావున గృహ ప్రధాన ద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు ఉంచుకుంటారు. అయితే చాలామంది ఈ ఒక్కగేటు చాలని ప్రహారీకి ఈశాన్యములో ఇంకొక గేటు నిర్మించుకోరు. ఒకవేళ నిర్మించుకున్ననూ ఆ గేటు గుండా నడక సాగించక తలుపులు బిగించి, తాళము వేసి, గృహము ముఖద్వారము నకు ఎదురుగా ఉన్న ప్రహారీ గేటు గుండానే ఎక్కువగా నడక సాగిస్తుంటారు. ఈ విధంగా చేయడం వలన ఈశాన్య నడకను కోల్పోవుదురు. తప్పని సరిగా ఈశాన్యము నడక వచ్చి తీరాలి. ఈశాన్యం నడక రానిచో ఈశాన్య శుభఫలము గృహస్థులకు అందద కష్టం.

తూర్పు మరియు ఉత్తర వీధి గల గృహములకు రెండు గేట్లు రావడం చాలా మంచిది. ఒకవేళ ఈశాన్యభాగములో ఒక గేటు వచ్చి, గృహ ముఖ ద్వారమునకు ఎదురుగా గల ప్రహారీగేటు రాకపోయిననూ పరవాలేదు.

గృహ ముఖద్వారమునకు ఎదురుగా ఉన్న గేటు ఈశాన్యభాగమునకు ఉన్నచో ఏ తొందరా లేదు. అలాగాక ఆగ్నేయము దిక్కుగా ఉన్నచో ఆ గేటును తీసివేయడం మంచిది.

దక్షిణ మరియు పశ్చిమ ప్రహారీ గోడలకు ఉచ్ఛములో గేటు ఉంటూ ఇంటి ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీకి గేటు ఉండి తీరాలి.

ఎందుకనగా దక్షిణ వీధి గల గృహమునకు ఉచ్చములో మాత్రమే గేటు ఉంది అనుకోండి అప్పుడు ఆ గేటు ద్వారా గృహమునకు రావాలంటే కాస్త వాయువ్య నడక రాబడుతుంది. ఆగ్నేయ వాయువ్య నడకలు తప్పు కదా.




5వ పటము : పై పటమును గమనించారు కదా! దక్షిణ వీధి గృహమునకు దక్షిణ ఆగ్నేయములోంచి నైఋతిలో గల గృహమునకు వెళ్ళాలంటే ఆగ్నేయ వాయువ్య నడకలు వస్తాయి. కావున తప్పనిసరిగా ముఖద్వారమునకు ఎదురుగా ప్రహరీగేటు ఉంచుకోవలెను.




6వ పటము : ఇప్పుడు చూడండి. 5వ పటము మాదిరి ఆగ్నేయము, వాయువ్యము నడకలు వచ్చిననూ గృహ ముఖద్వారమునకు ఎదురుగా ప్రహరీగేటు ఉన్నందువల్ల ఆ నడక ఏ తొందరా లేనందువలననూ, ప్రహరీ గోడకు గల దక్షిణ ఆగ్నేయము గేటు నడకనూ బ్యాలన్స్ చేసుకుంటూ గృహాభివృద్ధి కాగలదు. అలాగని ప్రహరీకి దక్షిణ ఆగ్నేయము గేటు అనవసరమని పూడ్చివేయరాదు. తప్పనిసరిగా దక్షిణ ఆగ్నేయములో గేటు ఉండి తీరాలి. లేనిచో ఆక్సిడెంట్లు ఇతరత్రా అశుభ పరిణామములు జరుగగలవు.

వాస్తుశాస్త్రంపై ఎన్నో విషయాలను పొందికగా తయారుచేసి అందించినటువంటి **"వాస్తు విశేషాలు"** *e-book* ను కొనండి. అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో అతి స్వల్ప ధరకే అందజేయడమైనది. అతి ముఖ్యమైన విషయాలను పుస్తక రూపకంగా తయారుచేసి అందించినటువంటిది. వాస్తు శాస్త్రంలో ఎన్నో విషయాలను క్లుప్తంగా వివరించి వెలువరించిన పుస్తకం.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778




7వ పటము : పై పటముయందు కూడా ముఖద్వారమునకు ఎదురుగా ప్రహరీ గేటు లేకపోతే ఆగ్నేయము దిక్కుగా నడక సాగుతుంది. కావున ముఖ ద్వారమునకు ఎదురుగా ప్రహరీకి గేటు ఉంచుకొని నడక సాగించుకోవలెను.




8వ పటము : 8వ పటముయందు చూపించిన విధంగా గృహముఖ ద్వారమునకు ఎదురుగా ప్రహరీకి గేటు వచ్చినచో వాయువ్య ఆగ్నేయ నడకలు తొలగి అన్నిటా శుభప్రదముగా ఉండును. అయితే అలాగని పశ్చిమ వాయువ్యం గేటును పూడ్చివేయరాదు. ఆగేటు తప్పనిసరిగా ఉండవలసినదే. ఆ గేటు లేనిచో ఆర్థిక బాధలు, మనశ్శాంతి కరువవ్వడం, ఇతరత్రా.

ఒకవేళ దక్షిణము మరియు పశ్చిమ గృహములకు ప్రహరీ ఎంత ఉందో దాదాపుగా అంత లోపుగా గృహము కూడా ఉన్నచో గృహము ముఖ్య ద్వారము ఉచ్ఛమైనచో ప్రహరీకి ఈ ఉచ్ఛమైన గేటు ఎదురుగా ఇంకొక గేటు ఉంచినచో చాలును. రెండవ గేటు అవసరము లేదు. ఒకవేళ ప్రహరీకి రెండవ గేటు ఉచ్ఛంలో పెట్టుకున్ననూ తప్పులేదు.

**ప్రహరీ గోడ మరియు గేటు నిర్మాణములో కొన్ని ముఖ్యమైన విషయాలు :**

1. తూర్పు ముఖద్వారమునకన్నా (సింహద్వారముకన్నా) తూర్పు ప్రహరీగోడ ఎత్తుగా ఉండరాదు.
2. ఉత్తర ముఖద్వారమునకన్నా ఉత్తర ప్రహరీగోడ ఎత్తుగా ఉండరాదు.
3. దక్షిణ ముఖద్వారముకన్నా దక్షిణ ప్రహరీగోడ సమంగా గానీ, ఎత్తుగా గానీ రావచ్చును.
4. పశ్చిమ ముఖద్వారముకన్నా పశ్చిమ ప్రహరీగోడ సమంగా గానీ, ఎత్తుగా గానీ రావచ్చును.
5. వానలకు, ప్రకృతి విలయాలకు ఇతరత్రా కారణాల వల్ల ప్రహరీగోడ కూలినచో వెంటనే సరిచేయించుకోవాలి.

ఒకవేళ నైఋతి భాగము పడిపోయినచో అన్ని పనులనూ పక్కన పెట్టి యుద్ధ ప్రాతిపదికన నైఋతి గోడను పునర్నిర్మించుకోవాలి. ఇదే పద్ధతి దక్షిణ, పశ్చిమ, తూర్పు ఆగ్నేయ, ఉత్తర వాయువ్య ప్రహరీ మూలలకు వర్తించును.

6. ప్రహరీగేటు నిర్మించుకున్నప్పుడు దీని పిల్లరు లేదా అంచు లేదా కోణం లేదా మొత్త లేదా దిమ్మె ఇంటి ముఖద్వారమునకు తగులరాదు. ఇది ఏ ముఖద్వారము గృహమునకైనను వర్తిస్తుంది.

7. తూర్పు మరియు ఉత్తర గృహములకు ప్రహరీలు కట్టినప్పుడు ఎవరైననూ ఈశాన్యము పెంచుకుంటారు. కొందరి గృహములకు ఎక్కువ ఈశాన్యం వచ్చి ఉంటుంది. అప్పుడు ప్రహరీ గోడ ఈశాన్యము దిక్కుగా బాగా జరిగి ఉంటుంది. దీని వల్ల మొత్తం ప్రహరీకి ఈశాన్యము పెరుగుతుంది. ఇక్కడ ఒక మతలబును గమనించండి. దీనికి గేటును ఉంచు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే అసలుకే మోసం వస్తుంది.




పటము 9

9వ పటము : ఈ పటము ద్వారా మనకు ప్రహరీ గేటు ద్వారా బయటకు వెళ్ళే పద్ధతిని తెలుసుకోవచ్చును. 9వ పటము తూర్పు ప్రహరీ గేటును గమనించండి. అక్కడ గుండ్రముగా ఒక పెద్ద వృత్తమును గీయడం జరిగినది. ఇన్‌సెట్ A లో ఆ వృత్తము అంశము పెద్దగా చేసి చూపడం జరిగినది.

వివరము : తూర్పు ఈశాన్యము పెరిగినప్పుడు, ఆ ప్రహరీ గోడకు సమముగా గేటును ఉంచినట్లయితే ఆ గేటు ఆగ్నేయమును చూస్తుంది. దీనిని ఇన్‌సెట్ B లో గమనించవచ్చును. తద్వారా మనము బయటము వెళ్ళినప్పుడు ఆగ్నేయము గుండా బయటకు వెళ్ళాల్సి వస్తుంది. ఇది తప్పు.

ఒకవేళ మీ తూర్పు గోడ ఈశాన్యము ఎక్కువగా పెరుగుతూ ఉన్నట్లయితే A పటములో చూపిన విధంగా సరిచేసుకోండి. తద్వారా మీరు సరిగా తూర్పునకు బయటకు వెళతారు. ఈ విధముగానే ఉత్తర ప్రహరీగోడ ఈశాన్యమును ఎక్కువుగా పెంచుతూ వెళ్ళినచో ప్రహరీగేటు గోడకు సమముగా ఉన్నచో, గేటు వాయువ్యమును చూస్తుంది. ఇది తప్పు. కావున మీ గృహమునకు సమానకొలతలు ఇరువైపులా ఉండులాగున గేటును కూడా సరిచేసుకొని ఉంచుకున్నచో గేటు ఉత్తరమును చూస్తూ శుభఫలితములు ఇస్తుంది.

పటము 10




10 పటము : 10వ పటములో చూపిన విధంగా ఉత్తరము గోడ ఈశాన్యము పెంచుతూ పోయినది. A పటమును గమనించండి. ఈ ప్రహరీ గోడ గేటు నుండి బయటకు వెళ్ళడం వల్ల వాయువ్యములోనికి వెళ్ళడం జరుగుతుంది. అదే ఈ గోడను B పటములో చూపిన విధంగా ఉత్తర ప్రహరీ గోడ గేటును ఉత్తరము ప్రక్కకు తిప్పుతూ నిర్మించుకున్నచో నడక ఉత్తరమునకు సాగుతుంది. తద్వారా మహోన్నతమైన ఫలితములు లభిస్తాయి.

**పెద్ద గేటులో చిన్న గేటు ఏర్పాటు :**

గృహమునకు సాధారణముగా ఏ గేటునైనా ఉచ్చములో ఉంచుకుంటాము. రెండు గేట్లు ఎందుకని కొందరు ఉచ్చములో మాత్రము పెద్ద గేటును నిర్మించు కుంటారు. దీని వల్ల మనుషులు ఒక్కటే లోనికి వచ్చినప్పుడు అంతపెద్ద గేటును తెరుచుకొని లోనికి రావడం ఇబ్బందిగా అనిపిస్తుంది. దీనికి గాను పెద్ద గేటులోనే ఒక చిన్న గేటును ఏర్పాటు చేసుకున్నచో చిన్న గేటు ద్వారా మనుషులు, పెద్ద గేటు ద్వారా వాహనములు లోనకు రావచ్చును.

ఈ చిన్న గేటు ఏర్పాటు కూడా వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించుకోవడం మంచిది. తూర్పు గృహమునకు ఈశాన్యములో ఉన్న పెద్ద గేటుయందు చిన్న గేటు నిర్మాణ మును పెద్దగేటులో ఉత్తర భాగమునకు ఏర్పాటు చేసుకోవలెను. తద్వారా మన నడక ఈశాన్యం నడకై ఉత్తమ ఫలితములను ఇవ్వగలదు. అట్లు కాదని పెద్ద గేటులో దక్షిణ దిక్కు భాగమునకు ఏర్పాటు చేసుకున్నచో ఈశాన్య భాగ నడకను కొంతయినా మనము పోగొట్టుకున్నట్లే. అయితే ఏ ప్రమాదం లేదు.

దక్షిణ భాగము : ఈ భాగముయందు పెద్దగేటును దక్షిణ ఆగ్నేయములో నిర్మించుకొని ఉంటారు. అయితే దక్షిణగృహం ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీకి ఒక గేటును ఉంచుకోవాలని మనమింతకు ముందే పటముల ద్వారా బాగా తెలుసుకున్నాము కదా. పెద్ద గేటు దక్షిణ ఆగ్నేయము నందు ఉంటుంది కదా. ఈ పెద్దగేటుయందు చిన్న గేటును ఏర్పాటు చేసుకోవలనుకున్నవారు చేసుకోవచ్చును.

ఈ చిన్న గేటును పెద్ద గేటులో తూర్పు భాగమునకు అమర్చుకోవలెను. తద్వారా ఉచ్చమైన దక్షిణ ఆగ్నేయ నడక వస్తుంది. ఇప్పుడు మొత్తము 3 గేట్లు అయినాయని అనుకోరాదు.

పశ్చిమ భాగము : ఈ భాగమునందు పెద్దగేటును పశ్చిమ వాయువ్య భాగములో నిర్మించుకొని ఉంటారు. అయితే పశ్చిమ గృహము ముఖద్వారమునకు ఎదురుగా ప్రహారీకి ఒక గేటును ఉంచుకోవాల్సిన మనము ఇంతకుముందే పటముల ద్వారా తెలుసుకున్నాము. పెద్ద గేటుయందు చిన్న గేటును ఉత్తర భాగము ప్రక్కగా ఏర్పాటు చేసుకోవలెను. దీనివల్ల పశ్చిమ దిక్కుకు 3 గేట్లు వచ్చినాయని అనుకోరాదు.

ఉత్తర భాగము : ఈ భాగము నందు పెద్ద గేటును ఉత్తర ఈశాన్యము నందు నిర్మించుకుంటారు. ఈ పెద్దగేటులో చిన్న గేటును తూర్పు భాగము వైపుగా ఏర్పాటు చేసుకోవాలి. తద్వారా మహోన్నతమైన ఉత్తర ఈశాన్య నడక వస్తుంది.

**ప్రహారీగోడ శుభాశుభ ఫలితములు :**

1. తూర్పు వీధి గృహమునకు ప్రహారీగోడ వాస్తు శాస్త్రరీత్యా నిర్మించుకున్నచో భద్రత లభించును. ఆరోగ్యము బాగుండి, సంఘము నందు మంచి పరపతి పెరిగి, సమాజములో గుర్తింపు లభించును.

   తూర్పువీధి గృహమునకు ప్రహారీ గోడ వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించు కోకుండా ఉన్నట్లయితే పై చెప్పుకున్న వాటికి వ్యతిరేకము జరిగే అవకాశం. పైగా పరిసర వాస్తు యొక్క దుష్ప్రభావము ఎక్కువ.

2. దక్షిణ వీధి ప్రహారీగోడ వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించుకున్నచో ఆరోగ్యము బాగుండి, ఆడవారు సుఖపడి, ధనము వృద్ధి అగును. భద్రత లభించును.

   దక్షిణవీధి ప్రహారీగోడ వాస్తుశాస్త్ర రీత్యా లేకపోతే అభద్రతా భావము, అనారోగ్యాలు, ధననష్టము, మగవారికి ఉంపుడుగత్తెలపై మోజు, పైగా దుష్ప్రభావము గల పరిసరవాస్తు, పూర్తి ప్రభావమును గృహముపై చూపించును.

3. పశ్చిమ వీధి ప్రహారీగోడ వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించుకున్నచో విజయము, భద్రతాభావము, సంఘమున గౌరవము, ప్రతిష్ట, ఉన్నతాసనము, వాహన యోగము, మాట, పలుకుబడి పెరుగుట, పనివారు సరిగా విధులను నిర్వర్తిం చుట, ఇతరత్రా.

   ఇదే పశ్చిమవీధి ప్రహారీగోడ వాస్తుశాస్త్రరీత్యా లేకపోతే పై చెప్పుకున్న శుభ పరిణామములకు వ్యతిరేకము జరిగి, కొట్లాటలు, వ్యవహారములలో దెబ్బతినుట, అనారోగ్యాలు, ఘోరమైన రోగాలు, పైగా దుష్ప్రభావము గల పరిసరవాస్తు, పూర్తి ప్రభావమును గృహముపై చూపించును.

4. ఉత్తరవీధి ప్రహారీగోడ వాస్తుశాస్త్రరీత్యా నిర్మించుకున్నచో ధనవృద్ధి, ఆనందము, సౌఖ్యము, భాగ్యము, భోగము, ఆకర్షణ, భద్రత ఇతరత్రా సత్ఫలితములు లభిస్తాయి.

   ఇదే ఉత్తరవీధి ప్రహారీగోడ వాస్తుశాస్త్రరీత్యా లేకపోతే పై చెప్పుకున్న వాటికి వ్యతిరేకము జరుగుతూ అప్పులు, ఈతి బాధలు, చెప్పుకోలేని సమస్యలు ఇతరత్రా పైగా దుష్ప్రభావము గల పరిసరవాస్తు, పూర్తి ప్రభావమును గృహముపై చూపించును.

**ప్రహారీగేట్ల శుభాశుభఫలితములు :**

1. తూర్పు వీధి గృహ ప్రహారీగోడకు గేటును వాస్తురీత్యా తూర్పు ఈశాన్య భాగంలో తూర్పును చూస్తున్నట్లుగానూ లేదా ఈశాన్యమును చూస్తున్నట్లు గానూ ఏర్పాటు చేసుకున్నచో అనేక విధములైన శుభఫలితములు తక్కువ సమయములో దరి చేరును.

   అట్లు కాకుండా గేటు ఆగ్నేయము చూస్తున్నట్లుగా ఉన్నచో చోరుల బాధ, అగ్ని ప్రమాదములు, ఆక్సిడెంట్లు ఇతరత్రా.

2. దక్షిణవీధి గృహ ప్రహారీగోడకు గేటును వాస్తురీత్యా దక్షిణముకు చూస్తున్నట్లుగా ఏర్పాటు చేసుకున్నట్లయితే ధనవృద్ధి, ఆరోగ్యము బాగుండడం, భద్రతా భావము, ఇతరత్రా.

   ఇదే గేటును నైఋతి చూస్తున్నట్లుగా ఉంచుకున్నట్లయితే అభద్రతా భావము, మరణాలు, వ్యవహారములు ఇతరత్రా.

3. పశ్చిమ వీధి గృహ ప్రహారీగోడకు గేటును వాస్తురీత్యా పశ్చిమమునకు చూస్తున్నట్లుగా ఏర్పాటు చేసుకున్నట్లయితే వ్యవహార విజయము, ఆరోగ్యము, భద్రతా భావము, మనశ్శాంతి ఇతరత్రా.

ఇదే గేటును నైఋతి చూస్తున్నట్లుగా ఉంచుకున్నట్లయితే అభద్రతా భావము, భయం భయంగా ఉండడం, మరణాలు, వ్యవహార అపజయములు, బిత్తు బిత్తుగా ఉండడం, నోటమాట సరిగా రాకుండా పోవడం, శత్రుత్వాలు ఇతరత్రా.

4. ఉత్తర వీధి గృహ ప్రహారీగోడకు గేటును వాస్తురీత్యా ఉత్తరమునకు లేదా ఈశాన్యమునకు చూస్తున్నట్లుగా ఏర్పాటు చేసుకున్నట్లయితే ధనవృద్ధి, సుఖ సంతోషాలు, ఆనందము, భోగభాగ్యాలు, హుషారుగా ఉండడం, ఇతరత్రా.

అయితే ఇదే గేటును వాయువ్యమునకు చూస్తూన్నట్లుగా నిర్మించుకున్నట్లయితే అప్పులబాధలు, వ్యవహారములు, కోర్టు వ్యాజ్యాలు, ఆడవారి ఏడుపులు, ఇతరత్రా.

## ద్వారములు

ద్వారాములను ఒక్కో ప్రాంతములో ఒక్కో విధంగా పిలుస్తుంటారు. కొన్ని చోట్ల వాకిలి అని, మరికొన్ని చోట్ల వాకిండ్లు అని, దర్వాజాలు అని, తలుపులు అని పిలుస్తుంటారు.

వాస్తు శాస్త్రము యందు ద్వారములకు అత్యంత ప్రముఖమైన స్థానము ఉంది.
వాస్తుశాస్త్రరీత్యా ద్వారములు ఉచ్ఛమైన స్థానముయందు ఉన్నచో గృహ నివాసితులను ఉన్నతులను చేస్తూ అభివృద్ధి పథంవైపు తీసుకెళుతూ భాగ్యాన్ని ప్రసాదిస్తుంది. అదే ద్వారములు నీచమైన స్థానముయందు ఉన్నచో గృహ నివాసితు లను భ్రష్టు పట్టించి సర్వనాశనము చేయును. అన్ని విధాల అవమానాలకు గురిచేసి ఆర్థిక పతనము గావించి, వ్యవహారములను నెత్తికి రుద్ది, ఊరు వదిలేలా చేయడం ఆత్మహత్య చేసు కొనే పరిస్థితులను కల్పించడము, ప్రాణాలు తీసేయడం, ఇతరత్రా.

ఏ వాస్తుశాస్త్రవేత్త అయినా గృహాన్ని పరిశీలించే సమయంలో ముందుగా ద్వారములను పరిశీలిస్తాడు. ఈ ద్వారము పరిశీలన అయిన తరువాతనే ఇతర విషయాల గురించి ఆలోచిస్తాడు.

ఏది ఏమైననూ ద్వారాముల స్థానము గృహముయందు సరైన విధానముగా ఉండాలి. ఏ చిన్న పొరపాటు జరిగినా మీ ప్రక్కింటివారు గాక మీరే బాధలన్నియూ అనుభవిస్తారు. భాగ్యవంతుడి గృహము యందు ఒక్క ద్వారము సరైన స్థానములో లేకపోతే బికారిని చేస్తుంది. ఒక్కద్వారము వాస్తురీత్యా గృహముయందు సరిగా లేకపోయిన భాగ్యవంతుడిని ఉంచిన బికారిని చేస్తుంది. అనామకుడి గృహముయందు ఒక ద్వారము ఉచ్ఛస్థానములో ఉంచితే అతడిని భాగ్యవంతుడిని చేస్తూ, సంఘములో గౌరవమును ప్రసాదిస్తుంది.

పూర్వపు ఋషులు కూడా ఈ ద్వార నిర్ణయంపై స్పష్టమైన విధానమును రూపొందించారు. మీ గృహముయందు ద్వారములు సరైన స్థానంలో లేకపోతే ఇకనైనా ద్వారములన్నిటినీ ఉచ్ఛస్థానములో మార్చినచో మంచి ఫలితములు వచ్చును.

ద్వారములతో పాటు కొందరు కటాంజనము లేదా ఇనుప వాకిళ్ళు లేదా గ్రిల్ వాకిళ్ళు బిగిస్తారు. దీని వల్ల ముఖ్యవాకిలికి వాస్తురీత్యా ఏ తొందరా లేదు. ముఖ్య ద్వారమునకు ఆనుకొని కటాంజనము ఉన్నచో ద్వారము కిందిగా దీనిని లెక్కకు తీసుకోవద్దు. కటాంజనము అనునది గాలి, వెలుతురు గృహంలోనికి రావడానికి అను

విషయం గమనించండి. ముఖ్యద్వారము కాకుండా కఠాంజనము లేదా గ్రిల్‌వాకిలి ఉన్నచో దీని ద్వారా గృహమునుండి బయటకు వెళ్ళుటలకు మార్గమున్నచో అటువంటి గృహమును రెండు వాకిళ్ళ గృహముగా చెప్పుకోవలసిందే కానీ ఒక వాకిలి గృహముగా చెప్పడానికి వీలులేదు. అప్పుడు అటువంటి సమయంలో ఆ కఠాంజనము ఎక్కడ బిగించినారో అది ఉచ్ఛస్థానమా లేదా నీచస్థానమా అనునది కచ్చితంగా లెక్కలోనికి తీసుకోవలసినదే. ఇటువంటి కఠాంజనమును మనము నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు.

ఇప్పటికి నేను ఎన్నో గృహాలకు వాస్త్రశాస్త్రరీత్యా పరిశోధనకు వెళ్ళినాను. చాలా మంది గృహస్థులు నన్ను ద్వారముల విషయంగా ఒక ప్రశ్న వేస్తుంటారు. "గృహములోపల ఎన్ని ద్వారములు ఉండాలని." ఈ ప్రశ్న నన్నే కాదు ఎందరో వాస్తుశాస్త్రవేత్తలను గృహస్థులు ఇలా ద్వారములు విషయమై ప్రశ్నిస్తూ ఉంటారు.

వాకిళ్ళు కచ్చితంగా సరిసంఖ్యలోనే ఉండాలని పూర్వపు ఋషులు ఒక విధానమును సూచించారు. అయితే దీనితోపాటుగా అనుకూలమైన ప్రాంతములో, అవసరమైన ప్రాంతంలో వాకిలి ఉంచుకోవడము తప్పులేదని కూడా తెలిపినారు. 2,4,6,8,12,14,16,18,22,24,26,28,32,34,36 ఇలా సరిసంఖ్యలు మాత్రమే వచ్చులాగున ద్వారములను ఉంచాలని చెబుతారు. 10,20,30 ద్వారములు రాకూడదని అనగా '0' తో ఆగిపోయే సంఖ్యా ద్వారములు ఉండరాదని తెలపడము అయినది.

అలాగే బేసి సంఖ్యలో ద్వారములు ఉంచరాదని అనగా 1,3,5,7,9,11,13, 15,17, 19,21,23,25,27 ఇలా...దీనికి నా సమాధాన మొక్కటే. నా పరిశోధనలో ఇంతవరకు ఎక్కడ కూడా 3,5,7, ద్వారములుంటే చెడి పోయిన వారిని చూడలేదు. ద్వారములన్నియూ ఉచ్ఛమైన స్థానములో ఉంటే చెడు జరగడం అసంభవము. గృహమునకు ద్వారములు మాత్రమే చూసుకొని ఎత్తు పల్లాల విషయములో అశ్రద్ధ చేసినచో అనగా ఈశాన్యములో మెట్లు, నైఋతిలో గుంతలు, చెడు వీధిపోట్లు ఇతరత్రా వాస్తుదోషములను పట్టించుకోకుండా కేవలం ద్వారముల సంఖ్యను మరియు ద్వారముల ఉచ్ఛ, నీచ స్థానముల గురించి మాట్లాడడం తగదు.

గృహస్థుడు అన్ని విధాల అభివృద్ధిలోకి రావాలంటే ద్వారములే కాదు, ఇంటియందు హెచ్చు తగ్గులు, మెట్లు, ఖాళీస్థలములు ఎక్కడ ఎక్కువ, తక్కువ అను విషయము, వీధిపోట్లు, పరిసర వాస్తు ఇవన్నియూ గృహముపై ప్రభావం చూపిస్తూ ఉంటాయి. వీటన్నింటి దోషములేవీ గృహముపై లేనప్పుడు గృహస్థులు తప్పకుండా మంచి అభివృద్ధిలోకి రాగలరు. ఇదే విషయము నేను వెళ్ళిన ప్రతిచోట తెలుపుతున్నాను. ఒక్కొక్కసారి ఇతర ప్రాంతాలకు నేను వాస్తుశాస్త్ర పరిశీలనకు వెళ్ళినప్పుడు వాళ్ళకు తెలిసిన, దగ్గరవాడైన, వాస్తుపై మిడిమిడి జ్ఞానం కలిగిన ఒకరిని పిలిపించుకొని ఉంటారు. వాస్తుపై మిడిమిడి జ్ఞానం కలిగిన మహనీయుడు లేకపోతే వీరికి సరిపోదు.

ఎందుకంటే ఆ మహనీయుడు అప్పటికే ఆ గృహస్థుని మెదడును ఈ ద్వారములపై ఇతరత్రా విషయాలపై కొంచెం తినివుంటాడు. ఆ మహనీయుడు లేకుండుగా ఓ అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్తను గృహ పరిశీలనకు గృహస్థులు పిలుచుకురాకూడదు. ఎందుకంటే ఒకవేళ మెదళ్ళు తినే మహానీయుడు లేకుండా పిలిస్తే అతనితో వ్యవహారము. తరువాత అతనికి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుంది.

కాబట్టి ఆ మిడిమిడి జ్ఞాన మహనీయుడు ఉన్నప్పుడే అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్తను పిలిపించుకుంటారు. శాస్త్రంపై పూర్తి పట్టుకలిగిన ఏ అనుభవజ్ఞుడైన వాస్తుశాస్త్రవేత్త అయినా ఇటువంటి మెదళ్ళు కొరుక్కుతినే మహనీయుల గురించి బెదరరు, జంకరు. వంద ప్రశ్నలకైనా జవాబులు చెప్పడానికి సదా సిద్ధంగా ఉంటారు.

వినయము లేనిచోట విషయ పరిజ్ఞానము ఉండదు. అతిగా మాట్లాడడం వల్ల అనర్థాలు తప్పవు. వాస్తుశాస్త్రవేత్తను ఎందుకు పిలిపించామనేది ముఖ్యము. మనపని ముగించుకొని వాస్తుశాస్త్రవేత్తను మర్యాదగా సాగనంపడము గృహస్థునికి మంచిది. దీనివల్ల గృహస్థునికి వాస్తుశాస్త్రవేత్త దీవెనలుంటాయి. సదా ఆయన వారికి సలహాలిస్తూ తగిన అభివృద్ధి పథంలోనికి నడిపించే అవకాశమెక్కువ.

జరిగిన ఓ విషయము మీకు తెలుపుతాను. బీదరుకు రైల్లో నేను వెళుతుండగా నేనున్న కూపేలోనే (కంపార్ట్‌మెంటు) బెంగుళూరుకు చెందిన ఓ వాస్తుశాస్త్రవేత్త మహారాష్ట్రకు వెళుతూ నాతో మాటలు కలిపాడు. మాటల మధ్యలో ఆయన తనకు జరిగిన కొన్ని పరాభవముల గురించి తెలిపి చాలా బాధపడ్డాడు. వెళ్ళినచోట కొందరు ఆకతాయిలు, వాస్తు శాస్త్రంపై పట్టులేని కొందరు చిత్ర విచిత్రమైన ప్రశ్నలతో నన్ను బాధిస్తారని, ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పాలంటే చాలా ఇబ్బందిగా ఉందని కావున అందరికీ తెలిసే విధంగా వెళ్ళిన కార్యము శుభమయ్యేలాగున ఏదైనా ఒక ఉపాయము ఆలోచన చేయమని నన్ను కోరడము జరిగింది.

పుస్తకము వ్రాసినప్పుడు ఈయన కోరికను వ్రాయాలని ఆరోజే నిర్ణయించు కున్నాను. అదే విషయం ఆయనతో కూడా తెలిపాను. ఆయన చాలా సంతోషపడి, పుస్తకానికి ఎంత రేటు పెడుతున్నారని, నేను ఇప్పుడే ఓ పుస్తకానికి డబ్బు ఇస్తున్నాను, తీసుకోమని డబ్బు ఇవ్వబోయాడు. అయితే ఇంకా ధర నిర్ణయించలేదు,అయినా ఓ వాస్తుశాస్త్రవేత్తచే డబ్బు తీసుకొని పుస్తకం అమ్మే మనస్తత్వం నాకు లేదు. మీ అడ్రస్సు నాకు ఇవ్వండి, పుస్తకం మార్కెట్‌లోకి వచ్చిన తరువాత మీకో కాపీ పంపిస్తానని మాట ఇవ్వడం జరిగినది.

ఈ సమస్య ఆయనదొక్కటే కాదు, చాలా మంది వాస్తుశాస్త్రవేత్తలు ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటుంటారు. అందుకే నేను ప్రతి గృహస్థునికి వినయ పూర్వకంగా చేసుకుంటున్న మనవి ఏమనగా ఎంతో దూరం నుండి పిలిపించిన వాస్తు శాస్త్రవేత్తను అనవసరమైన ప్రశ్నలచే విసిగించక తుంటరులను అటుపక్క రానీయక మీ కార్యక్రమము విజయవంతము చేసుకోవలసినదిగా నా ప్రార్థన. వాస్తు శాస్త్రవేత్త మెదడు తింటే ఆయనకు హుషారుగా ఉండదు. హుషారులేని ఎవరు కూడాను సక్రమమైన ఆలోచనలను పొందలేరు. మొదటిగా మీ కార్యము విజయ వంతం కావడం ముఖ్యము. ఈ విషయం దృష్టిలో ఉంచుకోండి.

ద్వారముల గురించి సంఖ్య ప్రాముఖ్యత లేదు. ఎన్ని ద్వారములున్ననూ అవి బేసి సంఖ్య గానీ, సరిసంఖ్య గానీ ఏ తొందరా లేదు. అయితే గృహము నందు ఉన్న ద్వారములన్నియూ ముఖ్య స్థానమైన ఉచ్ఛస్థానములో ఉంచుకోవలెను.

ద్వారములను నాలుగు రకాలుగా మనము చెప్పుకోవచ్చును.(అనగా గృహము నుండి బయటకు వెళ్ళు ద్వారములు. ఇంటియందలి లోపలి ద్వారములు కాదు.)

1. ముఖద్వారము (ఒక ద్వారము)
2. రెండు ద్వారములు
3. మూడు ద్వారములు
4. నాలుగు ద్వారములు

ఇప్పటి వరకు గృహమునకు ఎక్కువంటే నాలుగు ద్వారములు గమనించడ మైనది. ఐదు ద్వారములు ఎవరూ పెట్టుకోవడం నేను గమనించలేదు. ఒకవేళ ఎవరైనా ఐదు ద్వారములు పెట్టుకున్నరనే విషయం మీ

దృష్టికి వస్తే నాకు తెలపండి నేను వచ్చి ఆ గృహాన్ని ఉచితంగా పరిశీలిస్తాను. ఒక్క రూపాయి కూడా మీ నుండి ఆశించను.

**1. ఒకద్వారము (ముఖద్వారము) :** తూర్పు వీధి ముఖం గల గృహమునకు ఒక ద్వారము ఉన్నచో, పడమర, ఉత్తరము, దక్షిణముల నుండి బయటకు వెళ్ళుటకు ఇంకొక ద్వారము లేనిచో ఆ గృహమును ఒక ద్వార గృహము అందురు. (ఏవీధి ముఖం గల గృహమునకైననూ ఒక ద్వారము ఉండి, మిగిలిన ఏ దిక్కుకైననూ ఇంకొక ద్వారము లేనిచో అటువంటి గృహమును ఒక ద్వార గృహము అంటారు.) ఈ ద్వారమును సరైన స్థానముయందు ఉంచినచో అనేక విధాల శుభఫలితములు ఆ గృహస్థులకు లభింపజేయును. గృహముల యందలి ద్వారముల విషయంలో ఉచ్చ స్థానము మరియు నీచ స్థానము అనునవి ఎక్కడ అను విషయం ముందు మనం తెలుసుకోవాలి. క్రింది పటము ద్వారా ఉచ్చస్థానము ఎటు, నీచ స్థానము ఎటు అను విషయం ముందుగా మనం తెలుసుకుందాము.




1వ పటము : పటముయందు చూపించిన గృహము తూర్పు వీధి గృహము. మధ్యలో ఒక నిలువు గీతను చూశారుగదా! (సెంటర్ పాయింట్) ఈ సెంటర్ పాయింట్ నుండి ఈశాన్యము వరకు ఒక యారో మార్కును చూపించడం జరిగినది. గమనించండి. ఈ సెంటర్ పాయింట్ నుండి ఈశాన్యము వరకు గల స్థలములో ఎక్కడైననూ మీరు ద్వారమును ఏర్పాటుచేసుకోవచ్చు. తూర్పు వీధి గృహమునకు ఇంతకన్ననూ ఉచ్చస్థానమైన ద్వారము లేదు.




2వ పటము : ఈ సెంటర్ పాయింట్ నుండి ఆగ్నేయము వరకు ఒక యారో మార్కు ను గమనించారుగదా! ఈ ప్రాంతమంతయూ తూర్పు వీధి గృహమునకు ద్వారము విషయంలో నీచ స్థానము అవుతుంది. కావున ఈ

స్థానమునందు ద్వారమును ఎటువంటి పరిస్థితులలోను ఏర్పాటు చేసుకోరాదు.

**దక్షిణవీధి ముఖద్వార స్థాన నిర్ణయము :**

పటము 3




3వ పటము : 3వ పటముయందలి గృహము దక్షిణవీధి గృహము. దక్షిణ గోడ మధ్యస్థానములో గల ఒక గీతను గమనించండి. ఇది దక్షిణ గోడకు సెంటర్ పాయింట్. ఈ సెంటర్ పాయంట్ నుండి ఆగ్నేయము వరకు గల మధ్య స్థలములో ఒక యారో మార్కును చూపించడం జరిగింది. ఈ యారో మార్కు స్థలమంతయూ దక్షిణ వీధి గృహమునకు ద్వారము ఏర్పాటు చేసుకొనేందుకు బహు చక్కటి స్థానము.

పటము 4




4వ పటము : 4వపటము నందు గల గృహము అదే దక్షిణ వీధి గల గృహమే. సెంటర్ పాయింట్ నుండి నైఋతి వరకు గల స్థలముయందు ఎటువంటి పరిస్థితులలోను ద్వారము ఏర్పాటు చేసుకోకూడదు.

**పశ్చిమ వీధి ముఖద్వార స్థాన నిర్ణయము :**

పటము 5



5వ పటము : పశ్చిమ వీధి గృహం. నైఋతి నుండి వాయువ్యం వరకు గల గోడ మధ్యస్థానములో గల ఒక గీతను గమనించండి. ఇది పశ్చిమ గోడకు సెంటర్ పాయింట్. ఈ సెంటర్ పాయింట్ నుండి వాయువ్యము వరకు మధ్య గల స్థలములో యారో మార్కును చూపించడ మైనది, ఆ స్థానములో ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చు.

పటము 6




6వ పటము : పశ్చిమ వీధి గల గృహము. సెంటర్‌పాయింట్ నుండి నైఋతి భాగము వరకు మధ్యలో ఓ యారో మార్కును చూపించడమైనది. ఈ స్థానంలో ఎటువంటి పరిస్థితులలోను ద్వారమును ఏర్పాటు చేసుకోకూడదు.

**ఉత్తర వీధి ముఖద్వార స్థాన నిర్ణయము :**

పటము 7




7వ పటము : ఉత్తరవీధి గృహము. ఉత్తర గోడ మధ్యస్థానములో గల ఒక గీతను గమనించండి. ఇది ఉత్తర గోడకు సెంటర్ పాయింట్. ఈ సెంటర్ పాయింట్ నుండి ఈశాన్యము వరకు మధ్య గల స్థలములో యారో మార్కును చూపించడ మైనది, ఆ స్థానములో ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ ఉత్తర వీధి గృహమునకు ఇంతకన్నా ఉచ్ఛమైన ద్వారము ఏర్పాటు చేసుకోవడానికి వీలులేదు.

గృహం నిర్మించాలంటే అందుకు వాస్తుశాస్త్ర రీత్యా నమూన పటము ఉండడం ఎంతో మంచిది. గృహమంతయూ నిర్మించిన తరువాత వాస్తుశాస్త్ర రీత్యా గృహము లేదని తలచి బాధ పడి మంచి ఫలితములు రాక, గృహమునకు సవరణలను కావించడం కన్నా, మొదటే గృహమును వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించినచో మంచి ఫలితములు పొందుతూ మరియు ధనము, శ్రమ, మన విలువైన సమయం వృధా కాకుండా జాగ్రత్త తీసుకోవచ్చును. కేవలం గృహ నమూన పటముల కొరకై ఓ పుస్తకమును విడుదల చేయడమైనది. **"గృహవాస్తు నమూనా పటములు"** (హౌస్ ప్లాన్స్) *e-book* ను తక్కువ ధరకే అందజేయడమైనది. ఇప్పుడే మీ స్వంతం చేసుకోండి.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

పటము 8




8వ పటము : ఉత్తరవీధి గృహము. ఇందు పటములో చూపిన విధంగా వాయువ్యమునకు మరియు గృహమధ్య స్థలమునకు మధ్యన ఎటువంటి ద్వారములను ఏర్పాటు చేసుకోరాదు. ఇది ఉత్తరవీధి గృహమునకు అతి నీచమైన స్థానము.

ఉత్తర వీధి గృహమునకు ఉత్తర వాయవ్యములో ద్వారము ఉన్నచో జీవనము అతి భయంకరముగా మానసిక క్షోభతో కూడి ధననష్టాన్ని కలిగిస్తూ కుటుంబములో అనేక విధములైనటువంటి అనానుకూలతలతో దినమొక గండంగా గడుస్తుంది. ముఖ్యంగా వ్యాపారము చేయువారికి ఇది కరెంటు షాకుకన్నా ప్రమాదకరమైనది. వ్యాపారస్తులు, ఏ వ్యాపారమైనా కానీయండి మీరు ఇటువంటి ద్వారముల విషయములో జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమౌతుందిలే! అనుకొని దినాలు గడిపితే దీని బలం రోజురోజుకూ పుంజుకొని నరకాన్ని ప్రత్యక్షంగా మీ కళ్ళముందు ఉంచుతుంది. ఒక్క వ్యాపార విషయములోనే కాక కుటుంబంయందు కూడాను అనేక విధాలైనటువంటి ఇబ్బందులతో కూడిన పరిస్థితులను సృష్టిస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోక దినాలు గడుపుతూ వెళితే ఒకరోజు నెత్తిన రాళ్ళను వేస్తూ ఉన్నదంతా ఊడగొడుతుంది. పైగా సమాజంలో అవమానానికి గురిచేస్తూ ఉన్న గుర్తింపును పోగొట్టి చివరకు భ్రష్టు పట్టిస్తుంది.

**సులభతరమైన గృహ ద్వార స్థాన పటము :**

పటము 9




9వ పటము : పై పటముయందు గళ్ళు చూపించిన ప్రాంతములో మీరు ద్వారములను ఏర్పాటు చేసుకోవచ్చును.




10వ పటము : గృహము గోడలకు నల్లగా ఉన్న ప్రాంతముయందు ద్వారములు ఉంచుకోరాదు.

**ద్వారముల గురించి ఇంత వివరముగా పటముల ద్వారా చూపించడానికి కారణం వాస్తులో ద్వారములకు ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని వాస్తు గురించి తెలిసిన వారికే కాకుండా, తెలియని వారిని కూడా దృష్టిలో ఉంచుకొని ఇంత వివరముగా పటముల ద్వారా చూపిండమైనది.**

## 2. రెండు ద్వారములు :

గృహమునకు రెండు వీధులు ఉన్నప్పుడు సాధారణంగా రెండు ద్వారములు పెట్టుకుంటాము. అదియునూ కాక ఒకటే కాంపౌండులో కూడా రెండు ద్వారములు లేదా మూడు ద్వారములు ఉంచుకోవడం సాధారణము. అయితే కొందరు నాలుగు ద్వారములు కూడా ఏర్పాటు చేసుకుంటారు.

ముందుగా మనము గృహము దాటి బయటి వీధికి వెళ్ళు ద్వారముల గురించి మాట్లాడుకుందాము. గృహము నుండి ప్రహరీ లోపలకు (కాంపౌండు లోనికి) వచ్చు ద్వారముల గురించి తరువాత మాట్లాడుకుందాము.

మొదటగా వీధిలోకి వచ్చు రెండు ద్వారముల గురించి :-

**తూర్పు వీధితో పాటుగా దక్షిణ, పశ్చిమ, ఉత్తర వీధులు కలిగిన గృహములకు :**

1.తూర్పువీధి మరియు దక్షిణ వీధి గల గృహములకు (ఇది ఆగ్నేయ భాగ గృహము అవుతుంది.) తూర్పు ఈశాన్యముయందు మరియు దక్షిణ ఆగ్నేయమునందు ద్వారములను ఏర్పాటు చేసుకుంటారు. సాధారణంగా చాలా మంది ఇదే విధానమును అవలంబిస్తారు. అయితే ఈ విధానము తప్పు. ఆగ్నేయ భాగ గృహమునకు తూర్పు ఈశాన్యము యందు ద్వారము వచ్చిననూ అది నీచము అవుతుంది. దీని గురించి వివరముగా తెలుసు కోవలెనన్నచో “దిక్కులు” సబ్జెక్టు యందలి **ఆగ్నేయ** భాగము గురించి చదవండి.

కావున రెండు వీధులున్న ఆగ్నేయ భాగ గృహమునకు దక్షిణ ఆగ్నేయములోనే ద్వారము ఉంచుకోవడం శుభప్రదము. తూర్పు ఈశాన్యములో ద్వారము ఉంచుకోకూడదని నేను చెప్పిన విషయము మీరు అపార్థము చేసుకోక వివరముగా ఆగ్నేయ భాగము గురించి మరొక్కసారి చదవండి. తూర్పు ఈశాన్యద్వారము ఉన్ననూ తప్పని సరిగా దక్షిణ ఆగ్నేయ ద్వారమును ఉంచుకోండి.

2.తూర్పు వీధి మరియు పశ్చిమ వీధి గల గృహములకు ద్వార స్థానములను 1 మరియు 5 పటములయందు చూపించిన విధముగా ఏర్పాటు చేసుకో వలెను. అనగా తూర్పు ఈశాన్యము యందు మరియు పశ్చిమ వాయువ్య భాగములందు.




3.తూర్పు మరియు ఉత్తర వీధులు గల గృహము (ఈశాన్య గృహము అవుతుంది) లకు తూర్పు ఈశాన్యమునందు ద్వారమును, మరియు ఉత్తర ఈశాన్యమునందు ద్వారమును ఏర్పాటు చేసుకోవడం బహు శ్రేష్ఠం.

ప్రక్క పేజీలోని పటముయందలి D అనగా Door (ద్వారము). మొత్తము ద్వారములు 12 ఉండడం గమనించండి.

4. పటము 11ను గమనించండి.

- 1వ ద్వారమునకు 9, 10, 11, 12 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.
- 2వ ద్వారమునకు 8, 10, 11, 12 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.
- 3వ ద్వారమునకు 7, 10, 11, 12 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.

**దక్షిణ వీధితో పాటు పశ్చిమ, ఉత్తర వీధుల కల గృహములకు :**

1. దక్షిణ వీధి గల గృహమునకు పశ్చిమ వీధి కూడా ఉన్నచో (నైఋతి గృహము) దక్షిణ ఆగ్నేయమున కానీ, లేదా పశ్చిమ వాయువ్యము లో గానీ ద్వారములను ఏర్పాటు చేసుకోవలెను. అలాగని దక్షిణ ఆగ్నేయము మరియు పశ్చిమ వాయువ్యము యందు రెండు వాకిళ్ళని ఉంచుకోవడం సరైన పద్ధతి కాదు. ఒకవేళ రెండు ఇలాగ రెండు వాకిళ్ళు వచ్చినట్లయితే శత్రుత్వము, కొట్లాటలు వ్యవహారములలో అపజయము, ధననష్టములు ఉంటాయి. ఇంకనూ వివరముగా తెలుసుకోవాలంటే "దిక్కులు" సబ్జెక్టులో **నైఋతి** గురించి చదవండి.
2. దక్షిణ మరియు ఉత్తరము వీధులు గల గృహమునకు దక్షిణ ఆగ్నేయమునందు మరియు ఉత్తర ఈశాన్యమునందు ద్వారములు ఏర్పాటు చేసుకోవలెను. (పటము 3, 7 లను పరిశీలించండి)

3. దక్షిణ వీధి గృహమునకు దక్షిణ ఆగ్నేయములో ద్వారములు పెడుతూ ఉత్తర ఈశాన్యములో ద్వారములు ఉంచరు. ఇది దోషము. దక్షిణ ఆగ్నేయములో ద్వారము ఉన్నప్పుడు ఉత్తర ఈశాన్యములో రెండవ ద్వారము తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవలెను. ఇది సకల శుభదాయకము.

4. 11వ పటములో చూపించిన విధముగా

- 4వ ద్వారమునకు 12 వ ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.
- 5వ ద్వారమునకు 11, 12 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.
- 6వ ద్వారమునకు 10, 11, 12 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.

**పశ్చిమ వీధితో పాటు ఉత్తర వీధి కూడా గల గృహములకు :**

1. పశ్చిమ వీధి గల గృహమునకు ఉత్తర వీధి కూడా ఉన్నచో (వాయువ్య గృహము) పశ్చిమ వాయువ్యమునందు మరియు ఉత్తర ఈశాన్యమునందు ద్వారములను చాలామంది ఏర్పాటు చేసుకుంటుంటారు. అయితే ఇది తప్పు. మీరు ఇటువంటి గృహమునకు పశ్చిమ వాయువ్యము నందు మాత్రమే ద్వారములు ఏర్పాటు చేసుకోవడము ఉత్తమము. వివరముల కొరకు “దిక్కులు” సబ్జెక్టులో **వాయువ్యము** గురించి చదవండి.

2. పశ్చిమము మరియు తూర్పు వీధులు గల గృహమునకు పశ్చిమ వీధిన మాత్రమే తలుపులు పెడుతూ తూర్పు వీధిన ద్వారములు ఉంచరు. ఇది మహా దోషము. తప్పనిసరిగా పశ్చిమ వాయువ్యమునందు ద్వారము ఉంచినప్పుడు, తూర్పు ఈశాన్యమునందు కూడాను ద్వారము ఉంచడం ప్రశస్తము, శ్రేష్టము.

3. 11వ పటములో చూపిన విధముగా

- 7వ ద్వారమునకు 1, 2, 3 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.
- 8వ ద్వారమునకు 1, 2 ద్వారములలో ఏదైనా ఒక ద్వారమును ఏర్పాటు చేసుకోవచ్చును.
- 9వ ద్వారమునకు 1వ ద్వారమును మాత్రము ఏర్పాటు చేసుకోవాలి.

**గృహమునుండి ప్రహరీలోకి (కాంపౌండులోనికి) ద్వార స్థానములు:**

1. తూర్పు ఈశాన్య ద్వారము మరియు పశ్చిమ వాయువ్య ద్వారము.
2. తూర్పు ఈశాన్య ద్వారము మరియు ఉత్తర ఈశాన్య ద్వారము.
3. దక్షిణ ఆగ్నేయ ద్వారము మరియు ఉత్తర ఈశాన్య ద్వారము.
4. దక్షిణ ఆగ్నేయ ద్వారము మరియు తూర్పు ఈశాన్య ద్వారము.
5. పశ్చిమ వాయువ్య ద్వారము మరియు ఉత్తర ఈశాన్య ద్వారము.
   (ప్రహరీలోపల పశ్చిమ వాయువ్య ద్వారము మరియు ఉత్తరఈశాన్య ద్వారము రావచ్చును. ఉత్తర ఈశాన్యము కుబేర స్థానము. ఈ స్థానము నుండి వచ్చు లాభమును వదులుకోరాదు. గృహము నుండి ప్రహరీలోనికి పశ్చిమ వాయువ్య ద్వారము మరియు ఉత్తర ఈశాన్య ద్వారము ఉండడం దోషములేదు)
6. పశ్చిమ వాయువ్య ద్వారము మరియు తూర్పు ఈశాన్య ద్వారము.

**గృహమునుండి ప్రహారీలోకి ద్వారములు ఉంచకూడని స్థానములు:**

1. తూర్పు ఈశాన్య ద్వారము మరియు దక్షిణ ఆగ్నేయ ద్వారము.

(వీధిలోనికి తూర్పు ఈశాన్య ద్వారము మరియు దక్షిణ ఆగ్నేయ ద్వారము లు ఉండరాదు. కానీ ఇంటియందలి కాంపౌండులో గృహమునుండి కాంపౌండులోనికి తూర్పు ఈశాన్యము మరియు దక్షిణ ఆగ్నేయము ద్వారములు బలముగా దెబ్బతీయడం లేదు. అయితే కొద్దిగా చెడు ప్రభావము మాత్రము ఉంటుంది.ఏ ఇబ్బందీ ఉండరాదనే ఉద్దేశ్యంతో ఈ ద్వారములను ఉంచమని చెప్పడం లేదు.) ఒకవేళ దక్షిణ ద్వారం అవసరమనిపిస్తే ఉత్తర ద్వారం తప్పక ఏర్పాటు చేసుకోండి అవసరమిస్తే చాలా మంచిది.

2. దక్షిణ ఆగ్నేయ ద్వారము మరియు పశ్చిమ వాయువ్య ద్వారము.

**3. మూడు ద్వారములు:**

మూడు ద్వారములు ఉన్న గృహము అదీయునూ ఉచ్ఛస్థానములో ద్వారములున్నచో అత్యంత ప్రశస్థముగా గృహస్థులకు జీవనము సాగును. అయితే సాధారణంగా మూడు ద్వారముల గృహములు తక్కువ. అయిననూ వివరముగా విషయమును తెలుసుకుందాము.

**తూర్పు వీధితో పాటు దక్షిణ, పశ్చిమ వీధులు కలిగిన గృహములు ఉన్నపుడు**

1. తూర్పు మరియు పడమర ద్వారములను మాత్రమే ఏర్పాటు చేసుకోవలెను. అంతేగానీ తూర్పు, పడమర మరియు దక్షిణ ద్వారములను ఏర్పాటు చేసుకోరాదు.

ఒకవేళ తూర్పు, పడమరలతో పాటు దక్షిణమున కూడా ద్వారములను ఏర్పాటు చేసుకున్నచో శత్రుత్వము పెరుగును. ఖర్చులు అధికమై వ్యవహార అపజయము ఇతరత్రా.

ఇటువంటి గృహములు ఉన్నప్పుడు ఒక అత్యంత సూక్ష్మమైన రహస్యము మీకు చెబుతున్నాను. అదేమంటే ఈ విధంగా మీ గృహము మూడు వీధులను కలిగి ఉన్నప్పుడు ఉత్తర భాగమున కాస్త మీ స్థలమును వదులు కున్నచో అప్పుడు మీ గృహమునకు నాలుగు వీధులు కలిగి మీ గృహము బ్రహ్మ స్థానమవుతుంది. అత్యంత ఉచ్ఛముగా మహోన్నతముగా మీ జీవితము గడుస్తుంది. నిండు అదృష్టవంతులు ఇటువంటి గృహముల యందు జన్మిస్తారు. ఇటువంటి గృహములు ఉండడం అరుదు.

**తూర్పు వీధితో పాటు ఉత్తర, పశ్చిమ వీధులు కలిగిన గృహములు ఉన్నపుడు**

1. తూర్పు మరియు పడమర, ఉత్తరముల ద్వారములను ఏర్పాటు చేసు కోవచ్చును. అయితే తూర్పు మరియు ఉత్తర ద్వారములు ఏర్పాటు చేసుకోవడము చాలు. పడమర ద్వారము అనవసరము. మీకు పడమర ద్వారము అవసరమైనచో అది కూడా వేసుకోండి. ఏ తొందరా ఉండదు. ఎందుకంటే తూర్పున కూడా ద్వారము ఉంటుంది. మరియు రోడ్డు కూడ ఉంటుంది కదా.

ఇటువంటి ఇండ్లు బృహత్తరముగా ఆర్థిక శక్తి కలిగిఉంటాయి. ఇటువంటి గృహముల యందు లక్ష్మి స్థిర నివాసమును ఏర్పరచుకొని ఉండును.

**తూర్పు వీధితో పాటు ఉత్తర, దక్షిణ వీధులు కలిగిన గృహములు ఉన్నపుడు**

1. తూర్పు మరియు ఉత్తర, దక్షిణముల ద్వారములను ఏర్పాటు చేసుకోవచ్చును. తూర్పు, దక్షిణములు ద్వారములు రాకూడదని ఇంతకు ముందే చదువుకున్నాము. అయితే ఇక్కడ ఉత్తరము కూడా వీధి ఉన్నప్పుడు ఏ

అనుమానము లేకుండా ఆనందంగా ఉత్తర ద్వారములతో పాటుగా తూర్పు మరియు దక్షిణ ద్వారములను ఏర్పాటు చేసుకోవచ్చును. ఏ తొందరా లేదు.

ఇటువంటి గృహముల యందు ధనముతో పాటుగా ఆరోగ్యము, అభివృద్ధి కీర్తి ప్రతిష్ఠలు, భద్రత సంపూర్ణంగా లభించును.

**దక్షిణ వీధితో పాటు పడమర, ఉత్తర వీధులు కలిగిన గృహములు ఉన్నపుడు**

1. దక్షిణ మరియు ఉత్తరముల ద్వారములను మాత్రమే ఏర్పాటు చేసుకో వలయును. పడమర దిక్కున ద్వారములు వద్దు.

ఇటువంటి గృహములు ఉన్నప్పుడు ఒక అత్యంత సూక్ష్మమైన రహస్యము మీకు చెబుతున్నాను. అదేమంటే ఈ విధంగా మీ గృహము మూడు వీధులను కలిగి ఉన్నప్పుడు తూర్పు భాగమున కాస్త మీ స్థలము వదులు కున్నచో అప్పుడు మీ గృహమునకు నాలుగు వీధులు కలిగి మీ గృహము బ్రహ్మ స్థానమవుతుంది. అత్యంత ఉచ్ఛముగా మహోన్నతముగా మీ జీవితము గడుస్తుంది. నిండు అదృష్టవంతులు ఇటువంటి గృహముల యందు జన్మిస్తారు. ఇటువంటి గృహములు ఉండడం అరుదు.

## 4. నాలుగు ద్వారములు:

సాధారణంగా నాలుగు వీధులు కలిగిన గృహములు అరుదు. ఇలా నాలుగు వీధులు కలిగిన గృహముయందలి గృహస్థులు అన్ని రంగాల యందును ఉన్నతంగా ఉండి సంఘము నందు మహోన్నతమైన స్థానమును పొందుదురు.

1. తూర్పు, ఉత్తర, పడమర, దక్షిణముల యందు ద్వారములు పెట్టుకోవచ్చు. అయితే పడమర, దక్షిణములు శత్రు స్థానములు. కావున ఏదో ఒక దిశలో అనగా పడమర గానీ, దక్షిణము గానీ ద్వారము లేకుండా చూసుకోవడం మంచిది.

పూర్వము రాజగృహాలకు నాలుగు ద్వారములు ఉండేవి. అయితే రాజులు కావున చాలా కళల యందు సాధారణంగా ఆరితేరివుంటారు కాబట్టి అసలే రాజులు కాబట్టి వారికి కొన్ని అసాధారణమైన పరిస్థితులు ఎదురైననూ తట్టుకోగలరు. సాధారణ ప్రజలకు నాలుగు ద్వారాలు వద్దని నా యోచన.

## నడకలు

ద్వారముల తరువాత నడకలకు వాస్తు నందు అత్యంత ప్రముఖమైన స్థానమున్నది. ఒక రకంగా చెప్పాలంటే ద్వారములు మరియు నడకలు రెండూ ఒక్కటే. అయితే వాస్తు పుస్తకము కావున ద్వారములను వేరుగా, మరియు నడకలను వేరుగా చూపించాల్సిన అవసరము ఉంది. నడకలు నాలుగు రకాలుగా వర్గీకరించాలి.

1. అత్యుత్తమమైన నడకలు
2. ఉత్తమమైన నడకలు
3. సాధారణమైన నడకలు
4. నీచమైన నడకలు.
5. చండాలమైన నడకలు

**1. అత్యుత్తమమైన నడకలు :**

తూర్పు ఈశాన్యమునందు మొత్త పోను ద్వారము గుండా నడిచిన నడక, అత్యుత్తమమైన నడక.

దక్షిణ ఆగ్నేయమందు మొత్త పోను ద్వారము గుండా నడిచిన నడక, అత్యుత్తమమైన నడక.

పశ్చిమ వాయువ్యమునందు మొత్త పోను ద్వారము గుండా నడిచిన నడక, అత్యుత్తమమైన నడక.

ఉత్తర ఈశాన్యమునందు మొత్త పోను ద్వారము గుండా నడిచిన నడక, అత్యుత్తమమైన నడక.




1వ పటము : ప్రక్క పేజీలోని నమూనా గృహమును గమనించండి. తూర్పు ఈశాన్యము, దక్షిణ ఆగ్నేయము, పశ్చిమ వాయువ్యము, ఉత్తర ఈశాన్యము మొత్త పోను వచ్చిన నడకలు. ఇవి అత్యుత్తమైన నడకలు.

మొత్త అనగా ఏమి ?

తూర్పు గోడ ఈశాన్యము నుండి ఆగ్నేయము వరకు ఉంటుంది కదా. దీనినే తూర్పు గోడ అంటాము గదా. ఈశాన్యము దిక్కుకు ద్వారము వచ్చినప్పుడు కచ్చితంగా ఉత్తరము హద్దుకు ద్వారము ఉండరాదు. అలా ఉన్నచో గోడ తెంపు అవుతుంది. కావున మొత్తను ఏర్పాటు చేసుకోవాలి. మొత్త తరువాత ద్వారము ఉంచుకోవాలి. ఈ మొత్తను తొమ్మిది ఇంచుల గోడగానో, లేదా మీ గోడ కొలతలో తొమ్మిదవ భాగం కట్టిన కట్టడమును మొత్త అందురు. క్రింది పటమును గమనించండి.




పై రెండు పటములు గమనించండి. **A** ఇంటికి తూర్పు గోడ పూర్తిగా ఈశాన్యముకు సాగక తెంపు అయ్యి ద్వారము వచ్చినది. అయితే **B** గృహమునకు తూర్పుగోడ పూర్తిగా ఈశాన్యమునకు సాగి మధ్యలో ద్వారము వచ్చినది. అనగా ఈశాన్యమునకు. **B** గృహమునకు డోర్ పైన ఉన్న యారో మార్కును గమనించండి. ఆ స్థలమునే మొత్త అందురు.

**అత్యుత్తమమైన నడక ఫలితములు :**

అనుకున్న పనులు నెరవేరడం, మనశ్శాంతి, ధనవృద్ధి, కుటుంబ సౌఖ్యము, పిల్లల ఎదుగుదల, చక్కటి విద్య లభ్యము, విజయము, ఆరోగ్యము, ఐశ్వర్యము, భోగము, భాగ్యము, ఆనందము, సంతోషము తదితరములు. ఈ గృహము లకు ఇతర వాస్తు దోషములు బలంగా ఉన్ననూ ఆ దోషములను హరించి, అత్యుత్తమ ఫలితములను ఇచ్చు శక్తి ఉంటుంది. కావున మీ గృహములకు అత్యుత్తమమైన నడకలు వచ్చు లాగున ఏర్పాటు చేసుకోండి. ఒకవేళ ఏదైనా ఇతర వాస్తు దోషములు ఉన్నచో వాటిని హరించును.

**2. ఉత్తమమైన నడకలు :**

తూర్పు గోడకు ఈశాన్యము కాకుండా తూర్పు మధ్య భాగము కాకుండా మధ్యస్థలముగా అనగా సెంటర్ పాయింట్‌కు ఆనుకొని ఈశాన్యము దిక్కుగా ద్వారము గుండా నడచిన నడక ఉత్తమమైన నడక.

దక్షిణము గోడకు ఆగ్నేయము కాకుండా దక్షిణ మధ్య భాగము కాకుండా సెంటర్ పాయింట్‌కు ఆనుకొని ఆగ్నేయము దిశగా ద్వారము గుండా నడక ఉత్తమమైన నడక.

పశ్చిమము గోడకు వాయువ్యము కాకుండా పశ్చిమ మధ్య భాగము కాకుండా సెంటర్ పాయింట్‌కు ఆనుకొని వాయువ్యము దిక్కుగా ద్వారము గుండా నడచిన నడక ఉత్తమమైన నడక.

ఉత్తరపు గోడకు ఈశాన్యము కాకుండా ఉత్తర మధ్య భాగము కాకుండా సెంటర్ పాయింట్‌కు ఆనుకొని ఈశాన్యము దిక్కుగా ద్వారము గుండా నడచిన నడక ఉత్తమమైన నడక.

క్రింది పటమును గమనించండి.

పటము 2




2వ పటము : ఈ నమూన గృహము యందు తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తరము గోడలయందు సెంటర్ పాయింట్‌ను ఒక గీత ద్వారా చూపించడమైనది. వాటి పక్కనే ఉన్న యారో మార్కులను ద్వారము లేదా నడకగా భావించండి. ఈ నడకలన్నియూ ఉత్తమమైన నడకలు.

**ఉత్తమమైన నడకల ఫలితములు :**

అత్యుత్తమమైన నడకల ఫలితముల కన్నా కాస్త తక్కువ. అయితే మనశ్శాంతి మాత్రము పూర్తిగా. ఈ గృహములకు ఇతర వాస్తు దోషములు ఉన్ననూ వాటి శక్తిని బలహీనింపచేయగలవు. మంచి ఫలితములు కూడా ఇవ్వగలవు.

### 3. సాధారణ నడకలు :

తూర్పు గోడ మధ్య భాగము, దక్షిణ గోడ మధ్య భాగము, పడమర గోడ మధ్య భాగము, ఉత్తరపు గోడ మధ్య భాగములలో గల ద్వారముల ద్వారా నడచిన నడక సాధారణ నడకలు.

క్రింది పటమును గమనించండి.




పటము 3

3వ పటము : పై పటమునందు నమూనా గృహము యందలి తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తరముల యందలి యారో మార్కులను ద్వారములు లేదా నడకలుగా భావించాలి. ఈ నడకలు సాధారణ నడకలు.

**సాధారణమైన నడకల ఫలితములు :**

ఈ నడకల ద్వారా నడిచిన శుభమే. అయితే ఇతర వాస్తు దోషములను ఈ నడకలు హరించలేవు. చాలామంది ఇళ్ళలో, గ్రామములలో ఎక్కువగా ఇటువంటి గృహములు కనిపిస్తుంటాయి. ఈ గృహములకు ఇతర వాస్తు దోషములున్నచో వాటి దోష ప్రభావము ఈ గృహములపై ఉండును.

### 4. నీచమైన నడకలు :

తూర్పు గోడకు సెంటర్ పాయింట్ కాకుండా కాస్త ఆగ్నేయము దిశగా ఉన్న ద్వారము గుండా నడిచే నడక దక్షిణ గోడకు సెంటర్ పాయింట్ కాకుండా కాస్త నైఋతి దిశగా ఉన్న ద్వారము గుండా నడిచే నడక ; పశ్చిమ గోడకు సెంటర్ పాయింట్ కాకుండా కాస్త నైఋతి దిశగా ఉన్న ద్వారము గుండా నడిచే నడక ; ఉత్తర గోడకు సెంటర్ పాయంట్ కాకుండా కాస్త వాయువ్య దిశగా ఉన్న ద్వారము గుండా నడిచే నడక నీచమైన నడకలు అవుతాయి.




పటము 4

4వ పటము : పై పటమునందు నమూనా గృహముయందలి సెంటర్ పాయింట్ కాక, తూర్పు గోడకు ఆగ్నేయము దిక్కుగా, దక్షిణము గోడకు నైఋతి దిక్కుగా, పశ్చిమ గోడకు నైఋతి దిక్కుగా, ఉత్తరము గోడకు వాయువ్యము దిక్కుగా యారో మార్కుల ద్వారా చూపించిన నడకలను గమనించండి. ఈ నడకలు నీచమైన నడకలు. ఈ నడకలున్న గృహములకు ఇతర అంశాలలో శుభకరమైన వాస్తురీత్యా ఉన్నచో ఈ నీచ నడకల ఫలితములను కొద్ది కాలము పాటు ఆపును. ఉదాహరణకు : ఈశాన్యములో బావి, నైఋతిలో గుట్టలు, దక్షిణ, పశ్చిమములయందు బలమైన వృక్షములు, నిండైన రాతి అరుగులు, నైఋతి ఉపగృహము ఇతరత్రా.

**నీచమైన నడకల ద్వారా కలుగు ఫలితములు :**

ఈ నడకల ద్వారా గృహమస్థులు ఏ విధమైనటువంటి శుభ ఫలితములను పొందరు. పైగా దుష్ఫలితములు కలుగును. గృహము యందు ఇతర వాస్తు దోషములున్నచో దుష్ఫలితముల బలము ఇంకా పెరిగి అనేక రకములైన బాధలు అనుభవింతురు.

**5. చండాలమైన నడకలు :**

తూర్పు గోడ ఆగ్నేయం మొత్తకు దగ్గరగా,
దక్షిణం గోడ నైఋతి మొత్తకు దగ్గరగా,
పశ్చిమ గోడ నైఋతి మొత్తకు దగ్గరగా,
ఉత్తరము గోడ వాయువ్య మొత్తకు దగ్గరగా

ద్వారములు ఉండి నడక సాగుచున్నచో అవి ఛండాలమైన నడకలై గృహస్థులకు 70 mm సినిమా వలె నరకమును చూపించును.




పటము 5

5వ పటము : పై పటముయందలి నమూనా గృహములో నడకలను యారో మార్కుల రూపములో చూపించడమైనది. ఇటువంటి నడకలు చండాలమైన నడకలు.

**చండాలమైన నడకల ద్వారా కలుగు ఫలితములు :**

పై ద్వారముల ద్వారా సాగే నడకలు గృహస్థులను అనేక విధాలుగా బాధలు పెడుతూ, నరకము చూపుతూ అనారోగ్యము పాలుచేస్తూ వ్యవహారముల యందు అపజయములు కలుగజేస్తూ, ఆర్థిక దివాళా తీయుస్తూ మరణాలను కలిగిస్తూ సర్వనాశనము చేసి భ్రష్టు పట్టిస్తాయి. ఈ గృహములకు ఇతర వాస్తు దోషములు తోడైనచో వీటి బలము వికృతమై, మహోద్వేగముతో గృహస్థులను త్వరగా నాశనానికి గురిచేయును.

ఇటువంటి గృహముల యందు ఇతర శుభ ఫలితములను కలిగించే వాస్తు అంశములు తోడైననూ అనగా ఈశాన్యములో బావి, నైఋతిలో గుట్టలు, దక్షిణ, పశ్చిమములయందు బలమైన వృక్షములు, నిండైన రాతి అరుగులు, నైఋతి ఉపగృహము ఇతరత్రా, వీటి శుభ ఫలితములను తొక్కుతూ దుష్ఫలితములను ఇచ్చే అవకాశము చాలా ఎక్కువ.

ఒకవేళ మీ గృహముయందు ఇటువంటి నడకలు సాగుతున్నచో వెంటనే మూసివేసి అత్యుత్తమ ఫలితములనిచ్చే ప్రదేశములయందు ద్వారములనుంచి నడక సాగించండి. మంచి ఫలితములు వచ్చిన తరువాత నా ఫీజు పంపడం మరవద్దు.

**గృహముయందలి అన్ని శుభప్రదమైన నడకలు :**

తూర్పు వీధి గల గృహమునకు లోన ఉండు అన్ని శుభప్రదమైన నడకలను పటము 6 ద్వారా గమనించండి.




6వ పటము : పై పటముయందలి నమూనా గృహమును ప్రతి గదికి (రూమ్‌కు) తూర్పు ఈశాన్యము నడకలు వచ్చి గృహస్థులను వారున్న అన్ని రంగాలలోను ఉన్నతులను చేసి గౌరవ ప్రతిష్ఠలు పెంచి అనుకున్న పనులు త్వరగా నెరవేరి, ఆరోగ్యము బాగుండి, పిల్లలకు విద్య బాగా లభించి ఆనందంగా, కులాసాగా, మనశ్శాంతిగా జీవనము నడుచును. ఏ గృహమునకైననూ ప్రతి గదికి ఉచ్ఛమైన ద్వారములు ఉన్నప్పుడు కుటుంబమంతటికీ శుభప్రదమై జీవనము ఆనందంగా గడుస్తూ సంఘంలో మంచి పేరు తెచ్చుకుందురు. ఇటువంటి గృహముల వారు ఇతర వాస్తు దోషములు లేకుండా చూసుకోవడం చాలా మంచిది. కొన్ని శుభ ఫలితములనిచ్చే వాస్తు అంశములను మీకు తెలుపుతాను. సాధ్యమైనంత వరకు మీరు వాటిని ఆచరించి ఇంకాస్త శుభ ఫలితములను త్వరగా పొందండి.

1. ఈశాన్యములో గుంతగానీ, బావిగానీ.
2. నైఋతిలో ఉపగృహము
3. పడమర మరియు దక్షిణమున బలమైన చెట్లు లేదా రాతి అరుగులు
4. తూర్పు, ఉత్తరము, ఈశాన్యములను పల్లము గావించుకొనడము
5. తూర్పు వాలు వసారా వేసుకోవడము.




7వ పటము : 7వ పటమునందు నమూనా గృహము దక్షిణ వీధి గల గృహము. ఇందు ప్రతి గదికి నడకలు ఉచ్ఛమైన స్థానములో సాగుతూ గృహస్థులకు అన్ని విధాలుగా వాస్తు బలమును కలిగించును. ఇటువంటి ఉన్నతమైన, ఉచ్ఛమైన నడకలు గల గృహస్థులకు ధనము బాగా వృద్ధియై ఆరోగ్యములు బాగుండి, జీవనము బాగా కులాసాగా, మనశ్శాంతిగా గడుచును.

ఉత్తరము దిక్కు కూడా వాకిలి ఉన్నవారికి, ఉత్తర ఈశాన్యమున వాలు వసారా ఈశాన్యము తెగకుండా వేసుకోవాలి. దీనివలన శుభఫలితములు ఇంకాస్త పెరిగి, త్వరగా లభ్యమగును.

ఒకవేళ ఇటువంటి గృహములకు ఉత్తరమువైపు కూడా వీధి ఉన్నచో ఆ ద్వారము గుండానే నడక ఎక్కువగా సాగించడము చాలా మంచిది. కొన్ని ఇళ్ళకు దక్షిణ వీధి ప్రధాన వీధియై ఉత్తరము వీధి కాలువల వీధి (స్కావెంజర్ లైన్) ఉండును. ఇటువంటి వారికి ఉత్తరము నడక కష్టము.




8వ పటము : పై పటముయందలి నమూన గృహము పశ్చిమ వీధి గల గృహము. ఈ గృహమునందు ప్రతి గదికి ద్వారములన్నియూ శుభప్రదమైన నడకలు వచ్చి గృహస్థులను సంఘమునందు కీర్తి ప్రతిష్ఠలను లభింపచేస్తూ, వ్యవహారముల యందు విజయములనిస్తూ, ధనవృద్ధి కలిగిస్తూ మనశ్శాంతిగా, ఆనందంగా, దినములు జరుగులాగున చేయును.

ఇటువంటి గృహముల వారు తూర్పున కూడా ద్వారమున్నచో తూర్పు ద్వారము ద్వారా నడక వచ్చు లాగున చూసుకోండి. తూర్పున వాలు వసారా ఈశాన్యము తెగకుండా వేసుకోండి. అత్యుత్తమ ఫలితములు త్వరగా లభ్యమగును. అయితే పశ్చిమ వీధి ప్రధాన వీధియై తూర్పు వీధి స్కావెంజర్ లైన్ అయినచో ద్వారము

గుండా నడక కష్టము. అయితే తలుపు మాత్రం ఉంచుకోవడం ప్రశస్థము. ద్వారము ఉన్నచో ఏదో ఒకసారి దాని ద్వారా నడక సాగిస్తాము. తూర్పు ఈశ్యాము నడక ఉత్తమమైన ఫలితములను ఇస్తుందని మీకు బాగా తెలుసుకదా! కావున మొదటి పద్ధతిగా ద్వారము ఏర్పాటు శుభము. లేనిచో కనీసం కిటికీ ఉంచుకోవచ్చు.




9వ పటము : పటముయందలి నమూనా గృహమును గమనించారు గదా! ఈ గృహము ఉత్తర వీధి గల గృహము. ఈ గృహముయందలి ప్రతి గదికి ఉచ్ఛమైన స్థానములందు అనగా ఉత్తర ఈశాన్యమందు ద్వారములు లభించి, గృహస్థునకు అన్ని విధాల ఆర్థికపరంగా, చేదోడు, వాదోడుగా నిలిచి ఆరోగ్యమును కాపాడును. మనశ్శాంతిని ప్రసాదించును. కులాసాగా జీవనము గడుచును.

ఇటువంటి గృహముల వారు తూర్పు ఉత్తర ఈశాన్యము నందు వాలు వసారా ఈశాన్యము తెగకుండా వేసుకున్నచో శుభఫలితముల ఒరవడి అధికమగును.

## గృహముయందలి ఇతర నడకలు




పై పటము యందు తూర్పు నుండి పడమరకు నడక సాగుతున్నది. ఈ గృహము ప్రహారీలో ఈశాన్యమున గుంత ఉన్నచో వీరి జీవనము చాలా బాగుండును. అయితే స్థలము దిక్సూచికి కచ్చితముగా వుండవలెను. ఈ నడక శుభము కలిగించునది. ఇటువంటి గృహములున్నవారు ఈశాన్యములో దారిలేదని బాధపడవద్దు.




పై పటము యందు తూర్పు పడమర నడకలు వస్తూ శుభప్రదమైన ఉత్తర ఈశాన్య నడక కూడా వచ్చినది. ఇటువంటి గృహముల వారికి ఉత్తరము ఖాళీ ఉన్నచో డబ్బే డబ్బు.




ప్రక్కపేజీలోని పటమునందు తూర్పు, పశ్చిమ, ఉత్తరమున ద్వారములుంటూ నడకలు సాగుతున్నవి. చాలా మంచి నడకలివి. ఇటువంటి గృహముల వారు పశ్చిమముయందు తక్కువ ఖాళీ స్థలమును ఉంచుకోవలెను.




పై పటములోని గృహమునకు తూర్పు, ఉత్తర, పశ్చిమ, దక్షిణ ద్వారములు ఉంటూ నడకలు సాగుతున్నవి. ఇటువంటి గృహముల యందు దక్షిణ లేదా పశ్చిమ ద్వారములలో ఏదేని ఒక ద్వారమును మూసి వేయడం మంచిది. ఒకవేళ దక్షిణము బయట పల్లమున్నచో ఆ ద్వారమును మూసివేయాలి. ఒకవేళ మిత్రు ఉన్నచో ఈ ద్వారమును తెరుస్తూ పశ్చిమ ద్వారమును మూసివేయాలి.

ఒకవేళ పశ్చిమమున పల్లమున్నచో ఈ ద్వారమును మూసివేయాలి. ఒకవేళ పశ్చిమమున మిద్రు ఉన్నచో ఈ ద్వారము తెరుచుకొని దక్షిణ ద్వారము మూసివేయాలి.




పై గృహమునకు తూర్పు ఈశాన్యమున ద్వారము వస్తూ ఉత్తర వాయువ్యము నందు కూడా ద్వారమున్నది. ఇటువంటి గృహము శుభకరము కాదు. ఇటువంటి గృహముల వారు ఉత్తర వాయువ్య ద్వారమును మూసివేసినచో మంచి ఫలితములను పొందగలరు.




పై గృహమునకు తూర్పు ఈశాన్య నడక వస్తూ దక్షిణ నైఋతి నడక కూడా ఉన్నది. ఇటువంటి గృహముల వారు దక్షిణ నైఋతి ద్వారము మూసివేయడం చాలా మంచిది. అలా మూసివేసినచో దోషము పరిహారమై ధనము బాగా లభించును. అన్ని విధాలా బాగుండును.




పై గృహమునకు చండాలమైన నడకలు ఉన్నవి. తూర్పు ఆగ్నేయం నడక నుండి పశ్చిమ నైఋతి ద్వారా

బయటకు సాగుతున్నది. ఇటువంటి నడకలు చాలా చండాలమైనది. గృహస్థుల జీవితాన్ని నాశనం చేస్తాయి.




అసలే మూలిగే నక్క, నాలిక బారజాచి నీళ్ళకోసం వెతుకోతుంది. ఒక్కసారిగా నెత్తిపై తాటికాయ పడింది. కుయ్యో అనేలోపే క్రింద తేలు కుట్టింది. ఇలా ఉంటుంది ఈ ఇంటి వారి పరిస్థితి. ఈ నడక మనిషిని చావనీదు, బ్రతికి ఉండగా అత్యంత స్పష్టంగా నరకాన్ని చూపిస్తూ ఉంటుంది.




పై పటమున కేవలం రెండు ద్వారములు ఈశాన్యము లో ఉన్నాయని తృప్తి పడరాదు. తూర్పు ఆగ్నేయము, ఉత్తర వాయువ్యము నడకలు ఘోరమైన కష్టాలను తీసుకువస్తాయని గమనించాలి.




దక్షిణ వీధి కలిగి నడక కూడా దక్షిణమునుండి ఉత్తరమునకు సాగుతున్నది. శుభకరము. ఇటువంటి గృహము యందు తూర్పు ఖాళీ ఉండడం చాలా ప్రశస్థము. ఇటువంటి నడకలు గల గృహములను గ్రామాలలో ఎక్కువగా చూడవచ్చును. ఈశాన్యములో గుంత తీసుకోవడం చాలా మంచిది. పశ్చిమ వాయువ్యములో ద్వారమును ఏర్పాటు చేసుకోరాదు.




పై పటములో దక్షిణ నడక ఉత్తరమునకు సాగుతూ తూర్పు ఈశాన్యము ద్వారా కూడాను బయటకు వెళుతున్నది. చాలా ప్రశస్థమైనది.

గృహములన్న తరువాత ఎన్నో విధాలా, ఎన్నో రీతులగా నడకలు సాగుతుంటాయి. కొన్ని విచిత్రమైన నడకలు కూడా గమనించడమైనది. ఈ నడకలు సబ్జెక్టులో వాటిని గురించి కూడా చూపిస్తాను.

ఇప్పటి కాలమైతే వాస్తు పాటిస్తున్నారు. ఓ పద్ధతిగా నడకలు ఏర్పరచుకుంటు న్నారు. అదే పూర్వ కాలములో చాలా ఇళ్ళకు వాస్తు లేదు ఏమీ లేదు. ఇప్పటికీ ఎన్నో గృహములకు చండాలమైన ఉంటున్నాయి. వాటిని మార్చుకోవడం మంచిది.




దక్షిణ, పశ్చిమములు శత్రు స్థానములు ఈ రెంటినీ నడకల ద్వారా కలపరాదు. ఈ నడకలు శుభము కావు.




పశ్చిమము నుండి తూర్పుకు సాగుతున్న నడక. శుభము. ఇటువంటి గృహములకు ఉత్తరము ఖాళీ ఉన్నచో చాలా మంచిది.




పశ్చిమము నుండి తూర్పుకు సాగుతూ నడక మరియు ఉత్తర ఈశాన్యము నకు కూడా నడక వెళుతున్నది. ప్రశస్థమైనది.




ఉత్తరము నుండి తూర్పు ఈశాన్యమునకు మరియు దక్షిణ ఆగ్నేయమునకు సాగుతున్న నడక. ఈ నడకలు అత్యుత్తమము.

ఇటువంటి గృహముల వారు తూర్పు మరియు ఉత్తరము ఎక్కువ ఖాళీ ఉంచుకొని దక్షిణము యందు తక్కువ ఖాళీ స్థలము ఉంచుకోవడం వల్ల సత్ఫలితములు రెట్టింపగును.




పై పటముయందు నడక ఉత్తరము నుండి దక్షిణమునకు సాగుతున్నది. మంచిది. అయితే, ఇటువంటి గృహము వారు తూర్పున ఖాళీ స్థలమును ఉంచుకోవడం వల్ల మంచి ఫలితములను ఇంకాస్త త్వరగా పొందవచ్చును. ఉత్తరము మరియు తూర్పున ఎక్కువ ఖాళీ స్థలమును వదులుకోవడం ద్వారా మంచి ఫలితాలను త్వరగా పొందడానికి మార్గము సుగమమైనట్లుగా భావించాలి. ఈశాన్యములో గుంత ఉండడం భాగ్యముతో సమానము. దక్షిణము మరియు పశ్చిమముల యందు రాతి అరుగుల నిర్మాణం చాలా మంచిది.




పై పటము యందు నడక తూర్పు నుండి సాగుతూ పశ్చిమ నైఋతి ద్వారా బయటకు వెళుతున్నది. తప్పు. ఇటువంటి గృహముల వారు పశ్చిమ నైఋతి ద్వారమునకు మూత వేసుకోవడం చాలా మంచిది.




దక్షిణము నుండి ఉత్తరమునకు సాగుతున్న నడక, పశ్చిమ వాయువ్యము ద్వారా కూడా నడక సాగుతున్నది. ఇటువంటి గృహముల వారు పశ్చిమ వాయువ్య ద్వారమును మూసివేసుకోవడం మంచిది. అయితే ప్రహారీలోపల ఇటువంటి నడకలు అంత ప్రమాదకారి కావు. ప్రహారీ దాటుతూ బయటకు ఇటువంటి నడకలు ఉన్నచో పశ్చిమ వాయవ్య ద్వారమును మూసుకోవడం మంచిది.




దక్షిణ నైఋతి నుండి ఉత్తర వాయువ్యమునకు సాగుతున్న నడక. ఛండాలము. ఒకవేళ మీ గృహమునకు ఇటువంటి నడకలు ఉన్నచో మంచి పేరు గల వాస్తు శాస్త్రవేత్తను మీ గృహమునకు పిలుచుకువచ్చి ఉచ్చమైన స్థానములయందు ద్వారములను ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిదనే విషయమును గమనించాలి. ఒకవేళ ఏ మార్పు చేయక పై పటముయందలి నడకలను అలాగే సాగిస్తూ ఉంటే చేతితో కాక కొరివితో తల గోక్కున్నట్లే.




పై చిత్రములో నడక దక్షిణ నైఋతి నుండి ప్రారంభమై చివరిలో ఉత్తర ఈశాన్యమున ముగియుచున్నది. ఇది కూడా మంచి నడక కాదు. శుభకరమైన దక్షిణ ఆగ్నేయ నడకలు ఏర్పాటు చేసుకున్నచో మంచిదని గమనించాలి.




పై పటము యందు నడక దక్షిణ నైఋతి నుండి ప్రారంభమై చివరిలో తూర్పు ఈశాన్యమున ముగియుచున్నది. ఇది కూడా మంచి నడక కాదు. తూర్పు ఈశాన్య నడక శుభకరమని ఇలాగే వదిలేయడం మంచిది కాదు. దక్షిణ నైఋతి నడకను తొలగించాల్సి ఉంటుంది. ఉచ్ఛద్వారమును ఏర్పాటు చేసుకోవడం మంచిది.




దక్షిణము నుండి ఉత్తరమునకు నడక సాగుతున్నది. చివరలో పశ్చిమ వాయువ్యమునకు కూడా నడక జరిగినది. వీలైతే పశ్చిమ వాయువ్య ద్వారమును మూసి కిటికీ ఉంచుకోండి. తూర్పు ఆగ్నేయ ద్వారమును మూసి కిటికీ ఉంచడం మంచిదని గమనించాలి. ఇలాగే వదిలేస్తే తూర్పు ఆగ్నేయ ద్వారము బలం పుంజుకొని అనేక కష్టాలను గృహస్థులపై రుద్దుతుంది. జాగ్రత్త వహించాలి.




తూర్పు నుండి నడక ఉత్తరమునకు మరియు దక్షిణమునకు సాగుతున్నది. శుభకరము. ఇటువంటి గృహములు గలవారు పశ్చిమ భాగము యందు తక్కువ ఖాళీ స్థలము వదులుకోవడం మరియు తూర్పు ఉత్తరముల యందు ఎక్కువ ఖాళీ స్థలము ఉంచుకోవడం చాలా మంచిదని గమనించాలి.




తూర్పు నుండి నడక ఉత్తర వాయువ్యము మరియు దక్షిణ నైఋతికి సాగుతున్నది. చండాలము.




ఉత్తర వాయువ్యము నుండి దక్షిణ నైఋతికి మరియు తూర్పుకు నడక సాగుతున్నది. చాలా చెడు నడకలు.

**ఓం నమో రాఘవేంద్రాయ**

మంత్రాలయ రాఘవేంద్రస్వాముల వారి మహిమలను ఎన్నింటినో దేశవిదేశాలలో జరిగిన సంఘటనలను సేకరించి e-book గా రూపొందించడం జరిగినది. www.subhavaastu.com నుండి మీరు ఈ e-book ను ఉచితంగా పొందవచ్చును.




ఉత్తర వాయువ్యము నుండి తూర్పు మధ్యము గుండా వెళుతూ తూర్పు ఈశాన్యమునకు నడక సాగుతున్నది. మంచిది కాదు.




తూర్పు ఆగ్నేయము నుండి దక్షిణము, ఉత్తరము మరియు పశ్చిమ నైఋతికి నడక సాగుతున్నది. మంచిది కాదు.




తూర్పు ఆగ్నేయము నుండి పశ్చిమ వాయువ్యమునకు నడక సాగుతున్నది. ఇదీ మంచిది కాదు. పశ్చిమ వాయువ్య ద్వారము నడక మంచిది కదా అని ఇలాగే వదిలివేయడం వల్ల తూర్పు ఆగ్నేయం నడక గృహస్థుని అనేక ముప్పు తిప్పలు పెడుతుంది.




ఉత్తర ఈశాన్యము నుండి పశ్చిమ నైఋతికి నడక సాగుతున్నది. మంచిది కాదు. శుభకరమైన ఉత్తర ఈశాన్య నడక ఉందని ఇలాగే దినాలను పొద్దుపుచ్చడం మంచిదికాదు. పశ్చిమ నైఋతిలో ద్వారముండడాన్ని మనము గమనించాలి. తగిన జాగ్రత్తలు తీసుకొని పశ్చిమ నైఋతి ద్వారమును మూసివేయాలి. ద్వారస్థానములో కిటికీ ఉంచడం కూడా శ్రేయస్కరము కాదు.




ఉత్తరము నుండి తూర్పునకు నడక సాగుతున్నది. శుభకరము. ఇటువంటి గృహముల వారు తూర్పు మరియు ఉత్తరముల యందు ఎక్కువ ఖాళీ స్థలమును ఉంచుకోవడం మరియు ఈశాన్యమున గుంత ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిదనే విషయాన్ని గమనించాలి.




ఉత్తర వాయువ్యము నుండి పశ్చిమ వాయువ్యమునకు నడక సాగుతున్నది. అశుభము.

గృహ నిర్మాణం కోసం ఎలాంటి స్థలమును కొనాలి, గృహమును ఎలా నిర్మించుకోవాలి, కట్టిన గృహమును కొను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఉన్న గృహములో చేయవలసిన వాస్తు సవరణలు ఇత్యాది ఎన్నో వందల విషయాలను ఓర్పుతో ఏరి, కూర్చి అందించినటువంటి **"శుభవాస్తు సలహాలు"** *e-book* ను ఇప్పుడే మీ స్వంతం చేసుకోండి. వెల మీరు ఊహించలేనంత తక్కువ ధర.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778




తూర్పు ఈశాన్యము నుండి దక్షిణ నైఋతికి నడక సాగుతున్నది. మంచిది కాదు.




ఉత్తరము నుండి నడక తూర్పుకు, దక్షిణమునకు, పశ్చిమమునకు సాగుతున్నది. పశ్చిమ ద్వారమును గానీ లేదా దక్షిణ ద్వారమును గాని మూసివేస్తే, ఇటువంటి గృహాలు గృహస్థులకు మంచి ఫలితాలను ఇస్తాయి.




ఉత్తర వాయువ్యము నుండి దక్షిణ ఆగ్నేయమునకు నడక సాగుతున్నది. మంచిది కాదు.




తూర్పు ఆగ్నేయము నుండి ఉత్తర వాయువ్యమునకు మరియు పశ్చిమ వాయువ్యమునకు నడక సాగుతున్నది. మంచిది కాదు.

## గృహము (ఇల్లు)

"గృహమే కదా స్వర్గసీమ" అన్నవారికి జేజేలు. బయట ఎన్ని వ్యవహారములు, ఎన్ని పంచాయితీలు, మంచి చెడు ఎన్ని జరిగిననూ, ఇంటికి వచ్చిన తరువాత ఏ వ్యవహారమూ లేకుంటే చాలు. దీని అర్థము ఇంటి యందలి వారితో సఖ్యతగా ఉన్నచో గృహము ఒక స్వర్గములాగా భావించుకోవచ్చు.

సఖ్యత అనునది మనవరకే కాదు. గృహముయందలి కుటుంబ సభ్యులకు కూడా వర్తించును. కుటుంబ సభ్యులు అనుకూలంగా లేకపోతే ఇంటిని ఎంత ధనము వెచ్చించి కట్టియున్ననూ గృహమునందు కావాల్సిన వస్తువులన్నియూ ఉండి కూడాను మనశ్శాంతి ఉండదు.

గృహము అనగానే మన ఇల్లు గుర్తురావాలి. హ్యాపీ హోం, మన కుటుంబ సభ్యుల ప్రేమ, అనురాగ, ఆప్యాయతలు గుర్తుకు రావాలి. ఎవరికైతే బయట వారి పనులు అయ్యాక ఇంటికి త్వరగా వెళ్ళాలని తోస్తుందో వారి ఇంటి కుటుంబ సభ్యులు వీరికి అనుకూలంగా ఉన్నట్లే. ఇంటియందు కలహములు ఉన్నప్పుడు గృహస్థుడు ఇంటికి త్వరగా వెళ్ళాలనే ఆలోచనను చేయడు. బయట తన స్నేహితులు ఇతరుల మధ్య ఎక్కువ సమయం వెచ్చిస్తాడు. అదే ఇంటియందు కులాసాగా సరదాగా, ఆనందంగా ఉండే పరిస్థితులు ఉంటే ఏ గృహస్థుడు కూడానూ బయట ఎక్కువ సమయం ఉండక త్వరగా ఇంటికి చేరుకుంటాడు.

ఇద్దరు వ్యక్తులు అన్న తరువాత వారు ఆడకానీ, మగకానీ ఒక విధానముపై, ఒక విషయంపై ఇద్దరికీ వేరువేరు అభిప్రాయములు ఉండవచ్చు. తద్వారా ఇద్దరి మధ్యలో సఖ్యత దెబ్బతినవచ్చు. ఎవరి ఆలోచనా విధానం వారిది సరైనదని ఇతరులతో వాదులాడవచ్చు. తద్వారా కలహం మొదలవుతుంది. ఇరువురూ విజ్ఞులైతే కలహమును ఎక్కువ సమయం పొడిగింపక రాజీ పడి సర్దుకుపోతారు. ఇరువురిలో ఒకరు మూర్ఖులు ఉంటే కలహమును తెంచక, రాజీ పడనీయక, ఎక్కువ చేసుకొని, కొట్లాటకు దారితీస్తూ, చేయి చేసుకోవడాలు, ఇల్లు వదిలి వెళ్ళడాలు, మాట్లాడకుండా ఉండడాలు, మూతి విరుపులు, ఇతరులతో కుటుంబం గురించి చెప్పడాలు, కుటుంబ పరువు బజారుకు ఈడ్చడం తదితరముగా ప్రవర్తిస్తారు.

ఈ ప్రపంచంలో ఏ ఇద్దరికీ ఒక విషయంపై ఒకే అభిప్రాయం ఉంటుంది అనడం కష్టం. కుటుంబమన్న తరువాత వ్యవహారములు రావచ్చు. సర్దుకుపోతేనే సంసారం. ఒకరిపై ఒకరు పోటీపడి వ్యవహారములు పెంచుకోవడం వల్ల కలతలు పెరిగి పిల్లల భవిష్యత్తు నాశనమయ్యే అవకాశం ఎక్కువ. శాంతముండదు. మనశ్శాంతికి అడ్రసే ఉండదు. కచ్చితముగా వాస్తు ఇక్కడే పనిచేస్తుంది. వాస్తురీత్యా నిర్మించిన గృహనిర్మాణములో వ్యవహారములు ఎక్కువ ఉండవు. ఏదో విధంగా సర్దుకుపోతారు. మనశ్శాంతి ఉంటుంది. నిర్మలమైన మనస్సుతో జీవనం సాగిస్తారు. అందుకే పూర్వపు ఋషులు వాస్తుశాస్త్రజ్ఞులు వాస్తురీత్యా గృహమును నిర్మించుకోమని తెలుపుతారు.

నా అనుభవంలో వాస్తు చూసిన గృహస్థులందరూ వాస్తు పాటించిన తరువాత మనశ్శాంతితో ఉంటున్నారు. ఇది కచ్చితముగా నాపై భగవంతుని ఆశీర్వాదమే. ప్రజలు బాగుండాలి. అదే ప్రతి ఒక్క వాస్తుశాస్త్రజ్ఞుని లక్ష్యము. ఆ తరువాతనే సంపాదన ఆలోచన ఏర్పడాలి.

ఈ పుస్తకములో నేను ఎన్నో సార్లు గృహమును వాస్తురీత్యా నిర్మించుకోమని చెప్పడం జరిగింది. అయితే ఎక్కడెక్కడో తిరిగాము. చివరికి ఇప్పటికి ఇల్లు సబ్జెక్టుకు చేరుకున్నాము. ఇప్పుడు కూడా మీకు విన్నవిస్తున్నాను. మీ గృహమును వాస్తుశాస్త్ర రీత్యా నిర్మించుకోండి. అలా వాస్తుశాస్త్రరీత్యా సరిదిద్దుకుంటే మీరు కోట్లకు అధిపతులు

కారు. మీకు మనశ్శాంతి ఉంటుంది. నిర్మలమైన మనస్సుతో కుటుంబ జీవనం సాగిస్తారు. దినాలు ఆనందంగా గడుస్తాయి. ఇంతకు మించి ఎవరికైనా ఏం కావాలి?

వాస్తుశాస్త్రరీత్యా గృహ నిర్మాణం జరిగిన ఇల్లు, తప్పనిసరిగా గృహస్థునికి మనశ్శాంతి ఇచ్చే తీరాలి. ఒకవేళ మనశ్శాంతి ఇంకనూ లభ్యం కాలేకపోతే ఏదో లోపం ఉన్నట్లే. క్రింద నాలుగు పటములను చూపిస్తాను, ఈ నమూనా గృహముల వారు ఎవరు ఎవరు ఎలా ఉన్నారనేది మీ ఊరిలోనో మీ బంధువుల, స్నేహితుల ఇళ్ళను పరిశీలించి మీరే ఒక నిర్ణయానికి రండి.

పటము 1




పటము 2




పటము 3






పటము 4

నాలుగు పటములను గమనించండి. ఇటువంటి నమూన గృహములు మీ ఊరియందు ఉండవచ్చును. ఈ నాలుగు గృహములపైకి 1వ పటములో చూపిన గృహస్థులు మనశ్శాంతిగా ఉంటారు. ఒకవేళ వీరికి తాత్కాలికముగాఏదైనా అశాంతి ఉంటే అది త్వరలోనే మాయమవుతుంది. అదే మిగతా 2వ పటము, 3వ పటము, 4వ పటములోని గృహస్థులకు మనశ్శాంతి కరువు. ఒకవేళ వీరికి మనశ్శాంతి ఉన్ననూ అది తాత్కాలికమే.

## సిట్టింగ్ రూం

దీనినే హాలు అని కూడా అంటాము. ఇంకా డ్రాయింగ్ రూం అని లేదా లివింగ్ రూం అని కూడా అంటారు.

ఎవరైనా ఇతరులు మనతో మాట్లాడ డానికి వస్తే సిట్టింగ్‌రూంలో (హాలు) కూర్చోబెట్టి మాట్లాడతాము. ఈ సిట్టింగ్ రూం వాస్తురీత్యా ఉంటే వ్యవహారముల యందు మనకు విజయం లభిస్తుంది. గృహస్థుడు ఎప్పటికీ సిట్టింగ్ రూంలో తూర్పును గానీ, ఉత్తరమును గానీ చూస్తూ కూర్చోవాలి. ఇంకా సరైన విధంగా చెప్పాలంటే తూర్పు, పడమర వీధి గృహస్థుల గృహములు ఒకవేళ తూర్పు, పడమర గృహము ఎక్కువగా ఉండి ఉత్తర, దక్షిణ కొలతలు తక్కువగా ఉన్నచో వీరి సిట్టింగ్ రూం ఈశాన్య భాగములో ఉన్నచో, సిట్టింగ్ రూంలో నైఋతిలో గల సోఫా యందు ఉత్తరమును చూస్తూ కూర్చోవడం శుభకరం. ఆదాయవృద్ధి. ఒకవేళ వాయువ్యములో సిట్టింగ్ రూం ఉంటే అందు నైఋతి భాగంలో గల సోఫాలో తూర్పు పక్క చూస్తూ కూర్చోవడం ఉత్తమము, వ్యవహార విజయము. వచ్చిన వారితో మాట పెరిగిననూ చివరకు మీ మాటే నెగ్గుతుంది.

ఉత్తర, దక్షిణ వీధి గృహస్థుల గృహము యందు సిట్టింగ్ రూం ఈశాన్య భాగములో ఉన్నచో ఉత్తర వీధి గృహస్థులు సిట్టింగ్ రూంలో నైఋతిలోగల సోఫాయందు ఉత్తరమును చూస్తూ కూర్చోవడం ఉత్తమ ఫలితములను ఇస్తుంది. అదే దక్షిణ వీధి గృహస్థులు సిట్టింగ్‌రూం ఆగ్నేయ భాగములో ఉంచుకున్నట్లయితే, సిట్టింగ్ రూంలో నైఋతిభాగములో గల సోఫాయందు తూర్పు మాత్రం చూస్తూ కూర్చోవడం మంచిది కాదు. వీరు ఉత్తరం ముఖము చేస్తూ కూర్చోవడం మంచిది.

ఇదే విధానము దక్షిణ వీధి గృహస్థులకు నైఋతిలో సిట్టింగ్ రూం ఉంటే నైఋతి భాగంలో సోఫాయందు ఉత్తరమును చూస్తూ కూర్చోవడమే ఉత్తమ విధానం. తూర్పును చూస్తూ కూర్చోవడం వద్దు.

కొందరు సిట్టింగ్ రూంను వేరుగా హాలును వేరుగా చెప్పుదురు. అయినా ఏ తొందరా లేదు. దేనికంటే ఒక్కో ప్రాంతములో ఒక్కో విధమైన పేరుతో పిలుస్తారు.

**పటము 1**







పై గృహముయందలి సిట్టింగ్ రూంను క్రింద పెద్దగా చూపిస్తూ సోఫాలను రూం యందు ఎక్కడెక్కడ ఉంచాలో చూపడమైనది. ఈ విధానము వల్ల చర వస్తువుల ద్వారానూ గృహమునకు వాస్తుబలము తోడై అన్ని విధాలుగా శుభ కరముగా ఉండును.

గృహ నమూనా పటము క్రింద ప్రత్యేకముగా చూపించిన సిట్టింగ్‌రూంను గమనించారు గదా. ఇందులో 1వ సోఫాలో దక్షిణము ప్రక్కగా తూర్పు ముఖము చేస్తూ కూర్చోండి, సత్ఫలితములు పొందండి.

**పటము 2**












పటములన్నియూ గమనించారు గదా! తూర్పు వీధి, దక్షిణవీధి, పశ్చిమ వీధి మరియు ఉత్తర వీధి గృహాలు, ఆ గృహముల నమూనా పటముల క్రిందనే వాటి సిట్టింగ్ రూములను మరియు అందులోని సోఫా పర్నీచర్‌ను అమర్చుకోవాలి అను విధానమును కూడా గమనించండి.

ఈ విధానములో సిట్టింగ్ రూం యందు వాస్తురీత్యా ఫర్నీచర్‌ను ఏర్పాటు చేసుకొని చేసిన సూచన మేరకు కూర్చున్నచో మంచి ఫలితములు త్వరగా లభించును.

2వ పటము : ఇది దక్షిణవీధి గృహము. పటము క్రిందనే సిట్టింగ్ రూంను ప్రత్యేకించి చూపించడం జరిగింది. ఈ సిట్టింగ్ రూంలో 1వ సోఫాలో పశ్చిమ దిక్కుగా తూర్పు ముఖం చేసి కూర్చోవాలి.

3వ పటము : ఇది పశ్చిమవీధి గృహము. ఇందలి సిట్టింగ్ రూంను ప్రత్యేకముగా క్రింద భాగమున చూపించడం జరిగింది. ఇందుగల రెండు సోఫాల యందు 1వ సోఫాలో దక్షినము ప్రక్కగా తూర్పు ముఖము చేస్తూ కూర్చోండి.

4వ పటము : ఇది ఉత్తరవీధి గృహము. ఇందలి సిట్టింగ్ రూంను పటము క్రిందనే చూపించడం జరిగినది. ఇందు 1వ సోఫాలో పశ్చిమ దిక్కుగా ఉత్తర ముఖము చేస్తూ కూర్చోండి. సత్ఫలితములను త్వరగా పొందుదురు. వచ్చిన వారితో ఏదైనా మాట వచ్చిననూ మీరే నెగ్గుదురు.

## డైనింగ్ రూం

పూర్వము వంట గదిలోనే ఆహారమును భుజించేవారు. కొన్ని ఇళ్ళయందు వంటగది చిన్నగా ఉన్నందువల్ల భుజించడం కొరకు ఓ గదిని ప్రత్యేకముగా ఏర్పాటు చేసుకొనేవారు.

ఈ కాలంలో భుజించడం కొరకు ప్రత్యేకించి ఓ గది ఉన్ననూ (డైనింగ్ రూం) చాలా మటుకు ఎక్కువమంది ఎక్కువ పాళ్ళు టి.వి. ఉన్న చోటనే కూర్చొని చేతిలో కంచాలను పట్టుకొని భుజించడము రివాజైనది. ఇప్పుడు స్థూపాకారంగా డైనింగ్ రూం తయారైనది.

సాధ్యమైనంత వరకు డైనింగ్ రూంను కిచెన్‌కు దగ్గరగా ఏర్పాటు చేసుకోండి. సాధారణంగా వాస్తురీత్యా నిర్మించుకొన్న గృహాల వారికి వంటగది ఆగ్నేయ భాగములో ఉంటుంది కదా. ఈ గదికి దగ్గరగా డైనింగ్ రూంను ఏర్పాటు చేసుకున్నచో ఇంటి మొత్తనికి డైనింగ్ రూం ఆగ్నేయ భాగములో ఉన్నట్లే కదా. గృహస్థుడు డైనింగ్‌రూంలో నైఋతి భాగాన కూర్చొని తూర్పును చూస్తూ ఆహారము భుజించడము మంచిది. తిన్నది బాగా అరుగుతుంది. ఆరోగ్యము బాగుంటుంది. మనసు శాంత పడుతుంది.




పై పటము యందు గృహములో గల వంటగది మరియు డైనింగ్ రూం లను మాత్రము చూపిండమైనది. ఈ వంటగదికి తూర్పు, దక్షిణములు మాత్రం చూపించడాన్ని గమనించండి. మిగిలిన పశ్చిమ, ఉత్తరముల యందు గృహము ఉంటుంది కదా.

ఈ వంటగది, డైనింగ్ రూం నమూనా తూర్పు, పశ్చిమ, ఉత్తర గృహములకు సరిగా సరిపోతుంది.

ఇక్కడ ఓ ముఖ్య విషయాన్ని మీరు గమనించాలి. చాలామంది వంట గది డైనింగ్ రూం పై విధానంలో ఏర్పాటు చేసుకున్నా, వంటగదికి ఉత్తర ఈశాన్యములో ద్వారమును ఏర్పాటు చేసుకోరు. ఇది చాలా తప్పు. తప్పని సరిగా వంటగదికి ఉత్తర ఈశాన్య భాగములో గానీ ఉత్తర భాగముయందు కానీ ద్వారమును ఏర్పాటు చేసుకొనే తీరాలి.

పైగా వంటగదికి డైనింగ్ రూంకు మధ్య గోడకు వాయువ్య భాగంలో దారి ఉండడం వల్ల సిద్ధమైన వంట పదార్థములన్నియు డైనింగ్ రూంకు తీసుకొని పోవచ్చు. అలా కాక కొందరు వంటగదికి, డైనింగ్ రూంకు మధ్య ద్వారము ఏర్పాటు చేసుకోకుండా కిటికీ మాదిరి ఖాళీ ప్రాంతమును ఏర్పాటు చేసుకుంటారు. దాని ద్వారా సిద్ధమైన వంట పదార్థాలను డైనింగ్ రూంకు అందించుకుంటారు. ఈ విధానములో ఎటువంటి దోషమూ లేదు, పైగా శుభకరము కూడానూ.

ముందు పేజీలోని పటమును గమనించండి. ఈ వంటగది డైనింగ్‌రూం నమూనా దక్షిణ వీధి గృహస్థులకు సరిపోతుంది. దక్షిణ వీధి గృహస్థులకు ఆగ్నేయ భాగంలో వంటగది ఏర్పాటు చేసుకోవడానికి అనుకూలం లేకపోతే వారికి ఈ విధానము బాగా సరిపోతుంది.




పై నమూనా గృహమునకు వాయువ్య భాగంలో ఉంటుంది. కావుననే ఉత్తరము మరియు పశ్చిమ భాగమునకు చూపించడమైనది మిగిలిన తూర్పు మరియు దక్షిణ భాగములలో మిగతా గృహము ఉన్నందువల్ల చూపించలేదు.

ఈ నమూనాలో పై వంట గదికి తప్పనిసరిగా తూర్పు ఈశాన్య భాగమున ద్వారము ఉండే తీరాలి. వంట గది నుండి డైనింగ్ రూంకు మధ్యన గల గోడ పై భాగములో ద్వారము ఏర్పాటు చేసుకొని సిద్ధమైన వంట పదార్థాలను డైనింగ్ రూంకు తరలించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఒకవేళ వంట గది మరియు డైనింగ్ రూంకు మధ్యన దారి లేకపోయినచో కిటికీ మాదిరి ఖాళీ ప్రాంతమును ఏర్పాటు చేసుకొని దీని గుండా సిద్ధమైన పదార్థములను డైనింగ్ రూంకు తరలించడానికి ఏర్పాటు చేసుకోవచ్చును. ఇది సరైన విధానమే.

## వంటగది (కిచెన్ రూం)

కిచెన్‌ను వంటగదిగానూ లేదా వంటిల్లు గానూ పిలుస్తారు.

వంటగది గృహమునకు ఆగ్నేయ భాగములో రావడం ముదావహము. కచ్చితంగా సరైన పద్ధతి. ఎటువంటి పరిస్థితులలోనూ వంటగదిని ఈశాన్యము భాగములో ఏర్పాటు చేసుకోవద్దు.

ఒకవేళ ఈశాన్య భాగములో వంటగది ఉన్నచో విపరీతమైన ఖర్చు, భార్యా భర్తల మధ్య తగువులు తదితర బాధలతో గృహస్థులు అనేక ఇబ్బందులకు గురి కావలసి ఉంటుంది. గృహమునందు వంటగదిని ఆగ్నేయ భాగమునందు ఏర్పాటు చేసుకోవడానికి అనుకూలం లేకపోతే వాయువ్య భాగములో ఏర్పాటు చేసుకోవచ్చు.

ఈ వాయువ్య భాగంలో తూర్పుకు తిరిగి వంటచేయడం శుభకరము. ఒకవేళ వాయువ్య వంటగదిలో ఆగ్నేయ భాగమున వంట చేసుకోవడానికి అనుకూలం లేకపోతే పశ్చిమ ముఖము చేసి వంట తయారు చేసుకున్ననూ ఏ దోషమూ లేదు. వంట చేయడానికి గ్యాస్ పొయ్యి తదితరములు ఉంచడానికి అరుగును ఏర్పాటు చేసుకుంటాము కదా. అ అరుగును ఎటువంటి పరిస్థితులలోను ఉత్తర భాగమునకు కట్టి ఉత్తర ముఖము చూస్తూ వంట చేయడం మహాదోషము. పశ్చిమ గోడకు అనించి కట్టిన అరుగు వాయువ్య భాగము వరకే ఆగిపోవాలి, ఉత్తర గోడకు ఆనుకోరాదు, క్రింది పటములో లాగా ఏర్పాటు చేసుకోండి.




గృహమునకు వాయువ్య భాగంలోని వంటగది నమూనాను గమనించారు గదా. దక్షిణ గోడకు ఆనుకొని ఆగ్నేయము వరకు అల్మారాలు గానీ లేదా అరుగులను నిర్మించుకోవచ్చు. ఒకవేళ వంటగది పక్క డైనింగ్ రూం ఉన్నచో దానికి ద్వారము వదులుతూ అల్మారాలను నిర్మించుకోవచ్చు. వాయువ్య భాగంలో కొళాయి (షింక్) ఏర్పాటు చేసుకోవచ్చు. వంట కొరకు ఏర్పాటు చేసుకున్న అరుగు కాక పై భాగంలో ఉత్తర గోడకు తాకకుండా అటకను కూడా ఏర్పాటు చేసుకొని దానిపై వంట సామాగ్రిని నిరభ్యంతరంగా ఉంచుకోవచ్చును.

గాలికొరకు వెంటిలేటర్‌ను పశ్చిమ గోడకు వాయువ్య ప్రక్క పై భాగములో ఏర్పాటు చేసుకోవచ్చు. ఎగ్జాస్ట్ ఫ్యానును కూడా స్టౌవ్‌కు పై భాగములో సాధ్య మైనంతవరకు వాయువ్య పక్కకు వెళ్ళులాగున ఏర్పాటు చేసుకోవచ్చు. లేదా ఉత్తర గోడకు ఏర్పాటు చేసుకోవచ్చు. కావాలంటే కిటికీలను ఉత్తర గోడకు ఈశాన్య భాగములో ఏర్పాటు చేసుకోవచ్చు.

గృహములో వాయువ్య భాగములో నిర్మించిన వంటగది నిర్మాణము ఉత్తర, దక్షిణ కొలతల కన్ననూ తూర్పు, పడమర కొలతలు ఎక్కువగా ఉండు లాగున చూసుకోవాలి. ఒకవేళ ఉత్తర, దక్షిణ కొలతలు తూర్పు, పడమర కొలతల కన్నా ఎక్కువైననూ వంటగదికి తూర్పు ఈశాన్యములో ద్వారమున్నప్పుడు ఏ తొందరా లేదు.

ఆగ్నేయ భాగములో వంటగది : నూటికి తొంభైశాతం వంటగదిని ఆగ్నేయ భాగములోనే ఏర్పాటు చేసుకుంటారు. పూర్వమూ ఇదే పద్ధతి, ఇప్పుడూ ఇదే పద్ధతే. అయితే పూర్వ కాలములో వంటగదిని ఇంటికి తప్పించి ఆగ్నేయ భాగములో వేసుకొనేవారు. ఇప్పటికీ చాలా గ్రామములలో ఇదే విధానాన్ని ఆచరిస్తున్నారు. స్థలాభావము వల్ల వంటగది కూడా ఇంటిలోనికి చేరినది.




పై పటము నమూనా వంటగది గృహమునకు ఆగ్నేయ భాగములో ఉండునది. కావుననే దీనికి తూర్పు,

ఓం నమో రాఘవేంద్రాయ

మంత్రాలయ రాఘవేంద్రస్వాముల వారి మహిమలను ఎన్నింటినో దేశవిదేశాలలో జరిగిన సంఘటనలను సేకరించి e-book గా రూపొందించడం జరిగినది. www.subhavaastu.com నుండి మీరు ఈ e-book ను ఉచితంగా పొందవచ్చును.

దక్షిణము మాత్రం చూపించడమైనది. మిగిలిన ఉత్తర, పశ్చిమములయందు గృహమున్నందువల్ల దిక్కులకు చూపించలేదు. ఈ వంటగదిలో అరుగును పటములో చూపించిన విధముగా తూర్పు గోడకు తగలకుండా వేసుకోవడం చాలా మంచిదని గమనించాలి. అయితే నేడు నూటికి 99 శాతం తూర్పు గోడకు ఆనించి అరుగును నిర్మించుకుంటున్నారు. దక్షిణము గోడకు అరుగు తగలవలెను. ఉత్తరము గోడకు అరుగు తగలకుండా షింక్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇదే వంటగదిలో పశ్చిమ గోడకు ఎంతటి బలమైన అరుగులను ఎన్నైననూ నిర్మించుకోవచ్చును. ఈ తూర్పు గోడకున్న అరుగుకు పై భాగములో అటక ఉండరాదు.

ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను ఆగ్నేయ భాగములో గానీ లేదా దక్షిణ ఆగ్నేయ గోడకు గానీ బిగించుకోవచ్చు. తలుపుకెదురుగా దక్షిణ గోడకు కిటికీని ఏర్పాటు చేసుకోవచ్చు. తూర్పు గోడకు వేసుకున్న అరుగు కాక పశ్చిమ గోడకు వేసుకున్న అల్మారాలు కాక దక్షిణ గోడకు ఇక ఏ ఇతర అరుగులు రాకూడదు.

ఆగ్నేయ భాగములో ఉన్న వంటగది నిర్మాణము తూర్పు పడమర కొలత తక్కువగాను ఉత్తర దక్షిణములు ఎక్కువ కొలతలు ఉండులాగున చూసుకోవాలి. ఒకవేళ తూర్పు, పడమరల కొలతలు ఉత్తర, దక్షిణ కొలతల కన్నా ఎక్కువగా ఉంటే, వంటగదికి ఉత్తర ఈశాన్య గోడకు ద్వారమున్నచో ఏ తొందరా లేదు.

కిచెన్‌లో దక్షిణ గోడకు అరుగు ఎందుకు తగులరాదు

కిచెన్ ఇంటికి ఆగ్నేయ భాగాములో ఉన్నప్పుడు అరుగును దక్షిణ గోడకు తగిలించరాదు అని చెబుతుంటారు. ఈ మాట నిజమే.




పై పటములోని వంటగదిలో అరుగు దక్షిణ ఆగ్నేయము గోడకు ఆనుకొని ఉంది. యారో మార్కును గమనించండి. ఇప్పుడు ఈ క్రింది పటములో దక్షిణగోడకు ఆగ్నేయ భాగములో ఆనుకొని వున్న అరుగు లేదు.




పై విధమైన నిర్మాణం వల్ల తూర్పు ఆగ్నేయము తగ్గును. ఈ విషయాన్ని వివరంగా తెలపవలెనన్న 1, 2 పేపర్లలో వీలయ్యే పని కాదు. ఇది వాస్తు రహస్యాల్లో ఒక భాగము. చదివినంత మాత్రానే పూర్తిగా అర్థమవుతుందనుకోవడం కూడా కష్టమే. అనుభవజ్ఞులకు బాగా అర్థమవ్వగలదు.

## దేవుని గది (పూజ గది)

పూర్వ కాలములో భగవంతుని పూజించడానికి వేసుకొనే గదిని బాగా విశాలంగా నిర్మించేవారు. ప్రత్యేకించి ఒక గదిని ఏర్పాటు చేసుకొనేవారు ఆ గది యందు పూజ చేయడం కొరకు వచ్చిన పూజారే (పంతులు, పురోహితుడు, స్వామి) కాక కుటుంబ సభ్యులు కూర్చోవడానికి కూడానూ తగినంత స్థలము ఏర్పాటు చేసుకొని దేవుని గదిని నిర్మించుకొనేవారు. కాలము మారుతూ వచ్చి దేవుని గది చిక్కిపోతూ చిక్కిపోతూ చివరికి గూళ్ళలో దేవుణ్ణి ఉంచి పూజించుకొనే పరిస్థితులు దాపురించాయి.

పూర్వపు ఋషులు  వాస్తుశాస్త్రములో దేవుని గదికి ప్రత్యేకమైన స్థానమును చూపించారు. అదియే ఈశాన్య గది. ఈశాన్యములో ఎందుకు దేవుని గదిని ఉంచాలి? ఒకవేళ గృహములో దేవుని గదిని ఎక్కడ నిర్మించు కొన్ననూ దోషము ఉందా లేదా? ఇటువంటి ప్రశ్నలు చాలా మంది మదిలో మెదులుతుంటాయి. ఇప్పటికీ చాలా గృహాలలో దేవుని గది ఈశాన్య భాగములో ఉండడం మనము గమనించవచ్చు.

ఈశాన్య భాగము ఏ మాత్రమూ బరువులు మోయలేనిది. చెత్త చెదారము లేక చాలా శుభ్రతగా ఉంచుకోవలసిన ప్రాంతము. ఒక్క దేవుని గది తప్ప ఈశాన్య భాగములో ఏమున్ననూ బరువులు ఉంచుతాము. అందుకొరకే ఈశాన్య భాగములో ఏ గదిని చూపించక దేవుని గదిని చూపించడం జరిగినది.  ఇదే విధానముననే చాలా మంది గృహములో ఈశాన్యభాగంలో పెద్ద హాలు ఉన్ననూ ఆ హాలుకు ఈశాన్య భాగములో దేవుని గది ఉంచి చిన్నపాటి తప్పు చేస్తున్నారు.

దేవుని గదిని ఒక్క నైఋతి గదిలో తప్ప గృహము నందు ఎక్కడైననూ ఏర్పాటు చేసుకోవచ్చు. నైఋతి భాగములో దేవుని గది ఏర్పాటు చేసుకోవడం వల్ల ఏ బరువులూ లేక నైఋతి దోషమగును. కావున నైఋతి గదిలో దేవుని గదిని ఏర్పాటు చేసుకోవడం వద్దు.

దేవుని గదిని తూర్పు యందు లేదా ఉత్తరము యందు ఏర్పాటు చేసుకోవడం మంచిది. పూజా గది ఈ ప్రాంతములలో చక్కగా అమరగలదు. నా వరకు నా సూచన ఏమంటే దేవునికి ప్రత్యేకించి గృహములో ఓ గదిని ఏర్పాటు చేసుకోవడం మంచిది. అప్పుడే గృహముయందు పూజలు చేసుకున్ననూ మనస్సు శాంతముగా ఉంటుంది. అట్లుగాక ఎక్కడో గూడులో లేదా గోడకానించిన బండలపై దేవుణ్ణి ఏర్పాటు చేసుకొని పూజించడం వల్ల అంతగా భక్తి ప్రభావము ఉండకపోవచ్చు. అయితే మారుతున్న కాలములో స్థల ప్రభావం వల్ల ప్రజలు కూడానూ దేవుని గది నిర్మాణానికి మొగ్గు చూపక వంటగదియందే ఓ ప్రాంతమును దేవుని గదిని రూపొందించుకొని పూజలు చేసుకుంటున్నారు.

భగవంతునికి ప్రత్యేకించి ఓ గదిని నిర్మాణం చేసుకొని శ్రద్ధగా ఆ గది అంతయూ శుభ్రం చేసి పూలు, పళ్ళు తదితరములు సమర్పించుకొని అగరబత్తిలు వెలిగించి, దీపములు పెట్టి, హారతిని ఇచ్చిన తరువాత వచ్చిన తృప్తి దినములో ఏ కార్యక్రమమును చేసిననూ ఇంత తృప్తి లభించదు. తప్పని సరిగా మీరు దైవారాధనకు కూర్చున్నప్పుడు భగవంతునికి కచ్చితముగా ఏదో ఒకటి సమర్పించాలి. చక్కెర పాలు కానీ, లేదా ఆహార పదార్థములు కానీ ఈ రెండూ అనుకూలము లేకపోతే కనీసం నీళ్ళయందు చక్కెరనైనా వేసి, చక్కెర కూడా లభ్యత లేకపోతే కాసింత బెల్లం పుంట నైననూ భగవంతునికి సమర్పించుకోవడం చాలా మంచిది. సర్వేశ్వరుని దయ కొరకు శ్రద్ధగా పూజా కార్యక్రమములు చేసుకోవలెను. సర్వేశ్వరుని తరువాతనే ఏదైననూ, కుటుంబ సభ్యులు కానీ,

వాస్తుకానీ, సంపాదన కానీ, బంధుమిత్రులు కానీ, ఆస్థి పాస్థులు కానీ, సుఖ సంతోషాలు కానీ, షికారులుకానీ, టి.వి. చూడడం కానీ.

ఆగ్నేయములో వంటగది పోగా తూర్పు భాగము యందు దేవుని గదిని ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిది. ఈ గదియందు దేవుడిని ఉంచడానికి అరుగు నిర్మించుకోరాదు. చక్క బల్లను తయారు చేయించుకొని దానిపై దేవుడిని ఉంచుకొని పూజించడం శుభకరము. ఈ చెక్క బల్ల కూడా తూర్పు గోడను తాకకుండా ఏర్పాటు చేసుకోవడం చాలా మంచిది.

ఇలా కాకుండా ఉత్తర భాగము యందు దేవుని గది వచ్చినచో ఆ గది యందు ఉత్తరపు గోడకు ఆనించి అరుగు నిర్మాణం చేయరాదు. ఒక చెక్క బల్లను ఏర్పాటు చేసుకొని అందుపై దేవుడిని ఉంచుకొని పూజించడం శుభకరము. ఈ చెక్క బల్ల కూడా ఉత్తర గోడకు తాకరాదు.

దక్షిణ భాగములో దేవుని గది ఉన్నచో పశ్చిమ గోడకు ఆనుకొని అరుగు నిర్మించుకొని అరుగుపై దేవుని పూజించడం శ్రేష్టము. లేదా తూర్పు గోడకు ఆనుకోకుండా చెక్క బల్లపై దేవుని ఉంచి పూజించడం మంచిది.

పశ్చిమ భాగములో దేవుని గది ఉన్నచో పశ్చిమ గోడకు ఆనించి అరుగును నిర్మించుకొని అందుపై దేవుడిని ఉంచి పూజించడం శ్రేయస్కరము. ఈ విధానములో మనము దేవుని పూజ చేయునప్పుడు పశ్చిమ ముఖముగా కూర్చుంటాము. ఇందు ఏ దోషమూ లేదు.

అన్నిటికన్నా ఉత్తమమైన విధానము ఒకటి ఉన్నది. ఈ నిర్మాణ విధానము చాలా మందికి తెలియక పోవచ్చు. అదియే చుట్టు దేవుని గది. అనగా ఇంటి యందలే దేవునికి ఒక గదిని నిర్మిస్తాము. ఈ గది చుట్టూ తిరగడానికి దారి కూడా ఏర్పాటు చేసుకుంటాము. ఈ నిర్మాణ క్రమము బహు శ్రేష్టము. అత్యుత్తమ ఫలితములనిచ్చే విధానము.

పటము 1

తూర్పు

ఉత్తరము




దక్షిణము

పడమర

1వ పటము : పటములో హాలుకు పశ్చిమ భాగమున దేవుని గదిని ఏర్పాటు చేయడం మరియు దేవునిగది ప్రదక్షిణ చేయడానికి మార్గము ఉండడం గమనించారు గదా. దేవుని గది యందు పశ్చిమ భాగములో అరుగు నిర్మించుకొని అందుపై దేవుని ఉంచి పూజించడం సర్వోత్కృష్టమైన ఫలితములు లభించును.




2వ పటము : పటములో హాలుకు తూర్పు వైపున దేవుని గది ఉండడం మరియు దేవునిగది ప్రదక్షిణ చేయడానికి మార్గము ఉండడం గమనించండి. ఈ దేవుని గదికి తూర్పు వైపున తలుపులు ఉంచుకున్నచో గదిలో పశ్చిమ అరుగు నిర్మించి అందు దేవుని ఉంచి పూజించడం లేదా ఈ దేవుని గదికి పశ్చిమ తలుపైనచో తూర్పు గోడకు చెక్క బల్లనుంచి లేదా మండపం ఏర్పాటు చేసుకొని దేవుని పూజించడం సర్వోత్కృష్టమైన ఫలితములు లభించును.

ఒకవేళ ప్రదక్షిణ చేయు దేవుని గదిని ఏర్పాటు చేసుకోవడం అనుకూలం లేకపోతే 1వ పటము 2వ పటములో చూపించిన స్టోర్ రూంను దేవుని గదిగా రూపాంతరం చేసుకొని పశ్చిమ గోడకు అరుగు నిర్మించుకొని దేవుని ఉంచి పూజించడం లేదా తూర్పు భాగాన గోడకు తగలకుండా చెక్క బల్లనుంచి లేదా తూర్పుగోడను తగలకుండా మండపమును ఏర్పాటు చేసుకొని దేవుని ఉంచి పూజించడం మంచిది.

దేవుని గదిలో తూర్పు గోడలకు ఆనించి అరుగు నిర్మాణం చేయరాదు. చెక్క బల్లనుంచినచో అది చరము, స్థిరమైనది కాదు. కావున ఏ దోషమూ ఉండదు.

అదే పశ్చిమ గోడకు అరుగును నిరభ్యంతరముగా నిర్మించకోవచ్చు.

వీధిపోట్లు కలుగజేసే శుభ, అశుభ పరిణామాల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవలసిన అవసరం కలదు. ఈ వీధిపోట్లపై మాత్రమే సమగ్రంగా తెలియజేస్తూ ఒక పుస్తకం విడుదలైనది. *e-book* కూడా సిద్ధమైనది. ఇక కొనడం మీదే ఆలస్యం. ఎంత మాత్రం ఊహించని అత్యంత తక్కువ వెలకే **"వీధిపోట్లు – ఫలితములు"** *e-book* లభిస్తున్నది. *Introducery Offer* గా అతి తక్కువ ధరకు లభిస్తున్న *e-book* ను ఆలస్యం చేయక ఇప్పుడే కొనండి. ప్రింటెడ్ పుస్తకం సాగిస్తున్న అమ్మకాల వెల్లువ ఊహించలేనిది.

రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

## బెడ్‌రూం (పడక గది)

సాధారణంగా గృహమునకు పడకగదిని నైఋతి భాగములో ఏర్పాటు చేసుకుంటారు. గృహస్థుడు పడకగదిని వాడడం వల్ల తద్వారా నైఋతి భారమై, మరియు గృహస్థుడు బయటకు రావలెనన్న ఈశాన్య ద్వారము ద్వారా బయటకు రావలసి ఉంటుంది కాబట్టి వాస్తు రీత్యా గృహస్థుడు ఉచ్ఛస్థితికి చేరుకోవడానికి అవకాశం ఉంటుంది. భద్రతా భావము ఏర్పడుతుంది.

పూర్వము నుండి పడకగదిని ఇంటికి వెలుపల ఏర్పాటు చేయలేదు. వంట గదిని, స్నానాల గదిని ముఖ్య గృహమునకు వెలుపల నిర్మించేవారు. కానీ ఏనాడూ పడకగదిని ముఖ్య గృహమునకు బయట ఏర్పాటు చేయలేదు. కారణం పడకగదిలో ఇనుపపెట్టె లేదా ధనము నిలువ చేసుకొనే బీరువాలను గానీ, అల్మారాలను గానీ ఏర్పాటు చేసుకున్నందువల్ల మరియు ముఖ్య గృహము నందే నిద్ర చేయడం భద్రతారీత్యా మంచిది కావున ముఖ్య గృహములోనే పడకగదిను ఏర్పాటు చేసుకుంటున్నారు.

నా ఆలోచనగా గృహము మరియు గృహస్థుని ఆస్థులన్నియూ ఒక ఎత్తు గృహస్థుని పడకగది ఒక ఎత్తు. ఎందుకనగా గృహస్థుడు ఎక్కడ తిరిగి, ఏమి చేసినా, ఎన్ని వ్యవహారాలాడినా చివరికి ఇంటికి చేరుకొనును. అదియునూ ఇంటి యందు కూడా ఎక్కువ సమయము పడకగదిలో ఉంటాడు. ఎవరైనా ఎక్కువ సమయం ఏ గదిలో అయితే ఉంటారో ఆ గది వాస్తు ప్రభావం వారిపై ఉంటుంది. ఆ గది వాస్తు మంచిది గానీ, చెడ్డదిగానీ దాని యొక్క ప్రభావం ఆ గృహస్థునిపై కచ్చితంగా పనిచేస్తుంది. నా సూచన ఏమంటే ఒకవేళ మీ గృహము వాస్తురీత్యా సరిచేయించుకోవడానికి అనుకూలముగా లేకపోతే కనీసం మీ పడకగదినైనా వాస్తురీత్యా సరిచేయించుకొని నిద్రలు కావించినచో ఆ పడకగది యందలి శుభవాస్తు ప్రభావం ఆ గృహస్థునిపై యుండి అతను శుభఫలితములు పొందే అవకాశం చాలా ఎక్కువ.

గృహముయందు పడకగదిని ఎప్పటికీ నైఋతి భాగములోనే ఏర్పాటు చేసుకోవడం శుభకరము. ఇంతకన్ననూ ఇంకో విధానము ఇంకా ఎక్కువ శుభ ఫలితములను ఇచ్చును. అదియే నైఋతి యందు స్టోరు రూం మరియు దాని ప్రక్కగా పశ్చిమ వైపుగానో లేదా దక్షిణ వైపుగానో పడకగదిని నిర్మించుకొని వాడుకోవడం శ్రేష్ఠమైన పద్ధతి. ఒకవేళ నైఋతి భాగంలో స్టోర్‌రూంను ఏర్పాటు చేసుకున్నట్లయితే ఆ స్టోర్‌రూం నేల భాగమును మిగిలిన గృహము నేల మట్టము (ఫ్లోరింగ్) కన్ననూ ఎత్తుగా ఉండడం అన్ని విధాలా శుభకరము. ఇది ఫస్ట్‌క్లాస్. చాలా మంది స్టోర్ రూంను నైఋతి భాగములో వేసుకోవడానికి ఇష్టపడరు. ఎక్కువ శాతం ప్రజలు పడకగదిని నైఋతి భాగములోనే ఏర్పాటు చేసుకుందురు. స్టోర్‌రూంను ఇంకో ప్రాంతములో ఏర్పాటు చేసుకుంటారు.

క్రింద కొన్ని నైఋతి గదియందలి పడకగది నమూనా పటములను ఇస్తున్నాను. ఈ విధంగా కొందరు ఆచరిస్తుంటారు.

పటము 1



1వ పటము : పైన పటములోని నమూనా గృహము యొక్క నైఋతి గదియందలి పడకగది. దీనికి దక్షిణము మరియు పడమర దిక్కులను మాత్రము చూపించడమైనది. మిగిలిన తూర్పు మరియు ఉత్తర దిక్కుల యందు గృహము ఉంటుంది కావున వాటిని చూపించలేదు. ఇది సాధారణమైన పడకగది. ఎప్పటికీ పడకగదిలో తూర్పు ఈశాన్యముగానీ ఉత్తర ఈశాన్యము గానీ పెరుగునట్లు చూసుకోవాలి. పై పటముయందలి పడకగదికి తూర్పు ఈశాన్యము గానీ, ఉత్తర ఈశాన్యముగానీ పెరగలేదు. అయితే ఉత్తరములో మాత్రము బాత్‌రూం ఉన్నది. పూర్తిగా ఉత్తరము అంతయూ బాత్‌రూం కట్టివేయబడినది.

పటము 2




2వ పటము : ఈ పడకగదికు బాత్‌రూం ఉత్తర వాయువ్యము పెరుగుతూ ఉన్నది. చాలా మంది ఇంజనీర్లు ఈ విధంగా కూడా ప్లాన్ వేస్తువుంటారు. అయితే వాస్తు పాటించడం అన్న తరువాత 100 శాతము వాస్తు పాటించాలి. తక్కువ, ఎక్కువగా వాస్తు పాటించడం కూడదు. ఈ విధానములో బాత్‌రూంకు డోర్ ఉన్నందువల్ల ఉత్తర వాయువ్యము పెరుగుదల ఉండదు అని తెలుపుతారు, మరియు మిగిలిన తూర్పు ఉత్తరముల యందు మిగతా గృహమున్నందువల్ల ఏ దోషమూ లేదంటారు. నిజమే, అయితే వాకిలి తెరిస్తే మాత్రము పడకగదికి ఉత్తర వాయువ్యము పెరిగి నట్లే కదా. ఒక్క శాతం దోషమైననూ తగలకూడదు అనేది నా విధానము.

పటము 3




3వ పటము : ఈ నమూనా పడకగదికి తూర్పు ఆగ్నేయము పెరుగుతూ బాత్‌రూం ఉన్నది. దీనికి కూడా దోషము లేదని తెలుపుతారు. నేను కాదనను ఉత్తమమైన ఫలితములు వచ్చే బాత్‌రూం గల పడకగదిని ఏర్పాటు చేసుకోమని నేను చెబుతా.

పటము 4



4వ పటము : 4వ పటము యందలి నమూనా పడకగదికి నైఋతి భాగమున బాత్‌రూం ఉన్నది. ఈ విధంగా నైఋతి భాగంలో నీళ్ళు పోవడానికి గుంత ఉండడం తప్పు కదా. ఎంత కాదనుకున్నా చిన్నపాటి గుంత అయిననూ బాత్‌రూంలో ఉంటుంది. ఈ దోషము కూడా మీకు వద్దు. అద్భుతమైన ఫలితముల నిచ్చే రెండు బాత్‌రూంలు గల పడకగది నమూనా పటములను మీకు తెలుపుతాను. ఆ విధంగా మీరు నిర్మించుకోండి. పడకగదిలో ఈశాన్యము పెరగడం శుభకరము.

పటము 5




పటము 6




పై 5,6 పటముల యందు చూపించిన నమూనా బాత్‌రూం గల బెడ్‌రూం లను గమనించండి. 5వ పటమునకు ఉత్తర ఈశాన్యము పెరిగినది. 6వ పటమునకు తూర్పు ఈశాన్యము పెరిగినది. ఈ రెండూ నమూనా పటముల నిర్మాణము చేసుకోవడం వల్ల బ్రహ్మాండమైన ఫలితములను మీరు పొందవచ్చును. 5వ పటము బెడ్‌రూంను తూర్పు, పడమర తక్కువుండి, ఉత్తరము, దక్షిణము ఎక్కువ గల గృహమునకు బాగా సరిపోతుంది.

## మాస్టర్ బెడ్‌రూం

ఇంతకు ముందు మనము బెడ్‌రూంలో బాత్‌రూంలు నిర్మించుకొనే విధానమును స్వల్పముగా తెలుసుకున్నాము. ఇప్పుడు కాస్త వివరముగా మాస్టర్ బెడ్‌రూం గురించి తెలుసుకుందాము. బెడ్‌రూం యందే బాత్‌రూం ఉండడమును మాస్టర్ బెడ్‌రూం అంటారు. గృహస్థులు ఎటు తిరిగి వచ్చిననూ రాత్రి పడుకొనేందుకు బెడ్‌రూంకు చేరుకుంటారు. దినముకు 24 గంటలు. ఈ 24 గంటలలో ఎక్కువ సమయము ఎవరైనా గడిపేది బెడ్‌రూం యందే కదా. ఈ గది యందు వాస్తు సరిగా లేకపోతే గృహస్థుని జీవితంపై దాని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే పేరు పొందిన ఎందరో వాస్తు శాస్త్రవేత్తలు ముందుగా గృహస్థుల బెడ్‌రూంను గమనిస్తారు.

ప్రస్తుతము మనము గృహము యందు గల బెడ్‌రూంలు మరియు బాత్‌రూం గురించి మాత్రమే చర్చించుకుంటున్నాము.




పై పటమును గమనించండి. బెడ్‌రూం యందు బాత్ రూం ఈశాన్యమునకు గలదు. పై బెడ్‌రూంనకు తూర్పు మరియు ఉత్తరములను చూపించలేదు. కారణం గృహము ఉంటుంది. కానీ దక్షిణము మరియు పడమర దిక్కులను చూపించడమైనది. ఇకపై అన్ని బాత్‌రూం నమూనాలకు పై భాగము తూర్పు అనియు మరియు క్రింది భాగము పడమర అని భావించవలెను. గళ్ళ ప్రాంతమును బాత్‌రూంగా భావించ వలెను.






1వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూం యందు ఈశాన్య భాగములో ఉంది. చండాల మైనది.

2వనెంబరు బాత్‌రూంవల్ల బెడ్‌రూం దక్షిణ నైఋతి పెరిగినది. మంచిది కాదు.

3వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు మొత్తం తూర్పు ఆక్రమించినది. కీడు కాదు.అయితే ఈశాన్యం పెంచుకోవలనుకున్నప్పుడు ఇటువంటి బాత్‌రూం వల్ల ఏం ప్రయోజనము ఉంటుంది.

4వనెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు దక్షిణములో గలదు. ప్రయోజనంలేదు.

5వనెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు పశ్చిమములోకలదు. ప్రయోజనం లేదు.

6వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు ఉత్తరములో కలదు. ప్రయోజనం లేదు.

7వ నెంబరు బాత్‌రూం గృహము పారుదప్పి బెడ్‌రూంకు నైఋతిలో కలదు. చండాలము.

8వ నెంబరు బాత్‌రూం గృహము పారుదప్పి ఉన్నది. పనికిరాదు.

9వ నెంబరు బాత్‌రూం గృహము పారుదప్పి ఉన్నది. పనికిరాదు.

10వ నెంబరు బాత్‌రూం గృహము పారుదప్పి ఉన్నది. ప్రయోజనం లేదు.

11వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు ఆగ్నేయమున కలదు. కానీ బెడ్‌రూంలో ఈశాన్యము ను పెంచలేదు. తూర్పున మిగిలిన గృహం ఉంటుంది, దోషం చాలా తక్కువ. అయినా నేను దీనిని పూర్తిగా ఒప్పుకోను.

12వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు వాయువ్యమున కలదు. కానీ బెడ్‌రూంలో ఈశాన్యమును పెంచలేదు. తూర్పున మిగిలిన గృహం ఉంటుంది, దోషం చాలా తక్కువ.

13వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు తూర్పు ఈశాన్యమున కలదు. మిగిలిన గృహములోనే బాత్‌రూం వచ్చినది. నేల భాగం తగ్గితే మంచిది.

14వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంకు ఉత్తర ఈశాన్యమున కలదు. మిగిలిన గృహములోనే బాత్‌రూం వచ్చినది. నేల భాగం తగ్గితే మంచిది.

15వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంలో దక్షిణ నైఋతిలో వచ్చినది. ఈ మధ్యన చాలామంది ఇలా కూడా కట్టుకుంటున్నారు. ప్రయోజనంలేదు. బెడ్‌రూం ఫ్లోరింగ్‌కన్నా బాత్‌రూం ఫ్లోరింగ్ ఎత్తుగా ఉంటే ఫర్వాలేదు. కట్టుకోవచ్చు.

16వ నెంబరు బాత్‌రూం బెడ్‌రూంలో పశ్చిమ నైఋతిలో వచ్చినది. ఈ మధ్యన చాలామంది ఇలా కూడా కట్టుకుంటున్నారు. ప్రయోజనంలేదు. బెడ్‌రూం ఫ్లోరింగ్‌కన్నా బాత్‌రూం ఫ్లోరింగ్ ఎత్తుగా ఉంటే ఫర్వాలేదు. కట్టుకోవచ్చు.

17. బాత్‌రూం వాయవ్యంలో వచ్చుగదికి నైఋతి పెరిగింది. తప్పు.

**ఇప్పుడు అత్యుత్తమమైన బాత్‌రూంలను ఎలా నిర్మించుకోవాలో తెలుసుకుందాము.**




పై పటములో బెడ్‌రూంకు బాత్‌రూం ఆగ్నేయమున వచ్చి ఈశాన్యమును పెంచినది. మహోన్నతమైన ఫలితములనిచ్చే మాస్టర్ బెడ్‌రూం ప్లాను ఇది.



పై పటములో బెడ్‌రూంకు బాత్‌రూం వాయువ్యమున వచ్చి ఈశాన్యమును పెంచినది. ఇది కూడా మహోన్నతమైన ఫలితములనిచ్చే మాస్టర్ బెడ్‌రూం ప్లాను.

18, 19 నెంబర్లు గల బెడ్‌రూంల వల్ల ఈశాన్యము పెరిగి గృహస్థులకు అనేక విధాల సహాయం చేయును.

## స్టోర్ రూం

స్టోర్‌రూంనే సామాన్ల గది అని కూడా అంటారు. ఈ స్టోర్ రూంను నైఋతి భాగంలో ఉంచుకోవడం శ్రేష్ఠమైన విధానము. ఒకవేళ నైఋతి భాగంలో ఉంచుకోవడం ఇష్టం లేకపోతే పశ్చిమదిక్కుకు లేదా దక్షిణ దిశకు ఉంచుకోవడం శుభకరము. గృహము యందలి తూర్పు మరియు ఉత్తర గోడలకు ఆనుకొని స్టోర్‌రూంను ఏ పరిస్థితులలోనూ వేసుకోవద్దు.

గృహముయందలి దక్షిణ మరియు పశ్చిమ గోడలకు ఆనుకొని వేసుకున్న స్టోర్ రూంలకు ద్వారమును ఈశాన్య భాగములో ఉంచుకోండి. లోపల ఎన్ని అరలైననూ లేదా అటకలైననూ నిర్మించుకోవచ్చును.

ఈ స్టోర్ రూంను కిటికీలు లేకుండా వేసుకోవడం మంచిది. వెంటిలేటర్ వేసుకోవాలి. కాస్తైనా గాలి ఆడుతుండాలి. స్టోర్‌రూంకు కొలతలతో పనిలేదు.

## అండర్ గ్రౌండ్

ఏదో పూర్వ కాలంలో అండర్‌గ్రౌండ్‌లను నిర్మించుకొనేవారు. అది రాజులు రాజ భవనాలకు, కొన్ని కారణాల వల్ల అండర్‌గ్రౌండ్‌లను ఏర్పాటు చేసుకొనేవారు. ఈ కాలంలో అండర్‌గ్రౌండ్ వేసుకోవడం చాలా తక్కువ. ఇప్పటి వరకు నేను ఒక్క ఇంటికి మాత్రమే గృహస్థుడు అడిగినందువల్ల అండర్‌గ్రౌండ్‌కు ప్లాన్ వేయడం జరిగినది.

ఈ అండర్‌గ్రౌండ్ ఎప్పటికీ గృహము లోపల ఈశాన్య భాగములో ఉండాలి. గృహమును నాలుగు భాగములు చేసుకొని ఈశాన్య భాగములో అండర్ గ్రౌండ్‌ను నిర్మించుకొనవలెను. ఈ అండర్‌గ్రౌండ్‌ల నిర్మాణంను చాలా జాగ్రత్తగా వేసుకోవాలి. గృహములో ఎంత ఈశాన్య భాగములో అండర్‌గ్రౌండ్ వేసుకున్ననూ గృహమునకు ప్రహరీలో తూర్పు మరియు ఉత్తరముల యందు ఎక్కువ ఖాళీ స్థలమున్నచో వ్యతిరేక ఫలితములు ఇచ్చును.

ఒకవేళ తూర్పు ఉత్తరముల యందు ఎక్కువ ఖాళీ స్థలము లేకుండా ఉన్నట్లయితే అండర్‌గ్రౌండ్‌ను వేసుకోవచ్చును. అయితే ఇటువంటి గృహములకు ఒకవేళ తూర్పు మరియు ఉత్తర ఖాళీ స్థలములు ఉండి కొనే అవకాశం వచ్చినప్పుడు అవి కొని కలుపుకున్నచో గృహములో వేసుకున్న అండర్‌గ్రౌండ్ నీచమై అనేక బాధలకు గృహస్థుని గురిచేయును. ముఖ్యంగా తూర్పు మరియు ఉత్తరం ఖాళీ స్థలము లేకుండా, ఉన్న స్థలమంతయూ గృహమైనప్పుడు, అన్నిటికంటే ముఖ్యంగా ఖాళీ స్థలములు లేని ఇళ్ళ సముదాయములలో ఇల్లు అయినప్పుడు అటువంటి ఇంటికి ఈ అండర్‌గ్రౌండ్‌ను ఈశాన్య భాగములో వేసుకున్నచో బ్రహ్మాండమైన ఫలము లభించును.




పై పటములో చూపినట్లు గీతలు గీసిన ప్రాంతమైన ఈశాన్య భాగములో అండర్‌గ్రౌండ్‌ను నిర్మించుకోవచ్చును. ఈ అండర్‌గ్రౌండ్‌కు మెట్లను నైఋతిలో మరియు ఈశాన్య భాగములో లేకుండా చూసుకోవాలి.

పదివేల ఇళ్ళకు ఒక్కరు కూడాను అండర్‌గ్రౌండ్‌లు కావాలని అడిగిన వారు లేరు. అయిననూ ఎవరికైనా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో అండర్ గ్రౌండ్ నిర్మాణము చూపించడం జరిగినది.

## ఇంటిలో హెచ్చు తగ్గులు

గ్రామములోని ఇళ్ళు తప్పితే ఇంటి యందు ఎవరూ హెచ్చు తగ్గులుగా గృహమును నిర్మించుకోరు. కొన్ని పరిస్థితుల దృష్ట్యా గ్రామములలో ఇంటి యందు హెచ్చు తగ్గులు ఉండవలసిన అవసరం ఉంటుంది. అయితే ఇప్పటి కాలంలో గృహముల యందు కూడానూ ఫ్లోరింగ్‌ను హెచ్చు తగ్గులతో నిర్మించు కుంటున్నారు.

గృహమునకు వాస్తురీత్యా ఇంకాస్త బలము ఉండాలంటే పశ్చిమ, నైఋతి, దక్షిణముల యందు ఫ్లోరింగ్‌ను ఎత్తు చేసుకొని తూర్పు, ఉత్తర, ఈశాన్యముల యందు పల్లము చేసుకోవడం మంచిది.

## ఇండోర్ ప్లాంట్స్ (ఇంటిలో మొక్కలు)

నేనున్న ఇంటిలో 30 ఇండోర్ ప్లాంట్స్ ఉంచుకున్నాను. ఒక ఈశాన్య భాగములో తప్ప గృహము యందు ఇండోర్ ప్లాంట్స్‌ను ఎక్కడైననూ ఉంచుకోవచ్చును. తూర్పు మరియు ఉత్తర గోడలకు తగుల కుండా ఉంచుకోండి. వీటికి నీళ్లు పోయడం ఇతరత్రా మెయింటెనెన్స్ కష్టమని చాలామంది ఇండోర్ ప్లాంట్స్‌పై శ్రద్ధ చూపరు. అయితే పట్టణాలు, నగరాల యందు చెట్లు పెంచుకొనే స్థలము లేనందువల్ల ఇండోర్ ప్లాంట్స్‌ను పెంచుకుంటుంటారు.

దక్షిణ, పశ్చిమ, నైఋతి భాగముల యందు ఎక్కువగా ఇండోర్ ప్లాంట్స్‌ను ఉంచుకోండి. ఇండోర్ ప్లాంట్స్‌ను దక్షిణ, నైఋతి, పశ్చిమ గోడలకు తగులుతూ లేదా ఆనుకొని ఉండవచ్చును.

## టి.వి.లు, కంప్యూటర్‌లు ఎక్కడ ఉంచుకోవాలి

గృహముయందు పూర్వము రేడియోలను ఒక టేబులుపై ఉంచి బాగా డెకరేట్ చేసుకొనేవారు. పెద్ద పెద్ద రేడియోలు చాలా గృహముల యందు ఉండేవి. రేడియోల కొరకు ఇంటియందు యాంటెన్నా వేసుకొనేవారు. అన్ని పనులు చేసుకుంటూ రేడియోలో ప్రోగ్రాములు వినేవారు. దినాలు బాగా సరదాగా గడిచేవి. రాత్రి 9.30 లేదా 10 గంటలకంతా ప్రోగ్రాములన్నీ ముగిసేవి. ఎక్కువ సమయం రాత్రిళ్ళు మేలుకొనే అవకాశం ఉండేది కాదు. కంటినిండా నిద్ర లభించేది. ఉదయము సూర్యోదయాత్ పూర్వమే నిద్రలేచేవారు. దినమంతయూ పనులు ఇతర కార్యక్రమములన్నియూ బాగా గడిచేవి. నిద్ర లేమి ఉండేది కాదు. ఆదివారం ఆదివారం కొన్ని రేడియో

స్టేషనుల వారు సినిమాలను వినిపించే వారు. కుటుంబ సభ్యులందరూ సినిమాలను వినుకుంటూ ఆనందించేవారు.

ఆ దినాలే వేరు, ఆ సంతోషమే వేరు.

ఎక్కడి నుండి వచ్చిందో ఈ పాడు టి.వి. మనశ్శాంతి లేకుండా చేస్తున్నది. ఈ టి.వీ. వచ్చాక చాలదని తలకు రోకటి పోటులా కేబుల్ టీ.వీ. ప్రసారాలు రావడం మొదలయ్యాయి. దీనితో మనిషి మనస్తత్త్వమే మారుతూ వచ్చినది. రేడియో అయితే పనులు చేసుకుంటూ వినవచ్చు. ఏ పనికీ ఆటంకం కాదు. అదే టీ.వీ. అయితే ! దాని ముందే కూర్చోవాలి. అన్ని పనులూ హాంఫట్. ప్రతి ఒక్క పనికీ వాయిదా వేసుకోవడం. ఇది సరిపోదన్నట్లు సుత్తి ప్రోగ్రాములు చూశామని, తలనొప్పిస్తోందని అమృతాంజనమును డబ్బాలకు డబ్బాలు నుదిటిపై దబాయించి తిక్కడం, బ్రహ్మ రాతలు చెదిరేలా, రక్తం వచ్చేలా బరా బరా తిక్కు కోవడం.

శుభామా అని పెళ్ళికి పిలువడానికి, ఉబుసుపోక మాట్లాడడానికి ఇతరులు ఎవరైనా వచ్చారో చచ్చారన్నమాటే. వారిని కొరకొరా చూడడం, గుడ్లురిమేలా కళ్ళు ఇంత లావుచేసుకొని ఉద్రేకంగా చూడడం, మాట మాటకు విసుక్కోవడం, లేచి వెళ్ళండని చెప్పలేక విసుగును ప్రదర్శించడం లేదా టీ.వీ.లో వారి జీవిత చరిత్ర ప్రసారమవుతున్నట్లుగా అతుక్కుపోయి చూడడం, పాపం వచ్చినవారు కక్కలేక, మింగలేక పెళ్ళి ముహూర్తం ఫలానా సమయమని, వారు చెప్పడం, అంతరంగాలు కాసేపటికి ప్రసారమవుతాయని వీరు చెప్పడం, రిసెప్షన్‌కు రమ్మని వారు చెప్పడము, ఆ సమయంలో చక్రవాకం ఉంటుందని వీరు చెప్పడం, ఏడుపు ముఖముతో వచ్చిన వారు ఎప్పుడు జారుకుందామా అని చూస్తుంటారు. ఒకవేళ పొరపాటున వచ్చినవారు ఏదైనా సీరియల్ పేరు ఎత్తారో వాళ్ళు ముండమోసినట్లే. ఇక వీరు వారిని వదులుతారా! ఆ సీరియల్ ఎప్పుడు తీసిందీ, అందులోని పాత్రలు ఏ వారంలో ఏమేమి చేసిందీ, ముగింపు ఎట్లుంటుందో ఊహించి చెప్పడం, ఈ సోదతో వారి జేజి నాయన కనిపించేలాగా గ్రంధావిష్కరణ లాంటి ఉపన్యాసాలతో ఊదర గొడతారు.

పాపం ఆ వచ్చినవారికి ఏం తెలుసు కచ్చితముగా కోడి కూసే సమయానికి టీ.వీ. పెట్టుకొని, దొంగల వ్యాపార సమయానికి టీ.వీ.లు ఆఫ్ చేస్తారని. ఠంచనుగా ఉదయము ఐదో, ఐదున్నరకో లేదా ఆరింటికో మొదలవుతుంది. తిరిగి అర్ధరాత్రి 12.00 తరువాతనే కట్టివేయబడుతుంది.

టీ.వీ..... మనుషులలో మమతలను చంపింది. ఆరోగ్యాన్నిచ్చే వ్యాయామమైన ఇతరుల ఇంటికి వెళ్ళడం, ఇతర ప్రాంతాలకు వెళ్ళడం లాంటి పనులన్నింటినీ ఆపింది. ఎన్నో సరదాలను నాశనం చేసింది. నిద్రలేమి, విసుగు, కోపాన్ని ఎక్కువ చేసింది. అసహనము ఎక్కువైంది. ఎక్కడ పనులు అక్కడ ఆగిపోతున్నాయి. టీ.వీ. చూడడం ద్వారా ఎక్స్‌ట్రాగా ఒకఫ్యాన్‌ను వేసుకోవడం, ఒక బల్బును వెలిగించు కోవడం చేసి ఎక్కువ కరెంట్ బిల్ వచ్చేలా చేయడం. పిల్లల చదువును సర్వనాశనం చేస్తోంది. స్కూళ్ళు, ట్యూషన్‌లు అయిపోగానే పిల్లలుహాయిగా ఇంటి బయట అందరూ కలిసి ఆడుకొనేవారు. (ఇప్పుడు కర్ఫ్యూ విధించినట్లుగా వీధులన్నీ నిర్మానుష్యంగా ఉంటున్నాయి)

అమృతాంజనము, ఝండూబామ్‌ల వారికి వ్యాపార అభివృద్ధి చేసింది. బ్లాక్& వైట్ టీ.వీ.లను కలర్ టీ.వీ.లుగా మార్చుకోవడంతో జేబులకు చిల్లులు పెట్టింది. పైగా టీ.వీ.లో ప్రోగ్రాముల పేరు చెప్పి ఫోన్ చేస్తే ఉంగరాలిస్తాం, చీరలిస్తాం, నగలిస్తాం, ప్యాంట్లు , షర్ట్లు ఇస్తాం, డ్రాయర్లు, బనీన్‌లు ఇస్తాం అని ఆశపెట్టి ఫోన్‌బిల్లులతో వాయగొడుతోంది. ఇంకేముంది అమ్మలక్కలందరూ ఈ ప్రోగ్రాము లొచ్చాయంటే పక్కన చీపురు,

ఫోను ఉంచుకొని టీ.వీ.ని గుడ్లు పేలిపోయేలా చూస్తుంటారు. చీపురేమో భర్త మాట్లాడితే కొట్టేందుకు, ఫోనేమో ఉంగరాలు, చీరలు, నగలు, ప్యాంట్లు, షర్ట్లు, డ్రాయర్లు, బనీన్‌లు కొరకు. అప్పుడు వారిని బాగా చూడండి. చెవులు పిరమిడ్‌లా నిక్కబొడుచుకొని పైకి నిఠారుగా ఉంటాయి. ముఖమంతా కందిపోయి ఎర్రగా ఉంటుంది. మాట్లాడితే రక్కుతారో, బరుకుతారో లేదా ఎప్పుడూ వినని బూతులు తిడ్తారో తెలియదు. ఎందుకైనా మంచిది. బ్రతుకు జీవుడా అనుకుంటూ స్నేహితులతో కలిసి హోటలుకు వెళ్ళడం శ్రేయస్కరమని మగాళ్ళు బయటకు వెళుతుంటారు.

ఈ మధ్యలో ఆడవారికి తోడు మగవారు కూడా తగుదునమ్మా అంటూ టీ.వీలకు అతుక్కోవడం చేస్తున్నారు. టీలు, కాఫీలు తాగడం, జస్ట్ ఇప్పుడే యుద్ధంలో పాకిస్తాన్‌ను ఓడించినంత ఫీలై విశ్రాంతి కొరకు సిగరెట్, బీడీలు దమ్ముల కింద దమ్ములు లాగుతుంటారు. అప్పుడప్పుడు వీరికి అగ్గిపెట్టెలు కూడా అయిపోతూ ఉంటాయి. ఇక బీడీలు, సిగరెట్ల సంగతి బాబోయ్ నేనెలా చెప్పగలను. సందు చివరి కిళ్ళీ కొట్టువాడు వాడి బిడ్డ పెళ్ళే చేసేస్తాడంట.

ఇంతలా మనిషిని అతలాకుతలానికి గురిచేస్తున్న టీ.వీ.ని వాస్తురీత్యా గృహములో ఒక ముఖ్యమైన స్థానంలో ఉంచుకోవచ్చు. ఈ ముఖ్యమైన స్థానంలో ఉంచడం వల్ల పై చెప్పుకున్న ఏ సమస్యల వల్లా మీరు బాధపడరు. అదియే స్టోర్ రూం.

టీ.వీ.ని కట్టకట్టి స్టోర్‌రూంలో ఉంచుకోవడమే సరైన పద్ధతి. మీరు ఆరోగ్యంగా ఉంటారు. జేబులో డబ్బు ఖర్చుకాదు. సుఖ నిద్ర, ప్రేమ, విశ్వాసాలతో కుటుంబ సభ్యులు ఉండడం, సరదాగా బయటకు షికారుకు వెళ్ళి రావడం, వచ్చిన వారితో తృప్తిగా మాట్లాడడం జరుగుతుంది.

మీరు నమ్మండి, నమ్మకపొండి నేను వారానికి కేవలం ఒకటిన్నరగంట మాత్రమే టీ.వీ.ని చూస్తాను. ఈటీవీలో ఆదివారం ఉదయం వచ్చే శ్రీభాగవతం, ఆదివారం సాయంత్రం జెమినీ టీ.వీ.లో వచ్చే అమృతం. ఈ రెండూ ప్రసారమయ్యే సమయం తప్ప మిగతా సమయాలలో ఎప్పుడూ టీ.వీ.ని ఆన్ చేయడం ఉండదు. అదృష్టవశాత్తూ, నా కుటుంబ సభ్యులకు కూడాను నా పద్ధతే ఇష్టము, పాటిస్తున్నారు.

వాస్తురీత్యా టీ.వీ.కు స్థలంను చూపించని దానికి నాపై కోపము వచ్చిననూ ఫర్వాలేదు. నన్ను ఏమనుకున్నా తొందరలేదు. అది ఒక ఇడియట్ బాక్స్. డస్ట్ బిన్ బదులుగా వాడవలసిన డబ్బా.

ఇంతలా అన్నానని నన్ను తిట్టుకోకుండా నా భావమును గమనించండి. మీ కళ్ళు దెబ్బతింటాయి. మీ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఎన్నో విషయాలలో ఇబ్బందులు వస్తాయి. అందుకోసమే ఇంతగా టీ.వీ.ల గురించి చెప్పడమైనది.

అమెరికాయందలి చిన్నపిల్లలు చూసే నికోలడియన్ అనే టీ.వీ. ప్రోగ్రామ్ వారు నెలలో ఒకరోజు మొత్తం టీ.వీ. ప్రసారాలను ఆపివేస్తారు. ఎందుకో తెలుసా! పిల్లలు ఆడుకోవాలని. ఇదే జ్ఞానము అన్ని టీ.వీ. సంస్థలకు పాకి వారానికి ఒక్కరోజు మొత్తము ప్రసారాలను ఆపితే ప్రజలు బాగుపడతారు. పుస్తక రూపకంగా అన్ని టీ.వీ. సంస్థలకు ఇది నా విజ్ఞప్తి.

కంప్యూటర్లు :

కంప్యూటర్ మానిటర్ ఉత్తర ముఖము చూడకుండా గృహములో కంప్యూటర్‌ను ఉంచుకోవాలి. గృహము యందు తూర్పు మరియు ఉత్తర గోడలకు కంప్యూటర్ టేబుల్ తగలరాదు. దక్షిణ మరియు పశ్చిమ గోడలకు కంప్యూటర్ టేబుల్ తగలవచ్చును. దక్షిణ గోడకు కంప్యూటర్ టేబుల్ తగులుతుంది గానీ కంప్యూటర్ మానిటర్ మాత్రం పశ్చిమానికి లేదా తూర్పుకు ఉంటుంది.

ఈశాన్యము గదిలో ఈశాన్యం తప్ప గృహములో ఎక్కడైననూ కంప్యూటర్‌ను ఉంచుకోవచ్చు. అట్లని వంటగదిలో కంప్యూటర్ ఉంచుకుంటే దానిపై చారు, పప్పు మీ ఇంట్లో ఆడవారు వేస్తారు జాగ్రత్త.

## ఫ్రిడ్జ్ ఎక్కడుండాలి

ఆగ్నేయ భాగంలో వంట గదికి బయట వాయువ్య మూలన అడ్డు లేకుండగా ఏర్పాటు చేసుకోవచ్చు. లేదా వంటగదిలో పశ్చిమ భాగముయందు అరుగులు పోను మిగిలిన వాయువ్య భాగములో ఫ్రిడ్జ్‌ను నిరభ్యంతరంగా పెట్టు కోవచ్చు.

వాయువ్య భాగంలో వంట గది ఉన్నవారు వంటగదికి బయట ఆగ్నేయ మూలన ఫ్రిడ్జ్‌ను ఉంచుకోవాలి. అంతేగాని ఈశాన్య మూల అయిన ఉత్తర గోడకు ఆనించి ఉంచుకోరాదు.

ఒకవేళ ఇంటిలో ఈ ప్రదేశములో ఉంచుకోవడానికి ఇష్టం లేకపోతే గృహములో పశ్చిమ, దక్షిణ గోడకు ఆనించి ఎక్కడైననూ ఉంచుకోండి.

గృహముయందలి ఈశాన్య భాగంలో ఫ్రిడ్జ్‌ను ఉంచరాదు.

ఫ్రిడ్జ్ తలుపును ఉత్తర ముఖంగా లేదా తూర్పు ముఖంగా తెరవాలి. అప్పుడు మన ముఖము దక్షిణమునకు లేదా పశ్చిమమునకు తిరిగి ఉంటుంది.

## సేఫ్ లేదా నగదు బీరువాలు

పేరులోనే సేఫ్ ఉన్నది. అనగా భద్రంగా ఉండాలి. సాధ్యమైనంతవరకు నైఋతి గదిలోనే సేఫ్‌ను ఉంచుకోవాలి. ఒకవేళ నైఋతి గదిలో ఉంచడానికి అనుకూలము లేకపోతే దక్షిణ లేదా పశ్చిమ గదుల యందలి నైఋతి భాగంలో ఉంచుకోవడము సర్వదా శ్రేయస్కరము.

ఈ సేఫ్‌ను తెరవడం తూర్పుకు లేదా ఉత్తరమునకు మాత్రమే ఉండాలి. అనగా మనము సేఫ్‌ను తెరుచునప్పుడు పడమర లేదా దక్షిణముకు ముఖము చేస్తూ ఉంటాము.

మీ సేఫ్ నైఋతి గదియందు నైఋతి భాగములో ఉన్నచో చిన్నపాటి అరుగును కట్టి సేఫ్‌ను ఉంచుకోవడం శ్రేయస్కరము.

## అటకలు, కప్‌బోర్డ్స్

గృహములో అటకలను పశ్చిమ, నైఋతి, దక్షిణ గదులలో తూర్పు, ఉత్తర భాగములు వదిలి వేసుకోవచ్చును. వీటికి కప్‌బోర్డ్స్‌ను కూడా బిగించుకోవచ్చును. ఒకవేళ నైఋతి గదిలో తూర్పుకు అటకలు వేసుకోవాల్సి వస్తే ఈశాన్య భాగమును వదిలివేసుకోవాలి. అలాగే ఉత్తరపు గోడకు అటకను వేసుకోవాల్సి వస్తే ఈశాన్యమును వదిలి వేసుకోవాలి. ముఖ్య విషయమేమనగా తూర్పు లేదా ఉత్తరము యందు అట కలు వేసుకున్నచో తప్పనిసరిగా

పశ్చిమ, నైఋతి, దక్షిణములయందు అటకలు ఉండితీరాలి.

అలాకాక గోడలోకే కప్‌బోర్డ్స్ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ఏ దిశకైననూ వేసుకోవచ్చు.

ఈశాన్యము గదికి మాత్రం అటకలు వేసుకోవద్దు. ఒకవేళ తప్పనిసరిగా ఈశాన్యం గదిలో అటకలు వేసుకోవాల్సి వస్తే తూర్పు ఉత్తర గోడలను మినహాయించి పశ్చిమ, దక్షిణ, నైఋతిలకు వేసుకోవాలి. ఈశాన్యం గదిలో ఎటువంటి పరిస్థితిలోను పశ్చిమ, దక్షిణ, నైఋతిలకు అటకలు లేకుండా తూర్పు లేదా ఉత్తరమునకు అటకలు ఉన్నచో కాని పనులతో బాధపడడం, అడ్డంకులు, మానసిక క్షోభ, ఇతరులతో మాట పడటాలు, దరిద్రమును అనుభవించవలసి వస్తుంది. ఒకవేళ గోడలోకే కప్‌బోర్డ్ వచ్చేలాగైతే ఎక్కడైనా వేసుకోవచ్చు.

## తులసి

హిందువులకు తులసి ఆరాధ్య మొక్క. శ్రీకృష్ణునికి తులసి ఎంతో ప్రీతి పాత్రము. ఈశ్వరునికి బిల్వపత్రముతో ఎలా అయితే సమర్పించి పూజించుకుంటారో అలాగే శ్రీకృష్ణునికి తులసిని సమర్పించి పూజిస్తారు.

తులసి మొక్కే కదా అని తీసివేయరాదు. దీని విలువ పూర్వీకులు లేదా పీఠాధిపతులు అత్యంత వివరముగా బోధించగలరు. పూర్వ కాలములో కొన్ని గృహముల వారికి కీడు చేసారని తలచినప్పుడు ముందుగా గృహము యందు గల తులసిని గమనిస్తారట. తులసి బాగుంటే ఇంటి యందు కీడు జరుగలేదని, తులసి వాడిపోయి రాలిపోయి ఉంటే ఇంట కీడు జరగడానికి కీడు జరగడానికి అవకాశం ఉందని నమ్మేవారట. పేరు చెప్పడానికి ఇష్టం లేదు గాని, హిందూ మతంలో ఒక కులం వారు తులసి లేనిదే ఇంటి యందు నివాసముండరు. ఒకవేళ గృహము యందు తులసి వాడిపోయి ఉంటే వారింటి ఆడవారు అన్ని పనులను పక్కనబెట్టి ముందుగా తులసిని ఏర్పాటు చేసుకుంటారు. దురదృష్టవశాత్తూ కొన్ని ఇళ్ళ యందు తులసిని పెంచుకోరు. ఇది చాలా తప్పు. ఒకవేళ మీ గృహము యందు తులసి లేకపోతే తక్షణమే వెళ్ళి తులసి మొక్కను నాటుకోండి. ఆరోగ్య రీత్యా కూడా తులసి చాలా మంచిది. విశిష్టమైన గుణములు కలది. చివరికి తులసి గాలి సోకితేనే మంచి జరుగుతుందని శాస్త్రము కూడా నిరూపించినది. ఇటువంటి బృహత్తర శక్తి గల తులసిని ప్రతి దినము నీరు పోసి పూజించండి. తులసికి పూజ చేసే రెండు నిముషాలు, తులసి ప్రక్క ఉన్నందువల్ల ఎంతో మంచిదని శాస్త్రవేత్తలు కూడా అభిప్రాయపడ్డారు. అనాది కాలం నుండే మన ఋషులు, పూర్వీకులు ఈ విషయాలను స్పష్టంగా తెలిపియున్నారు.

తులసిని వాస్తురీత్యా ఒక్క ఈశాన్యములో తప్ప గృహము యందు ఎక్కడైనా ఉంచుకోవచ్చును. విధానమేమంటే తులసిని బృందావనములో నాటుకొని చుట్టూ ప్రదక్షిణ వచ్చు లాగున చేసుకోవడం ప్రశస్థము.

బృందావనము గల తులసిని గృహమునకు పశ్చిమము లేదా దక్షిణము యందు ఉంచుకోవడం చాలా మంచిది.

## కిటికీలు

నడకలేకుండుగా వెలుతురు, గాలి రావడానికి మానవుడు ఏర్పాటు చేసుకున్న మార్గము, విధానమునకు కిటికీ అని పేరు పెట్టుకున్నాము. గృహమునకు ఈ కిటికీలవల్ల ఎంతో ఉపయోగముంది. ఎప్పుడూ ద్వారములు తెరుచుకొని కూర్చో లేము. దొంగల భయము, కోతుల భయము, అన్యులు వస్తారని ఆలోచన.

అదే కిటికీ అయితే ఐరన్‌గ్రిల్ ఉంటుంది కాబట్టి కోతులు రావు, దొంగలు రావడానికి కష్టము, అన్యులు అసలుకే రాలేరు. ఇక పిల్ల గాలులు, చల్లటిగాలికి, వెలుతురుకు ఢోకా ఉండదు.

పూర్వం ఋషులు కిటికీల విషయంలోకూడా ఓ విధానమును రూపొందిం చారు. కాలము మారినది. తద్వారా ఎన్నో మార్పులు సమాజములో ఏర్పడ్డాయి. నవీన వాస్తు సిద్ధాంతము తయారైనది. కిటికీలు మరియు వాటి స్థానములు కాస్తంత మార్పులు కూడా జరుగుతూ వచ్చాయి.

సూక్ష్మంగా కొన్ని ముఖ్యమైన విషయాలు మీకు తెలుపుతాను. మీ గృహమునకు ఈ విధానమును పాటించినచో మంచి మార్పులు సంభవిస్తాయి. అభివృద్ధి అనేది ఈశాన్య భాగము నుండి వస్తుంది. పుట్టుకకు, జననానికి అభివృద్ధికి, ఐశ్వర్యమునకు ఈ ఈశాన్యము పునాది. ఎంత తెరిపిగా ఎక్కువ బరువు లేకుండుగా వెలుతురు గాలితో కూడిన ఈశాన్య భాగము ఏ గృహమున కైతే ఉండునో, ఆ గృహముయందు తప్పకుండా ధనవృద్ధి, పిల్లలకు చదువులో అభివృద్ధి, ఇంట వారికి అన్ని పనుల యందు అనుకూలములు, ఆరోగ్యము, ఆనందము, దైవ భక్తి, పాప చింతన ఇత్యాది సుగుణములు అలవడును.

ఈశాన్య భాగముయందు గోడలతో కూడిన గది ఎక్కువ బరువుగా ఉంటుంది. అదే ఈశాన్యము యందు కిటికీలు ఎక్కువ ఏర్పాటు చేసుకుంటే గోడల బరువు తగ్గుతుంది. పైగా గాలి, వెలుతురు ఈశాన్య భాగం నుండి వెల్లువలా ధనము, ఐశ్వర్యములతో పాటు లోనకు వస్తుంది. మీకు ఒక ప్లానును తెలుపుతాను. అందు మీరు కిటికీల స్థానమును చూచి గుర్తుంచుకోవడం మేలు.

నైఋతియందు ఎక్కువ కిటికీలు ఉన్న కుటుంబములోని జనులకు భయము, అభద్రతాభావము, అనుమానములు అధికంగా ఉండుట, పనుల యందు ఒత్తిడి, కాని పనులకోసం పోరాటం, నిద్రలేమి, మజ్జుగాఉండడం, వళ్ళుబరు ఇతరత్రా బాధలు.




పై పటమును గమనించండి. ఉత్తర, ఈశాన్య, తూర్పు భాగములలో ఎక్కువ కిటికీలు అదీయునూ విశాలమైన కిటికీలు ఉండడం గమనించండి. (ద్వారములు పోను కిటికీలు రావలయును) ఇక ఇంటియందు ఏ భాగములందు కూడానూ ఇంత పెద్ద కిటికీలు లేవు. పశ్చిమ భాగము హద్దు చేసి నిర్మాణము చేసుకొని ఉంటే అప్పుడు పశ్చిమ గోడకు కిటికీలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉండదు. తూర్పు ఆగ్నేయం కిటికీ ఉంచుకోండి. ఉత్తర వాయువ్యము తలుపులు ఉండరాదు. అలాగని కిటికీ ఉండడం దోషమని అనుకోవద్దు. కిటికీ ఉండడం వలన ఏ దోషమూ లేదు. పశ్చిమ వాయువ్యము కిటికీ ఉంచుకోవడము మంచిదికాదని కొందరు

చెప్తారు. అది తప్పు. ఆరోగ్యరీత్యా కూడా పశ్చిమ వాయువ్యము కిటికీ గృహమునకు ఉండవలెను. సాయంకాలము సూర్య కిరణాలు ఈ పశ్చిమ వాయువ్యం కిటికీ ద్వారా లోనికి రావడం ఆరోగ్య రీత్యా ఉత్తమ ఫలములు ఇస్తుంది. పైగా ధన వృద్ధి ఉంటుంది. వ్యవహార విజయాలు కూడా లభిస్తాయి.

క్రింద పటములోని నాలుగు గృహముల కిటికీల వివరములు :




1. (మొదటి గృహము) ఇది తూర్పు వీధి గల గృహము. ఈ గృహమునకు తూర్పు ఈశాన్యము తలుపులు ఉన్నవి. ఇటువంటి గృహమునకు కుడి, ఎడమల వైపు ఇతరుల గృహములు ఉన్నచో కిటికీలను పటములో చూపిన విధముగా పశ్చిమ వాయువ్యమునకు ఉంచుకోండి. నల్లటి గీతను కిటికీగా భావించండి.

2. (రెండవ గృహము) ఇది పశ్చిమ వీధి గల గృహము. ఈ గృహమునకు పశ్చిమ వాయువ్యమునందు ద్వారాములు ఉన్నవి. అయితే తూర్పు ఈశాన్యము నందు కిటికీ కాకుండా ద్వారమునే తప్పనిసరిగా ఉంచుకోవాలి. ద్వారమునకు అవకాశం లేకపోతే కిటికీనైనా ఏర్పాటు చేసుకోవాలి.

3. (మూడవ గృహము) ఇది ఉత్తర వీధి గల గృహము. ఈ గృహమునకు ఉత్తర ఈశాన్య భాగమునందు ద్వారాములున్న విషయము గమనించండి. దక్షిణ ఆగ్నేయ ద్వారము నిర్మించే అవకాశము లేకపోతే అక్కడ కిటికీని ఏర్పాటు చేసుకోండి.

వాస్తుశాస్త్రంపై ఎన్నో విషయాలను పొందికగా తయారుచేసి అందించినటువంటి **"వాస్తు విశేషాలు"** *e-book* ను కొనండి. అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో అతి స్వల్ప ధరకే అందజేయడమైనది. అతి ముఖ్యమైన విషయాలను పుస్తక రూపకంగా తయారుచేసి అందించినటువంటిది. వాస్తు శాస్త్రంలో ఎన్నో విషయాలను క్లుప్తంగా వివరించి వెలువరించిన పుస్తకం.

– రచయిత : సురేష్ సిద్ధాంతి. ఫోన్ : 98481 14778

4. (నాల్గవ గృహము) ఇది దక్షిణ వీధి గల గృహము. ఈ గృహమునకు దక్షిణ ఆగ్నేయ భాగమునందు ద్వారములుండడం గమనించండి. ఉత్తర ఈశాన్యము నందు కిటికీ కాకుండా తప్పనిసరిగా ద్వారమునే ఉంచుకోవాలి.

చాలామంది గృహమునకు ఇన్ని కిటికీలు ఉండాలి, అన్ని కిటికీలు ఉండాలని శాస్త్రం చెబుతుంటారు. అయితే పూర్వపు కొందరు ఋషులు కూడా కిటికీల గురించి సరైన సంఖ్యను ఏర్పాటు చేయక అనుకూలమైన చోట నైఋతి భాగం వదిలి ఏర్పాటు చేసుకోమని తెలిపియుండిరి.

నవీన వాస్తు పరిశోధన శాస్త్రం కూడానూ కిటికీల విషయంలో ఓ సంఖ్యను సూచించలేదు. కిటికీలు ద్వారము కాదు. కావున నడక రాదు. కాబట్టి ఈ విషయంగా తలలు బద్దలు కొట్టుకోవలసిన అవసరము లేదు. అయితే ఈశాన్య భాగము నందు మాత్రము ఎక్కువ కిటికీలు వచ్చు లాగున ఏర్పాటు చేసుకోండి. తూర్పు, ఉత్తరములకు కూడా సాధ్యమైనంతవరకు ఎక్కువ కిటికీలు ఉండులాగున చూసుకోండి. పడమర, దక్షిణము సాధ్యమైనంత వరకు తక్కువ కిటికీలు ఉండు లాగున జాగ్రత్త పడాలి. గాలి, వెలుతురు అవసరం కాబట్టి నైఋతి భాగంలో ఒకటి లేదా చివరిగా రెండు కిటికీలను మాత్రమే ఏర్పాటు చేసుకోవడం ఉత్తమము. నైఋతి గదికి మూడు కిటికీలు ఉండరాదు. ఒకవేళ తప్పనిసరిగా మూడు కిటికీల అవసరమే ఉంటే ఈశాన్యం గదికి నైఋతి గదికన్నా ఎక్కువ కిటికీలు ఉండేలాగున చూసుకోండి.

ఉత్తరము, ఈశాన్యము, తూర్పులకు పెద్ద (విశాలమైన) కిటికీలను ఏర్పాటు చేసుకోవాలి. దక్షిణము, పశ్చిమము మధ్యస్థ రకంగా ఉన్న కిటికీలను ఏర్పాటు చేసుకోవాలి. నైఋతి యందు మాత్రము చిన్నటి కిటికీలను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమము.

## మరుగుదొడ్లు మరియు గుంతలు

ఈనాడంటే మరుగుదొడ్లు అదే పూర్వకాలమైతే ఉదయం లేవంగానే చెంబు పట్టుకొని ఊరి బయటకు వెళ్ళేవారు. మగవారి పద్ధతి, ఆడవారి పద్ధతి ఇదే. మగవారు ఓ ప్రక్క, ఆడవారు ఓ ప్రక్క వెళ్ళేవారు. ఇదో కట్టడిలా ఏర్పాటు చేసుకొనేవారు. కాలం మారుతూ ఈ విషయంగా కూడానూ ఇంటియందలే టాయిలెట్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇప్పటికీ పల్లెవాసులు మరుగు దొడ్లను ఇంటిలో ఏర్పాటు చేసుకోరు. ఇంటి బయటనే మరుగుదొడ్డిని కట్టుకొని వాడుక సాగిస్తారు.

కచ్చితంగా చెప్పాలంటే ఈ పద్ధతి సరియైనది. పల్లెల్లో అయితే ఎక్కువ స్థలము చిక్కవచ్చునేమో. అదే పట్టణంలో గానీ, నగరాలలో గానీ ఒక మాదిరి ఊరియందలి గానీ పెద్ద పెద్ద స్థలాలు ఉండవు. ఉన్న స్థలంలోనే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి.

ప్రపంచంలోనే అధిక జన సామర్థ్యం గల న్యూయార్కు, టోక్యో లాంటి నగరాల యందు ప్రజలు పాటించే పద్ధతులు ఇంకా చిత్ర విచిత్రముగా ఉంటాయి. మనము నమ్మలేని విధంగా అరేంజిమెంట్స్ చేసుకొని వుంటారు. మన ఇంటి యందు పడక గది, బాత్‌రూము, హాలు, వంటగది, దేవుని గది, యుటిలిటీ రూము అని పనివారు బట్టలు ఉతకడానికి తదితర పనులకు మనము గదులను ఏర్పాటు చేసుకుంటాము. అదే కాస్త స్థలమున్న ధనవంతులు మూడు బెడ్ రూములు, రెండు హాళ్ళు, విశాలమైన వంటగది, ఏ బెడ్‌రూంకు ఆ బాత్‌రూం, పైగా ఇతరులు ఎవరైనా వాడుకోవడానికి వేరుగా ఒక బాత్‌రూం, విశాలంగా గల యుటిలిటీ తదితరముగా గదులు తయారు చేసుకుంటారు. అదే న్యూయార్క్, టోక్యో వంటి నగరాల యందు ఒకటే గదియందే అన్ని ఏర్పాట్లు ఉంటాయి.

మీకో అనుమానం రావచ్చు. స్నానం ఎక్కడ చేయాలి, టాయిలెట్ ఎక్కడ, పడక ఎక్కడ, వంట ఎక్కడ అని.

వీటి కొరకు వీరు కొన్ని పద్ధతులు పాటిస్తారు. మడత పడక గోడకు స్ప్రింగ్ సిస్టమ్ ద్వారా ఆనుకొని ఉంటుంది. అవసరం పడినప్పుడు కిందకు లాగితే పెద్ద డబుల్ కాట్ బెడ్ అవుతుంది. అవసరం లేకపోతే గోడకు ఆనిస్తారు. ఇక టాయిలెట్, బాత్‌రూం అనేది వన్‌వే గాజు తలుపులు మూడు ఉంటాయి. వాటిని లాగడం ఆలస్యం చిన్న బాత్‌రూం తయారవుతుంది. ఉన్న కొళాయి ద్వారా అక్కడే స్నానం చేసి, బయటకు వచ్చి గోడకున్న మీటను నొక్కగానే గాజు తలుపులు గోడలోనికి వెళతాయి. ఎవరైనా వస్తే గోడకు అతుక్కున్న స్ప్రింగ్ సిస్టమ్ కుర్చీలను లాగుతారు. వంట కూడా అదే గదిలోనే.

ఈ పద్ధతి మన భారతదేశంలో ఎప్పుడు వస్తుందో మాత్రం మనకు తెలియదు. అయితే ముంబాయిలో మాత్రము, 10 × 10 గదిలో మెట్ల మంచాల ద్వారా 16 మంది పడుకోవడం ఏర్పాటు చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణము వాస్తురీత్యా నిర్మించుకోవాలి. మరుగుదొడ్డి అన్న తరువాత నీరు బయటకు వెళ్ళే ఏర్పాటు ఉంటుంది కదా. కావున వాస్తురీత్యా ఏర్పాటు తప్పదు.

1. ఇంటిబయట మరుగుదొడ్లు

2. ఇంటిలోపల మరుగుదొడ్లు.

1. ఇంటిబయట మరుగుదొడ్లు :

ఇంటిబయట మరుగుదొడ్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకొంటే వాస్తురీత్యా శుభమై బాగుండును. ఈ క్రింది పటముల ద్వారా మరుగుదొడ్లు గృహమునకు ఎక్కడ నిర్మించుకోవాలో తెలుసుకోండి.

**పటము 1**




1వ పటము : పై పటముయందు గృహమునకు తూర్పు ఆగ్నేయ దిక్కుగా ఉన్న మరుగుదొడ్డిని గమనించండి. గృహమునకు మరుగుదొడ్డికి ఉన్న ఖాళీ స్థలము మరియు మరుగుదొడ్డికి మరియు తూర్పు గోడకు మధ్య ఉన్న ఖాళీ స్థలమును గమనించండి. ఈ విధానముగా మరుగుదొడ్డి తరువాత తూర్పు గోడకు ఎక్కువ స్థలము వచ్చు లాగున జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ మరుగుదొడ్డికి వాకిలిని ఉత్తరము పక్కగా గానీ, తూర్పు పక్కగా గానీ ఏర్పాటు చేసుకోవాలి. పశ్చిమ మరియు దక్షిణ వాకిళ్ళు పనికిరావు. ముఖ్య గృహమునకు ఓవర్‌హెడ్ ట్యాంక్ ఉన్నచో ఈ మరుగుదొడ్డిపై కూడా ఏదైనా చెత్త సామాను పెట్టుకోవడానికి చాలా చిన్నపాటి గదిని ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ గదితో పాటుగా మరుగుదొడ్డి రూము మన ముఖ్య గృహము పైకప్పుకన్నా క్రిందకే ఉండాలి. ఈ మరుగుదొడ్డి ద్వారా బయటకు వెళ్ళునీరు తూర్పు ఈశాన్యము గుండా ఏర్పాటు చేసుకోవాలి. మరుగుదొడ్డి గది వాకిలిని పశ్చిమ గోడ మొత్తకు బిగించుకోవాలి. ఈ వాకిలి లోపలికి త్రోస్తూ వెళ్ళడం కన్నా, బయటకు లాగుతూ లోపలికి వెళ్ళడం మంచిది.